
ఎ.జి. నూరాని

# సావర్కర్-హిందూత్వ

Cat-2130



## గాడ్సే అనుబంధం

294.5
నూరా - సావ
4572

ప్రజాశక్తి బుక్‌హౌస్

# సావర్కర్-హిందుత్వ

## గాడ్సే అనుబంధం

ఏ.జి. నూరాని

ప్రజాశక్తి బుక్‌హౌస్
1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20
ఫోన్స్ : 27660013, 27635136

Cent-2130
9711
ACN. 4572

ప్రచురణ సంఖ్య : 764
ప్రచురణ కాలం : మే, 2003
ప్రతులు : 2000

వెల : రు.40-00

అనువాదం : వి. శ్రీహరి

ముద్రణ : ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్

| | | |
|---|---|---|
| 27-19-14, వి.ఎస్.ఆర్. కాంప్లెక్స్, దుర్గయ్య వీధి, విజయవాడ-2. ఫోన్ :2577533 | 1-1-187/1/1, వివేకనగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107 | షాప్ నెం.47, ఆర్.టి.సి. కాంప్లెక్స్, ద్వారకానగర్, విశాఖపట్నం |

| | | | |
|---|---|---|---|
| సుందరయ్యభవన్, బాలాజీనగర్ ఖమ్మం-507001 | 140, ప్రకాశం రోడ్, తిరుపతి-517502 ఫోన్ : 223017 | 6-2-250, విజయటాకీస్ రోడ్, చౌరస్తా, హన్మకొండ-506001 | సుందరయ్యభవన్ సుభాష్ విగ్రహం (ఎదుట), నల్గొండ |

# విషయసూచిక


| | | |
|---|---|---|
| ముందుమాట | ............ | 1 |
| 1. నిజమూ-కల్పన | ............ | 4 |
| 2. సావర్కర్ జాతీయవాదం | ............ | 39 |
| 3. అండమాన్లు-హిందూత్వ బీజాలు | ............ | 51 |
| 4. హిందూత్వ-హిందూయిజం | ............ | 63 |
| 5. గాంధీజీ హత్య | ............ | 97 |
| 6. అనంతరం | ............ | 134 |
| అనుబంధాలు | ............ | 139 |

# ముందుమాట

హిందుత్వ సిద్ధాంతాన్ని విశ్వసించే వారు భారతదేశ అధికార రధసారధులు ఈనాడు. ఈ పదం దానికి రూపకల్పన చేసింది వినాయక్ దామోదర్ సావర్కర్. 'హిందూత్వ' అనే వ్యాసాన్ని 1923లో ఆయన ప్రకటించారు. ఆ వ్యాసంలో విషయ వివరణకు తనే ఆ పదాన్ని హిందూమతంతో సమానంగా చూపేందుకు అనేకులు అదే పనిగా ప్రయత్నిస్తున్నారు. స్వామి వివేకానందగాని, స్వామి రామతీర్థగాని, ఆ మాటకొస్తే ఈ ఎంతో ఔన్నత్యంగల విశ్వాసాన్ని ప్రచారం చేసిన ఇతర మహత్తర వ్యక్తులెవరూ ఈ పదాన్ని ఉపయోగించలేదు. సావర్కర్ నిరీశ్వరవాది. మతం, తత్వశాస్త్రాల విషయంలో కృషి చేసేందుకు ఆయనకు సమయమేలేదు. ఆ ఒక్క నిజం చాలు 'హిందూత్వ' అనేది ఒక రాజకీయ తత్వశాస్త్రం తప్ప, మతంతో దానికి ఎలాంటి సంబంధం లేదని చెప్పేందుకు. ఆయన రాజకీయ కార్యకలాపాలలో మునిగితేలారు. తన విద్వేష రాజకీయాల కోసం చరిత్రను ఉపయోగించుకున్నారు.

బిజెపి 1989-90లో 'హిందూత్వ' నినాదం చేపట్టింది. అయినా హిందూత్వ నినాద ప్రచారకర్తలలో ముందున్న లాల్‌కిషన్ అద్వానీ కూడా 2002లో తప్ప సావర్కర్‌ను జాతీయవీరునిగా కీర్తించే సాహసానికి పూనుకోలేకపోయారు. బిజెపి బహిరంగంగా హిందూత్వం చేపట్టిన ఫలితాలు ఈ దశాబ్దంలో క్రమంగా మన అనుభవానికి వస్తున్నాయి. అలాగే సావర్కర్‌ను జాతీయ వీరునిగా కీర్తించిన ఫలితాలు కూడా మనకు క్రమంగా తెలిసివస్తాయి. 1992 డిసెంబరు 6న బాబ్రీమసీదు కూల్చిన నాటి నుండి 2002 గుజరాత్ మారణకాండ దాకా సాగినదంతా రక్తధారల మహాయాత్రే, అయోధ్య ఉద్యమంతో బిజెపి ప్రయోజనం పొందింది. ఈ విషయం అద్వానీ ఎప్పటికప్పుడు

అంగీకరిస్తున్నారు. అకారణంగా జాతి మాత్రం తీవ్రంగా గాయపడింది. అయినా ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం అధికారం పొందగల మరొక మార్గంలేదు.

భారత జాతీయ వాదానికి, సావర్కర్ తనను తాను ప్రత్యర్థిగా నిలుపుకున్నారు. "భూభాగం ప్రాతిపదికన వుండే జాతీయ"తను ఆయన నిరాకరించారు. "సాంస్కృతిక జాతీయత" సిద్ధాంతాన్ని ప్రబోధించారు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఈ సిద్ధాంతంపట్ల అంకితభావం ప్రకటించాయి. హిందూత్వ సిద్ధాంతపు స్పష్టమైన విషయం, దాని రూపురేఖలు సావర్కర్, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకుల రచనలు చూస్తే నిశితంగా దర్శనమిస్తాయి.

సావర్కర్‌ను జాతీయ నాయకునిగా ప్రతిష్ఠించే బిజెపి ప్రయత్నం వాస్తవానికి, భారత జాతీయతా చిహ్నంగా గాంధీజీని తొలగించే ప్రయత్నమే. గాంధీజీ హత్యకు జరిగిన కుట్రకు సావర్కర్ నాయకత్వం వహించారని వల్లభాయ్ పటేల్ భావించారు. అలాగే సుప్రీంకోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ జీవన్‌లాల్ కపూర్ కూడా అలాగే భావించారు. ఆయన ఈ విషయం విచారించిన కమిషన్‌కు నాయకత్వం వహించారు. ఆ కమిషన్ అభిప్రాయం ఇది. ఈ విషయం గుర్తుకొస్తే బిజెపి కుట్ర అత్యంత మోసపూరితమూ, వికృతము అనిపిస్తుంది. భారతదేశ రాజకీయ వ్యవస్థ, దాని భావజాలాన్ని మార్చి వేయడమే బిజెపి లక్ష్యం. ఆ బృహత్ లక్ష్యంలో అంతర్భాగమే విద్యను కాషాయీకరించడం. సావర్కర్ పదేపదే బ్రిటిష్ పాలకులకు పాదాక్రాంతమైనట్లు క్షమాపణలు చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో మిలాఖత్ కావడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. అయినా ఆయనను జాతీయ వీరునిగా ప్రశంసిస్తున్నారు. పాతకాలపు రికార్డులు ఒక్కొక్కటీ బయటపడే కొద్దీ సావర్కర్‌ను అతిహీనుడుగా వెల్లడవుతున్నాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో విషయాలన్నీ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ - ఒక రకంగా బిజెపి నాయకులకు కూడా స్పష్టంగా తెలుసు. సావర్కర్ అందిస్తానన్న సేవను నిరాకరించింది బ్రిటిష్ వారే.

గాంధీజీ హత్యతో సావర్కర్ పాత్రకు సంబంధించిన కథలను, ఆయన రాజకీయాలను చదివి చూడాల్సిందే. సావర్కర్‌ను జాతీయ వీరుడుగా ప్రతిష్ఠించేందుకు అద్వానీ చేసిన ప్రయత్నం ఈ రచయితను విషయసేకరణకు ప్రేరేపించింది. విషయం భారత పౌరుల నిర్ణయానికి ప్రచురించే ప్రోత్సాహం కలిగించింది. మనం ఒక మహత్తర విపత్తును ఎదుర్కొంటున్నాము.

న్యూఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియాలోని తృతీయ ప్రపంచ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ ముషిరుల్ హసన్ ఈ పరిశోధనకు అందించిన సహాయానికి నా ధన్యవాదాలు. లెఫ్ట్‌వర్డ్ ప్రచురణాలయంకు చెందిన శిల్వీగోస్వామి రాత ప్రతి విషయంలో తోడ్పడ్డారు. వారికి ధన్యవాదాలు. లెఫ్ట్‌వర్డ్ ప్రచురణ మేనేజింగ్ ఎడిటర్ సుధన్వ దేశపాండే సాధారణంగా అందించే సహాయాన్ని మించి సహాయపడ్డారు. ఈ సహాయం నిరంతరం అపారంగా అందింది. రచనను సరిదిద్దడంలోనేగాక, ఈ పుస్తకం విషయంలో, పరిశోధనకు సహితం తోడ్పాటునిచ్చారు. ఈ విశిష్ట ప్రచురణాలయంలో పనిచేసే ఆయన సహచరులనూ మర్వలేదు. అయితే పుస్తకంలో విషయానికి వీరెవరూ బాధ్యులుకారు. రచయితే అందుకు బాధ్యుడు.

ఒకటిన్నర దశాబ్దాలపైగా పి.ఎం. మాథ్యూ అందించిన అమూల్యమైన సహాయాన్ని తలచుకుంటున్నాను. గతంలో నా అశ్రద్ధను సవరించుకుంటున్నాను. నా చేతిరాతను చదివే యోగ్యంగా టైపు చేసేది ఆయనే. పుస్తకాలకు, నా వ్యాసాలకూ కూడా 1985 నుండి ఆయన ఈ సహాయం అందిస్తున్నారు.

అందుకు ఎంతో రుణపడి వున్నాను.

ముంబాయి

**-ఏ.జి. నురాని**

# 1. నిజమూ-కల్పన

ఎట్టకేలకు ఆయనకు న్యాయం జరిగింది.

వినాయక దామోదర సావర్కార్‌ను తన వీరుడు, ఆరాధ్యపురుషుడుగా బహిరంగంగా స్పష్టంగా ప్రకటించారు. బిజెపి నాయకులు. దానితో సావర్కరిజంకు తమ జెండాను చిట్టచివరకు పీటముడివేశారు, మే నాలుగు 2002న. సావర్కార్‌కు ఆ పార్టీ సైద్ధాంతికంగా రుణపడి వుంది. చిట్టచివరకు ఆ రుణాన్ని ఆమోదించింది. ప్రధాని పదవి చేజిక్కించుకునే ఆతృతలో వున్నారు లాల్‌కిషన్ అద్వాని. ఒక దశాబ్దం క్రితం ఆయన తమ పార్టీ రాజకీయ భవిష్యత్‌ను హిందూత్వ తారకు ముడివేశారు. అలాంటి కీలక సమయంలో కూడా సావర్కర్ పేరును ఉపయోగించుకోలేదు. "హిందూత్వ" అనే పదం ఈ మధ్య మొలిచిన మొలక. సావర్కర్ 1923లో ఈ పదానికి "రూపకల్పన" చేశారు. హిందూయిజంను ఈ పదాన్ని గందరగోళపరచరాదని, వాటి అర్థాలు వేరని, ఆయన పదేపదే స్పష్టం చేశారు. తమ ఆరాధ్య వీరుడిని బిజెపి పరిపూర్ణంగా విస్మరించింది. ఎందువల్లనో చెప్పలేము. కమ్యూనిస్టు ఉద్యమం కారల్ మార్క్స్ పేరైనా స్మరించమని చెపితే కలిగే ఆశ్చర్యమంత కలుగుతుందో ఆయనను బిజెపి విస్మరించడం అలాగే కనిపిస్తుంది. అయితే బిజెపి చరిత్రను ఎరిగిన వారికి ఈ విస్మరణ బాగా అర్థమవుతుంది. అది అంకితమైన లక్ష్యాన్ని, నిజమైన విశ్వాసాన్ని మరుగుపరచేందుకు, 1980లో ఆ పార్టీ ఏర్పడిన నాటి నుండి, ఆ పార్టీ విధానాలను రూపొందించారు. మార్చారు. రకరకాల ప్రయత్నాలు చేశారు.

2002 మే 4న పోర్ట్‌బ్లెయిర్‌లో అద్వానీ చేసిన ప్రసంగాన్ని తుదకు 1989లో సహితం ఇవ్వగలడని వూహించలేము. అండమాన్‌లలోని పోర్ట్‌బ్లెయిర్ విమానాశ్రయాన్ని వీరసావర్కర్ విమానాశ్రయంగా నామకరణం చేసేందుకు అద్వానీ అక్కడకు వెళ్లారు. ఈనాడు

జరిగిన విషయాలను "టైమ్స్ ఆఫ్ ఇండియా" ఈ క్రింది కథనంగా ప్రచురించింది. "1942లో సావర్కార్ రచన" మొదటి స్వాతంత్ర్య సంగ్రామం" చదివినప్పటి తన యువ జీవితం నుండి సావర్కర్‌ను తాను ఎలా ఆరాధించిందీ అద్వాని వివరంగా పేర్కొన్నారు.... "విపరీతంగా నిందకుగురైన హిందూత్వ" అనేపదాన్ని సావర్కర్ రచనలలోనే మొదటిసారి చదివినట్లు ఆయన స్పష్టం చేశారు[1] ఈ విషయం నిజమే. వివేకానంద, అరవిందఘోష్‌ల రచనలలో ఆయనకు ఈ పదం కనపడదు. వారు హిందూయిజపు మహోన్నత తత్వాన్ని ప్రబోధించారు. కాని అందుకు భిన్నంగా సావర్కర్ హిందూత్వ : హిందువు ఎవరు? (1923) అనే వ్యాసంలో ఈ పదాన్ని రూపకల్పన చేశారు. ద్విజాతి సిద్ధాంత ప్రచారానికి, తన ద్వేషారాధనా రాజకీయాల ప్రచారానికి వుద్దేశించిన వ్యాసం అది. హిందూయిజం మహోన్నతమైంది. ఎంతో పురాతనమైంది. అది మానవునికి స్వయం సాధనామార్గం చూపుతుంది. రెండోవైపు హిందూత్వ ఆధునికపదం. అత్యంత క్షుద్రమైంది. మనిషిలో వుండే భయం, ద్వేషం అనే హీనమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి మానవత్వాన్ని మలినపరుస్తుంది.

సావర్కర్ రచన 1909లో ప్రచురించిన 1857 మొదటి భారతీయ స్వాతంత్ర్య సమరం అనే పుస్తకంలో "హిందూత్వ" అనే పదం లేదు. "సావర్కర్‌రచనల" నుండి ముందుగా అద్వానీ నేర్చుకున్న "హిందూత్వ" అనేపదం చాలా రచనలు, ఉపన్యాసాల అనంతరం రూపొందింది. హిందూత్వ ఊటను అద్వానీ తనివితీరా త్రాగారు. 1990 సెప్టెంబరు 25న అయోధ్యలో రామాలయ నిర్మాణం కోసం సాగించిన రథయాత్రలో చేసిన "హిందూత్వ" ప్రచారంలోనే ఈ విషయం ధృవపడింది. అయినా దాని సృష్టికర్తను ఆనాడు పేర్కొనలేదు. పోర్ట్‌బ్లెయర్‌లో ఆ పని చేశారు. "సావర్కర్ ఎంతో వివరంగా ప్రవచించిన హిందూత్వ పట్ల సిగ్గుపడాల్సిన అవసరం లేదు ...అది అన్ని రంగాలకు విస్తరించిన భావజాలం. దేశవారసత్వంలోనే దాని వేళ్లూనుకొని వున్నాయి.[2] అలాంటప్పుడు దీనిని తమ సిద్ధాంతంగా ఆమోదించడానికి గతంలో వున్న తటాయింపుకు కారణమేమిటి?

## సావర్కర్, గాంధీ

పోర్టు బ్లెయిర్ విమానాశ్రయానికి మరొక నామకరణం చేయడం అనేది, అద్వాని నిజకర్తవ్యంలో, ఒక చిన్న వ్యాపకం మాత్రమే. ఆయన ఒక సందేశం యిచ్చేందుకు ఆ అవకాశాన్ని వినియోగించుకున్నారు. అంతే. ఈ విషయం ఆనాటి వార్తలను పరిశీలించిన వారికంతా అర్ధమైంది. తమ హిందూత్వ సిద్ధాంతం పట్ల తాము సిగ్గుపడడం లేదనే విషయం హోం శాఖామంత్రి ప్రపంచానికి చాటారు. "ఈనాడు హిందూత్వ అనేపదం నిందాపూర్వకమైన పదంగా భావించబడుతోంది. వీర సావర్కర్, ఆర్.ఎస్.ఎస్. వ్యవస్థాపకులైన హెడ్ గేవార్

1. 2002 మే 5 "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో విశ్వేశ్వర మిత్రా వార్త క్రింది గీతలు ఈ పుస్తక రచయిత

2 2002 మే 5 "ది స్టేట్స్ మెన్' పత్రిక

వంటి వారు జాతీయభావాగ్నిని రగిల్చారు. అది భారతజాతి విముక్తికి తోడ్పడింది. ఈ విషయం మనం మరువరాదు" అన్నారు. అద్వానీ.[3]

ఇది పచ్చి అబద్ధం. 1939 అక్టోబరు మాసంలో కాంగ్రెస్ రాష్ట్ర మంత్రివర్గాల సభ్యులను రాజీనామా చేయమని ఆదేశించింది. అదే నెల 9న సావర్కర్ బొంబాయిలో పచ్చి సామ్రాజ్యవాది, భారత వైశ్రాయ్ అయిన లిన్‌లిత్‌గోను కలిశారు. బ్రిటిష్ వారికి తన సహకారాన్ని అత్యుత్సాహంగా హామీ ఇచ్చారు. ఆ సమావేశంలో. సెక్రటరీ ఆఫ్ స్టేట్ లార్డ్ జెట్‌లాండ్‌కు లిన్‌లిత్‌గో ఇలా తెలియచేశారు.

> *ఈనాటి పరిస్థితిలో ఘనత వహించిన మన ప్రభుత్వం హిందువులను కూడగట్టుకొని, వారి మద్దతుతో పనిచేయాల్సి వుంటుందని ఆయన (సావర్కర్) అన్నారు. గతంలో మన ప్రభుత్వానికి, హిందువులకు మధ్య ఎన్నో యిబ్బందులు ఎదురైన మాట వాస్తవమే. అయితే బ్రిటన్‌కు, ఫ్రాన్సుకు మధ్య ఈ మధ్య జరిగిన ఘటనలు రుజువు చేసినట్లు రష్యాకు, జర్మనీకి మధ్య సంబంధాలలో సహితం అనేక యిబ్బందులు వుండేవిగదా. ఈనాడు మన ప్రయోజనాలు ఒకటే. అందువల్ల మనం కలిసి పనిచేయాలి. ఈనాడు అతను అత్యంత సంయమనుడుగా (మోడరేట్)గా వున్నా, గతంలో ఆయన సాధ్యమైన రీతిలో విప్లవకర పార్టీలో పనిచేశాడు. ఈ విషయం తెలుసు గదా అన్నాడు (తెలుసునని ఆమోదం తెలిపాను) అయితే ఈనాడు మన ప్రయోజనాలు అత్యంత సన్నిహితంగా పెనవేసుకొని వున్నాయి. అందువల్ల గ్రేట్ బ్రిటన్, హిందువులు, స్నేహితులుగా వుండటం అత్యవసరం. పాత విరోధాలు యింక ఏమాత్రం అవసరం లేదు.*[4]

సావర్కర్ రగిలించిన 'నిప్పులాంటి జాతీయ భావోద్వేగం' హిందూ జాతీయభావం తప్ప భారతీయ జాతీయ భావం కాదు. సెల్యులర్ జైలు ప్రాంగణంలో సావర్కర్‌ను వుంచిన సెల్‌ను అద్వానీ సందర్శించారు. "1977-79 మధ్య మొరార్జీ దేశాయ్ జనతాపార్టీ ప్రభుత్వం అధికారంలో వుంది. (ఆ మంత్రివర్గంలో అద్వానీ, వాజ్‌పేయి గూడ సభ్యులు) 1979 ఫిబ్రవరిలో ఆ మంత్రివర్గం ఆ మొత్తం కట్టడాన్ని జాతీయ స్మృతి చిహ్నంగా ప్రకటించింది. ఈ మధ్యకాలంలో సావర్కర్ వుండిన సెల్‌లో ఒక శిలాఫలకం ప్రతిష్ఠించారు. అందులో

---

3. శేఖర అయ్యర్, "ది హిందూస్తాన్ టైమ్స్" 2002 మే 5.

4 ఇండియా ఆఫీసు ఎం.ఎస్.ఎస్.ఇ.యం.ఎఫ్ 125/8 1939 సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు వుత్తరాలు మర్జియా కాసొలరీ ప్రఖ్యాత రచన "హిందుత్వాస్ ఫారిన్‌టై అప్ ఇన్ ది 1930స్ – ఆర్చివల్ ఎవిడెన్స్ అనే వ్యాసంలో ఉల్లేఖించారు 2000 జనవరి 22 ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ – పేజీ 226 'హిందూ జాతీయవాదులకు ఫాసిస్టు నిరంకుశత్వ ప్రతినిదులకూ వుండిన ప్రత్యక్ష సంబంధాలను గురించిన సాక్ష్యంతో నిండిన విషయాలతో బహిర్గత పరచిన రచన ఫాసిస్టు విధానపు సిద్ధాంత, ఆచరణలతో కేవలం తెలుసుకోవాలనే జిజ్ఞాసను మించిన ఆసక్తి హిందూ జాతీయవాదం కలిగి వుండేదని ఈ సంబంధాలు వ్యక్తీకరిస్తాయి.'

సావర్కర్‌ను దేశానికి "హిందూత్వ మంత్రం ఇచ్చాడు. హిందువులకు, హిందూ జాతీయతకు సమానత్వం కలిగించి అఖండ భారత్‌ను" అందించారు అని కీర్తించారు.[5] భారత .జాతీయవాద ప్రస్తావనే లేదు. 1979లో సావర్కర్‌ను గౌరవించకుండా మొరార్జీ ఎంతో విజ్ఞత చూపారు. మొరార్జీ దేశాయ్ నెహ్రూ భక్తుడు కాదు. ఇది నిజం. నెహ్రూపై పోర్ట్‌బ్లెయిర్‌లో అద్వానీ అనేక విసుర్లు సంధించాడు. మొరార్జీ దేశాయ్ ఆనాటి బొంబాయి రాష్ట్ర హోంమంత్రి. గాంధీజీ హత్య కుట్ర కేసులో సావర్కర్ ముద్దాయి. రాష్ట్ర హోం మంత్రిగా మొరార్జీ ఆ కేసు నడిపేందుకు ఎంతో గౌరవ ప్రతిష్టలు కలిగిన తన అడ్వకేట్ జనరల్ సి.కె.దఫ్తరీని నియమించారు. ఆచరణలో సావర్కర్‌పై కేసుకు సమర్థుడిని నియమించారు. జమ్షిడే('జిమ్మి') అనే పోలీసు అధికారిని, బొంబాయి సి.ఇ.డి. ప్రత్యేక శాఖ సెక్షన్ ఒకటి, రెంటికి బాధ్యత వహించే డి.నగర్వాలా మొరార్జీకి విశ్వసనీయులైన అధికారులు. 'జిమ్మి'ని ఆయన ఈ కేసు విచారణాధికారిగా నియమించగా, నగర్ వాలా స్థానిక రాజకీయ రహస్యాల సేకరణకు బాధ్యుడిగా నియమించారు.

ఈ కేసులో సావర్కర్ తృటిలో శిక్ష నుండి తప్పించుకున్నారు. ఒక నేరాన్ని ప్రోత్సహించి తోడ్పడినట్లు నిందితుడు చేయబడిన వ్యక్తి విషయంలో అన్ని వాస్తవ విషయాల గురించి స్వతంత్రమైన సాక్ష్యంతో ధృవపరచబడాలనేది చట్టం నిర్దేశించే విషయం. సావర్కర్ విషయంలో అప్రూవల్‌గా మారిన దిగంబర బాడ్గే సాక్ష్యం యిచ్చారు. అది సావర్కర్‌ను ఎండగట్టింది. కాని సావర్కర్ విషయంలో అప్రూవర్ సాక్ష్యాన్ని సమర్థిస్తూ, చట్టం నిర్దేశించిన విధంగా, స్వతంత్రమైన సాక్ష్యం కోర్టుకు లభించలేదు. కేవలం ఆ కారణంగానే సావర్కర్ శిక్ష నుండి తప్పించుకున్నాడు. అయితే బాడ్గే వాస్తవాలను చెప్పిన సాక్షిగా జడ్జి ఆత్మాచరణ్ అంగీకరించారు. 'ఆయన వాస్తవాల గురించిన తన అభిప్రాయాలను నేరుగా, ముక్కుసూటిగా కోర్టుకు చెప్పారు. క్రాస్ పరీక్ష నుండి ఆయన చుట్టూ అడ్డుకట్ట వేసుకునేందుకు ప్రయత్నించలేదు. ఆయన చెప్పిన ప్రకారం జనవరి 17న ఆయన హంతకుడు నాథూరాంగాడ్సే, హత్యలో తోడ్పడిన నారాయణన్ ఆప్టేలతో సావర్కర్ ఇంటికి వెళ్లారు. వారికి వీడ్కోలు యిస్తూ సావర్కర్ విజయవంతంగా తిరిగి రండి అనడం విన్నాడు. తిరుగు ప్రయాణంలో ఆప్టే తనతోగాంధీజీకి నూరేళ్లు నిండాయని సావర్కర్ జోస్యం చెప్పారు. ఆ పని విజయవంతంగా పూర్తి చేయబడుతుందనడంలో సందేహంలేదు' అన్నాడు.[6]

హిందూ ప్రయోజనాలను విశ్వసనీయంగా సమర్థించేవాడు'గా నాధూరాం గాడ్సే కోర్టులో సావర్కర్‌ను కీర్తించాడు. 1929 నుండి తాము ఒకరికొకరం తెలిసిన వ్యక్తులమని పేర్కొన్నాడు. 1948 జనవరి 30న న్యూఢిల్లీలో బిర్లాహౌస్‌లో గాంధీజీని హత్యచేశారు. హత్య జరిగిన వెంటనే, హంతకునికి, సావర్కర్‌కు మధ్యగల పరిచయం దృష్ట్యా సావర్కర్ అత్యంత అనుమానితుడిగా చూడబడడం సహజం. మరసటి రోజునే ఆయన ఇల్లు

5. హిందుస్థాన్ టైమ్స్ మే 5, 2002
6. గాంధీజీ హత్య, అందులో సావర్కర్ పాత్ర గురించి క్రింద 5వ అధ్యాయంలో వివరంగా చర్చించాము

సోదాచేశారు. దానిపై నిఘా వేశారు. ఫిబ్రవరి 5న ఆయనను అరెస్టు చేసి, జైలులో వుంచారు. జైలులో వుండగానే మార్చి 11న ఢిల్లీ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఆయన అరెస్టుకు వారెంట్ జారీ చేశారు. తను ద్వేషించిన గాంధీజీ హత్యకు కుట్రలో పాల్గొన్నాడనేది అభియోగం.

క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానాన్ని ఆమోదించనున్న తరుణంలో 1942 ఆగస్టు 8న ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో తన ప్రఖ్యాత ఉపన్యాసంలో గాంధీజీ ఇలా అన్నారు. డాక్టర్ మూంజీ, శ్రీసావర్కర్ వంటి కత్తి సిద్ధాంతాన్ని నమ్మే హిందువులు ముసల్మాన్లను హిందూ ఆధిపత్యం క్రింద వుంచాలని కోరవచ్చు. నేను ఆ వర్గానికి ప్రతినిధిని కాదు. నేను కాంగ్రెస్ ప్రతినిధిని[7] గాంధీ, సావర్కర్లు రెండు బిన్నమైన దృక్పథాలకు ప్రాతినిధ్యం వహించారు. వారు ప్రాతినిధ్యం వహించిన సిద్ధాంతాలు, విధానాలు తీవ్రంగా ఘర్షణ పడేవి. గాంధీజీ జాతీయతా ప్రతినిధి. సావర్కర్ భారతజాతీయతా భావాన్నే నిరాకరించారు.

సహజంగానే 1947 జూలై 22న రాజ్యాంగ సభ ఆమోదించిన జాతీయ జెండాను సహితం సావర్కర్ నిరాకరించారు. మొత్తం సభ నిలబడి[8] ఈ జెండాను ఏకగ్రీవంగా ఆమోదించింది. చర్చలో ఆఖరి ఉపన్యాసకురాలు శ్రీమతి సరోజినీనాయుడు 'మనం హిందువులం, ముస్లింలమైనా, క్రైస్తవులమైనా, జైనులమైనా, సిక్కులమైనా, జోరాయస్టియినీయులమైనా ఇతరులం ఎవరైనా సరే, భారతమాతది ఒకే హృదయం. అందులో విభాగాలు లేవు. ఆ తల్లిది ఒకే మాతృభావోద్వేగం. పునర్జన్మ నెత్తిన భారత స్త్రీ, పురుషులారా, లేవండి, మన పతాకమే వందనం చేయండి' అని అత్యంత ఉద్రేక పూరితంగా ప్రబోధించారు. (పెద్దగా కరతాళ ధ్వనులు) రాజ్యాంగసభ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సభలోని ఏకాభిప్రాయాన్ని గమనించాడు. "లేచి, తమ తమ స్థానాలలో ఒక అరనిమిషం నిలబడి మన పతాకం పట్ల మన గౌరవాన్ని ప్రదర్శించే తీర్మానానికి మీ సమ్మతి తెలపాలని సభ్యులను కోరుతున్నాను." అన్నారు.

ఒకవారం తరువాత, జులై 29న, సావర్కర్ ఒక ప్రకటన చేశారు. అందులో గాంధీజీపట్ల నిరసన వ్యక్తం చేశారు. (జాతీయ జెండాలో) చర్ఖా స్థానంలో సారనాథ్‌లోని అశోకస్థూపం నుండి తీసుకున్న చక్రాన్ని కలపడాన్ని ఆహ్వానించారు ఆ ప్రకటనలో "కాంగ్రెస్ వాదుల ఈ పాత వైఖరి, సహజంగానే ధృడమైన ప్రతిఘటనను రెచ్చగొట్టింది. ప్రత్యేకించి హిందూ సంఘటన వాదులు నాయకత్వం వహించిన ఈ ప్రతిఘటన చర్ఖా గుర్తును తొలగించడంలో, ఆ చర్ఖాను దానిని దానికి సరియైన రంగానికి – ఖాదీ భండార్‌కు – నెట్టి వేయడంలో చిట్ట చివరకు విజయవంతమైంది ఆ ఖాదీ భాండర్‌లో అది ఏ రాట్నం వడికే అసిసియేషన్‌కో ట్రేడ్ మార్క్‌గా ఉపయోగిస్తుంది. అదే దాని యోగ్యమైన పాత్ర' అని చెప్పారు ఆ ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు.

---

7. ది పెన్‌గ్విన్ గాంధీ రీడర్ -రుద్రాంశు ముఖర్జీ సంపాదకులు పెన్‌గ్విన్ బుక్స్ 1993 పేజీ 167

8 రాజ్యాంగసభ చర్చలు – 4వ వాల్యూం – పేజీ 737 – 62

*భారత యూనియన్‌కు అంగీకరించిన నూతన పతాకంలోని కొత్త విషయాలను నిష్పాక్షింగా గమనించిన ఆయన ఆ మార్పులు దానిపట్ల అభ్యంతరకరాలను తగ్గించాయి అని అన్నారు. అయితే ఆ జెండా ఏనాటికీ హిందూస్థాన్ జాతీయ జెండా కాజాలదని నేను నొక్కి చెపుతున్నాను. ఎందువల్లనంటే మొదటిది రాజ్యాంగ సభ అనబడేది బ్రిటిష్ వారి అభిష్టానుసారం ఏర్పడిన సభ తప్ప, మన ప్రజలు స్వేచ్ఛగా ఎన్నుకున్న సభకాదు. మన ప్రజల అభిప్రాయసేకరణ జరగలేదు. అందువల్ల అది జాతీయ ఆమోదం పొందిన సభ కాదు. జాతీయ బలానికి చిహ్నముకాదు. వారి తుది ఆమోదంపొందలేదు. ఈనాటికీ దాని బలం బ్రిటిష్ వారి తుపాకీ తప్ప, జాతీయ ఆమోదం, బలం కాదు. రెండవది ఇండియన్ యూనియన్ అనే పదం పలకడమే ఒక జాతిగా, రాజ్యాంగం భారత ఐక్యత విచ్ఛిన్నమైన విషయం మనకుగుర్తు చేస్తుంది. మన మాతృదేశం ముక్కలు అయిన విషయం, అలా ముక్కలు చేసిన నేరంలో కాంగ్రెస్ వాదుల విద్రోహపూరిత తోడ్పాటును గుర్తుచేస్తుంది. జాతి నుండి ఆమోదంలేని అలాంటి పార్టీ ఆమోదించిన ఒక జెండాకు ఏ·నిజమైన జాతీయవాదిగాని, అదొక జాతీయ పతాకంగా గుర్తించి ఎలా నమస్కారం చేయగలడు!*

లేదు. మన మాతృభూమి, పవిత్ర భూమి సింధునది నుండి సముద్రాల వరకు అవిభజిత, విభజించడం సాధ్యం కాని హిందూ స్థాన్‌కు అధికారయుతపతాకంగా కుండలీని, కృపాణం చిత్రించిన భాగవ (కాషాయ జెండా) తప్ప మారొక పతాకం కాజాలదు. అదే మన జాతి ఉనికి, ఉపిరి వ్యక్తం చేయగల సందేశాన్ని ఆ పతాకం మాత్రమే ఇవ్వగలదు: అది ఎవరి ఉత్తర్వు తోనో రూపొందిందికాదు. మన జాతి ఉనికి పరిణామంనుండే అది ఆవిర్భవించింది. హిందూ చరిత్ర విస్తృత చిత్రానికి అది దర్పణం. కోట్లాది హిందువులు ఇప్పటికే దానిని ఆరాధిస్తున్నారు. హిమాలయ శిఖరాల నుండి సముద్రాల ఔన్నత్యాలలో ఈనాటికే రెపరెపలాడుత్నుది. ఇతర పార్టీ జెండాలను సహించవచ్చు. కొన్నింటిని తగు మోతాదులో గౌరవించవచ్చుగూడా. అయితే హిందూ జాతి ఏది ఏమైనా ఈ విశాల-హిందూ ధ్వజమైన ఈ భాగవ పతాకాన్ని తప్ప మరొక పతాకాన్ని జాతీయ చిహ్నంగా విశ్వసనీయంగా నమస్కరించలేదు[9]

ఈ భాగం ఈ మధ్య కాలంలో పోర్ట్ బ్లెయిర్‌లో సావర్కర్ గౌరవార్థం ఆవిష్కరించిన శిలా ఫలకంలో చేర్చలేదు. ఇలాంటి మనిషిని బి జె పి జాతీయ వీరునిగా ప్రశంసిస్తున్నది. **గుజరాత్ మారణకాండ సాగిన వెంటనే అద్వానీ సావర్కార్‌ను ఆకాశానికెత్తి పొగిడారు. ఇది బి.జె.పి. చరిత్రలో ఒక మూల మలుపుగా భావించవచ్చు.** భారత ప్రధాని పదవి స్వీకరించాలని అద్వాని ఉవ్విళ్లూరుతున్నారు. అంతకన్నా ముందుగాకాకున్నా, 2004

9 వి డి. సావర్కర్ హిస్టారిక్ స్టేట్‌మెంట్స్-ఎస్.ఎస్ సావర్కర్ జి ఎం జోషి సంపాదకులు ప్రకాశన్ ముంబాయ్ 1967 పేజి 205-206

సాధారణ ఎన్నికల అనంతరం తనకు ఆ యోగం తప్పదని ఆయన ఆశిస్తున్నారు. అయితే ఆయన విశాల లక్ష్యం దీనికన్నా ఎంతో సుదీర్ఘ ఫలితాలకు దారి తీసేది. కేవలం పరిస్థితులు విధించిన అవధుల మూలంగా వున్న తటపటాయింపులను బి.జె.పి.వదిలెయ్యాలని ఆయన కోరుతున్నారు. తన స్వంత హిందుత్వ సిద్ధాంతం ప్రత్యామ్నాయంగా సాహసంతో బహిరంగంగా ముందుకు రావాలని కోరుతున్నారు. ఆ తరువాత ఆయన గాంధీజీ స్థానంలో సావర్కర్‌ను జాతీయ వీరునిగా ప్రకటిస్తారు. "వారికి గల హ్రస్వమైన సైద్ధాంతిక తాత్విక ధోరణి మూలంగా, కొన్ని పార్టీలు, స్వాతంత్ర్య సమర వీరులను ఒక ప్రత్యేక పార్టీ లేదా కుటుంబపు సొత్తుగా మార్చేశాయి"[10] అని పోర్ట్ బ్లెయర్‌లో అవధులు లేకుండా బాధ వ్యక్తం చేశారు. ఆయన ఆ ఉపన్యాసంలో పేర్కొన్నది కాంగ్రెస్ పార్టీయేననేది స్పష్టమే. సోషలిస్టులు కమ్యూనిస్టులు గూడ ఆ సంస్థలో సభ్యులే. అందుకు వారు గర్వపడతారు. హిందూ మహాసభ సభ్యులు గూడ 1938 వరకు అందులో భాగమే. అప్పుడే మతతత్వ సంస్థలతో ద్వంద్వ సభ్యత్వం నిషేధించింది. స్వాతంత్ర్యోద్యమంలో కాంగ్రెస్ వాదులు జైలు కెళ్లగా హిందూ మహాసభ బ్రిటిష్ వారితో షరీకైంది. కాంగ్రెస్ భారత జాతీయతకై పోరాడింది. "రాజకీయాలను హిందుతత్వంతో నింపండి. హిందూ డమ్‌ను సైనికీకరించండి" అనే నినాదాన్ని సావర్కర్ ప్రబోధించారు. అద్వానీ, ఇతర సావర్కర్ భక్తులూ తమ వీరునికి 'తగిన గుర్తింపు రాలేదు' అని వాపోతుంటారు. అయితే ఈ మాటలు సావర్కర్, ఆయన అనుచరుల దేశభక్తి, త్యాగాలను దేశం దృష్టికి తెచ్చేందుకు మాత్రమే అంటున్నట్లు చెపుతుంటారు. అయితే ఈ ప్రయత్నం ఎన్నో యిబ్బందులతో కూడుకున్నదనే విషయం మనకు తెలుసు. నిజం బహిర్గతం కావడమే ఆ యిబ్బంది.

## హిందూత్వపు కౌగిలిలో ఒదగడం

ఆర్.ఎస్.ఎస్ వాణి ది ఆర్గనైజర్. ఒక వార్త ప్రచురించింది. 1991 మార్చి 13న "అపూర్వమైన రీతిలో" అనేక మంది నాయకులు, మేధావులు సావర్కర్‌ను జ్ఞప్తి చేసుకొని నివాళినిచ్చారు'.[11] ఈ గుమిగూడిన 'నక్షత్ర మాల'లో ఇతరులతో పాటు ఎల్.కె.అద్వానీ, ఎం.ఎల్.సోంధీ, రామ్ జత్మలానీ, వి.కె.మల్హోత్రా, విజయరాజసింధియా, బాలారావ్ సావర్కర్‌లు వున్నారు. ఆ వార్త ఒక్క వాక్యంలో ఆనాటి సభలో అద్వానీ అణి ముత్యాన్ని ప్రకటించింది. 'అద్వానీజీ ఆయన రచనా పాటవాన్ని, దేశభక్తిని వివరించారు'. 'తన యుక్త వయసు నుండే సావర్కర్‌ను ఆరాధించానని' అద్వానీ పోర్ట్ బ్లేయర్‌లో అన్న మాటలు గుర్తు చేసుకుందాం. కాని 1991 వార్తలో ఆ విషయం లేదు. ఈ విషయం తగు సమంలో ప్రకటించేందుకు ఒక మహర్షిలా తన గుండెల్లో గుప్త పరచారేమో!

ఎట్టకేలకు సావర్కర్‌కు 'న్యాయం' సమకూర్చారు. కాని ఆ సమకూర్చిన మార్గం, తమ మానసిక సంస్థ ఆర్.ఎస్.ఎస్, దాని వీరుడు సావర్కర్ గూడ ప్రవచించిన హిందూ

---

10 ది స్టేట్స్ మెన్ మే 5.

11. ఆర్గనైజర్ 1991 జూన్ 2

రాష్ట్ర లక్ష్యంవైపు అత్యంత గోప్యంగా, మోసపూరితంగా సాగిందో తెలిపే ప్రత్యేక శైలి.[12]

జనతా పార్టీలోనూ, ఆర్.ఎస్.ఎస్.లలో ఒకేసారి ద్వంద సభ్యత్వం విషయమై జనతా పార్టీలో 1980లలో వివాదం తలెత్తింది. ఆ సంవత్సరం ఏప్రిల్ నెలలో జనసంఘీయులు జనతాపార్టీ నుండి రాజీనామాలు చేశారు. వారు ఆ తరువాత నిజాయితీగా పాత జనసంఘ్‌ను పునరుద్ధరించడం సవ్యమైన మార్గం. అయితే వారలా చేయలేదు. ఆ పేరు బురదకొట్టుకపోయిందని వారికి తెలుసు. జనసంఘ్‌ను పునరుద్ధరించడానికి మారుగా జయప్రకాష్ నారాయణ సంస్థాపించిన జనతాపార్టీ పతాకచ్ఛాయలను వారు ఎంచుకున్నారు. ఆ ఎంపిక ఒక అసత్యం. ఐదేళ్ల అనంతరం 1985 జూలై 20న భోపాల్‌లో తమ పార్టీలో భావసముదాయంలో ఎలాంటి సంక్షోభం వుందని వాజ్‌పేయి నిరాకరించారు. "మేము అసలు జనసంఘ్ నుండి ఎప్పుడు దూరమైనాము?"అంటూ ఎంతో ఉద్వేగంతో ప్రశ్నించారు.[13]

అయినా అంతకుముందు ఐదు సంవత్సరాల క్రితం 'డిబోనాయర్' పత్రికకు ఎంతో స్పష్టతనిచ్చే ఇంటర్వ్యూ యిచ్చారు. బిజెపి జనసంఘ్‌కు భిన్నమైంది అని చెప్పారు.

> *హిందూ పాక్షికతతో...జనసంఘ్ ఇంచుమించు ఒక ప్రతిపక్ష గ్రూపుగా పనిచేస్తుండేది. అందులో తప్పేమీ లేదు. ఎందువల్ల నంటే భారత సమాజంలోని అన్ని సెక్షన్ల చట్టబద్ధ ప్రయోజనాలను పరిరక్షించి, ప్రోత్సహించాలి. కాని జనసంఘ్‌కు ఒకరకమైన అభిప్రాయం వుంది. ఎందువల్లనంటే అది 1951లో ఏర్పడింది. డాక్టర్ ముఖర్జీ దాని వ్యవస్థాపకుడు గనుక. దేశ విభజనానంతరం మేము వెంటనే 370 రాజ్యాంగ నిబంధనను రద్దు చేయాలనే ఉద్యమం చేపట్టాము. (కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను యిచ్చే నిబంధన ఇది. "కొంతవరకు ఆర్.ఎస్.ఎస్.తోగల సంబంధం" అందుకు దోహదం చేసిన ఒక కారణం.*

*ఆ పత్రిక సూటిగా వున్న ఒక ప్రశ్నను వేసింది.*

డిబోనార్ : గాంధీజీ హత్యా?

వాజ్‌పేయి: ఔను. ఆ పూర్వరంగమంతా '

'మైనారిటీలకు ఇప్పుడు మరింతగా ఏ మేరకు అంగీకృతమౌతారు?"

"ఇది మైనారిటీలకు మరింత అంగీకృతమయ్యే సమస్యకాదు. మెజారిటీ ప్రజలకు

12. ఈ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకునేందుకు హిందూ రాష్ట్ర దర్శనం అనే పేర హిందూ మహాసభ వేదికలనుండి వి.డి. సావర్కర్, ఎల్ జి భేర్ ల అధ్యక్షోపన్యాసాలు చూడండి ముంబాయి-1949 ప్రచురణ - ఇకపై హెచ్.ఆర్.డి.గా ఉల్లేఖనలలో పేర్కొంటాము.

13 ఆర్ ఎస్ ఎస్. అండ్ బిజెపి, ఎడివిజన్ ఆఫ్ లేబర్ - రచన పేజీ నుంచి - లెఫ్ట్ వర్డ్ బుక్స్ న్యూఢిల్లీ రెండవ ముద్రణ-2001 పేజీ 62. 1980లలో 'గాంధీయన్ సోషలిజంలో నుండి 1990 హిందూత్వకు పరిణామం చెందిన క్రమానికి 59-66 పేజీలు చూపండి.

అంగీకారయోగ్యం కావడమనేది ఈనాటి సమస్య"అని వాజ్‌పేయి సమాధానమిచ్చారు.[14] జనసంఘ్ లాగే బిజెపి గూడ హిందూ ఓటను పొందేందుకే వెంపర్లాడింది. హిందూత్వ, సావర్కర్‌లను పేర్కొనకపోవడానికి ఒక కారణం. "గాంధీజీ హత్య" "అపాత పూర్వరంగం"ఎస్.పి. ముఖర్జీతో కలసి ఒక కారణం.

ఈ పయనంలోని ప్రధాన ఘట్టాలను గుర్తుంచుకోండి. 1980 డిసెంబరు 28న ముంబాయిలో బిజెపి ప్రధమ విస్తృత సదస్సు జరిగింది. "సానుకూల లౌకికతత్వం"విలువల ప్రాతిపదిక రాజకీయాలతోపాటు "గాంధేయ సోషలిజా"న్ని తన ఐదు వాగ్దానాలు, కట్టుబాట్లుగా ఆ పార్టీ ఆ సదస్సులో ప్రకటించింది. 1985లో బిజెపి జాతీయ కార్యవర్గం 'గాంధేయ సోషలిజం'ను విసర్జించింది. అయితే జాతీయ కౌన్సిల్ దానిని పునరుద్ధరించింది. దాన్ని జనసంఘ్ అధ్యక్షులు దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన 'ఇంటెగ్రిల్ హ్యూమనిజం'తో సమ్మిళ్రిత పరచింది. 1989 జూన్ 11న పాలంపూర్‌లో బాబ్రీ మసీదుపై చేసిన తీర్మానంలో సహితం హిందూత్వ ప్రస్తావనే లేదు. సోమనాధ్ దేవాలయం నుండి అయోధ్యకు తన రధయాత్రను ప్రారంభించే ముందు 1990 సెప్టెంబరు 24న అద్వానీ ఇలా అన్నారు. "ఈ సమస్య మూలంగా నేను సిద్ధాంత రీత్యా అన్ని రాజకీయ పార్టీలకు వ్యతిరేకమైనాను. అన్ని రాజకీయ పార్టీలు ఒకే రకంగా ఆలోచిస్తున్నాయి. సమస్య స్పష్టంగా వివరింపబడింది. అది రామజన్మభూమి సమస్యకాదు. కుహనా లౌకిక లౌకిక వాదానికి వ్యతిరేకంగా సాగు మహా సమరం. హిందూత్వ పరిరక్షణకు సాగే మహామేధం. గాంధీ-నెహ్రూల భావోద్వేగాలను (ఈథోస్)ను బద్దలు చేయడమే దాని లక్ష్యం. 1885లో కాంగ్రెస్ ఏర్పడిన నాటి నుండి పరిణామం చెందిన భావ సముదాయం ఇది. ప్రత్యామ్నాయ భావసముదాయం ఏర్పర్చే లక్ష్యం."

అయినా 1989లో గాని 1991లో గాని బి.జె.పి ఎన్నికల ప్రణాళికలలో సహితం హిందూత్వం ప్రస్తావనలేనేలేదు. మొదటి సారి 1996లో దాన్ని చేర్చారు. 1998లోనూ కలిపారు. దాని సృష్టికర్త సావర్కర్‌ను 2002లోనే కీర్తించారు. ఇప్పుడు సావర్కర్ రంగ ప్రవేశం చేశారు. ఆయన శిష్యుడు గాంధీజీ హంతకుడు నాధురాం గాడ్సే కీర్తనకు మరెంతో కాలం పడుతుందా? అతన్ని సంఘ్‌పరివార్ ఎప్పుడు పొగుతుంది? హిందూ రాష్ట్రం ఏర్పర్చిన తరువాతనా? అది కనిపించేటంత అసాధ్యం అనిపించడం లేదు. బ్రిటన్‌లోని సంఘ్‌పరివారం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంది. గాడ్సే దృక్పధాన్ని కార్యకలాపాలను ముందుకు తేవాలని తీర్మానించింది. అని హిందూ పత్రిక వార్త ప్రచురించింది. జాతి వ్యతిరేక ముల్లా-కమ్మీలను సవాలు చేయాలని గూడ తీర్మానించారు.[15] ముస్లింలకు, కమ్యూనిస్టులకు వారు ప్రయోగించే పదమే ఇది. బి.పిన్ పటేల్ అనే ఆయన కరుడు గట్టిన హిందూత్వ కార్యకర్తం ఉప ప్రధాని ఎల్,కె. అద్వానికి అతి సన్నిహితుడని ప్రతి. ఆయన సంఘ్‌పరివార్ సభ్యులకు ఒక మెయిల్ పంపారు. "ప్రతి నెత్తుటి బొట్టుకు ప్రతికారం చేయాలి. ఇందుకు ఎంత మూల్యం

14. డిబొనాయర్ - ఆగస్టు 1980

15. 'హిందూ' ఆగస్టు 16-2-2002

చెల్లించేందుకైనా మనం సంసిద్ధం" అని రాశారు. అంతేగాదు... మత ప్రేరిత టెరరిస్టు లందరినీ మాంసం ముద్దలు చేసిన తరువాతనే గాంధీజీలో గొప్పతనం చూడగలం. ఆ లక్ష్య సాధన వరకూ మనం గాడ్సే దృక్పథాన్ని కార్యకలాపాలనే ప్రబోధిస్తాము అని కూడా అందులో రాశారు. ఈ కృషికి అడ్డంకులు కల్పించేందుకు ఏ గాంధీ అయినా తలెత్తితే, ఆ గాంధీని మన దారి నుండి తొలగించాల్సి వుంటుంది. ఇది ఒక చర్చా బోర్డు మాటలుగా చెప్పారు.

గాంధీజీ గురించి సంఘ్‌పరివార్ ఎప్పుడు పరస్పర విరుద్ధ భావాలే వ్యక్తం చేస్తుంది. గాడ్సేని ఖండించమంటే ఇబ్బందిగా ముఖం పెడుతుంది. హత్యను ఖండిస్తారు. హంతకుడిని ఖండిచరు. 'గాంధీ, గాడ్సే లిద్దరూ ఐక్య భారత దేశమనే ఒకే రాజకీయ తాత్వికత కలిగివుండేవారు.[16] అని 1981 ఏప్రిల్ 13న కొచ్చిన్‌లో రామ్ జెత్మలానీ తాత్వికతతోనే అన్నారు' ఆయన ఆ పార్టీ ఉపాధ్యక్షుడు. మొదటిది- గాంధీ, గాడ్సేల 'రాజకీయ తాత్వికత' భిన్నమైనది. కేవలం ఐక్య భారతదేశం అనే విశ్వాసం (రాజకీయ తాత్వికత కాక) అని మాత్రమే రామ్ జత్మలానీ అభిప్రాయమైనా, లక్షలాది మంది ఈ విశ్వాసం కలిగివున్నారు. అందువల్ల గాడ్సేని ప్రత్యేకించి పేర్కొనవలసిన అవసరమేమిటి? సమాధానం అతి సులభం. అతను చేసిన నేరపు తీవ్రతను తగ్గించి, అతనిపట్ల అనుకూలభావాలు ఏర్పర్చడం.[17] ఇతరులు ఇంత సూటిగా మాట్లాడరు. తొమ్మిది సంవత్సరాల క్రితం ఆర్.ఎస్.ఎస్. అధికార పత్రిక ఆర్గనైజర్ గాడ్సేని గుర్తు చేసింది.. నెహ్రూ అనుసరించిన పాకిస్తాన్ అనుకూల వైఖరిని సమర్థిస్తూ గాంధీజీ ఉపవాస దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో ప్రజా ద్వేషాన్ని తనపైకే మళ్లించుకున్నారు."[18]– ఇవీ ఆ పత్రిక వాడిన మాటలు ఇది ఎంత తేట తెల్లంగా వున్నాయి! కాబట్టి గాడ్సే 'ప్రజా' ప్రతినిధి' ఆయన చేసిన హత్య 'ప్రజాద్వేష' ప్రకటన. 1961లో దీనదయాళ్ ఉపాధ్యాయ ఇలా అన్నారు. "గాంధీజీ పట్ల మనకుగల గౌరవం గొప్పదే. కాని ఆయనను జాతిపిత అనడం మానండి. మన జాతీయతకు పాత పునాదిని అర్థం చేసుకుంటే జాతీయ అంటే హిందూ యిజం తప్ప మరేదీ కాదని స్పష్టమౌతుంది"[9]

ఎక్కడైతే బి.జె.పి ఊగిసలాట ప్రదర్శిస్తుందో అక్కడ దాని మిత్రుడు బాలథాకరే తనస్వభావానికి అనుగుణ్యంగా కుండ బద్దలు కొట్టినట్లు, మొరటుగా చెప్పేస్తాడు 1991 మే 16న పూనేలో ఆయన ఇలా అన్నారు. "నాథూరాంను చూచి మనం గర్వపడుతున్నాం. రెండవ విభజన నుండి అతను ఈ దేశాన్ని రక్షించాడు? 'నాథూరాం కిరాయి హంతకుడు కాదు. గాంధీజీ జాతికి చేసిన ద్రోహంతో అతను కద్దుడైనాడు. ఏ వ్యక్తి నైనాసరే హత్య

---

16 టైమ్స్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 14-1981

17 తన పార్టీ ఉపాధ్యక్షుని అభిప్రయాలను ఏ బి జె పి నాయకుడూ ఖండించకపోవడం అసక్తి కరమే కాదు. విషయాన్ని బహిర్గత పరుస్తుంది కూడా

18. ఎడిటోరియల్, ఆర్గనైజర్, జనవరి 11 1970 అప్పుడు ఆర్గనైజర్‌కు కె. ఆర్. మాల్కాని ఎడిటర్‌గా ఉండేవారు ఆ తర్వాత అయన బిజెపి ఉపాధ్యక్షుడయ్యారు

19. నూరాని ఆర్ ఎస్.ఎస్ అండ్ బి.జె పి పేజి 51)

చేయడం "దుర్మార్గమైన చర్యే. దానిని ఖండించాల్సిందే. కాని అందుకు కారణం చూడాలి. హిందూత్వ విధానం మాత్రమే మన దేశాన్ని వినాశనం నుండి రక్షించగలదు."[20]

ఇది చెప్పింది ఒక ఎన్నికల సభలో. అప్పటికి బి.జె.పి. శివసేనతో ఎన్నికల మైత్రిలో వుంది. అందువల్ల నాలుగు రోజుల అనంతరం బి.జె.పి. ప్రధాన కార్యదర్శి ప్రమోద్ మహాజన్‌ను పై ప్రకటనపై వారి అభిప్రాయం ఏమిటని ప్రశ్నించారు. ఆయన "ఆ మాటలు ఖండించేందుకు నిరాకరించారు' తమ పార్టీ 'థాకరే మాటలను సమర్థించదు, ఖండించదు. హింస అసమర్థనీయం'[21] అలాగే అద్వానీ సహితం హత్యను అత్యంతహీనమైన నేరాన్ని' అని వర్ణించారు. కాని థాకరే మాటలను ఖండించేందుకు నిరాకరించారు.[22] తన వ్యాఖ్యలను ఆమోదించలేకపోతే ఎన్నికల ఒప్పందం రద్దు చేసుకోమని బాల్‌థాకరే బి.జె.పి.ని సవాలు చేశారు. ఇందులో ఆశ్చర్యమేముంది! ఈ విషయంతో "టైమ్స్ ఆఫ్ ఇండియా" తృప్తి పడలేదు. 'బి.జె.పి. ఎన్నికల సభలో థాకరే ఈ మాటలు అన్నారు. అందువల్ల బి.జె.పి. తన సమాధానంలో మరింత ముందుకు పోవాలి'[23] బి.జె.పి. ద్వంద్వ ప్రమాణాలకు ఆ పత్రిక ఆశ్చర్య పడవలసిన అవసరంలేదు. అంత క్రితం రెండు సంవత్సరాల నాడు అదే పత్రిక తన సంపాదకీయంలో ఇలా రాసింది. 'శ్రీ అద్వానీ' భారతమాత' నినాదంపై ఆధారపడడమేగాక, మహాత్మాగాంధీని జాతిపితగా నిరాకరించే వరకూ వెళ్లారు'[24]

## సావర్కర్ రాజకీయ జీవితం

గాంధీజీ ఒక వీరోచిత వ్యక్తి. కాని బి.జె.పి., ఆర్.ఎస్.ఎస్ నాయకుల నుండి ఆయనకు గొప్ప పొగడ్తలు రావు. కాని వారు సావర్కర్‌ను మాత్రం ఆకాశానికెత్తుతారు. ఆయన గురించి ఆయన సమర్థకులు చెప్పేవాటిని అదే మాటల్లో ఆమోదించినా, ఆయనలో వీరత్వం ఏమి వుంది? మహత్తర జాతీయ వాదమా? ఉన్నతమైన దూర దృష్టా? ఎడతెగని త్యాగమా? సాహసమా? అత్యున్నత మేథో శక్తా? ఉన్నత స్వభావమా? చదరంగ సాదృశ్యంగా సాగిన ఆయన జీవిత మంతటిలో ఏ ఒక్క దశలోనూ ఈ లక్షణాలేవీ కనిపించవు. లండన్‌లో తన ప్రారంభ జాతీయతా దశలో సహితం, ఆయన జీవితం దోష భూ యిష్టమే. ఈ మధ్యనే న్యూఢిల్లీలో అద్వానీ సావర్కర్ పేర ఒక పార్క్ ప్రారంభించారు. ఆసందర్భంగా సావర్కర్ చాల గొప్ప స్వాతంత్ర యోధుడని, విప్లవకారుడని, ఆయన విప్లవ కార్యకలాపాల మూలంగా ఆయనను అండమాన్లకు పంపారని అద్వానీ అన్నారు.[25] అయితే ఇది ఏమాత్రం నిజం కాదు. ఒక క్రూరమైన, ఉద్దేశ్య పూర్వకమైన హత్యలో చేతులు కలిపినందుకు పడిన

---

20, ది టైమ్స్ ఆఫ్ ఇండియా మే 18 1991
21. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మే 21-1991
22. సండే అబ్జర్వర్ జూన్2-1991
23. సంపాదకీయం - టైమ్స్ ఆఫ్ ఇండియా మే 21-1991
24. టైమ్స్ ఆఫ్ ఇండియా - అక్టోబరు 17, 1989
25 ది స్టేట్స్‌మాన్ ఆగస్టు 11-2002

శిక్ష అది. మరొక హత్యను ప్రేరేపించిన కేసులో కొద్దిపాటిలో శిక్ష తప్పించుకున్నారు. ఈ రెండు సందర్భాలలో అతను తుపాకీ చేతపట్టలేదు. నిజానికి తాను దోషిగా నిలిచిన ఏ హత్య కేసులోనూ ఆయన ఏమీ చేయలేదు. ప్రతి సందర్భంలో నూ హంతకుని వెంటబడి ప్రోత్సహించాడు. తన జోక్యం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఇది ఇతర విప్లవకారులకు పూర్తిగా విరుద్ధమైన పద్ధతి. వారు అవసరం వచ్చినప్పుడు తుపాకీ చేతపట్టేందుకు ఏమాత్రం భయపడలేదు.

ఒక సహేతుకమైన, ఆధార సహితమైన సావర్కర్ జీవితం ఇంకా ప్రచురించలేదు. ధనంజయ కీర్ రాసిన జీవిత కథేఇప్పటివరకు ఇంగ్లీషులో ప్రామాణిక మైందిగా భావించవచ్చు. అయితే అది కారణజన్ములను కీర్తించిన రీతిలో సాగింది. సావర్కర్ 83 సంవత్సరాల వయసులో 1966 ఫిబ్రవరి 26న మరణించారు. ఒక సంవత్సరం తిరిగేలోగా ధనంజయ కీర్ వీరసావర్కర్ అనే పేర రెండవ ముద్రణను ప్రచురించారు.[26] ఆ ప్రచురణకు ఆయనే రాసిన ఉపోద్ఘాతంలో 'పరిశోధన ద్వారా నేను సంపాదించగలిగిన కొత్త సమాచారం, కొత్త వాస్తవాలు సావర్కర్ దయతో స్వయంగా నాకు లభ్యం చేసిన కొత్త విషయాలు, ఆయనతో ఇంటర్వ్యూలలో సేకరించిన కొత్త విషయాలను చారిత్రక క్రమంలో వాటి వాటి సక్రమ స్థానాలలో పొందుపరచాను.' అని రాశారు. తన మరణానంతరమే వాటిని ప్రచురించాలని సావర్కరే విధి నిషేధం విధించాడేమో తెలియదు. లేకుంటే రెండు ముద్రణలకు మధ్య పదహారు సంవత్సరాలు ఎందుకు ఆగాలో అర్థంకాదు. ఈ అదనపు సమాచారంలో అనేకం సావర్కర్‌ను తక్కువ చేసి చూపేవేననే విషయం మనం గమనించాలి. 1909లో మదన్‌లాల్ డింగ్రా విలియం కర్జన్ వైలేని హత్య చేశారు. ఆ విషయం స్పష్టం చేసే ఒక కీలక వాక్యాన్ని కీర్ వదిలేశారు. అలాగే 1931లో వి.జి.గోగేట్ చేసిన హత్యా ప్రయత్నం సందర్భంలోనూ కీర్ అలాగే చేశారు. అలాగే సావర్కర్ 'భగవంతుని నమ్మేవాడు కాదు' అనే విషయాన్ని గూడ కీర్ మొదటి ముద్రణలో చేర్చకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ఈ విషయం 1950 తరువాతే కీర్ కనుక్కున్నట్లు భావించలేము. సావర్కర్ అనుచరులలో సనాతనులు గాయపడతారనే ఈ విషయం దాచి పెట్టారనేది స్పష్టం. అయితే ఇలా విషయాలను చాటు చేయడం చరిత్రకారుని మీదగాని, ఆ వ్యక్తి మీదగాని చాల హీనమైన అభిప్రాయం కలిగిస్తాయి. అయితే గాంధీజీ హత్యలో కుట్ర కోసం తనపై ప్రాసిక్యూషన్‌ను నివారించేందుకు రాజకీయ సన్యాసం తీసుకుంటాననంటూ 1948 ఫిబ్రవరిలో సావర్కర్ సంసిద్ధత వ్యక్తం చేయడాన్ని కీర్ రెండు ముద్రణలలోనూ దాచిపెట్టారు.

ఇది అన్నిటినీ మించిన అప్రతిష్ఠాకరమైన విషయం. ఈ విషయాలన్నిటినీ మరింత వివరంగా తరువాత పేజీలలో పేర్కొంటాము. అయితే సావర్కర్ ప్రపంచ దృక్పథం, రాజకీయ జీవితం పరిణామం చెందిన విధం పరిశీలిద్దాం.

---

26. ధనంజయ్ కీర్, వీర్ సావర్కార్ పాపులర్ ప్రకాశన్, బొంబాయి, 1966 ఈ పుస్తకం మొదటి ఎడిషన్ సావర్కార్ అండ్ హిజ్ టైమ్ పేరుతో 1950లో ప్రచురితమయింది

మహారాష్ట్రలో నాసిక్‌కు దగ్గరగల భాగూర్ అనే గ్రామంలో, 1883 మే 23న సావర్కర్ జన్మించారు. ఆయన చిత్ పవన్ బ్రాహ్మణుడు. పది సంవత్సరాల వయస్సప్పుడు యునైటెడ్ ప్రావిన్సస్ లోనూ, ముంబాయిలోను జరిగిన మత ఘర్షణల గురించి ఆయన విన్నారు. ఈ విషయం కీర్ ఇలా రాశారు.

> *యునైటెడ్ ప్రావిన్సెస్‌లోనూ, బొంబాయిలోను హిందువులపై సాగించిన దారుణాల వార్తలు ఆయన రక్తాన్ని ఉడికించాయి. తన స్వమతస్తులు ఎదుర్కొన్న బాధలను, మరణాలకు ప్రతీకారం తీర్చుకోవాలని కృత నిశ్చయుడైనాడు. కుర్రవాడైన సావర్కర్, తాను ఎన్నుకున్న కొందరు సహ విద్యార్థులతో కలసిగ్రామంలో వుండే మశీదుపై దాడి చేశారు. ఈ బాల సైన్యం మశీదుపై రాళ్ల వర్షం కురిపించారు. దాని కిటీకులు, పెంకులు బద్దలు కొట్టి విజయవంతంగా తిరిగి వచ్చారు. ఈ మొదటి ఘటనే వినాయక్ ఎంతటి వీరోచిత అంశలో పుట్టాడో చెప్పే నిదర్శనం. ఆయన భవిష్య సాహసోపేత,నాయకత్వ జీవితానికి కీలకం.*[27]

ఆయనకు ఇద్దరు సోదరులు గణేష్ మిత్రమేలా అనే రహస్య సంస్థ. కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. తరువాత దానిని అభినవభారత్ అనే వారు. బార్ పరీక్షలకు చదివేందుకు వినాయక్ లండన్ వెళ్లారు. ఆ సమయంలో ఇతర విద్యార్థులందరిలాగే ఆయన విశాల భావాలుగల బ్రిటిష్, ఇండియా రాజకీయ వ్యక్తులతో ఆయన సంబంధాలు పెట్టుకున్నారు. 1909 అక్టోబరు 24న జరిగిన దసరా సమ్మేళనానికి గాంధీజీ అధ్యక్షత వహించారు. అందులో సావర్కర్ ఉపన్యసించారు. హిందూస్థాన్‌కు హిందువులు గుండెకాయవంటివారు.. అయినా భిన్నరంగుల మూలంగా ఇంద్రధనుస్సు సౌందర్యం తగ్గదు, సరికదా పెరిగినట్లే హిందూస్థాన్ గూడ ముస్లిం, పార్శీ, యూదు మొదలైన ఇతర నాగరికతలలో గల ఔన్నత్యాన్ని తనలో ఇముడ్చుకొని భవిష్యత్ ఆకాశంలో మరింత సౌందర్యవంతంగా దర్శనమిస్తుంది[28] అన్నారు.

## రెండు హత్యల కథ

ఈలోగా భారత దేశంలో అభినవ భారత్ శాఖలను కనుగొన్నారు. బాబారావ్ అరెస్టు తరువాత మహారాష్ట్రలో కొన్ని చిన్న బాంబుఫ్యాక్టరీలు, రహస్య స్టోర్లు బయటపడ్డాయి. రాజుగారికి వ్యతిరేకంగా సాగే సమరానికి సహాయ పడుతున్నాడనే నేరంపై 1909 జూన్ 8న బాబారావ్‌కు యావజ్జీవ శిక్ష విధించారు. ఢిల్లీలో ఇంటెలిజెన్స్ బ్యూరో టెర్రరిజం ఇన్ ఇండియా 1917-36 అనే సంకలనంలో ఇలా పేర్కొన్నారు. 'కొద్ది రోజులలోనే అతని సోదరుడు, వినాయక్ సావర్కర్, లండన్‌లోని ఇండియా హౌస్‌లో అత్యంత రాజద్రోహకర

---

27 కీర్-వీర సావర్కార్ - పేజి 4

28 రాబర్ట్ పాయనే - ది లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ దీ బోడ్లేహెడ్ 1969- పేజ 206-207

ప్రసంగం చేశారు. ఈ ప్రసంగం అనంతరం పన్నెండు రోజులకు ఇండియన్ ఆఫీసులో రాజకీయ ఏ.డి.సి అయిన కల్నల్ గుర్ విలియం కర్జన్ వైల్ హత్య జరిగింది. నాసిక్ మేజిస్ట్రేట్ (యుం.టి.జాక్సన్) గణేష్ సావర్కార్‌ను విచారణకు ఆదేశించారు. అదే సంవత్సరం డిసెంబర్‌నెలలో జాక్సన్ హత్య జరిగింది. దానిపై కుట్ర కేసు బనాయించారు. ఆ కేసులో ముగ్గురిని ఉరితీశారు. ఇరవైఏడుమందికి జైలు శిక్షలు విధించారు'[29]

ఈ రెండు హత్యలను కొంత వివరంగా పేర్కొనడం అవసరం. వాటితోనే సావర్కర్ 'విప్లవ' కార్యకలాపాలు ప్రారంభమలుపుతిరిగాయి. ఈ కార్యకలాపాల మూలంగానే యావజ్జీవ శిక్ష విధించి సెల్యులర్ జైలుకు పంపారు. యం.ఆర్.జయకర్ 1920లలో హిందూ సంఘటన ఉద్యమం, హిందూ మహాసభల ప్రముఖ నాయకులలో ఒకరు. వినాయక సావర్కర్ 1937 నుండి 1942 వరకు దాని అధ్యక్షులు బాబారావ్, బి.బి.ఖోపాట్‌కర్‌ల విచారణ గురించి జయకర్ తన స్మృతులలో ఇలా రాశారు.

> ఈ రెండు కేసులలో నిందితులు అనుసరించిన వైఖరికి బార్‌లో అంతా గట్టిగా తమ అనంగీకారం తెలిపారు. నేను ఆ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. తిలక్, పరంజపేలపై గతంలో జరిగిన విచారణల సందర్భంగా భారత స్వాతంత్ర్య ప్రయోజనం గాంభీర్యం, సాహసం, విశ్వసనీయతలు ఒక స్థాయిని అందుకున్నాయి. ఈ రెండు కేసుల సందర్భంగా నిందితులు అనుసరించిన వైఖరి ఫలితంగా ఆ స్థాయి అత్యంత దారుణంగా కుంచెపడింది.[30]

1909 జూలై 1న మదన్‌లాల్ ధింగ్రా తుపాకీ కాల్పులకు విలియం కర్జన్ వైలే నేలకొరిగాడు. అతని ప్రాణాన్ని రక్షించే ప్రయత్నంలో డాక్టర్ కావాస్ లాల్ కాకా గూడ మరణించారు. నేషనల్ ఇండియన్ అసోసియేషన్ వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో లండన్‌లోని హాల్ ఆఫ్ ఇంపిరియల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ హత్యలు జరిగాయి. ఈ సందర్భంగా కీర్ వివరణ ప్రత్యేకించి గమనించవలసివుంది. (మదన్‌లాల్) సావర్కర్‌కు అంకిత భావంగల అనుచరుడు...అయితే హత్యకు కొన్ని రోజుల ముందు ధింగ్రా అమరత్వానికి సమయం నిజంగా ఆసన్నమైందా అని తన నాయకుని అడిగాడు. 'ఒక అమరుడు కృతనిశ్చయుడై, సంసిద్ధుడు కావడమే అమరత్వానికి సమయం ఆసన్నమైందనే అర్థం'... అని నీతి బోధ వంటి స్ఫూర్తితో సమాధానం యిచ్చారు సావర్కర్ భారతదేశ పూర్వ వైస్రాయి లార్డ్ కర్జన్ ధింగ్రే హత్య తక్షణ లక్ష్యం.[31]

అతను కాకతాళీయంగా తప్పుకున్నాడు. ఐతే ఆ తరువాత లక్ష్యం.

---

29 టెర్రరిజం ఇన్ ఇండియా 1917-1936 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెస్ సిమ్లా 1937 పేజి 118

30 ఎం.ఆర్.జయకర్ ది స్టోరీ ఆఫ్ మై లైఫ్ - ఆశియా పబ్లిషింగ్ హౌస్ 1958 ఒకటవ భాగం - పేజి 103

31. కీర్ - వీర సావర్కర్ - పేజి 49

సావర్కర్ బ్రతికి వుండగా కీర్ చెప్పకుండా వదిలేసిన ఒక భాగాన్ని ఆయన మరణం తరువాత రాబర్ట్ పైనేకి వివరించాడు కీర్:

*నర్ కర్జన్ వైలేని హత్య చేయమని ఒక యువ భారతీయుడిని ఆదేశించిగల శక్తి పరుడని 1909లోనే సావర్కర్ దర్శనమిస్తారు. తన జీవితకథా రచయిత ధనంజయ కీర్‌తో.. ఈ హత్యకు తనకు గల సంబంధాన్ని అందుకు కీర్తి తనదేనని స్పష్టం చేశాడు. మదన్‌లాల్ ధింగ్రాకు ఆయన నికిల్ ప్లేటు రివాల్వర్ యిస్తూ 'ఈసారి విఫలమైతే నీ ముఖం నాకు చూపకు' అని కర్కశంగా చెప్పాడు. ధింగ్రా స్వయం చలన యంత్రంలాగా, అతనిపట్ల అంధ విధేయతతో, భారత స్వాతంత్ర్యోద్యమకోసం తనను తాను త్యాగం చేసుకుంటున్నావనే విశ్వాసంతో ప్రవర్తించాడు. విచారణ జరుగుతున్నంతకాలం సావర్కర్ ధింగ్రాను తానొక అమరుడని, శతాబ్దాల తరబడి జ్ఞాపకం వుంచుకుంటారని నిరంతరం ప్రోత్సహించాడు. ఈ నేరంలో సావర్కర్ హస్తం వుందని లండన్ పోలీసులు గట్టిగా అనుమానించారు. అయితే అతనిని శిక్షించేందుకు తగిన సాక్ష్యాధారాలు లభ్యం కాలేదు. ఆయన చివరకు నాసిక్‌లో జరిగిన జాక్సన్ హత్య విచారణలో శిక్షింపబడ్డాడు. జీవితఖైదు విధించారు.*

*గాంధీజీ 1948 హత్య విషయమై జరిగిన ఎర్రకోట విచారణలో ఈ హత్యోదంతం ఎవరూ ప్రస్తావించలేదు. ప్రేక్షకులుగా కోర్టునిండిన వృద్ధులకు తప్ప ఎవరికీ గుర్తులేదు. అయినా అదొక భూతంలాగ ఎర్రకోట విచారణ కాలమంతా ఆవరించేవుంది. సావర్కర్ గౌరవనీయత పొందాడు. ఆయన నేరాలు ఎంతోకాలం క్రితం జరిగాయి. పేలికలై పోతున్న పాత వార్తా పత్రికలలో వెతికితేనే కనుగొనవచ్చు. సర్‌కర్జన్ వైలే, జాక్సన్‌ల హత్యకు సావర్కర్ బాధ్యుడు. ఆయుధం ఉపయోగించింది మాత్రం ఇతరులు. గాంధీజీ హత్యకు ఆయన రహస్యంగా గాడ్సే, ఆప్టేలతో కలసి కుట్రపన్నాడని, అందువల్ల ఆ హత్యకు ఆయన చట్టబద్ధంగా బాధ్యుడని ప్రాసిక్యూషన్ వాదించింది.*[32]

*కీర్ ఆ తరువాత కాలంలో బహిర్గతం చేసిన విషయం పేనే వ్యాఖకు వివరణ:*

మదన్‌లాల్ ధింగ్రా పూర్తి కథ తెలిసేందుకు చాలకాలం పట్టింది. ధింగ్రా అమాయకుడు అన్న గాంధీజీ ప్రకటనలో కొంత సత్యం వుంది. అతను పూర్తిగా సావర్కర్ అధిపత్యంలో వుండి పోయాడు. తాను చేస్తున్నదేమిటో తనకే తెలియని స్థితి. అనేక నెలలుగా సావర్కర్ అతనికి తరిఫీదు యిచ్చాడు. భారతదేశ ప్రయోజనాల కోసం తనను తాను అమరత్వం పొందేందుకు అతనిని సంసిద్ధ

32. పైనే - లైఫ్ అండ్ డెత్ ఆఫ్ మహాత్మాగాంధీ పే 617-18

> పరుస్తుండేవాడు. (లార్డ్ కర్జన్‌ను చపండంలో) విఫలమైన తరువాత ధింగ్రా సావర్కర్ చేతిలో మరింత కీలు బొమ్మ అయినాడు. అత్యంత చక్కటి అవకాశం జారవిడిచినందుకు సావర్కర్ అతనిని నిందిస్తూనే వుండేవాడు. సర్ కర్జన్ వైలే హత్య దినం ఉదయాన్నే సావర్కర్ ధింగ్రాకు ఒక నికిల్‌పూత వేసిన రివాల్వర్ యిచ్చి, "ఈసారి విఫలమైతే నీ ముఖం నాకు చూకు" అన్నాడు[33]

సావర్కర్ బ్రతికి వుండగా 1950లో ప్రచురించిన జీవిత చరిత్రలో కీర్ ఈ కీలక ప్రకటన చేర్చలేదు. సావర్కర్ మరణానంతరం 1966లో ప్రకటించిన రెండవ ముద్రణలో ప్రచురించాడు.[34] ధింగ్రే అరెస్టు సమయానికి ఆత్మ సమర్ధనకు రాసుకున్న ప్రకటన ఆయన వద్ద దొరికింది. అది రాసింది సావర్కర్.

వెంటనే వైలీ హత్యలో సావర్కర్ షరీకైనాడని అనుమానం తలెత్తింది. ఆ సంవత్సరం చివర నాసిక్ జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ అయిన ఏ.ఇ.టి జాక్సన్‌ను ఒక థియేటర్ వద్ద 1909 డిసెంబరు 29న హత్య చేశారు. హత్య చేసిన అనంతఖాన్ హెరె అరెస్టు అయినాడు. గణపత్ సావర్కర్‌ను 'భయంకరంగా జీవిత ఖైదుకు పంపిన నేరానికి ఆ విధంగా కక్ష తీర్చుకోవడం పూర్తి అయింది' అని కీర్ భావించారు. కాని గణపత్ సావర్కార్‌ను విచారించింది జాక్‌సన్ కాదు.ఆయన అతనినిని సెషన్స్ విచారణకు పంపాడంతే. ఈ హత్యలో హృదయ విదారకమైన అంశం మరొకటివుంది. జయకర్ ఇలా రాశారు:

> *కలెక్టర్ బాక్ సన్ సంస్కృత భాషా పండితుడు. ఆయన భారతీయులను వారి భాషను, సాహిత్యాన్ని ఎంతో అభినందించేవ్యక్తి అని అంతా భావించే వారు. నాసిక్‌లో వుండే అసంతృప్తిని చల్లార్చేందుకు ఆయనను ప్రత్యేకంగా నియమించారని అనుకునేవారు. అత్యంత స్నేహ పూరిత అధికారిగా ఆయన ఖ్యాతి పొందాడు. సనాతన భారతీయ సాహిత్యరచనలపై వత్రాలు రూపొందించడం, వాటిని వివరిస్తూ ఉపన్యసించడం ఆయన కార్యకలాపాలలో భాగం*[35]

కనేహర్ ఆయనను కాల్చినప్పుడు ప్రఖ్యాత మరాఠీ నాటకం శారదను చూచేందుకు ఆయన థియేటర్ వద్ద వున్నారు. కన్‌హరే సాహసి. సైనిక రంగంలో చేరాలని కుతూహలపడేవాడు. ఆయనకు ఆ అవకాశం లేకుండా చేశారు. అతనికెంతో భవిష్యత్ వుంది. మరణ శిక్షతో అ ఆశవహమైన జీవితం అకాలంగా, విషాదకరంగా ముగిసింది. విచారకరమైన విషయమేమిటంటే, మరింత ఆశావహమైన మరొక జీవితాన్ని ఈ ఘటనలు వినాశకర కార్యకలాపాలవైపు మరలించాయి.

---

33. అదే పుస్తకం పేజి 204)

34 కీర్ - వీర సావర్కర్ పేజి 49

35. జయకర్ - స్టోరీ అఫ్ మైలైఫ్ - పేజి 116

## సావర్కర్ ప్రామాణిక రచన

సావర్కర్ "ది ఫస్ట్ ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ - 1857 అనే తన చరనకు అవసరమైన సమాచార సేకరణకు లండన్ ఇండియా ఆఫీసులో నెలల తరబడి చెమటోడ్చి కృషి చేసేడు. అది మొదట 1908లో మరారీ భాషలో ప్రచురించాడు. అప్పటికి సావర్కర్‌కు 24 ఏండ్లు అతని పట్ల భక్తి భావం గలిగిన బార్‌కు, సివిల్ సర్వీసుకు తయారౌతున్న విద్యార్థులు ఇంగ్లీషు అనువాదం చేపట్టారు. 1909లో లండన్‌లో దానిని ప్రచురించారు. వెంటనే ఆ పుస్తకాన్ని నిషేధించారు. నిషేధం 1946లో తొలగించారు. ముంబాయిలో 1947లో ఇంగ్లీష్ అనువాదం ప్రచురించారు.[36] ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ రచనలో కొన్ని భాగాలు నాటి పాఠకులను సహితం కదలించి ఉగ్రూతలూగిస్తాయి. బ్రిటిష్ పాలనా కాలంలో నిషేధించిన ఈ పుస్తకాన్ని రహస్యంగా పంపకం చేసి చదివేవారు. అది ఎంతో వాస్తవమైన ప్రామాణిక గ్రంథం.

సావర్కార్ ఆ తరువాత జీవితం ఆ గొప్ప విజయం పట్ల ఎవరమూ కబోదులంకాకూడదు. సావర్కర్ అందులో తన సహచర భారతీయులకు హిందూ-ముస్లింలందరికీ అందించదలచిన సందేశంపట్ల మనం అంధులం కారాదు. ఒక మహూన్నత ప్రయోజనం కోసం రాసిన చరిత్ర ఆ పుస్తకం. అయితే ఆ పుస్తకాన్ని జాగ్రత్తగా చదివే పాఠకునికి కొన్ని భాగాలు ఆందోళకరంగా వుంటాయి. ఆయనకు భారతదేశ గతం పట్ల కొన్ని విపరీతమైన భావాలుండేవి. అవి ఆ భాగాలలో కనిపిస్తాయి. మరింత బాధాకరమైనది ఆయనలో కక్ష మారితనం, హింస పట్ల ఆదరణ, ఇవే సావర్కర్ ఆ తరువాత ఎన్నుకున్న జీవిత క్రమాన్ని వివరిస్తాయి.[37] అయితే వైలే, జాక్సన్‌ల హత్యలలో ఆయనకు జోక్యం లేకుంటే బహుశా ఈ మార్గం ఎంచుకుని వుండివుండకపోవచ్చు.

జాక్సన్‌ను హత్య చేసిన అనంత్ కన్‌హరేతో పాటు ఇతర కుట్రదారులు గూడ అరెస్టు అయినారు. వారిద్ద సావర్కర్ రాసిన జాబులు దొరికాయి. కన్‌హరస్త్ర వాడిన బ్రౌనింగ్ పిస్టల్ ఆయన సరఫరా చేసిందని తేలింది. దానితో బొంబాయి ప్రెసిడెన్సీ ప్రభుత్వం ఫుజిటిన్ అఫెండర్స్ యాక్ట్ 1881 చట్టం క్రింద అరెస్టు చేసేందుకు ఒక టెలిగ్రాఫ్ వారంటీ యిచ్చింది. అప్పుడాయన పారిస్‌లో వున్నారు. కాని పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నాడు. 1910 మార్చి 13 లండన్ విక్టోరియా స్టేషన్‌లో ఆయనను అరెస్టు చేశారు. చక్రవర్తికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం, లేదా అలాంటి యుద్ధాన్ని ప్రోత్సహించడం నేరాలు. భారతదేశం లేదా అందులో కొంతభాగంలో రాజుగారి సార్వభౌమత్వం లేకుండా చేసేందుకు

36. స్వాతంత్ర్య వీర సావర్కర్ - ఏ గైడ్ టు ది ఇండియన్ రెవల్యూషనరీ మూవ్ మెంట్ ఈ సంపుటిలో ఇండియన్ దివార్ ఆఫ్ ఇండిపెండెన్స్ - 1857 డెడికేషన్ టు ది మార్టియర్స్ ఆఫ్ 1857 లెటర్స్ ఫ్రం అండమాన్స్ అనే రచనలువున్నాయి సమగ్ర సావర్కర్ వాఙ్మయము - వాల్యూం 5. మహారాష్ట్ర ప్రాంతిక్ హిందూ సభ - పూనే 1963 ఇకపై ఎస్ ఎస్ డబ్ల్యుగా ఉల్లేఖిస్తాము

37. ఈ రచనపై వివరమైన విమర్శ 2వ అధ్యాయంలో యిస్తాము

కుట్ర చేయడం, ఆయుధాలు సేకరించి, పంచడం జాక్సన్ హత్యకు ప్రోత్సహించడం, లండన్‌లో ఆయుధాలు సేకరించి, పంచడం, లండన్ నుండి యుద్ధం చేయడం, 1906 జనవరి నుండి మార్చి వరకు భారతదేశంలోనూ 1908, 1909లలో లండన్ నుంచి రాజద్రోహకర ఉపన్యాసాలు యివ్వడం.

1910 జూలై 8న ఎస్.ఎస్. మోరియా అనే నౌక పాట్‌మోల్‌నుండి ఆయన తప్పించుకున్నారు. అప్పుడా నౌక మార్సెల్స్‌లో నిలిచివుంది. కాని వెంటనే ఫ్రెంచి భూ భాగంలో దొరికిపోయారు. ఈ ఘటన విప్లవకారునిగా ఆయన కీర్తికి నిచ్చింది. 1910 జూలై 22న ముంబాయి తీసుకవచ్చారు. బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ బెసిల్ స్కాట్, న్యాయమూర్తి ఎన్.జి.చంద్ర వర్కర్, న్యాయమూర్తి జాన్ హీటన్‌లతోకూడిన ప్రత్యేక ట్రిబునల్ విచారణ జరిపింది. జోసెఫ్ బాప్‌టిస్టా నాయకత్వాన గట్టి డిఫెన్స్ టీమ్ ఆయన తరపున వాదించింది. 1910 సెప్టెంబరు 15 నుండి ట్రిబునల్ మూడు కేసులు విచారించింది. మొదటి దానిలో సావర్కర్‌తో సహా ముప్పై ఎనిమిదిమంది నిందితులు. రెండవదానిలోను ఆయన వున్నాడు. సహ నిందితుడు గోపాల్‌రావ్ పట్నాగర్. చివరి కేసులో సావర్కర్ ఒక్కడే నిందితుడు. తన భారతీయ సహచరులకు 20 బ్రౌనింగ్ పిస్టల్ పంపినట్లు అభియోగం.[38]

69 రోజులు విచారణ సాగింది. 1910 డిసెంబరు 24న మొదటి కేసులో సావర్కార్‌కు యావజ్జీవఖైదు, ఆయన సర్వ ఆస్తులు స్వాధీనం శిక్ష విధించారు. 1911 జనవరి 23న జాక్సన్ హత్యకేసు విచారణ ప్రారంభమూ వారం తరువాత జీవితకాలం 50 సంవత్సరాలు అండమాన్లలో వుండేలా మరొక శిక్ష విధించారు. సాధారణ ఆనవాయితీ ప్రకారం రెండు శిక్షలు ఒకేసారి అనుభవింపనీయాలనే సహేతుకమైన సావర్కర్ కోరికను సహితం ప్రభుత్వం ఆమోదించలేదు:[39]

బొంబాయి హైకోర్టు చరిత్రకారుడు రాసిన పుస్తకంలో నాసిక్ కేసు పూర్వపరాల గురించి మరింత వాస్తవ చిత్రణ దొరుకుతుంది. శ్రీ పి.బి. దాచ్చా మంచి చరిత్రకారుడు.[40] జయకర్‌లాగే వాచ్చా కూడా జాక్సన్‌కు ఘనమైన నివాళి యిచ్చారు. 'భారతదేశ ఆకాంక్షలపట్ల అతను (జాక్సన్) ఎంతో సానుభూతితో వుండేవాడు' ' సాక్ష్యాధారాలగావున్నాడు. సావర్కర్ (తన ఇద్దరు సోదరులతో సహా) కుట్ర వెనుక మేధస్సు, నాయకుడు, కథానాయకుడు' అని కూడా ఆయన రాశారు.

## క్షమాపణలే, క్షమాపణలు

1911 జూలై 4న అండమాన్ ముఖ్యపట్టణం పోర్ట్ బ్లెయర్‌కు సావర్కర్‌ను

38. కీర్ – వీర సావర్కార్ పేజి 74

39. అదే పుస్తకం పేజీలు 75-87

40 పి.బి.వాచ్చా ఫేమస్ జడ్జెస్ లాయర్స్ అండ్ కేసెస్ ఆఫ్ బాంబే – ఏ జూడిషియల్ హిస్టరీ ఆఫ్ బాంబే డ్యూరింగ్ బ్రిటిష్ పీరియడ్ ఎన్ ఎం త్రిపార్ని బొంబాయి 1962 పేజీలు 292-95.



4572

తీసుకొచ్చారు. ఏడాది నిండకముందే 'దయాబిక్ష కోరుతూ విన్నపం' పంపుకున్నాడు. దాని పూర్తి పాఠం లభ్యం కావడంలేదు. అయితే 1913 నవంబరు 14న పంపిన మరొక విజ్ఞాపనలో మొదటి దాని ప్రస్తావన వుంది.[41] 1913 అర్జీ గవర్నర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హోం మెంబరు రెగినాల్డు క్రాడాక్‌కు పంపారు. "గౌరవనీయులు" అంటూ ప్రారంభమయ్యే విన్నపంలో '1911లో దయాబిక్ష కోరుతూ పంపిన విన్నపాన్ని' గుర్తు చేస్తూ ఈ క్రింది విధంగా వాగ్దానం చేవారు.

ప్రభుత్వం ఏ విధంగా సేవ చేయమన్నా చేస్తాను. ఎందువల్లనంటే నాలో పరివర్తన ధర్మసమ్మతం, వివేకపూరితం. నా భవిష్యత్ ప్రవర్తన సహితం అలాగే వుంటుందని ఆశిస్తున్నాను. నన్ను విడుదల చేయడం ద్వారా వీరు పొందగలిగినంత నన్ను జైలులో వుంచి పొందలేరు. శక్తివంతుడే కరుణామయుడు కాగలడు. అందువల్ల దారి తప్పి ప్రవర్తించిన బిడ్డ తలిదండ్రుల ఆపేక్షవంటి ప్రభుత్వ ద్వారాలకే తిరిగి చేరగలడు.

దయాబిక్ష కోరే మరే అర్జీగాని, క్షమావణ చెప్పేమరే పత్రంగాని ఇంత పాదాక్రాంతంగా, అప్రతిష్టాకరంగా వుండదు. సావర్కర్ మన గౌరవానికి, పొగడ్తకు ఏ మాత్రం అర్హుడు కాడని చెప్పేందుకు ఇదొక్కటే చాలు. తుపాకీ ఉపయోగించేందుకు మరొకరిని అనివార్యంగా వువయోగించుకుంటాడు. ఆ తరువాత తన అకృత్యం నుండి తప్పించుకునేందుకు ఏ హామీనైనా, ఎంతటి క్షమాపణనైనా అత్యంత ఉత్సాహంగా ఇచ్చేస్తాడు. ఆయన కార్యకలాపాలన్నిటా కనిపించే ఈ సామాన్య లక్షణం గమనించినప్పుడు ఈ అనర్హతాభావం మరింతగా పెనవేసుకుంటుంది. ఈ రెండు విజ్ఞప్తుల విషయం భారత దేశంలో ఎవరికీ తెలియదు. తన సోదరుడు నారాయన్ నుండి కూడా దాచాడు.

అలాటివే మరి రెండు హామీ పత్రాలను గుర్తు చేయాలి ఇక్కడ. సావర్కర్‌ను అండమాన్ల నుండి తెచ్చి రత్నగిరి జైలులో వుంచి ఆ తరువాత పూనేలోని ఎరవాడ జైలుకు పంపారు. ఏ షరతుల మీదైనా ఆయనను విడుదల చేయించుకునేందుకు ఆయన, ఆయన కుటుంబీకుల తెగించి చేసిన ప్రయత్నాల ఫలితంగా కీర్ అభివర్ణించిన "సహాయ భూతమైన గాలులు"' సావర్కర్‌కు అనుకూలమైన వైపు వీచసాగాయి. కీర్ ఇలా రాశారు.

> *సావర్కార్‌ను కలుసుకునేందుకు తన సలహాదారులతో కలిసి బొంబాయి గవర్నర్ సర్ జార్జిలాయిడ్ వచ్చారు..... గవర్నర్‌కు, సావర్కార్‌కు మధ్య జరిగిన చర్చల దృష్ట్యా విడుదలకు షరతులు రూపొందాయి. కొద్దిపాటి పదాల సవరణతో సావర్కార్ ఆ షరతులు ఆమోదించాడు. షరతులపై సంతకం చేశాడు. 1924 జనవరి 6న ఎరవాడ జైలు నుండి షరతులతో విడుదల చేశారు.*

41. ఆర్.సి. మజుందార్ పీనల్ సెటిల్‌మెంట్స్ ఇన్ అండమాన్-గెజిటీర్స్ యూనిట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ వెల్ఫేర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా 1975 పేజీలు-211-213.

*షరతులు ఇవి :*

*1. సావర్కార్ రత్నగిరి జిల్లాలో నివసించాలి. ప్రభుత్వం లేదా ఏదైనా అత్యవసర పరిస్థితిలో జిల్లా మెజిస్ట్రేట్ యొక్క అనుమతి లేకుండా జిల్లా సరిహద్దులు దాటరాదు.*

*2. ఐదు సంవత్సరాలపాటు ప్రభుత్వ అనుమతి లేకుండా బహిరంగంగాగాని, ప్రైవేటుగాగానీ ఎలాంటి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనరాదు. ఈ కాల పరిమితి ముగిసిన అనంతరం ప్రభుత్వం తన విచక్షణతో పరిమితి మరింత పొడిగించే హక్కు వుంటుంది.*[42]

కీర్ మరొక పత్రాన్ని పేర్కొనలేదు. అదీ ఇంతే పాదాక్రాంతమైనది. రాసింది సావర్కార్. ఒక విషయపూరితమైన ఒక వ్యాసంలో కృష్ణన్ దూబే, వెంకటేష్ రామకృష్ణనేలు ఇలా రాశారు :

*ఏ మాత్రం సిగ్గులేకుండా సావర్కర్ ఈ షరతులను అంగీకరించాడు. అంతేగాదు. ఆయన దీక్ష అదృశ్యమైందని, మానసిక శక్తి చెదిరిపోయిందని తెలుసుకున్న ప్రభుత్వం, తన కేసు విచారణ సహేతుకంగా జరిగిందని, విధించిన శిక్ష న్యాయమైనదేనని రాయాలని కోరింది. అయితే అలా రాయడం 'విడుదలకు షరతుగా విధించలేదు' అని కూడా తెలియజేసింది. అయినా ఈ ప్రకటన చేశాడు. నా కేసు విచారణ సహేతుకంగా జరిగిందని, నాకు విధించిన శిక్ష న్యాయబద్ధమని అంగీకరిస్తున్నాను. నేను గత కాలంలో చేపట్టిన హింసాత్మక మార్గాలను హృదయపూర్వకంగా విసర్జిస్తున్నాను. నా శక్తికొద్దీ చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించడం నా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాను. భవిష్యత్‌లో నన్ను అనుమతించిన మేరకు సంస్కరణలను విజయవంతం చేసేందుకు సంసిద్ధంగా వున్నాను.'*

ఇక్కడ ప్రస్తావించిన సంస్కరణలు 1918లో వచ్చిన మంటెగూ-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు. భారతీయులను అవి ఎంతో నిరాశపరచాయి.... అలాంటి వాటిని విజయవంతం చేసేందుకు తన శక్తినంతా వినియోగిస్తానని సావర్కార్ అవధులు దాటి వాగ్దానం చేశారు. సావర్కార్ విడుదల కాగానే ఆర్.ఎస్.ఎస్. వ్యవస్థాపకుడు డాక్టర్ కె.బి. హెగ్డెవర్ ఆయనను కలిసేందుకు రత్నగిరి వచ్చారు. ఆర్.ఎస్.ఎస్. సంస్థాపనకు ఆయన హృదయపూర్వక ఆమోదం పొందినట్లు తెలిసింది. 1925 విజయదశమి రోజున ఆర్.ఎస్.ఎస్. ప్రారంభింపబడింది.

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి సావర్కర్ లొంగుబాటు కథకు ఇది చివర కాదు. 1925 ఫిబ్రవరిలో వాయువ్య సరిహద్దు ప్రాంతంలోని కొహాట్ పట్టణంలో తీవ్రమైన

42. కీర్-వీర సావర్కార్ పేజి 149

మతకలహాలు తలెత్తాయి. కొహాట్‌కు చెందిన జీవన్‌దాస్ రంగీల రసూల్ అనే పుస్తకం రాశారు. అందులో మహమద్ ప్రవక్తను తప్పుగా చిత్రించారు. దీనిలో కొహాట్ ఇతర పట్టణాలలో మతకల్లోలాలు తలెత్తాయి. ఆనాటి పంజాబ్ పశ్చిమ ప్రాంతంలోనూ తలెత్తాయి. దేశమంతటా పుకార్లు వ్యాపించాయి. సావర్కర్ చాలా ఆందోళన చెందాడు. దానితో పూనే నుండి ప్రచురింపబడే 'మహారాట్టా' 1925 మార్చి 1న ఒక వ్యాసం రాశారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రసన్నంగా వదిలేయలేదు. 'అలాంటి స్వభావంగల రచనలు భవిష్యత్‌లో చేస్తే, తనను విడుదలను పునఃపరిశీలించేందుకు తగిన కారణంగా భావించబడుతుంది' అని హెచ్చరిక చేసింది. కొహాట్ ఘటనలపట్ల సావర్కర్‌కు గట్టి అభిప్రాయాలు వున్నాయి. అయినా హెచ్చరిక అందగానే క్షణం ఆలస్యం కాకుండా సుదీర్ఘ సంజాయిషీని ప్రభుత్వానికి పంపాడు. ఆ సంజాయిషీ చివరలో తనను తాను వివరించుకునే అవకాశం కలిగించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాడు. భవిష్యత్‌లో సహితం అదే విధమైన దయార్ద్ర హృదయంతో తనపట్ల వ్యవహరించగలదనే ఆశాభావం వ్యక్తం చేశాడు. ఏప్రిల్ 6న రాసిన ఈ ఉత్తరంలో స్వరాజ్యభావంతో తాను ఎలాంటి సంబంధం పట్టుకోనని స్పష్టం చేశాడు. 'స్వరాజ్య అనేపదంనా వ్యాసం మూడవ పేరాగ్రాఫ్ చివర ఒక్కసారే వాడాను. అయితే అది నేను, ఇతరులు స్వరాజ్యాన్ని గురించి ఏమి ఆలోచిస్తారో దానికి సంబంధించిన అంశంగా అది ప్రస్తావించబడలేదు. ఈ విషయం వ్యాసం చదివితే స్పష్టమౌతుంది. అది ఖిలాఫత్ గురించి గాంధీ అతిశయోక్తిగా ఆలోచిస్తున్న విషయ వివరణకు వుద్దేశింపబడింది.'

అయితే ప్రభుత్వం దీనితోగూడ తృప్తిపడలేదు. ఆయన సంజాయిషీ సంతృప్తికరంగా లేదని 1925 మే 6వ తేది అతికఠినంగా, సూటిగా చెప్పింది. "మరాటా 1925 మే 1వ ది సంచికలో మీరు రాసిన వ్యాసం హిందువులు, మహమ్మదీయుల మధ్య భావావేశాలను రెచ్చగొట్టి, ఉద్రిక్తతలను ఎక్కువ చేస్తుందనేది మీకు స్పష్టం. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనను అని మీరు ఇచ్చిన హామీకి విరుద్ధం."

ఈ ఉత్తరం జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా మే 8న సావర్కర్‌కు అందింది. అది అతనికి వణుకు పుట్టించింది. మరునాడే బొంబాయి ప్రభుత్వ ఆంతరంగిక శాఖ డిప్యూటీ కార్యదర్శి డి.ఓ.ఫ్లిమిన్‌కు మరొక వుత్తరం రాశాడు....నా విడుదలకు విధించిన షరతులకు నేను స్వాభావికంగా పెట్టిన అర్థానికి నేను మొదట, ప్రత్యక్షంగా చేసుకున్న వ్యాఖ్యానాలను అనుసరించి మీ వుత్తరం చేరిన మేరికి ముందు రాసిన రాతలు, చేసిన ప్రసంగాలు దయచేసి వ్యాఖ్యానింపవలదని అత్యంత వినయముగా ప్రార్థించుచున్నాను"

మార్చి మే 8 మధ్య తాను చేసిన రచనలు, ప్రసంగాలపై ప్రభుత్వం తనపై ఏదో ఒకరకమైన తీవ్రమైన చర్యకు పూనుకోబోతున్నదని సావర్కర్ భయపడి, వణికిపోయాడు. ప్రభుత్వం ఒక హెచ్చరిక చురకవేసింది. అంతే.

హిందువుల సంక్షేమం అనబడే ఆయన ఆందోళన గాలిలో కలిసిపోయింది.[43]

అతనెంత విధేయుడు, పాదాక్రాంతుడు గూడ అయినా ఉండే కొన్ని సందర్భాలలో తన ముఖ్య ప్రసంగాల సారాంశాన్ని జిల్లా మేజిస్ట్రేట్‌కు ముందుగానే చెప్పసాగాడు. అంత జాగ్రత్తపడ్డాడు. "ఆయన రచన లేదా ఉపన్యాసంలో కేవలం "స్వరాజ్యం" లేదా "రాజ్యం" అనే పదాలను గూడ బ్రిటిష్ ప్రభుత్వం నిరసించసాగింది. అనేకసార్లు తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించింది." అని కీర్ రాశారు.[44] పాపం! కీర్ ఈ విషయం రాసే సమయంలో ఏదో ఒక రోజున ఎవరో ఒక పరిశోధకుడు 1925 ఏప్రిల్ 6న సావర్కర్ రాసిన వుత్తరం కనుగొంటాడని, కేవలం "స్వరాజ్యం" అనేపదం వాడినందుకే సావర్కర్ క్షమాపణ కోరిన విషయం బహిర్గతం చేస్తాడని ఊహించి వుండడు!

## మతావేశపరుని అదృశ్య హస్తాలు

ఐదు సంవత్సరాల కాలపరిమితి మరొక రెండు సంవత్సరాలు పొడిగించారు. తిరిగి 1931, 1933, 1935లలో అలాగే పొడిగించారు. గవర్నమెంట్ అఫ్ ఇండియా 1935 చట్టం 1937 ఏప్రిల్ 1న అమలులోకి వచ్చింది. రాష్ట్రాలకు స్వయం పాలనాధికారం యిచ్చింది. ఈ చట్టం క్రింద రాష్ట్ర అసెంబ్లీలకు జరిగే జనరల్ ఎన్నికల తరువాత ఇతర రాష్ట్రాలలాగే బొంబాయిలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడుతుందని సర్వత్రా భావించారు. కాంగ్రెస్‌కు, బ్రిటిష్ వారికి మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. ఈలోగా ఒక తాత్కాలిక ప్రభుత్వం బొంబాయిలో అధికారం చేపట్టింది. ఖాన్ బహదూర్ ధాంజీ షా కూపర్, హిందూ మహాసభకు చెందిన జమ్నాదాస్ మద్దతుతో అధికారం చేపట్టాడు. వారు 1937 మే 10న సావర్కర్‌ను విడుదల చేశారు

అయితే అంతకుముందే మరో హత్యా ప్రయత్నాన్ని రెచ్చగొట్టాడని అనుమానం ఏర్పడింది. ఇంటెల్‌జెన్స్ బ్యూరో ఇలా వివరించింది:

> *బొంబాయి రాష్ట్రంలో జరిగిన టెర్రరిస్టు నేరాలకు పూనా కూడా ఒక తీవ్రమైన కేంద్రం. సర్ ఎర్నెస్ట్ హాట్‌సన్ రాష్ట్రానికి తాత్కాలిక గవర్నర్. 1931 జూలై 22న ఆయన పూనాలోని ఫెర్గూసన్ కాలేజిని సందర్శించేందుకు పూనా వచ్చారు. వాసుదేవ బలవంత్ గోదాటే అనే విద్యార్థి అకస్మాత్‌గా రివాల్వర్ తీసి, రెండు గుండ్లు పేల్చాడు. గవర్నర్ జేబులో వుండే నోట్‌బుక్‌కు తగిలి ఒక గుండు పక్కకు దూసుకుపోయింది. రెండవది దూరంగా దూసుకుపోయింది. సర్ ఎర్నెస్ట్‌గాయపడలేదు. వెంటనే కదలి, ఆయనపై హత్యా ప్రయత్నం చేసినవాడిని ఆయన ఏ.డి.సి. సాయంతో పట్టుకున్నారు. గోగాటి వద్ద మరొక*

43 కృష్ణనేదూబే-వెంకటేష్ రామకృష్ణన్' ఫార్ ఫ్రం హీరోయిజం ది టీవ్ అఫ్ "వీర సావర్కార్' ఫ్రంట్‌లైన్, ఏప్రిల్ 7, 1995, 1913-1950 మధ్య ఆయన హామీల పూర్తి పాఠాలకు అనుబంధం చూడండి.

44 కీర్-సావర్కర్ అండ్ హాస్ టైమ్స్ పేజీ 180 వీర్ సావర్కర్ పేజీ 192

> *రివాల్వర్ దొరికింది. ఆ తరువాత ఇతర విద్యార్థుల ప్రవర్తన సంతృప్తికరంగా లేదు. గోగాటేను అక్కడ నుండి పోలీసులు తీసుకువెళ్లేటప్పుడు "సిగ్గు" అనే కేకలు వేశారు. అతడు రివాల్వర్, గుండ్లు డెక్కన్ హైద్రాబాద్ నుండి సంపాదించాడు. ఒక భారతీయునికి బదులుగా హాట్సన్‌ను తాత్కాలిక గవర్నర్‌గా నియమించడం పట్ల తనకు వ్యక్తిగత ద్వేషం ఏర్పడిందని, అదే తన ప్రయత్నానికి వెనుకగల వుద్దేశ్యమని చెప్పాడు. గోగెట్‌కు ఎనిమిది సంవత్సరాల శిక్ష విధించారు.*[45]

1948 జనవరి 30న జరిగిన గాంధీజీ హత్యపై రాబర్ట్ పైనే పరిశోధన మూలంగా ఈ క్రింది సమాచారపు కనకపు ముద్ద దొరికింది.

> *జనవరి 26 రాత్రి నాథూరాంగాడ్సే, ఆప్టే, కార్కారేలు బొంబాయి ఊరి చివరవుండే థానే రైల్వేరోడ్ గూడ్సుషెడ్‌లో ఒక రహస్య సమావేశం జరిపాడు. వారు గుసగుసలుగా మాట్లాడుకున్నారు. పాష్వా పోలీసులకు చెప్పివేస్తాడని భయంగా వుందని, తమకు అతి తక్కువ సమయమే వుందని గాడ్సే అన్నాడు. తొమ్మిది, పదిమందితో కలిసి మొదటి దఫా కుట్ర చేయడమే తన దృష్టిలో తప్పు అన్నాడు. ఒక్కరే ఈ చర్యకు పూనుకొని వుంటే మంచిపని, ఆ పని తానే చేయాలనే నిర్ణయానికి ఏనాడో వచ్చానని చెప్పాడు. సావర్కర్ గతంలో ఎవరినైతే హత్యలు చేసేందుకు ఆదేశించాడో ఆ మదన్‌లాల్ డింగ్రా, దాసుదేవరావ్ గోగెటేల గురించి అతను మాట్లాడాడు. మదన్‌లాల్ ధింగ్రా లండన్‌లో సర్‌కర్జన్ వైలీని కాల్చాడు. వాసుశివరావ్ గోగెట్ 1931లో బొంబాయి గవర్నర్‌ను కాల్చాడు. ఆయన బుల్లెట్ ప్రూఫ్ చొక్కా వేసుకొని వున్నందున గవర్నర్ మరణించలేదు. అయితే అప్పటి నుండి గోగెట్‌పేరు హిందూ మహాసభలో అత్యున్నత గౌరవం పొందింది.*[46]

1966 ముద్రణలో "గోగెటే గట్టి సావర్కర్ అభిమాని, తల పొగరు హాట్సన్‌ను కాల్చే కొద్దిరోజుల ముందు అతను సావర్కర్‌ను రత్నగిరిలో కలిశాడు" అని కేర్ అంగీకరించారు.[47] అయితే ఈ విషయం గూడ మొదటి ముద్రణలో లేకుండా దాచారు.

కె.యం. మున్షీ (1937-39) బొంబాయి ప్రెసిడెన్సీలో హోం మినిస్టరు, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్.లపట్ల స్పష్టమైన సానుభూతిగల వ్యక్తి. అలాంటివాడు గోగెటీ గురించి ఏమి చెప్పాడో చదువుదాం:

---

45 ఇంటెలిజెన్స్ బ్యూరో - టెర్రరిజం ఇన్ ఇండియా (1917-36) పేజీ 121.

46. పెనీ - లైఫ్ అండ్ డెత్ ఆఫ్ మహాత్మాగాంధీ పేజీ 63

47 కేర్-వీర సావర్కర్ 1966 పేజీ 191

*వి.బి.గోగెటే, ఒక యువ కాలేజీ విద్యార్థి. వినాయక్ దామోదర్‌కు సావర్కార్‌కు శిష్యుడు. అతని విడుదలకు సంబంధించిన నా సలహా అంగీకరించేందుకు గవర్నర్ యిష్టపడలేదు. నా సలహా పాటించని ఉదంతాలలో ఇది మరొకటి.*

*ఇది వరలో బొంబాయి ప్రభుత్వ హోం మెంబరుగా వుండిన అప్పుడు తాత్కాలిక గవర్నర్ బాధ్యతలో వున్న సర్ ఎర్నెస్ట్ హాట్‌సన్‌పై హత్యాప్రయత్నం చేసినందుకు అతను జీవితఖైదు అనుభవిస్తున్నాడు. లార్డ్ రబాబౌర్న్ నా సలహా ఆమోదించలేదు. "ఒక గవర్నర్‌ను హత్యచేసే ప్రయత్నం చాలా తీవ్రమైన విషయం' అన్నాడు.*

*ఆ సందర్భంలో నేను ఆ విషయమై ఒత్తిడి చేయలేదు. అయితే నేను వెంటనే నాకు మిత్రుడైన సర్‌ఎర్నెస్ట్ హాట్‌సన్‌కు ఒక వుత్తరం రాశాను. గోగెట్ విడుదలకు నాకు సహాయం చేయవలసిందని, అచర్య, కొత్త ప్రభుత్వానికి సహాయకారి ఔతుందని ఆయన దృష్టికి తెచ్చాను. కొన్నాళ్ల తరువాత లార్డ్ బ్రాబౌర్న్ నన్ను పిలిచాడు. గోగెటే విషయం నేను నేరుగా హట్‌సన్‌కు రాసినందుకు ఆయన బాధపడ్డాడు. నా సలహా అంగీకరించేందుకు హాట్‌సన్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని వైస్రాయ్ నుండి ఆయనకు వుత్తరం వచ్చింది.[48]*

*ఒక ముస్లిం మతఛాందసుడు లేదా టెర్రరిస్టు కోసమైతే కె.యం.మున్షీ ఇంత శ్రమ తీసుకొని వుండేవాడు కాదు.*

లారీ కోలిన్స్, దామినిక్ లాపియర్‌ల రచనలను చూస్తే వారికి పోలీసు, ఇంటెలిజన్స్ నివేదికలు అందుబాటులో వున్నవనే విషయం స్పష్టమౌతుంది. అది అందరికీ బాగా తెలుసు. దారు సావర్కర్ చేసుకున్న వివిధ జోక్యాల గురించి ప్రత్యేకంగా గాంధీజీ హత్య కేసులో ఆయన జోక్యం గురించి వివరంగా రాశారు. "ఆయన ఆ తరువాత (విడుదల అనంతరం) పంజాబ్ గవర్నర్ హత్యకు ఏర్పాట్లు చేశాడు" అని పేర్కొన్నారు. కాని సహేతుకంగా ఆలోచిస్తే ఈ మాటలను బలపరిచే ఇతర ఆధారాలు లేవు. బొంబాయి గవర్నర్‌పై విఫలమైన హత్యాప్రయత్నం' గురించీ రాశారు. ఆ విధంగా గోగెట్ ఘటనలో సావర్కర్ షరీకును గురించి–పైనే, కోలిన్స్ లేపియర్ ముగ్గురూ అంగీకరించారు. అతను సావర్కర్ అనుచరుడని మున్షీ పేర్కొన్నాడు. "అండమాన్ దీవులు సావర్కర్‌కు ఒక పాఠం నేర్పాయి. హంతకులతో తన సంబంధాలను అతను అతి జాగ్రత్తగా దాచాడు. దానితో అతనికి వ్యతిరేకంగా పోలీసులు ఏ కేసూ పెట్టలేకపోయారు"అని కోలిన్స్, లేపియర్లు అన్నాడు.[49] అతనొక మొండి ఆవేశపరుడు.

---

48 కె.ఎం.మున్షీ - ఇండియన్ కాన్‌స్టిట్యూషనల్ డాక్యుమెంట్స్ - వాల్యూం -1, పిలిగ్రిమేజ్ టు ఫ్రీడం (1909-1950) భారతీయ విజ్ఞాన భవన్ - 1967 పేజీ 5.

49 లారీ కోలిన్స్ -డామినిక్ లేపియర్ -ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్, వికాస్ 1976 పేజీ 362.

అతని అదృశ్య హస్తాలు కనీసం మూడు హత్యలను నిర్దేశించాయి - కర్జన్ వీల్, జాక్సన్, గాంధీ - అని వారు సావర్కర్‌ను వర్ణించారు. జాక్సన్ కేసులో మాత్రమే సావర్కర్ శిక్ష పొందాడు. ఆయన బ్రతికి వుండగానే ఆయన షరీకు పట్ల అనుమానాలు వున్నా, ఆయన మరణానంతరం విషయాలు బయటపడ్డాయి.

అండమాన్స్‌లో సావర్కర్ ప్రవర్తన గురించి, ఆయన రచనల ఆధారంగానే, తరువాత అధ్యాయాలలో మరింత వివరమైన కథనం అందిస్తాము (3వ అధ్యాయం)హిందూత్వ అనే (1923) ఆయన వ్యాసాన్ని విశ్లేషించి, ఆర్.ఎస్.ఎస్.పై దాని ప్రభావం. బి.జె.పి.పై ప్రభావం, భారత రాజకీయాలలో ఆయన పాత విశ్లేషణ నాల్గవ అధ్యాయంలోనూ, గాంధీజీ హత్యకేసులో ఆయన జోక్యం గురించిన వివరమైన చిత్రణ 5వ అధ్యాయంలో యిస్తున్నారు. ప్రస్తుతానికి ఒక్క విషయం గమనిద్దాం. సుప్రీంకోర్టు ఒకనాటి న్యాయమూర్తి జె.ఎల్.కపూర్ నాయకత్వాన విచారణ కమిషన్ ఆ విశ్వాసానికి ఆధారం వుందని పేర్కొంది. అత్యంత గర్హనీయమైన సాక్ష్యాన్ని పేర్కొన్న తరువాత ' ఈ వాస్తవాలన్నిటినీ కలిపి చూస్తే, సావర్కర్, ఆ పని ముఠా హత్యకు కుట్ర చేశారు అనేందుకు భిన్నమైన సిద్ధాంతాలన్నీ కూలిపోతాయి' అని కమిషన్ చెప్పింది.[50]

1913 నుండి 1950 వరకు గడచి, దాదాపు 40 సంవత్సరాల కాలంలో సావర్కర్ మారలేదు. తన చర్యల ఫలితాలను అనుభవించవలసి వచ్చేసరికి ప్రభుత్వం ముందు సాగిలపడతాడు. ఈ కార్యకలాపాలలో ఎప్పుడు వున్న సామాన్య లక్షణం ఒక్కటే. సావర్కార్ చంపాలని నిర్ణయించుకున్న వారిపై తుపాకీ పేల్చే పనికి మరొకరిని ఉపయోగించడం. కొద్దిపాటి యిబ్బంది ఎదురైతేచాలు అసత్యాలు పలుకుతాడు. నాధూరాంగాడ్సే అతనికి తెలుసు. వారిద్దరు సన్నిహితులు. ఆయనను తెలిసిన వారందరికీ ఈ విషయం తెలుసు. అయినా కేసు విచారణ సందర్భంగా ఈ వాస్తవాన్ని ఆయన నిరాకరించాడు. ఇది ఎంత విశ్వసనీయత! ఈ విషయం కేర్‌గూడ ఆమోదించారు.[51] నాధూరాం సోదరుడు గోపాల్ చెప్పారు. కపూర్ కమిషన్ నిర్ధారించింది.

## ద్విజాతి సిద్ధాంతం

ద్విజాతి సిద్ధాంతాన్ని మొదట రూపొందించిన వాడు సావర్కర్. 1923లో హిందూత్వ వ్యాసంలో ఆయన మొదట రూపొందించాడు. ఆ తరువాత 1937 డిసెంబరు 30న హిందూ మహాసభ అధ్యక్షోపన్యాసంలో ప్రతిపాదించారు. "భారతదేశంలో హిందువులు, ముస్లిం అనే రెండు జాతులు ప్రధానంగా ఉన్నాయి.' ఆ తరువాత ఒక్క సంవత్సరానికి 1938లో ఇండియా హిందుస్తాన్‌లో హిందువులే జాతి. ముస్లింలు ఒక మైనారిటీ తెగ

---

50. రిపోర్టు ఆఫ్ కమిషన్ ఇన్ టు కాన్స్పిరసీ టు మర్డర్ మహాత్మాగాంధీ వాల్యూం 11 పేజీ 303 పేరా 25.106

51. కేర్, వీర్ సావర్కార్ పేజీలు 368-371

(కమ్యూనిటీ)[52]

> *ఆర్.సి.మజుందార్ సంఘ్ పరివార్ అనుకూల సానుభూతి స్పష్టంగా గల చరిత్రకారుడు. భారతదేశంలో మత ప్రాతిపదికగా దేశవిభజన భావం ఏర్పడేందుకు అత్యంత ఎక్కువ బాధ్యత వహించే అంశం ఒకటి వుంది. అది హిందూ మహాసభ....' ఆయన దృష్టిలో సావర్కర్ 'గొప్ప విప్లవ నాయకుడు[53] 'సావర్కర్ నిర్మొహమాట వుపన్యాసాలను ముస్లింలీగ్ తీవ్రంగా పరిగణించింది' అని కూడా రాశారు. 'జిన్నా 1939లో తన ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రవచించాడు. ఆయన ప్రేమించిన దేశాన్ని అది విభజించింది. తను నాయకత్వం వహించిన జాతికి నష్టం చేసింది. ఆయన ఏర్పర్చిన రాజ్యపు భవిష్యత్‌కు చీడపట్టింది. ఈ సిద్ధాంతాన్ని వమ్ము చేస్తూ 1971లో పాకిస్తాన్ బద్దలైంది. ముప్పై సంవత్సరాల అనంతరం గూడ ఆ దేశం పిడివాద మతఘర్షణల గుప్పెట్లో వుంది. 1947లోనే జిన్నాయే తన సిద్ధాంతాన్ని విసర్జించాడు. ద్విజాతి సిద్ధాంతం స్వతసిద్ధంగానే విషపూరితం. రెండు కమ్యూనిటీలు వేరు అనేగాక ఒకదాని కన్నా మరొకటి హీనమైదని వాదించేందుకు అది ఉపక్రమిస్తే అత్యంత అపాయకరమౌతుంది. అదే జీవితమంతా సావర్కర్ విశ్వాసం.*

ద్వేషమనేది అతనికి అత్యంత స్వాభావికం. వేదాంత ఆశ్రమంలో ఒక బహిరంగ సభకు జయకర్ సావర్కర్‌ను ఆహ్వానించాడు :

> *ప్రఖ్యాత ఉపన్యాసకులు అందులో పాల్గొన్నారు. వారిలో, హిందూ మహాసభ నాయకుడైన సావర్కర్ అసాధారణ ఉపన్యాసం యిచ్చాడు. మనం స్వేచ్ఛాయుత జాతి అయ్యే వరకు వినయం, ఆత్మసన్యాసం, క్షమాభిక్ష వంటి అతిమెతక గుణాలను ఆచరించే విషయం ఆలోచించరాదు. అందుకు భిన్నంగా మనం అణచబడి వున్నంత కాలం ద్వేషం, ప్రతీకారం, కక్షసాధించడం వంటి లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలి. మరొక విధంగా చెప్పాలంటే మన మతం మనలో అలవరచిన సద్గుణాలను, స్వేచ్ఛ సాధించుకునే వరకు వాయిదా వేసుకోవాలి.*
>
> *ఇదీ ఆ ఉపన్యాసంలో ప్రధానమైన విషయం. అత్యంత ఆకర్షనీయమైన విధంగా, మంచి పదాలతో ఈ ఉపన్యాసం సాగింది. అయినా ప్రేక్షకులలో అలజడిరేగింది. భారతదేశం స్వేచ్ఛాయుతమయ్యేవరకు ఆనందాలు, నిర్లక్ష్యంగా బతకడం, పాండిత్యపు, పరిశోధనల గౌరవాలను భారతదేశం వాయిదా*

---

52 హెచ్.ఆర్.డి పేజీలు 26, 64

53 ఆర్ సి మజుందార్ (జనరల్ ఎడిటర్) ఎ కె. మజుందార్ (అసిస్టెంట్ ఎడిటర్) స్ట్రగుల్ ఫర్ ఫ్రీడం, భారతీయ విద్యాభవన్, ముంబాయి, 1969, పేజీ 611

వేసుకోవాలని తిలక్ అన్నారు. ఈ మాటలను తప్పుగా అర్థం చేసుకోవడం, చెప్పడం ద్వారా తన వాదనలను సమర్థించారు. అత్యధికులు విభేదించారు. రామకృష్ణుని వున్నత బోధనలను ప్రచారం చేయాలనే ప్రధాన వుద్దేశ్యంతో ఆ సమావేశం ఏర్పాటైంది. దేశభక్తి పేరుతో విద్వేషపూరితమైన ప్రతీకారం, ద్వేషం, కక్షతోకూడిన శిక్ష వంటి భావాలలాగే కనిపించే భావాల ప్రచారం కోసం సమావేశాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం ఎదురైంది.[54]

హిందూత్వను డాక్టర్ అంబేద్కర్ వివరంగా పరామర్శించారు. 'హిందుత్వ'కు పునాది అయిన హిందువు అనే దానికి తన వ్యాఖ్యానం చెప్పారు. ఆ పదం 'అత్యంత జాగ్రత్తతో రూపొందించబడింది'. భారతదేశాన్ని పితృభూమిగా పుణ్యభూమిగా కూడా భావించే వాడే హిందువు. 'సావర్కర్ దృష్టిలో రెండు ప్రయోజనాలు వున్నాయి. ఆ రెండు ప్రయోజనాలు నెరవేరేందుకే ఈ పదం రూపొందించారు. ప్రయోజనాలలో మొదటిది హిందువు కావడానికి భారతదేశాన్ని పుణ్యభూమిగా గుర్తించడం ఒక అర్హతగా పేర్కొనడం ద్వారా ముస్లింలను, క్రైస్తవులను, పార్శీలను, యూదులను అందులో భాగం కాకుండా వేరు చేయడం, బౌద్ధులను, జైన్లను, సిక్కుల వంటి వారిని అందులో చేర్చడం రెండవ ప్రయోజనం. అర్హతల జాబితాలో వేదాల పవిత్రతను ఆమోదించాలనే అర్హత చేర్చకుండా రెండవ ప్రయోజనం సాధిం దలచారు'[55]

ఇలా వేర్వేరు అనే విభజన తత్వాన్ని నమ్మిన ఇలాంటి వ్యక్తిని బిజెపి జాతీయ వీరుడు - అంటూ పొగుడుతున్నది. భగత్‌సింగ్‌పై ప్రచురించిన ఒక పుస్తకం విడుదలకు వుద్దేశించిన ఒక కార్యక్రమంలో వాజ్‌పేయి ప్రసంగించారు. 2000 ఫిబ్రవరి 25న ఢిల్లీలో జరిగిన సమావేశంలో సావర్కర్ పేరును లాగేందుకు తీవ్రంగా ప్రయత్నం చేశారు. 'షహీద్ భగత్‌సింగ్, ఆయన సహ దేశ భక్తులు చేసిన కృషి కన్నా ఆర్.ఎస్.ఎస్. సిద్ధాంతవేత్త సావర్కర్, మొదలైన వారు ఏమీ తక్కువ చేయలేదు'[56] అన్నారు ఆయన. భగత్‌సింగ్, సావర్కర్‌లకంటే భిన్న వ్యక్తిత్వాలు గల ఇద్దరు మరొకరు వుండరు. భగత్‌సింగ్ స్వయంగా రెండుసార్లు తుపాకీ పట్టాడు. 1929 ఏప్రిల్ 8న సెంట్రల్ అసెంబ్లీకి ప్రవేశం సమయంలో చేపట్టింది. రెండవసారి అక్కడ నుండి తప్పించుకునే అవకాశమేలేదని తెలిసీ ఆయుధం పట్టాడు. కాని సావర్కర్ ద్వేష సరస్సులో ఈదులాడాడు. భగత్‌సింగ్ భారత జాతీయుడు. లాలా లజపతిరాయ్ ఆయన గురువు. కాని రాయ్ మత భావాలవైపు మళ్లగానే భగత్‌సింగ్ ఆయన నుండి దూరమైనాడు. సావర్కర్ హిందూ జాతీయవాది. మతద్వేషాన్ని వ్యాప్తి చేశాడు. భగత్‌సింగ్ ఇతరులు తప్పు పట్టేటంత ఔదార్యగుణం కలవాడు. సావర్కర్ తన

54. జయకర్ - స్టోరీ ఆఫ్ మై లైఫ్ - వాల్యూం పేజి 541

55. బి.ఆర్. అంబేద్కర్ - పాకిస్తాన్ ఆర్ పార్టిషన్ ఆఫ్ ఇండియా థాకర్ అండ్‌కో - బొంబాయి - మూడవ ముద్రణ - 1946 పే 130

56 (ది స్టేట్స్‌మాన్ -2000 ఫిబ్రవరి 26)

సన్నిహితులపట్ల కూడా నీచంగా ప్రవర్తించేవాడు. హింసా మార్గం ప్రయోజన రహితమని భగత్‌సింగ్ జైలులో గ్రహించాడు. ఆ పద్ధతికి వ్యతరేకంగా రాశాడు. సావర్కర్ ఆలోచనా ధోరణి అలాంటి గ్రహింపు నుండి దూరం చేసింది. ఉరికంబం ఎదురైనా ఆయన ఎవరి దయ కోసం ప్రార్థించలేదు. నిజానికి, తమను ఉరి తీయడానికి బదులు, తాము రాజుకు వ్యతిరేకంగా యుద్ధం చేశాముగనుక, యుద్ధ ఖైదీల లాగే కాల్చి చంపాలని వాదించాడు. తమను విచారిస్తున్న ట్రిబ్యునల్‌కు తమ రక్షణకు ఎలాంటి వుత్తరం రాయవద్దని, తన తండ్రికి తీవ్రమైన వుత్తరం రాశాడు. సావర్కర్‌లో నిరంతరం కనిపించేది పిరికితనం.[57]

## గాంధీ హత్య

సావర్కర్ చరిత్రంతటి భయంకరమైన జీవితం నడిపిన విప్లవకారుడు ఏ దేశ చరిత్రలోనైనా కనిపిస్తాడా? – అని ప్రశ్నించక తప్పదు. హిందూత్వ అనే మతద్వేష సిద్ధాంతాన్ని సావర్కర్ ప్రవచించాడు. అదే బిజెపి ఆయనను వీరుడుగా చిత్రించేందుకు దోహదపడే అంశం ఈ అంశంలో అతని ఇతర పాపాలన్నిటినీ విస్మరిస్తున్నారు. గాంధీజీ హత్య కేసుకు ఒక కోణం వుంది. ఈ కోణం సాధారణంగా అందరూ విస్మరిస్తున్నారు. ఈ హత్యకు కుట్ర ప్రారంభమైంది బొంబాయి రాష్ట్రంలో. దాని పూర్వాపరాల లోతులను, అందువల్ల బొంబాయి పోలీసులే పరిశోధించారు. అయితే అత్యంత పిరికితనంగా ఈ హత్య ఢిల్లీలో జరిగింది. అందువల్ల ఢిల్లీ పోలీసులు రంగంలోకి వచ్చారు. బొంబాయి రాష్ట్ర హోంమంత్రి మొరార్జీ దేశాయ్‌కి, యూనియన్ ప్రభుత్వ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్‌కు మధ్య అత్యంత సన్నిహిత సత్సంబంధాలు వుండేవి. ఇలాంటి కేసు విషయంలో పటేల్ అంగీకారం లేకుండా ఛార్జిషీటు పెట్టడం సాధ్యంకాదు. గాంధీజీ పట్ల ఆయన భక్తి సంపూర్ణమైనది. దీనికి తోడు ఆయన కాలంలో ఆయనొక అసాధారణ క్రిమినల్ లాయర్‌గా ప్రఖ్యాతి. పటేల్ అంగీకరించి, ఆమోదం తెలిపి వుంటే తప్ప సావర్కర్‌ను ఒక దోషిగా పేర్కొని వుండరు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పటేల్ మంత్రివర్గంలో సహచరుడు. ఒకనాటి హిందూ మహాసభ అధ్యక్షుడు ఆ తరువాత జనసంఘ వ్యవస్థాపకుడు వీరిద్దరినీ పోల్చి చూస్తే (ఈ సందర్భంలో) పటేల్ యశోవంతంగా ప్రవర్తించగా, రెండవ వారి ప్రవర్తన అతి హీనమైనది.

1948 మే 4న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అతి ఆతృతగా పటేల్‌కు ఒక వుత్తరం రాశాడు.

> *మహాసభతో సంబంధం వున్న వ్యక్తి అంటే భాష్యం ఏమిటనే విషయం మీకు రాశాను. (శంకర్‌తో మాట్లాడాను) గాంధీజీపై క్రూరమైన అత్యాచారంలో చేతులు కలిపిన వారుగా అనుమానితులైన వారందరినీ విచారణలో నిలబెడతారు. ఈ సందర్భంగా సావర్కర్ పేరు అక్కడక్కడా ప్రస్తావనకు వస్తున్నట్లు నాకు తెలిసింది. ఆయనకు వ్యతిరేకంగా ఏ సాక్ష్యం కనుగొన్నారో నాకు తెలియదు. రాజకీయ విశ్వాసాల మూలంగా ప్రాసిక్యూషన్ నడిచిందని భవిష్యత్‌లో*

---

57. నురానీ – ది ట్రైల్ ఆఫ్ భగత్‌సింగ్ పాలిటిక్స్ ఆఫ్ జస్టిస్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ –2001

*భావించేందుకు ఆస్కారమిచ్చేది పని ఏదీ చేపట్టరాదు. అలా రాకుండేందుకు మీరు నేరుగా సంతృప్తి పొందుతారనే విషయంలో నాకేమాత్రం సందేహంలేదు. ఈ విషయంలో నిర్ణయం తీసుకునే ముందు రికార్డులన్నీ ముందు వుంచుతారని నేను ఆశిస్తున్నాను. గతంలో ఆయన త్యాగాలు అపారం. ఎన్నో బాధలు అనుభవించారు. అందువల్ల కేసుకు అనుకూలమైన సాక్ష్యం వుంటే తప్ప, ఈ వయస్సులో, హత్యకు కుట్ర చేశాడనే నేరంపై విచారించడం మంచిది కాదు. మీ నిర్ణయానికే ఈ విషయం వదిలేస్తున్నాను.*[58]

1948 మే 6న పటేల్ ఇలా సమాధానం యిచ్చారు.

నేను యిక్కడకు వచ్చేముందు ఈ కేసుకు బాధ్యత వహిస్తున్న బొంబాయి అడ్వకేటు జనరల్, ఇతర లీగల్ సలహాదారులు, పరిశోధనాధికారులు నాతో ఢిల్లీలో సమావేశమైనారు. సావర్కర్ విషయం చర్చించాము. కేసులో సావర్కర్‌ను చేర్చడం కేవలం చట్టం, న్యాయం దృష్ట్యానే పరిశీలించాలి. ఈ విషయంలో రాజకీయ కారణాలు - ఆలోచించరాదు, అని నేను వారి అతి స్పష్టంగా చెప్పాను. నా ,ఆదేశాలు అతి స్పష్టంగా వున్నాయి. ఎలాంటి సందేహాలకు ఆస్కారం లేదు. వాటిని అనుసరిస్తారనే విషయంలో నాకు నమ్మకం వుంది. అంతేగాదు, సావర్కర్‌ను కేసులో ముద్దాయిని చేయాలనే అభిప్రాయానికివారు వస్తే, చర్య తీసుకునే ముందు కాగితాలు నాముందుంచాలని కూడా చెప్పాను. ఇది చట్టం, న్యాయం దృక్పథం నుండి దోషానికి సంబంధించిన సమస్య వరకూ. నైతికంగా, ఎవరి విశ్వాసమైనా మరొక రకంగా వుండవచ్చు.[59]

పటేల్ రాసిన ఈ జాబు అర్థమేమిటి? ఒక కోర్టు ముందు నేరం రుజువు చేయలేకపోయినా, అతను 'నైతికం'గా నేరస్థుడుగా భావించడం సాధ్యమేనని చెప్పడమేగదా? 1948 మే 27న సావర్కర్‌తోపాటు ముద్దాయిలపై ఛార్జిషీటు కోర్టులో దాఖలైంది అప్పుడే విచారణ ప్రారంభమైంది. అంతకుముందు మే 15న తొమ్మిది మంది పేర్లు పేర్కొంటూ అసాధారణ భారత గెజిట్ ప్రకటించారు. సావర్కర్ ఎనిమిదవ ముద్దాయి.[60]

ముఖర్జీకి పటేల్ సమాధానం ఇంకా ఇలా సాగింది :

*ఒక సంస్థగా హిందూ మహాసభ గాంధీజీ హత్యకు దారితీసిన కుట్రతో సంబంధంలేదని నాకు తెలుసు. అదే సమయంలో ఈ విషాదాంతంతో మహాసభ సభ్యులలో గణనీయమైన సంఖ్య, సంబరపడి కేరింతలు కొట్టి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ విషయం పట్ల కళ్లు మూసుకోగలమా? ఈ విషయంలో*

58 దుర్గాదాస్ (సం) సర్దార్ పటేల్స్ కరస్పాండెన్స్ 1945-50 నవ జీవన్ పబ్లిషింగ్ హౌస్ - అహమ్మదాబాద్ వాల్యూం 6 - పేజి 63

59 అదే పుస్తకం 65వ పేజి

60. కీర్-వీర్ సావర్కర్ పేజి-369

*దేశంలో అన్ని భాగాల నుండి మాకు విశ్వసనీయ సమాచారం అందింది. మహాసభ అధికార ప్రతినిధులలో చాలా మంది కొద్ది నెలల క్రితం వరకూ కూడా క్రియాశీలమైన (మిలిటెంట్) మతతత్వాన్ని ప్రబోధించారు. మహంత్ దిగ్ బిజాయ్ నాథ్, ప్రొఫెసర్ రామ్‌సింగ్, దేశపాండేలు కూడా అందులో వున్నారు. ఆర్.ఎస్.ఎస్.కు కూడా అదే వర్తిస్తుంది. ఆ సంస్థ రహస్యంగా, సైనిక, అర్థ సైనిక పద్ధతులలోనడుస్తోందనేది అదనపు ప్రమాదమనే విషయం గమనించాలి.*[61]

ఆర్ఎస్ఎస్‌కు 'ఒక సంస్థగా' గాంధీ హత్య కేసులో బాధ్యత వుందని, ఈనాటికీ ఎవరూ ఆరోపించలేదు. అలా జోక్యం వుండడమంటే, అత్యున్నత స్థాయి నుండి దాని ప్రధాన కార్యనిర్వాహకుని నుండి ఆదేశం వచివుండాలి. గాడ్సే ఆర్ఎస్ఎస్ సభ్యుడనేది అసలు ఆరోపణ. ఆ ఆరోపణను చాలా కాలం గొంతులు చించుకొని నిరాకరించారు. చివరకు ఈ ముసుగును గోపాల్‌గాడ్సే తొలగించారు. 1991 జూన్ 5న పూనేలో జరిగిన ఒక పత్రికా గోష్టిలో ఆయన మాట్లాడారు. నాధూరాం ఆర్ఎస్ఎస్ వాలంటీరు. కాని హత్యోదంతంలో ఆర్ఎస్ఎస్·జోక్యం లేదు– అని ప్రకటించారు[62]

1948 జూలై 17న ముఖర్జీ పటేల్‌కు మరొక వుత్తరం రాశారు. 'ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభల పట్ల మన విధానం' అందులో ప్రస్తావించారు. సంస్థలు ('సంస్థలుగా') ఈ రెంటికీ జోక్యం లేదనేది ఆయన వాదన. 'పార్టీకి, పార్టీకి మధ్య రాజకీయ భిన్నాభిప్రాయాలు వున్నా హిందువులను సంఘటితపరచాలని' వాదించారు... 'ముస్లిం పాలన, లేదా మరే విదేశీ పాలన క్రిందకు రాకూడదని హిందువులు గట్టి అభిప్రాయాలు కలిగి వున్నారు. ఆ అభిప్రాయాలుంటేనే ఫాసిస్టులు, కుట్రదారులుగా చిత్రించరాదు' 'ముస్లింలపట్ల మా వైఖరి' అనే విషయానికి ఒక సెక్షన్ అంతా కేటాయించారు. 'వారు భారతదేశానికి విశ్వసనీయులు కాదు' అని ఆరోపించేందుకు కృషి చేశారు.[63]

మరుసటి రోజే, జూలై 18న, పటేల్ సమాధానం యిచ్చారు.

*గాంధీజీ హత్య కేసుకు సంబంధించి, ఆ కేసు విచారణలో వుంది. అందువల్ల ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభల విషయంలో నేరంలో పాల్గొన్న సమస్యపై ఎలాంటి వ్యాఖ్య చేసేందుకు నాకు ఇష్టం లేదు. కాని ఈ రెండు సంస్థలు ప్రత్యేకించి ఆర్ఎస్ఎస్ చేపట్టిన కార్యకలాపాల ఫలితంగా దేశంలో ఒక రకమైన వాతావరణం సృష్టింపబడింది. ఇలాంటి భయంకరమైన విషాదాంతం అలాంటి వాతావరణం మూలంగానే సాధ్యపడింది. ఈ కుట్రలో*

---

61. దర్గాదాస్-పటేల్ కరస్పాండెన్స్-పేజి 166

62. ఇండియన్ ఎక్స్‌ప్రెస్-1991 జూన్ 6

63. దుర్గాదాస్-పటేల్ కరస్పాండెన్స్ పేజి 321

*హిందూ మహాసభ అతివాద శక్తులు జోక్యం వుందనే విషయంలో నా మనసులో ఎలాంటి సందేహంలేదు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు ప్రభుత్వం, రాజ్యపు వునికికే అత్యంత ప్రమాదకరంగా వున్నాయనేది స్పష్టం. నిషేధించిన తరువాత కూడా ఈ కార్యకలాపాలు సమసిపోలేదని మాకు వార్తలు అందుతున్నాయి. నిజానికి, కాలంగడిచేకొద్దీ ఆర్‌ఎస్‌ఎస్ వారు మరింతగా ఎదురు తిరుగుతున్నారు. మరింత ఎక్కువ స్థాయిలో విచ్ఛిన్నకర చర్యలకు పూనుకుంటున్నారు.*[64]

' ఈ కుట్రలో భాగస్వామ్యం వున్న హిందూ మహాసభలో తీవ్రవాద సెక్షన్' ఏది? పటేల్ నేరుగా, స్పష్టంగా దానిని తెలియజేయలేదు. అయితే దాని నాయకుడు ఎవరో ఆయనకు బాగా తెలుసు. పటేల్ చెప్పిన సెక్షన్ కేవలం గాడ్సేకి ఒక్కడికేనని, సావర్కర్‌కు కాదని ముఖర్జీ అర్థం చేసుకొని వుంటాడని మనం భావించనవసరంలేదు. పటేల్ జవహర్‌లాల్‌కు 1948 ఫిబ్రవరి 27న ఒక లేఖరాశారు. విషయమంతా స్పష్టం చేశారు :

> *బాపూజీ హత్య కేసు విచారణ ప్రగతితో నేను దాదాపు రోజువారీగా నేను జాగ్రత్తగా తెలుసుకుంటున్నాను. ఏ రోజు కారోజు జరుగుతున్న ప్రగతి గురించి సంజీవితో చర్చించేందుకు దాదాపు ప్రతి రోజు సాయంత్రం నా సమయమంతా కేటాయిస్తున్నాను. తలెత్తే సమస్యలకు ఆయనకు ఆదేశాలు యిస్తున్నారు. ప్రధాన నిందితులు వారి కార్యక్రమాల గురించి సుదీర్ఘమైన, వివరమైన ప్రకటనలు యిచ్చారు. ఒక నిందితుని విషయంలో ఆ ప్రకటన 90 టైపు పేజీలు అయింది. వారి ప్రకటనలననుసరించి ఈ కుట్రలో ఏ భాగం ఢిల్లీలో జరగలేదనేది స్పష్టం. పూనా, బొంబాయి, అహమ్మదాబాద్, గ్వాలియర్‌లు ఈ కుట్ర కార్యకలాపాల కేంద్రాలు. ఢిల్లీవారి కార్యకలాపాలకు చివరి, ముగింపు మజిలీ తప్ప, కుట్ర కేంద్రం కాదు. వారు కూడా ఒక్కొక్క సమయంలో ఒకటి, రెండు రోజుల కంటే ఢిల్లీలో లేరు. అదీ జనవరి 19-30ల మధ్య రెండుసార్లే వున్నారు. ఈ ప్రకటనలన్నిటి నుండి ఆర్‌ఎస్‌ఎస్‌కు ఏ మాత్రం ఈ కుట్రలో పాత్రలేదని తేలుతోంది. సావర్కర్ నాయకత్వాన హిందూ మహాసభలో ఉన్మాద విభాగం ఈ కుట్ర పన్నింది. అమలు జరిగేలా చూచారు... గాంధీజీ హత్యను ఆయన ఆలోచనను ఆయన విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించే ఆర్‌ఎస్ఎస్ మహాసభలో వుండేవారు ఈ హత్యను ఆహ్వానించారు. మన ముందుకు వచ్చిన సాక్ష్యం ఆధారంగా ఆర్‌ఎస్‌ఎస్ లేదా హిందూ మహాసభ ఇతర సభ్యులను చేర్చడం సాధ్యమని నేను భావించడంలేదు.*[65]

సమస్యను దాటవేయకూడదు. గాంధీజీ హత్య విషయంలో సావర్కర్ పాత్రపట్ల ఇంత అపారంగా వున్న సమాచారాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఎందుకు విస్మరిస్తోంది? అతనిని

64. అదే పుస్తకం - పేజి 323
65. పై పుస్తకం - పేజి 56-57

ఒక వీరుడని ఎలా కీర్తిస్తున్నది? హిందూత్వ రచయిత కాకుంటే వారంతగా నోరు మెదపకుండా వుండివుంటారా? 1968 ఫిబ్రవరి 11న జనసంఘ్ అధ్యక్షులు దీనదయాల్ ఉపాధ్యాయ మరణించారు. అంతకు ముందు రోజు సీల్దా ఎక్స్‌ప్రెస్‌లో పాట్నాకు లక్నో నుండి బయలుదేరారు. మొఘల్ పరాయి ప్లాట్‌ఫాం నుండి 748 అడుగుల దూరంలో ఒక రైలు పట్టాల దగ్గర ఆయన శవాన్ని చూచారు. ఆ స్టేషన్లో ఆ రోజు ఉదయం 2.10ఁ సమయంలో నిలిచింది. కొద్దిపాటి లాభం కోసం సాధారణ దొంగలు ఈ హత్య చేశారని, ఆ క్షణంలో తోసి చేయడంతప్ప దాని వెనుక ఎలాంటి పథకంలేదని సిబిఐ చెప్పింది. అప్పుడు బిజెపి వారి అతి కార్యకలాపాలను, సావర్కర్ విషయంలో వారి మౌనాన్ని పోల్చి చూడండి. జనసంఘ్ సిబిఐపై ధ్వజమెత్తింది. నానాజీ దేశ్‌ముఖ్ నాయకత్వాన సాక్ష్య సేకరణకు ఒక కమిటీని నియమించింది. ఆయన ఒక నివేదిక ప్రవేశపెట్టాడు. కమిషన్ ఆఫ్ ఎన్‌క్వైరీ ముందు జనసంఘ్ 51 మంది సాక్ష్యులు జాబితా ప్రకటించింది. దేశ్‌ముఖ్ అందులో ఒకరు. సిబిఐ 23 మందిని విచారించింది. కమిషన్ అధ్యక్షులు బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి, ఆ తరువాత భారత ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ వై.వి. చంద్రచూడ్. సంఘ్‌పరివార్ తన ఎత్తుగడలలో ఎంత హీనస్థితికి దిగజారగలదో ఆయన నివేదిక పూర్తిగా బహిర్గతం చేసింది.[66] భరత్‌లాల్ డోమ్, రామ్ అవధ్ అనే ఇద్దరు యువకులపై కేసు పెట్టారు. 1969 జూన్ 9న వారణాసి సెషన్స్ జడ్జి హత్య కేసు నుండి ఇద్దరు యువకులనూ నిర్దోషులుగా ప్రకటించారు. ఉపాధ్యాయ వస్తువులను దొంగిలించినందుకు భరత్‌లాల్‌కు నాలగు సంవత్సరాల శిక్ష వేశారు. విచారణ కమిషన్‌ను 1969 అక్టోబరు 23 నియమించారు.

జనసంఘ్ దీన్ని నమ్మలేనందున కుట్ర బుద్ధితో తన ప్రచారపువలను విస్తారంగా పరిచింది. 'ఉపాధ్యాయను రాజకీయ కారణాలతో హత్య చేశారు' అని ప్రచారం చేసింది. 'కొన్ని ముస్లిం సంఘాలు' 'కొందరు కమ్యూనిస్టులు' హత్యలో భాగస్వాములని ఆరోపించారు. మేజర్ ఎస్.ఎం. శర్మ అనే ఒక సైనికాధికారి 'సహకారం' తీసుకున్నారని కూడా నిందవేశారు. మజ్లీస్ ముషావరత్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ జలీల్ ఫరీదితో వి.ఎన్. శర్మ అనే వారికి సన్నిహిత సంబంధాలున్నాయి. ఆ శర్మగారి అల్లుడు మేజర్' అని వివరించారు. ఇలా అనేక మందిని ఈ కుట్రలో భాగస్వాములంటూ ప్రచారం సాగించారు. ఉపాధ్యాయ సామాన్లను సిబిఐ పట్టుకున్నది. ఇది 'తారుమారు' ప్రయత్నమన్నారు. వారు ప్రవేశపెట్టింది 'కూట సాక్ష్య'మన్నారు.[67]

ఈ ఆరోపణలకు ఏ మాత్రం ఆధారం లేదనేకాక, అంతకు మించి జస్టిస్ చంద్రచూడ్ కమిషన్ తన 1970 అక్టోబరు 20 నివేదికలో అన్నారు. ఉపాధ్యాయహత్యలో రాజకీయాలు వున్నాయనే ఆరోపణను సమర్థించేందుకు నాముందున్న సాక్ష్యాలలో ఎలాంటి

66. రిపోర్టు రిగార్డింగ్ ది ఫాక్ట్స్, అండ్ సర్కమ్ స్టాన్‌సెస్ రిలేటింగ్ టు ది డెత్ ఆఫ్ శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ - గవర్నమెంటాఫ్ ఇండియా ప్రెస్ - 1970

67 అదే నివేదిక పేజి 61-63

ఆధారాలులేవని అత్యంత విశ్వాసంతో చెప్పగలను'. 'అది కేవలం దొంగలు దుందుడుకుగా అకస్మాత్‌గా చేసిన నేరం' అయితే ఆయన చెప్పినది అంతేగాదు. జనసంఘ్ సభ్యుడు, ఒక వారపత్రికకు సంపాదకుడు రామచంద్రపాండే. ఆయన రాసిన డైరీ 'పూర్తిగా కల్పితం' 'సాక్ష్యంగా సమకూర్చేందుకే దానిని రూపొందించారు.' ఒక ముఖ్యమైన అంశంపై నానాదేశ్‌ముఖ్ సాక్ష్యాన్ని కమిషన్ విశ్వసించలేదు.

> *ఇందుకు సంబంధించిన సమాచారం సేకరించమని రామాచార్యకు 11వ తేది ఉదయం ఫోను చేశానని చెప్పిన శ్రీ నానాజీదేశ్‌ముఖ్ వాగ్మూలాన్ని నేను అంగీకరించలేను. అప్పుడు నానాజీ బొంబాయిలో వున్నారు. అప్పటికి ఆయనకు హత్య జరిగిన సమాచారమే తెలియదు. 11వ తేది ఉదయం లక్నో నుండి నానాజీకి ఫోన్ చేసిన విషయం సందేహించేందుకు ఆధారాలు వున్నాయి. లక్నో టెలిఫోను ఎక్స్ఛేంజ్‌కి చెందిన ఓమ్ ప్రకాష్ చత్వాల్‌ను నా ముందు సిబిఐ సాక్షిగా విచారించారు. ఆయన తన సాక్ష్యంలో (లక్నో) 23509 టెలిఫోను నుండి 1968 ఫిబ్రవరి 11న బాంబేకి ఎలాంటి ట్రంక్‌కాల్ చేయలేదని చెప్పారు. ఆ నెంబరు లక్నో జనసంఘ్ కార్యాలయంది. అక్కడే రామాచార్య శ్రీ ఉపాధ్యాయ మరణం గురించిన సమాచారం అందుకున్నారు.*[68]

ఇలాంటి నీచ ప్రవర్తనను కూడా సంఘ్ పరివారం భరించి, మనగలదు. కాని తన జ్ఞాపకార్థం విగ్రహాలు పెట్టేందుకు, రోడ్లకు ఆయన పేరు పెట్టేలాగా సావర్కర్ ప్రజలను ఎలా ఉద్విగ్నపరచగలుగుతున్నారు. స్వాతంత్ర్య స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది ముస్లింలు జాతీయ వాదులుగా పాల్గొన్నారు. వారి త్యాగాలు హిందూ సోదరుల త్యాగాల కన్నా తక్కువ కాదు. అలాంటి వారిపట్ల మన వైఖరేమిటి? ఈ వైఖరిని సావర్కర్‌పట్ల తీసుకున్న వైఖరిని పోల్చిచూద్దాం. చరిత్రకారుడు ప్రొఫెసర్ ముషీరుల్ హసన్ ఒక పండితుడు. ఖచ్చితమైన లౌకికవాది. ఈ విషయంలో ఆయన సద్గుణాలను, అర్హతలను ఎవరూ ప్రశ్నించరు. ఈ ధోరణిపట్ల ఆయన విశ్లేషణ ప్రకటించారు. అది విస్తృతంగా ఉల్లేఖించదగింది.

ఒక ముస్లిం జాతీయ నాయకుని పాత్రను స్మరించడం ప్రభుత్వం హంగు, ఆర్భాటాలతో చేస్తుంది. తను లౌకిక వాదానికి కట్టుబడి వున్నట్లు ప్రపంచానికి చాటుకునేందుకే ఈ చర్యలు చేపడుతున్నది. అది ముస్లింపట్ల ఒక సుహృద్భావ చర్యగా చేపడుతున్నారు. అది కేవలం వారి మనోభావాలను తృప్తిపరచే ప్రయత్నమే. ఈ కార్యక్రమాల నిర్వహణకు 'ముస్లిం' మేధావులను జాగ్రత్తగా ఎంచుకుంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభలు, సదస్సులకు వేదికలుగా ఆలీఘర్ విశ్వవిద్యాలయం, జామియా మిలియా ఇస్లామియా, పాట్నాలో ఖుదాభక్ష్ లైబ్రవరి వంటివి వేదికలుగా వుంటాయని మనం ముందుగానే

68. పై నివేదిక-పేజి 120-121

చెప్పవచ్చు.

*జాతీయ ముస్లింలు అనేది అసందర్భమైన మాట. కాని ఆ పదం ఎక్కడలేని ప్రాచుర్యం పొందడం అంతే అసాధారణమైన విషయం. అన్సారీ, ఆజాద్ వంటి కార్యకలాపాల వివరణకు ఈ మాటను వాడుతున్నారు. భారత జాతీయతపట్ల మైనారిటీరియన్ భావన వేరే వుంది. 'మెజారిటీ' మతం వారిలోనే జాతీయ, దేశభక్త భావాలు వున్నట్లు. మెజారిటేరియన్లు ఊహిస్తారు. అదే దాని అసంబద్ధత. 'ఇతరులు' కూడా అవే భావాలు కలిగి వుంటే, అది సాధారణ లక్షణంగా కాక, ఎక్కడో అరుదుగా వుండేదిగా భావిస్తుంది ఈ ధోరణి. ఆ విధంగా అజ్మాల్‌ఖాన్, అన్సారీ, ఆజాద్ - అంతా 'జాతీయ ముస్లింలు' -లను తమ సహమతవాదుల నుండి వేరుగా భావించబడుతున్నారు. వారిని అరుదైన వారికి, అసాధారణులుగా, పాన్ ఇస్లామిజంకు అనుకూలము, జాతీయవాదాన్ని విసర్జించి రూపొందిన ఒక జాతిలో అపూర్వమైన వారుగా పరిగణిస్తున్నారు.*

*అజమల్, అన్సారీ, ఆజాద్‌లు ఒక తరహా జాతీయవాదానికి అంకితమైనారు. అందువల్ల వారిని 'జాతీయవాద ముస్లింలు' అంటున్నారు. అలాంటప్పుడే అదే తరహా జాతీయవాదానికి అంకితమైన గాంధీ, నెహ్రూ, పటేళ్ళు జాతీయవాద హిందువులు' అనాలి కదా! ఇద్దరికీ ఒకే తరహా .తర్కం వర్తించాలిగదా! ఒక వ్యక్తిని లేదా ఒక గ్రూపును వర్గీకరించేందుకు మతం ఒక్కటే గీటు రాయి అయితే, ఒక రైతు, ట్రేడ్ యూనియన్ నాయకుడిని ఎలా అభివర్ణిస్తాము? ముజఫర్ అహమ్మద్‌ను ఒక 'జాతీయవాదముస్లిం' పిసి జోషీని "జాతీయవాద హిందూ" అంటామా? సమాధానాల కోసం వెతకడం కాదు, భారతదేశ గతాన్ని అత్యంత తీవ్రంగా వక్రీకరించి రూపొందించిన రూపాన్ని సరిచేయాలి.*

*మతరీత్యాగాని, లేదా ఇతరత్రాగాని గుర్తించడం అనేవి ఒక గతి తార్కిక క్రమంలో సృష్టించబడ్డాయి. ఒక జాతి (కమ్యూనిటీ) స్వరూప స్వభావాలను మూసపోసినట్లు చూపుతారు. అలా చూపే పద్ధతికి ప్రతిష్ట కలిగించేందుకు సహితం తరచూ వాటిని పై ముసుగుగా (సూపర్ ఇంపోజ్) వాడుతుంటారు. "జాతీయవాద ముస్లింలు" స్వాతంత్రోద్యమంలో చేపట్టిన చర్యలు సహితం జాతీయ మహా ప్రవాహంలో అంతర్భాగంగానే పరిగణించాలి. అదే ఆదర్శవంతమవుతుంది. అది జాతి సమిష్టి స్మృతులలో ఒక దృక్కోణం కావాలి. కాని వారి కార్యకలాపాలను ముస్లింకే చెందినట్లు ముడివేసి చూపుతున్నారు.*[69]

69. ముషిరుల్ హాసన్(సం) ఇస్లాం - ఇండియన్ నేషనలిజం రిఫ్లెక్షన్స్ అనే అబ్దుల్ కలాం ఆజాద్-మనోహర్ - 1992 పేజి 6

సావర్కర్, అంతకు ముందు నుండి కాకున్నా, 1923 నుండి హిందూత్వ సిద్ధాంతాన్ని బలపరుస్తున్నారు. 1966లో ఆయన మరణం వరకూ దాన్ని కొనసాగించారు పై తర్కం తప్పుకాకుంటే సావర్కర్‌ను హిందూ జాతీయవాదిగానే పరిగణించాలి. అయినా అతనిని భారత జాతీయ వాదిగానే కీర్తిస్తున్నారు. 1961 జనవరి 5న నెహ్రూ ఎంతో తెలివిగా ఒక హెచ్చరిక చేశారు. మైనారిటీల మతతత్వం స్పష్టంగా బయటపడుతుంది. "కాని మెజారిటీ ప్రజల మతతత్వం జాతీయవాదంగా పరిగణించేందుకు యోగ్యంగా భావించబడుతుంది"[70]

భారత జాతీయవాదులుగా ముసుగు వేసుకున్న హిందూమతతత్వ వాదులను నెహ్రూపై హెచ్చరికలో నిందించారు. సావర్కర్ తనదైన మానసిక దిగజారుడుతో నెహ్రూ చెప్పింది నిజమని రుజువు చేశాడు. కాన్పూర్‌లో ఒక విద్యార్థి సమావేశంలో ప్రసంగిస్తూ,

దేశాన్ని పరిపాలిస్తుండినది, పరిపాలించాలని ఇంకా అంగలారుస్తున్నది మెజారిటీ కమ్యూనిటీ యొక్క జాతీయ మతతత్వం నిజానికి జాతీయవాదం అనబడేదానిని వ్యాఖ్యానించవలసివస్తే జాతీయ మతతత్వంగానే భాష్యం చెప్పవలసి వుంటుంది. ఆ విధంగా హిందూమతాన్ని అవలంభిస్తూ మెజారిటీగా వున్న హిందూమతమే. జాతీయ కమ్యూనిటీగా భావించవలసి వుంటుంది. అదే జాతియొక్క జాతీయవాదాన్ని సృష్టించి, రూపకల్పన చేస్తుంది. ప్రపంచంలో ప్రతిదేశంలో అంతే జరుగుతున్నది.... మైనారిటీలు వారి మతాన్ని, నాగరికతలను ప్రత్యేకంగానే వుంచుకుంటూనే మెజారిటీ కమ్యూనిటీతో సహకరించి, సమష్టి జీవితంలో ఈ దేశాల పరిపాలనా వ్యవస్థలో కలసిపోతారు[71]

నెహ్రూ స్మృతినే సంఘపరివార్ ద్వేషిస్తుంది. ఇందులో ఆశ్చర్యంలేదు. అయితే మొరార్జీపట్ల ఒక మెతకదనపు ముసుగు కాపాడుకుంటున్నది. అందువల్ల సావర్కర్ గురించి మొరార్జీదేశాయ్ చెప్పిన మాటలు వారికి గుర్తు చేయడం బాగుంటుంది. 1948 ఏప్రిల్ 3న ఆర్ఎస్ మాండలిక్ అనేవారు బొంబాయి శాసనమండలిలో సావర్కర్ ప్రస్తావన తెచ్చారు. ఆ ప్రస్తావనలో 'సావర్కర్ సోదరుల గత కాలపు సేవల'ను ప్రస్తావించారు. మొరార్జీ అత్యంత కఠినంగా ఒక్కముక్కలో సమాధానం చెప్పారు. "ఈనాటి అపకారం (డిస్ సర్వీసు) గత సేవలన్నిటిని కొట్టిపారేసింది"[72]

---

70. నురానీ-ది ఆర్ఎస్ఎస్-బిజెపి అనే పుస్తకం 8వ పేజి చూడండి

71. హిందూ మహాసభ రికార్డ్స్-ఫైల్ నెం.13 - కమ్యూనలిజం - ఏ స్ట్రగుల్ ఫర్ పవర్ - ఓరియంట్ లాంగ్మెన్ 1974 పే 168-69లో ఉల్లేఖించారు.

72 డిబేట్స్ ఆఫ్ ది లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆఫ బాంబే - వాల్యూం 14 పార్ట్ 10 కాలం 314

# ౨. సావర్కర్ జాతీయవాదం

**1857** తిరుగుబాట, ఆ సందర్భంలో ప్రవహించిన నెత్తురు, కారిన కన్నీరు, ఎదురైన కష్టాలు, వీరోచిత కృత్యాలు, పడిన అవమానాల గురించి రాయడం ఒక భారతీయునికి సులభమైన పనికాదు. భారతదేశం తన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను తిరిగి పొందేవరకు, భావోద్రేకాలకు అతీతంగా రాయడం కష్టమైన పని. 1857 భారతీయుని గుండెలపై విద్యుత్ పుట్టిస్తుంది. రవ్వలు రగిలి ఎగురుతాయి. ఆ ఘటనలను గురించి మన ప్రజలు మాట్లాడరు. మాట్లాడకుండా వుండడమే మంచిది. కాని అవి మన జ్ఞాపకాల గుహలలో నిలిచేవుంటాయి. ఒక పిల్లల బృందాన్ని తిరుగుబాటుపై వ్యాసం రాయమని ఒక మిషనరీ అడిగాడు ఒకసారి. 'ప్రతివాడు ఒక తెల్లకాగితం పంపాడు. అది నిశ్శబ్దంగా, ఏకగ్రీవంగా, విచార రహితంగా ఆ కర్తవ్య నిర్వహణకు నిరాకరించడమే.' మా భావాలు మాలోనే దాచుకునేందుకే ప్రాధాన్యత ఇచ్చాము. తిరుగుబాటుపై బ్రిటిష్ వారు ప్రవాహంగా సాహిత్యం సృష్టించారు. మా మొండి నిశ్శబ్దంతో ఆ సాహిత్యాన్ని నిరాకరించి, త్రోసిపుచ్చాము. కాని అది మా జ్ఞాపకాలలో సగర్వంగా మెదులుతూనే వుంటుంది. అవి పగతీరని శాంతించని దెయ్యాల్లా మా ఆలోచనలలో నిరంతరం వేధిస్తూనే వుంటాయి.

తిరుగుబాటు ఒక చారిత్రక ఘట్టం. ఏ ఇంగ్లీషు రచయితగాని ఆ ఘట్టాన్ని చారిత్రక దృక్పథంతో వివరించడంలో జయప్రదం కాలేదు. బ్రిటిష్ వైఖరిని సమర్థించే రచయితలకు అపారమైన విషయం లభ్యమైంది. అదే వారికి ఎంతో ఉపకరించే అంశం. వాటి నుండి తమ వాదనలను వివరించేందుకు వీలు కలిగింది. భారతీయులు సమరంలో ఓడారు. తమ పోరాట వీరులతోపాటు తమ వాదనకు పునాదికాగల సాక్ష్యాధారాలు సహితం సమసిపోయాయి. భారత

*స్వాతంత్ర్యపోరాట వీరుల అమరగాధల జ్ఞాపకాలను మరుగుపరచే ప్రయత్నంలో ఏ అవకాశాన్నీ బ్రిటిష్ రచయితలు వదిలిపెట్టలేదు.*[1]

ఈ మాటలు అశోక్ మెహతా 1857 తిరుగుబాటుపై రాసిన ఒక పుస్తకంలోనివి. అనేక కారణాలవల్ల భారతదేశ చరిత్రలో 1857 ఒక కొత్త మలుపుగా భావించాలి. 1857 భారతీయులకు, యూరోపియన్‌లకు అగాధం సృష్టించింది. ఆ తరువాత కాలం దాని పర్యవసానాల కొనసాగింపుగా హిందూ, ముస్లింల మధ్య చీలికనూ ఏర్పరచింది. ఆ తిరుగుబాటు కొత్త మలుపుగా భావించాల్సిన కారణాలలో ఇది ఒకటి.

*అశోక మెహతా వాటిని విశ్లేషించారు. అది అత్యంత తెలివైన విశ్లేషణ తిరుగుబాటు ప్రారంభమైనప్పుడు హిందువులు, ముస్లింలు అసంఖ్యాకంగా పాల్గొన్నారు. అది ఏదో ఒక కమ్యూనిటీ చేసిన తిరుగుబాటుకాదు అయితే చారిత్రక, సైద్ధాంతిక కారణాల మూలంగా ముసల్మానులు హిందువులకన్నా ఎక్కువ తీవ్రంగా బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శించారు. వారిలో అనేకులు షావాలియుల్లాతాత్విక ప్రబోధాలతో ఉద్విగ్నులైనవారు. వారికి బ్రిటిష్ పాలనలో వున్న భారతదేశం దారు–ల్–హార్బ్. పరపాలకులపై సాగించాల్సిన పవిత్ర యుద్ధం, వారి దృష్టిలో, అది జాతీయ అవసరమేగాక, మత కర్తవ్యం కూడా. సాధారణంగా హిందువులను నిదానస్తులుగా పరిగణిస్తారు. ముస్లింలు త్వరగా ఉద్విగ్నులౌతారు. ఉద్రేక క్రోధాలు ప్రదరిస్తారు. అందువల్ల బ్రిటిష్ వారు ముస్లింల విషయంలో ఎక్కువ భయపడ్డారు.*

*ముస్లింలపై దమనకాండ హస్తం మరింత బలంగా పడింది. వారు భయానకతకు ఎంచుకోబడ్డారా అన్నంతగా ఈ దాడి జరిగింది. జర్ఝార్, బలాబ్ఘర్, ఫరూక్‌నగర్, ఫరూకాబాద్ నవాబుల వంటి వారి నాయకులను ఉరి తీయడమో, వెలివేసి తరిమేయడమో జరిగింది.... ముస్లింల ఆస్తి అపారంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఢిల్లీ తిరిగి వచ్చేందుకు అనుమతించారు. కాని మహ్మదీయ ప్రజలను పూర్తిగా వేరుచేశారు. వారి ఇండ్లపై జరిగిన జప్తులు 1859లో మాత్రమే ఎత్తివేయబడ్డాయి. ఢిల్లీ డివిజన్‌లో ముస్లింల ఆస్తిలో నాల్గవవంతు స్వాధీనం చేసుకోబడగా, హిందువులపై విధించిన జరిమానాలు 10 శాతమే.*

*పాలకులు క్రోధం ప్రధానంగా ముస్లింలకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టారు.*

---

1. అశోకమెహతా : 1857- ఏ గ్రేట్ రెబెలియన్, హింద్‌కితాబ్స్ బొంబాయి. 1946 పేజి 7. ఈ పుస్తకం జయప్రకాష్ నారాయణకు అంకితమైంది 1940-45 మధ్య జైలులో దీనిని రాశారు. అందులో చేర్చిన పుస్తకాల జాబితా రచయిత పరిశోధనా శక్తికి అద్దం పడుతుంది. ఆయన వ్యాఖ్యలు చారిత్రక సత్యాలపట్ల ఆయన గౌరవానికి చిహ్నాలు

ఆనాటికి రోబెర్ట్స్ కెప్టెన్ (ఆ తరువాత కాలంలో ఫీల్డు మార్షల్ లార్డ్ రోబెర్ట్స్ అయినారు) ఆయన ఇలా అన్నారు. 'ఈ ముసల్‌మాన్ లంజకొడుకులను అదుపు చేయండి' 'భగవంతుని దయతో ఇంగ్లీషు వారే భారత పాలకులుగానే కొనసాగుతారు' ముస్లింలు ఎదుర్కొన్న బాధలు ఎక్కువ. నేరస్తులు, అమాయకులు ఒకే రకంగా బాధపడ్డారు. విజయం పొందిన వారి క్రోధాగ్ని కీలల్లో నశించిపోయారు. సయ్యద్ అహమ్మద్ ఖాన్ గట్టిగా బ్రిటిష్ వారిని సమర్థించేవారు అయినా ఆయన కుటుంబం సహితం కష్టాలు, చావుల రూపంలో అపారమైన మూల్యం చెల్లించవలసి వచ్చింది. ఆ కాలంలో సాగిన భయంకరదాడులు, అవి రేకెత్తించిన ఆశ్చర్యం ఆనాటి గాలీబ్ వుత్తరాలలో దర్శనమిస్తుంది. 'సహెర్ సహారా హూగయా' ('నగరం నక్కల కూతల అడవిగా మారింది'. ఉర్దూ బజార్ రూపుమాసింది. ఇక ఉర్దూకు స్థానమెక్కడ? 'ఢిల్లీ నగరం కాదు. కోట, పట్టణం, బజార్లు, కాలువలు అన్నీ.. అన్నీ మాయమైనాయి! అదొక మిలటరీ స్థావరం...

'ముస్లింలు తిరుగుబాటులో ధైర్యసాహసాలు చూపడమేకాదు, అపారమైన బాధలు అనుభవించడమేకాదు, ఓటమిని అంగీకరించేందుకు నిరాకరించారు. ఎంతో కాలం ఓటమితో రాజీపడలేకపోయారు. వివిధ రూపాలలో ప్రతిఘటన కొనసాగించారు.... వారు ఇంగ్లీషు విద్యను నిరాకరించారు. ఫలితంగా క్రమంగా అధికార యంత్రాంగం ఇతర వృత్తులలో స్థానం కోల్పోయారు. హిందువులు పశ్చిమ దేశాల భావాలను జీర్ణించుకొని, కొత్త పరిస్థితులకు తమను తాము సర్దుబాటు చేసుకున్నారు. కాగా ముస్లింలు వేర్పాటు తనం కొనసాగించారు. ఒంటరిగా వేరుపడిపోయారు తమ సాంప్రదాయక విశ్వాసాల ముసుగులో ముడుచుకపోయారు. ఢిల్లీలో పెంపొందుతుండిన ముస్లిం మానసిక వికాసం, తిరుగుబాటుతో కరిగిపోయింది.... మరొక వైపు హిందూ మనోవికాసానికి కేంద్రమైన కలకత్తా తిరుగుబాటు భయానకత నుండి తప్పించుకుంది. కేవలం నగరంలోనేగాక, భావావేశాలలో సహితం గాయపడకుండా నిలిచింది.

రెండు కమ్యూనిటీల మధ్య ఆ విధంగా ఒక అగాధం ఏర్పడింది. భారతదేశ హృదయంలో నిజమైన విభజన పెంపొందింది. మన పౌరజీవితపు రూపు మార్చి, అందులో విషం నింపుతున్న మత ఘర్షణలు, వివాదాలు తిరుగుబాటు అనంతర పరిణామాల విషవారసత్వమే[2]

## సావర్కర్ - 1857

సావర్కర్ సహితం 1857 తిరుగుబాటుపై ఒక పుస్తకం రాసిన విషయం సర్వత్రా

2 పై పుస్తకం-పేజి 68-70

బాగా తెలుసు. దాని పేరు 'ది ఫస్ట్ ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ 1857' ఈ సావర్కర్ రచన గురించి అశోక్ మెహతా ఇలా రాశారు.

> *ఈనాటికీ తిరుగుబాటు గురించి రాసేందుకు అతి కొద్ది మందే పూనుకున్నారు. వినాయక్ సావర్కర్ ఒక మినహాయింపు. మట్టి కొట్టుకున్న రికార్డుల చీకటి కోట్లలో పరిశోధనా వెలుగులు చిమ్మారు. విలువైన పుస్తకం రాశారు. అయితే అది అపరిపక్వతా ముద్రతో వుంది. భావావేశాల పొంగు, కవిత్వం, తరుణదేశభక్తితో నిండిపోయింది. భావోద్రేకాల క్రోధపు గీతలు, వృత్తాలు, లూపుల మధ్య చారిత్రక విశ్లేషణ కూర్చబడుతుంది. స్వరూపం తిరిగి తెచ్చుకుంటాయి. అది ఉద్రేకరహిత చరిత్ర కన్నా మించి ఒక ప్రణాళికలా తయారైంది. తిరుగుబాటును అమరగాథగా చిత్రించగల చరిత్రకారులు ఇంకా దర్శనమివ్వవలసే ఉంది.*
>
> *ఇది సహేతుకమైన విమర్శ. అయితే ఒక ప్రణాళికగా ఆ పుస్తకపు విశిష్టతను అకారణంగా తక్కువగా అంచనా వేయరాదు. ఒక ప్రయోజనంతో సావర్కర్ చరిత్రను రాశారు. అయితే, ఆచరణలో, ఆ రచనలో చరిత్ర వక్రీకరింపబడింది. అయతే ఉద్దేశించిన ప్రయోజనం ఉత్తమమైంది. బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్య సాధనకు సాగే పోరాటంలో హిందువులను ముస్లింలను ఏకం చేయడం దాని లక్ష్యం. స్వాతంత్ర్య అనంతరం పౌరులు అందరూ సమానులుగా వుండే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియాను సంస్థాపించం.*

ఆ తరువాత కాలంలో సావర్కర్ అదే భావాలను నిరాకరించారు. ఆ నిరాకరణపట్ల మూడు తరహాల ప్రతిస్పందనలు వ్యక్తమైనాయి. సావర్కర్ మొదట చూపిన ఆదర్శాన్ని, విమర్శనా రహితంగా పొగడడం. మధులిమాయే చేసింది ఇదే. భారతదేశం పాత సావర్కర్‌ను మాత్రమే గుర్తుంచుకోవాలని ఆయన వాదించారు.[3] ఇది చరిత్రపట్ల తప్పు ధోరణి. సావర్కర్ జీవితంలో 1937 ఒక మలుపుగా ఆయన చిత్రించారు. 1923లో సావర్కర్ రచన హిందూత్వను ఆయన విస్మరించారు. అలాగే ఆయన ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్‌లో ఆందోళన కలిగించే కొన్ని అంశాలను కూడా ఆయన పరిశీలించలేదు. అదే పాండిత్య రీత్యా మధులిమాయే అసమర్థతకు చిహ్నం. సావర్కర్ ఆ తరువాత కాలంలో చేపట్టిన రాజకీయాలను దృష్టిలో వుంచుకొని ఆ రచనను కొంచె పరచే ధోరణి రెండవది. ఈ వైఖరి సహితం చరిత్రపట్ల తప్పుధోరణి. పాండిత్య అసమర్థత కూడా. దానిని ఒక గొప్ప చారిత్రక రచనగా పరిగణించడం. ఆ పూర్వరంగంలో పొగడడం లేదా విమర్శించడం. ఈ ధోరణి రచనను దాని నిజమైన విలువను బట్టి (ఫేస్ వాల్యూ) రచనను అంగీకరించేందుకు దోహదపడుతుంది. ఈ ధోరణి సావర్కర్ మాటలను విశ్వసిస్తుంది. రచనా దృక్పథంలోని

3. ది టెలిగ్రాఫ్ - మే 12, 13 1988

ఔన్నత్యాన్ని, ఆ తరువాత కాలంలో దానికి పట్టిన చీడ చరిత్రను మతపరంగా తప్పుగా అధ్యయనం చేయడం యొక్క బీజాలను విశ్లేషించడం కూడా సాధ్యపడుతుంది. ఆయన ఆలోచనలలో అంతవరకు పెంచుకుంటుంన ఊహాపరమైన ముస్లింలు చేసిన తప్పులను క్షమించేందుకు సిద్ధమైనాడు. అయితే ఆయన వాటిని మరువలేదు. తన పొరపాటు వ్యాఖ్యానాలను వదిలేయనూలేదు. ఇది మన దృష్టిలో వుంటే ఆయన భిన్నమైన ధోరణిని చేపట్టడం అంతతీవ్రమైందిగా కనిపించదు. ఆయన ఆలోచనలలో గుప్త భావాలు బహిర్గతం అయినాయి. అదే మరింత ఆందోళనకరం. 1925లో ఎం.ఆర్. జయకర్ విద్యుత్ ప్రదర్శన కాదు ఆయనను ఆ స్థితికి నెట్టింది. సావర్కర్‌లో కేవలం పగ తీర్చుకోవాలనే ఆకాంక్ష, మానవ రక్తంపట్ల వ్యామోహం నిరంతరం కాపురం చేశాయి. ఈ అనుభవంతో అతనిలోని ఈ మృగకాంక్షలు మరింత తీవ్రతరమైనాయి. అదే జయకర్ స్థితికి కారణం. ప్రథమ భారత సంగ్రామం పుస్తకాన్ని మరింత వివరంగా పరిశీలించాల్సిన అర్హతగల పుస్తకం.

సావర్కర్‌ను గతం ఒక పిశాచిలా పట్టిపీడిస్తుంది. స్వాతంత్ర్య సమరం ప్రవేశికలో ఇలా రాశారు.

> *గతంపట్ల చైతన్యం లేని జాతికి భవిష్యత్‌లేదు. అలాగే ఒక జాతి తన గతంపట్ల గర్వపడడం ఒక్కటే చాలదు. తన భవిష్యత్‌ను మరింత ముందుకు సాగించేందుకు ఆ గతాన్ని ఎలా వుపయోగించుకోవాలనే విషయం తెలుసుకునే శక్తి పెంపొందించుకోవాలి. జాతి తన చరిత్రకు యజమాని కావాలేకాని బానిస కారాదు. గతంలో కొన్ని విషయాలపై చర్య తీసుకున్నాముగనుక, ప్రత్యేకంగా పరిగణించవలసిన విషయాలతో సంబంధంలేకుండా కొన్ని పనులు చేపట్టడం పూర్తిగా తెలివి తక్కువ. శివాజీ కాలంలో మహమ్మదీయులపట్ల ద్వేషభావం సమర్థనీయం. అవసరం కూడా. అయితే ఆనాడు హిందువులలో ఆ భావం లోతుగా, గట్టిగా వుండేది గనుక, ఈనాడు అదే భావాన్ని పెంపొందించుకోవడం అసమర్థనీయము, మూర్ఖత. చరిత్ర నుండి సూత్రాలను వడకట్టాలి తప్ప. వాటిని ఏదో కథలుగా పరిగణించరాదు[4].*

1857 ముస్లింల పాత్రను పొగడడంలో సావర్కర్ అశోకమెహతాను మించిపోయారు. ఇక్కడ కూడా కథలో సూత్రం కనుగొనే ప్రయత్నం చేశారు.

> *మౌల్వీలు వారికి బోధించింది ఏమిటి? బ్రాహ్మణులు వారిని ఏమని దీవించారు. వారు ఎవరని వారి విజయం కోసం ఢిల్లీ మసీదులలో, బెనారస్ దేవాలయాలలో ప్రార్థనలు ఆకాశాన్ని అంటాయి? ఆనాటి అత్యున్నత సూత్రాలు స్వధర్మ, స్వరాజ్యం. జీవితాన్ని మించి అభిమానించే మతంపై వినాశకరము, ప్రమాదకరము అయిన దాడి సాగుతున్నప్పుడు, మోసం జరుగుతోందనే గుర్తులు*

---

4 ఎస్ఎస్.డబ్ల్యు - పేజి3-ఈ పుస్తకంలోని సూచీలన్నీ మా పుస్తకంలోనే ఎక్కడికక్కడ కూర్చిపెట్టాము.

*స్పష్టంగా కండ్లకు కట్టినట్టు కనపడుతున్నప్పుడు మత రక్షణకు 'దిన్, దిన్' అనే నినాదాలు నలుదిక్కులా పిడుగుల్లా ధ్వనించాయి. బానిస సంకెళ్ళను బద్దలు చేసేందుకు భయంకరమైన దెబ్బలకు పూనుకున్నప్పుడు హిందూస్తాన్ పుత్రుల ఎముకల్లో, నరాల్లో స్వరాజ్యం, స్వధర్మం సూత్రాలు నిక్షిప్తమౌతాయి! (పేజి8)*

ఇక్కడ 'హిందూస్తాన్' అనే పదాన్ని మహమ్మద్ ఇక్బాల్ "సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా' అనే పదంలో వాడిన అర్ధంలోనే సావర్కర్ సహితం వాడారు.

చివరి మొఘల్ చక్రవర్తి బహుదూర్ షా జఫర్‌ను ఎంతో ఉదారంగా పొగిడారు. 'హిందూస్తాన్ నలుమూలలా కీర్తిని ప్రజ్వలింపచేసిన పవిత్ర నామం మౌల్వీ అహమ్మద్ షా'పై పొగడ్తల వర్షం కురిపించారు. 'ఆ మహామహుని మరణవార్త ఇంగ్లండ్ చేరగానే ఉత్తర భారతంలో బ్రిటిష్ వారికి అప్రతిహతుడైన శత్రువు మరణించాడని ఇంగ్లీషు వారు గాలిపీల్చుకున్నారు' అని రాశారు. తన ఈ అభిప్రాయానికి మద్దతుగా హోమ్స్ రాసిన 'హిస్టరీ ఆఫ్ ది మ్యూటినీ' అనే పుస్తకంలో (పే.539) విషయాలను చూపారు. ఈ విషయంలో సావర్కర్ సర్వశక్తులు ధారపోశారు.

హైదరాలీ, టిప్పుసుల్తాన్‌ల ఔన్నత్యాన్ని గురించిన విషయాలను కూడా ఆయన విస్మరించలేదు. 'భారత దేశ స్వాతంత్ర్యానికి వస్తున్న ముప్పును మొదట అవగాహన చేసుకున్నది పూనాకు చెందిన నానా ఫర్నవీస్, మైసూరుకు చెందిన మస్‌నాడ్, సహయాద్రి రాయ్‌ఘర్, ఢిల్లీ దీవాన్-ఎ-ఖాస్‌లు పేర్కొనదగిన కొద్దిమందిలో వున్నారు. భారతదేశంలో తలెత్తుతున్న మహానాటకంలో వీరంతా ప్రముఖపాత్ర వహించారు' (పే 13-14) అని రాశారు సావర్కర్.

ఇందులో అనుభూతులు అపారం 'ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ రచయితకు తన మతం, సాంస్కృతిక వారసత్వాలపట్ల గర్వం వుంది. మహా రాష్ట్ర చరిత్రపట్ల గర్వం ఉంది. అయితే ఈ ప్రాంతీయ, మత గర్వపూరిత భావాలను, తనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న భారత జాతీయతతో మిళితం చేశారు. అయోధ్య గురించి ఒక అధ్యాయమే రాశారు. (అధ్యాయం 4) ఇది ఎంతో ఆసక్తికరమైన విషయం. అయితే ఈ అధ్యాయంలో ఆయన ఈనాటి వారసులు వ్యాప్తి చేస్తున్న అసత్యాలు ఏవీలేవు. పుస్తకం అంతా జాతీయ సమైక్యతా సందేశంతో నిండిపోయింది.

బాజీరావ్ పుత్రుడు నానాసాహెబ్‌కు విశ్వసనీయుడైన రాయబారి అత్యంత తెలివిగల అజీముల్లాఖాన్. ఈ విషయాన్నీ రచయిత గుర్తు చేశారు. ఈ క్రింది రచనా భాగం ఆనాటి సావర్కర్ దృక్పథాన్ని అర్థం చేసుకునేందుకు దోహదపడుతుంది.

*మొదట సమైక్య పోరాటం నానాగారి కార్యక్రమం. భారతదేశాన్ని స్వేచ్ఛాయుత దేశంగా చేయాలి. అంతర్గత భాతృయుద్ధాలను తొలగించాలి. తద్వారా ప్రపంచ స్వేచ్ఛాయుత జాతుల కౌన్సిల్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా తనకు అర్హమైన స్థానం పొందాలి. ఆ తరువాత 'హిందూస్తాన్' అంటే ఇస్లాం,*

హిందూ మతావలంబకుల సమైక్యజాతిగా ఆయన తలపోశారు. పరాయిపాలకుల రూపంలో మహమ్మదీయులు భారతదేశంలో వున్నంతకాలం వారితో సహోదరులుగా జీవించేందుకు ఇష్టపడడం జాతి బలహీనతను అంగీకరించడమే. అందువల్ల, అప్పటి వరకు, మహమ్మదీయులను హిందువులు విదేశీయులుగా పరిగణించడం అవసరం. అంతేగాదు శతాబ్దాల పోరాటానంతరం, పంజాబ్‌లో గురుగోవింద్, రాజపుటానాలో ప్రతాప్, బుందేర్ ఖండ్‌లో ఛత్రశాల్, ఢిల్లీ సింహాసనంపై ఆధిపత్యం వహించి మహారాష్ట్ర, ఈ మహమ్మదీయ పరిపాలనా వ్యవస్థను ఓడించారు. భారత దేశమంతటా స్వాభిమానాన్ని పునఃస్థాపించారు. అప్పుడు మహమ్మదీయులతో చేతులు కలపడం జాతిసిగ్గుపడే విషయం కాదు. సరికదా, అందుకు విరుద్ధంగా అది ఉదారవంతమైన చర్య అవుతుంది.

అందువల్ల ఈనాడు హిందూ, మహమ్మదీయుల మధ్య వైషమ్యం గతంలో పూడ్చిపెట్టాలి. ఈనాటి మన సంబంధం పాలకుల-పాలితుల మధ్య సంబంధం కాదు. విదేశీ, స్వదేశీయుల సంబంధం కాదు. కేవలం సోదరల మధ్య అనుబంధం. వారి మధ్య వున్నదల్లా మతం మాత్రమే. వారు ఉభయులూ హిందూస్థాన్ భూమాత బిడ్డలే. వారి పేర్లు వేరు. కాని వారు ఉభయులూ ఒకే తల్లి బిడ్డలు. భారతదేశం ఉభయులకూ తల్లి కావడంతో వారు రక్త సంబంధీకులైన సోదరులు. అందువల్లనే 1857 పోరాటనాయకులైన నానా సాహెబ్ ఢిల్లీకి చెందిన బహుదూర్ షా, మౌల్వీ అహమ్మద్ షా, ఖాన్ బహుదూర్ ఖాన్‌లు కొంత వరకు ఈ సోదర సంబంధాన్ని కలిగి వుండినారు. తమ శత్రుత్వం పక్కన పెట్టేసి స్వదేశీ పతాకం చుట్టుతా సమైక్యంగా కూడారు. ఆ శత్రుత్వం ఈనాడు నిర్హేతుకం మూర్ఖత్వం. హిందువులు, మహమ్మదీయులు భుజం, భుజం కలిపి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడాలి. స్వాతంత్ర్య సాధనాంతరం భారతీయ పాలకుల, రాజుల క్రింద యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా ఏర్పడాలి. సంక్షిప్తంగా నానా సాహెబ్, అజిముల్లాల విధానపు ప్రధాన లక్షణాలు (పేజి 59-60)

హిందూ, మహమ్మదీయుల సమైక్యత అనే విషయాన్ని ఆయన పదే, పదే ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఇద్దరూ సోదరుల్లాగా పోరాడాలని నొక్కి చెపుతూ వచ్చారు.

హిందూస్తాన్ చరిత్రలో మరొక కారణం మూలంగా కూడా ఢిల్లీలో సాగిన ఈ ఐదు రోజులు ఎంతో విలువైనవి. గజనీ మహమ్మద్ దండయాత్రతో ప్రారంభమై ఏది ఏమైనా కొనసాగుతున్న హిందూ-మహమ్మదీయుల ఘర్షణ. అంతమైనట్లు ఈ ఐదు రోజులు లోకానికి కాని చాటి చెప్పాయి. మొదట హిందువులు, మహమ్మదీయులు విరోధులు కారని, విజేతలు, పరాజితులు

*కారని, ఇరువురూ సోదరులేనని ప్రకటించింది. మహమ్మదీయ బానిసత్వం నుండి (?) గతంలో భరతమాతను శివాజీ, ప్రతాప్‌సింగ్ ఛత్రశాల్, ప్రతాపాదిత్య, గురుగోవిందసింగ్, మహదాజీ సింధియా విముక్తి చేసిన భరతమాత ఆ రోజు ఒక పవిత్ర ఆజ్ఞను జారీ చేసింది. ఇకపై మీరంతా సరిసమానులు, సోదరులు అనేదే ఆ ఆజ్ఞ. నేను ఇద్దరికీ తల్లినే అని ప్రకటించింది. భారతదేశం తమ దేశమని హిందువులు, మహమ్మదీయులు ప్రకటించారు. ఆ ఐదు రోజులు. తాము సోదరులమని చాటి చెప్పారు. హిందువులు, మహమ్మదీయులు కలిసి సంయుక్తంగా ఢిల్లీలో జాతీయ స్వాతంత్ర్యవేదికను నిర్మించారు. ఆ మహత్తర దినాలు హిందూస్తాన్ చరిత్ర జ్ఞాపకాలలో శాశ్వత మగుగాక! (పేజి 99-100)*

'ఇస్లాం మతస్తుల చంద్రునికి', 'మహారాష్ట్రుల శూల'లకు కూడా సమానమైన పొగడ్త జరిగింది. (పేజి 78) మొఘలులు విదేశీ దండయాత్రీకులుగా విజయం సాధించి పాలించారు. 1857 ఆ చరిత్రను గతంలో కలిపేసింది. భారతీయులందరూ బహదూర్ షాను రాజుగా ప్రకటించారు. అతని మనసులో ఊహించుకున్న గతకాలపు నేరాల జ్ఞాపకాలను, భవిష్యత్‌పట్ల ఆయన ఆశలను కలగలిపి ఈ క్రింది భాగంలో వ్యక్తం చేశారు.

*పాత మొఘల్ రాజవంశం ప్రజలు ఎన్నుకున్నది కాదు. అది కేవలం భారత దేశంపై రుద్దబడింది. జైత్రయాత్ర అంటూ దానికొక గౌరవనామం పెట్టారు. విదేశీ సాహసికులు, స్వదేశీ స్వార్ధపరుల సమష్టి బలం దానిని కాపాడింది. బహదూర్ షాను ఈనాడు పునరుద్ధరించింది. ఆ సింహాసనం మీద కాదు. పాత సింహాసనంపై కూర్చొన బెట్టడం అసాధ్యం. అలాంటి సింహాసనాలు యుద్ధ విజయాలే తప్ప, దానమిచ్చేవి కాదు. అలా చేసివుంటే ఆ చర్య ఆత్మహత్యా సదృశ్యమయ్యేది. అలా జరిగి వుంటే మూడు, నాలుగు దశాబ్దాలుగా హిందూ అమరవీరుల రక్తదానం వృధా అయ్యేది.*

*పృథ్వీరాజ్ మరణం నుండి, ఔరంగజేబు మరణం వరకు రాజీలేని సమరం సాగింది. లెక్కలేనన్ని సంవత్సరాలు సాగిన ఈ ఘోర పోరాటం మధ్య. భరత వర్షపు పశ్చిమ పర్వతశ్రేణుల్లో ఒక హిందూ అధికారం తలెత్తింది. జాతి గౌరవ పరిరక్షణకై పోరాడుతూ ప్రాణాలిచ్చిన అసంఖ్యాక వీరుల కర్తవ్యం పూర్తి చేసే మహత్తర కర్తవ్య సాధనకు ఆ అధికారం తలెత్తింది. పూనా నుండి ఒక హిందూ రాజు భావూ సాహెబ్, అపారము అజేయము అయిన బలగాలతో సాగి ఢిల్లీ సింహాసనం స్వాధీనం చేసుకున్నారు. హిందూ నాగరికత గౌరవాన్ని పునరుద్ధరించారు. విజేతను జయించారు. భారతదేశం తిరిగి స్వేచ్ఛ పొందింది. బానిసత్వము, పరాజయము అనే మచ్చ చెరిపి వేయబడింది. హిందువుల రాజ్యానికి తిరిగి హిందువులే యజమానులైనారు.*

*అందువల్లనే భారత సింహాసనంపై బహదూర్‌షాను తిరిగి కూర్చోబెట్టడం నిజమైన అర్థంలో పునరుద్ధరణ కాదని మేమన్నాము. అలాకాక హిందూ, మహమ్మదీయుల మధ్య ఎంతో కాలంగా సాగుతున్న సమరం ముగిసిందనే ప్రకటన. నిరంకుశత్వం అంతమైందనే ప్రకటన అది.... అందువల్ల ఈ గడ్డన పుట్టిన వారు 1857 మే 15న ఎన్నుకోబడిన, లేదా ఆమోదింపబడిన తమ సార్వభౌమునికి హిందువులు, మహమ్మదీయులు తమ హృదయపూర్వక, వివేకవంతమైన, అత్యంత విశ్వాసపాత్రమైన గౌరవాభివందనాలు సమర్పించండి. (పేజి 225-26)*

ముస్లిం నాయకులేగాదు, ముస్లిం సాధారణ ప్రజలు, తుదకు "ముల్లాలు" సహితం ఎంతో పొగడ్తలు అందుకున్నారు. అసంఖ్యాకమైన నగర ముస్లిం ప్రజల మధ్య ముల్లాలు ఎంతో తీవ్రంగా కృషి చేశారు కూడా. దేశపు, మతపు పరిరక్షణా దీక్షలో రక్త తర్పణ చేయాలనే కృతనిశ్చయంతో, అందుకవసరమైన అనుమతి కోసం వేలాది ముస్లిం ప్రజలు ఎదురు చూస్తుండినారు.'

సావర్కర్ రాసింది గతం గురించి కాని ఆయన విమర్శ స్పష్టంగా భవిష్యత్ కోసం ఉద్దేశించిందే.

*ఇంగ్లీషు వారు ఇప్పుడు కూడా మోసమనే తమ పాత ఎత్తుకు తిరిగి ప్రయత్నిస్తారు. హిందువులను ముస్లింలపైకి, ముస్లింలను హిందువులపైకి ఉసిగొల్పుతారు. కాని హిందూ సోదరులారా! ఈ వలలో చిక్కుకోకండి. హిందూ సోదరులు విజ్ఞులు. బ్రిటిష్ వారు తమ వాగ్దానాలను ఏనాడూ నెరవేర్చారు. ఈ విషయం వారికి చెప్పడం అనవసరం.*

*మహమ్మదీయులారా, మీ ఖురాన్‌ను నిజంగా మీరు పూజిస్తుంటే, హిందువులారా గోమాతను నిజంగా గౌరవిస్తుంటే, మీ చిన్న విబేధాలను మరవండి. ఈ పవిత్ర సమరంలో చేయిచేయికలపండి! ఒకే పతాకం క్రింద సమష్టి సమరంలో చేయికలపండి. మన రక్త ప్రవాహంతో భారతదేశం నుండి ఇంగ్లీషు వారి పేరు తుడిచిపెట్టండి! ఈ సమరంలో మహమ్మదీయులతో హిందువులు చేతులు కలిపితే, వారు మన దేశ స్వాతంత్ర్య సమరంలో భాగస్వాములైతే, అప్పుడు, వారి దేశభక్తికి బహుమతిగా గోవధకు తుది గీతం పాడతారు (పేజి 140-41)*

## హింసపట్ల అత్యాసక్తి

*గతంపట్ల పొరపాటు అవగాహనే చెరుపు చేస్తుంది. సావర్కర్ మానసిక స్థితి బహిర్గతమైనతీరు అంతకుమించి ఆందోళన కలిగించే విషయం. హింసను,*

రక్త మోద్భుదాన్ని సావర్కర్ ఎంత సులభంగా అంగీకరించేవాడో చూడండి.

పవిత్ర యుగం ఏర్పడనంతవరకు, అత్యంత యోగ్యమైన యుగాంతం కేవలం దైవభక్తులైన కవుల రచనలలో మాత్రమే సాక్షాత్కరిస్తున్నంతకాలం, కేవలం భగవత్ప్రేరిత జోస్యాలలో మాత్రమే దర్శనమిస్తున్నంత కాలం, సార్వత్రిక న్యాయం సమకూరే స్థితికైనా ఏర్పర్చుకునే అవకాశం కోసం ఎదురు చూస్తునంత కాలం, పాపభూయిష్టమైన, దాడి ధోరణులను తొలగించి నశింప జేయడంపైనే మానవ ఆలోచనలంతా నిండి, విరామమెరుగని కృషి చేయాలి. అంత వరకు తిరుగుబాటు, రక్తపాతం, పగ కేవలం పాపకార్యాలు కాజాలవు. న్యాయమైనా, అన్యాయమైనా "అధికార చలాయింపు"కు "పరిపాలన" అనే పదం వాడుతుండేటంత కాలమూ దానికి వ్యతిరేకమైన "తిరుగుబాటు" కూడా న్యాయమైనదో, అన్యాయమైనదో అవుతుంది.... అన్యాయాన్ని కూకటి వేళ్ళతో తొలగించేందుకు, న్యాయయుగం ప్రవేశపెట్టేందుకూ, తిరుగుబాటు, రక్తపాతం, పగ అనేవి ప్రకృతి సృష్టించిన సాధనాలుగా తరుచూ ఉపయోగించాయి. న్యాయం తన విముక్తికి ఈ భయంకర సాధనాలను వినియోగించుకుంటే, అందుకు నిందించవలసింది న్యాయాన్ని కాదు. అంతకు ముందు సాగిన అన్యాయాన్నే.

1857 హిందూస్థాన్ పుత్రుల హృదయాలలో అలాంటి పవిత్ర క్రోధపు అగ్నిగుండం మండుతుండింది. వారి సింహాసనాలు బద్దలు కొట్టబడ్డాయి. కిరీటాలు నాశనం చేయబడ్డాయి. వారి దేశం స్వాధీనం చేసుకోబడింది. వారి మతం కాళ్ళ కింద నలిపివేయబడింది. వారి భూములు స్వాధీనం చేసుకోబడ్డాయి. వారి ఆస్తులు దోచుకోబడ్డాయి. వారి చట్టాలు నిరసింపబడ్డాయి. తీర్చని వాగ్దానాలతో పదేపదే మోసగింపబడ్డారు. అవమానాలు, అత్యాచారాలు అత్యున్నత శిఖరాలు అందుకున్నాయి.... అతి హీనమైన అగౌరవపు ఊబిలో వారు క్రుంగదీయబడ్డారు. దీని ఫలితంగా జీవిత ఆనంద, సౌందర్యాలన్ని వారు పోగొట్టుకున్నారు. ప్రార్థనలు నిరూపయోగమైనాయి. అర్జీలకూ అదేగతి పట్టింది. ఫిర్యాదులు, దుఃఖంతో పెట్టిన వెక్కిళ్ళు, అరుపులు, కేకలు అన్ని వ్యర్థమైనాయి. దానితో స్వభావ సిద్ధమైన ప్రతిస్పందన ప్రారంభమైంది. ప్రతి చోటా పగతీర్చుకోవడం అనే భావం గుసగుసలలో వ్యక్తమైంది. భారతదేశం అసంఖ్యాకమైన, క్రూరమైన అణచివేతలకు గురైంది ఇందులో ఏ ఒక్కటైనా, దానంతట అదే చాలు 'ప్రతీకారా'న్ని న్యాయసమ్మతంగా భావించేందుకు వీటన్నిటి తరువాత కూడా విప్లవం లేకుంటే "భారతదేశం మరణించింది" అని మనం అనవలసి వుంటుంది.

హృదయ విదారకమైన అన్యాయానికి గురైనప్పుడు, భయంకరమైన ప్రతీకారంపట్ల మానవ స్వభావం ఆసక్తి ప్రదర్శించకపోతే, మానవ సంబంధాలలో

*మానవునిలోని క్రూరత్వం ఈనాటికీ ఆధిపత్యం వహించే అంశం అయ్యేది. నేరాన్ని శిక్షించడం చట్టం యొక్క ముఖ్య కర్తవ్యాలలో ఒకటికాదా? (పే.217-219)*

తన జీవిత సంధ్యలో సావర్కర్ పూర్తిగా భిన్నమైన "చరిత్ర" రాశారు అయితే ఆ రచన సహితం ప్రతీకారపు పోగులతో నేయబడింది.[5] ది సిక్స్ గ్లోరియస్ ఎపో బ్రిటిష్ పాలన నుండి భారత స్వాతంత్ర్యం. అది చదివేందుకు అత్యంత విషాదకరంగా వుంటుంది. టిప్పు సుల్తాన్‌ను అందులో "ఆటవిక మృగం"గా చిత్రించారు. ఇతర పేర్లను ఎలా వర్ణించి వుంటారో సులభంగా వూహించవచ్చు. తన రచన ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్‌ను పేర్కొన్నారు. 'హిందూ జాతి దృక్పథం నుండి ఆ సమరాన్ని నేను పరామర్శించాను'[6] తిరుగుబాటులో ముస్లింల పాత్ర పాత్ర మరుగుపరచారు. ముస్లింలు చిట్టచివరకు వాళ్ళకు కావలసింది పొందారని సావర్కర్ అభిప్రాయం. 1857 నుండి సాగిన స్వాతంత్ర్య సమరంలో నిరంతరం, విద్రోహ పూరితంగా బ్రిటిష్ వారికి తోడ్పడిన ముస్లింలు వున్నారు. అలాంటి వారికి బహుమతిగా ఇవ్వాలని వారు కోరారు. అందుకే దేశాన్ని రెండుగా విభజించాలని బ్రిటిష్ దౌత్యవేత్తలు పట్టుపట్టారు' ఆ సహయానికి ముఖ్యంగా ముస్లిం ప్రజలు అత్యధికులుగా నివశించే రాష్ట్రాలలో ఒక సమైక్య రాజ్యం ఏర్పర్చాలని పట్టుదలగా కృషి చేశారు.

ఈ విద్రోహుల జాబితాలో, వీరులకూ కొదవలేదనేది నిజమే హిందూ మహాసభ మాత్రమే భారతదేశ విభజనకు వ్యతిరేకించింది అని మనకు చెపుతున్నారు. 'శత్రువుల అత్యాచారాలనన్నింటినీ హిందూ అనుకూల (హిందుత్వ నిష్ఠాతులు) వాదుల అత్యంత సాహసంతో ఎదుర్కొన్నారు..వారు అల్ప సంఖ్యాకులుగా వున్నా ఈ సాహసం ప్రదర్శించారు. హిందూ రక్తం చిందినప్పుడు, శత్రువు రక్తం చిందించి తమ పగ తీర్చుకునేందుకు సహితం వారు వెనకాడలేదు. హిందూ ప్రయోజనాలకు ద్రోహం చేసినట్లు రుజువైనవారి తలలు తెగేసేందుకు కూడా వెనుకాడలేదు? అది నెత్తురు మొత్తం కాలమంతా నెత్తుటి కథే.

అయితే ఈ పుస్తకాలు రెండింటిని ఆయా రచనల సమయ, సందర్భాలతో కలిసి చూడాలి. దేని గుణగుణాలు దానివి వాటిని బట్టే పరామర్శించాలి.

*భారతదేశ చరిత్రపై సావర్కర్ ప్రకటనలేను స్ందర్భ శుద్ధి లేకుండా వుల్లేఖించడం కష్టం, ఆ సమయ సందర్భాలే అత్యంత తీవ్రంగా మలినపడి ఉంది. ది సిక్స్ గ్లోరియస్ ఎపోచెస్ ఆర్ఎస్ఎస్ ప్రచారకులకు బైబిల్ వంటిది. అందులో అశోక చక్రవర్తి వేదాంత హిందువులపట్ల అత్యంత అసహనం*

5 వి డి సావర్కర్ - సిక్స్ గ్లోరియస్ ఎపోస ఆఫ్ ఇండియన్ హిస్టరీ రాజధాని గ్రంథనగర్- న్యూఢిల్లీ 1970. ఎస్ టి. గోడ్‌బాలే ఈ మరాఠీ రచనను ఇంగ్లీషులోకి అనువదించారు. దానిని ఆయన కార్యదర్శి బాలసావర్కర్ ప్రచురించారు. అది 1963లో పూర్తి అయింది.

6. అదే పుస్తకం పేజి 461

> *ప్రదర్శించనట్లు ఆరోపించారు. ఆయన మాటల్లో టిప్పుసుల్తాన్ ఒక ఆటవిక సుల్తాన్, మథాతాలు బ్రిటిష్ వారు ఆయనను పూర్తిగా ఓడించడం ఎంతో ఉల్లాసకరమైన విషయం. ముస్లిం అక్బర్ 'విదేశీయుడు, క్రూరుడు, అసహనీలి, విధార్మీ' సంపూర్ణంగా వాస్తవం.*

సుభో రంజన్ దాస్ రాసిన ఈ మాటలు పూర్తిగా వాస్తవం.

బౌద్ధులు, సిక్కులు తాము హిందువులకు భిన్నమైన వారుగా తమను తాము భావించుకుంటారు. అయినా ఆ మతాలు హిందూ మతంలో అంతర్గత భాగాలుగా వ్యాఖ్యానించే కృతనిశ్చయమే చరిత్ర గురించిన ఆయన ధోరణి. ఈ క్రింది భాగంతో దాస్ గుప్తా మేకును సుత్తితో కొట్టిలోతుగా దింపేశారు.

> *చివరకు ఒక విషయం. హిందూ అమరవీరుడు వీర బండ బైరాగికి నివాళులర్పించిన పుస్తకంలోనే ఈ జాతీయవాది 'హిందూ మహిళలపై సాగిన అత్యాచారాలకు ప్రతీకారం జరిగిందని ఆనందపడిపోయాడు' ముస్లిం నివాస ప్రాంతాలను తగులబెట్టడం, ఒట్టికాళ్లతో, మండుటెండలో ముస్లిం స్త్రీ, పురుషులను పసిబిడ్డలను ఊరేగింపుగా నడిపిన విషయం పేర్కొన నవసరంలేదు... తుదిగా మొత్తం పంజాబులో హిందూ రాజ్యాన్ని ప్రకటించారు.*
> ఇదీ ప్రతీకారం సాగిన తీరు. సావర్కర్ ఆనందపడిన ప్రతీకారపు స్వరూపం.

ఇదీ 'అతిక్రూర ప్రతీకార చర్యల' గురించిన సావర్కర్ సిద్ధాంతం ఆచరణ. ఇలాంటి మహనీయుడినే బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ఆదర్శంగా, పూజనీయుడుగా భావిస్తున్నారు. ఆయనపట్ల వారి పూజ్య భావం ఎంతలోతైనదో అంచనా వేయాలంటే పై ఉల్లేఖించిన భాగంలో పంజాబ్ అనే దానిని తొలగించి, గుజరాత్ అని చేరిస్తే అర్థమవుతుంది. ఈ మనిషినే పవిత్ర అండమాన్లలో 2002 మే 4న అద్వానీ గౌరవించింది.

A C No. 4572

# 3. అండమాన్లు-హిందూత్వ బీజాలు

అండమాన్ దీవుల్లోని సెల్యులర్ జైలులో నిర్బంధించింది సావర్కర్ ఒక్కడినే కాదు. ఆయన చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అలాగే ఇతర ఖైదీలందరూ కూడా బాధలు అనుభవించారు. ఇది ఆయనను కొంచపరచడం కాదు. వాస్తవాలను వివరించడం. అక్కడి జీవితాన్ని గురించి ఆయన వివరణ చదివిన వారు సానుభూతి, సహానుభూతి పొందుతారు.[1] ఆయనను ఒక ఆయిల్ మిల్‌కు కాడి కట్టి తిప్పారు. పురాతన పత్రాల ఆధారంగా ప్రొఫెసర్ ఆర్.సి. మజుందార్ ఆ జీవితంపై ఒక పుస్తకం రాశారు. ఇతర ఖైదీలు సహితం అలాగే బాధలకు గురైన వివరాలు తెలుస్తాయి.[2] 1911 జూలై 4న ఆయనను అండమాన్ దీవులకు తీసుకొని వచ్చారు. ఆ వెంటనే అదే సంవత్సరం దయాధర్మబిక్ష అభ్యర్థిస్తూ అర్జీ పెట్టాడు. ఆ అర్జీ తేది తెలియదు. 1913 నవంబరు 24న పెట్టిన మరొక అర్జీలో పాలు అర్జీని ఆయనే పేర్కొన్నారు. అయితే ఆయన ఇంటికి రాసిన ఏ జాబులోగాని ఈ అర్జీల ప్రస్తావన లేనేలేదు. ఆనాటికి ఆయన ఆరోగ్యం దెబ్బతినలేదు. దెబ్బతిన్నది ఆయన ధైర్యం, ఆత్మస్థైర్యమే. తప్పులు చేసే విధంగా ఆయన ఇతరులను ప్రోత్సహించేవాడు. ఆ తప్పుల ఫలితాలు తనకు చుట్టుకుంటున్న ప్రతి సందర్భంలో ఆయన గుండె దిటువు ఎగిరిపోవడం ఆనవాయితీ అయింది. 1915-16లో ఆయన ఆరోగ్యం క్షీణించసాగింది. 1918 నాటికి పూర్తిగా దెబ్బతిన్నది. 1918 ఆగస్టు 4న తమ్మునికి ఒక వుత్తరం రాశారు. (రెండవ తరగతి ఖైదీగా మార్చడంతో) 'జైలులో కలిగిన ప్రయోజనాలు ఇవి. అయితే సాపేక్షికంగా నా ఆరోగ్యం బాగున్న వరకు ఇక్కడి ఇబ్బందులు భరించదగినవిగానే వుండేవి.

---

1. వి డి. సావర్కర్ ది స్టోరీ ఆఫ్ మై ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ లైఫ్. మరాఠీ రచనకు వి.ఎన్. నాయక్ ఇంగ్లీషు అనువాదం సద్ భక్తీ పబ్లికేషన్స్-ముంబాయ్-1950 ఏన్ ఏ ఖో ఫ్రం అండమాన్స్ కూడా చూడండి. సావర్కర్ జాబులు. ఎస్ ఎస్.డబ్ల్యు. పేజీలు

2. ఆర్ సి మజుందార్-పీనల్ సెటిల్‌మెంట్స్ ఇన్ అండమాన్స్.



4572

కాని ఈ సంవత్సరం నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో, ఇబ్బందులు ఎంతో లెక్కలేనంత అసౌకర్యంగా తయారైనాయి'.[3] అయితే ఖైదీలలో 'ప్రమాదకారి'గా పరిగణింపబడిన సావర్కర్ జైలులో ఫోర్‌మెన్ పదవి పొందాడు. దీనిని బట్టి అధికారులతో ఆయన 'అంతటి సత్సంబంధా'లను పెంపొందించుకుంటుండే వాడని మనకు అర్థమౌతుంది. తమను జైళ్ళలో పెట్టి, తమను ఖైదు చేసిన భూభాగాన్ని ఏలుతున్న పాలకుల నుండి ఇలాంటి 'గౌరవం' విప్లవకారులలో ఎందరు ఆమోదిస్తారు.

## సావర్కర్ గురించి అంచనా వేయడం

సావర్కర్ బాధలను తక్కువ చేయరాదు. అలాగే ఆయన లొంగుబాట్లు, రాజీపడిన చరిత్రను కూడా తక్కువ చేయరాదు. ఆయనను మహావీరుడుగా పొగిడే వారు మొదటి దానిని అతిశయోక్తులతో చిత్రిస్తారు. రెండవ దానిని నిరాకరించే ప్రయత్నం చేస్తారు. నిరాకరించడం అసాధ్యమైనప్పుడు వాటి ప్రమాదాన్ని అదొక విషయమే కానట్లు చప్పరించేస్తారు. ఈ విషయాన్ని సుభోరంజన్ దాస్ గుప్తా సరియైన దృక్పథంతో వివరించారు.

> వినాయక్ దామోదర్ సావర్కర్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. అందుకు సందేహంలేదు.... అయితే ఆయన చిట్టగాంగ్ విప్లవ వీరులు లేదా భగత్‌సింగ్, ఖుదీరామ్‌లలాగే తలవంచని వీరుల్లాగా బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తూ అమరత్వాన్ని ఆహ్వానించలేదు.
>
> గత శతాబ్దపు మొదటి దశకంలో అత్యంత సాహసంతో పోరాడాడు. కాని ఆయన గుండె దిటువు కుప్ప కూలిపోయింది. దానితో అనేకసార్లు (పాలకుల) దయాభిక్ష అభ్యర్థించారు..... అండమాన్ సెల్యులర్ జైలులో అనేక మంది విప్లవకారులు చిత్రహింసలకు గురైనారు. వారిలో ఒక్కరైనా సావర్కర్‌లాగా దయాభిక్ష కోరాలని కలలో కూడా అనుకొని వుండరు.

వీరసావర్కర్ దయాభిక్ష కోరాడు. 'శక్తివంతులు, దయార్ద్ర హృదయులు' అని వలస పాలకులను తన పిటిషన్లలో సంబోధించాడు. ఆ విధంగా బ్రిటిష్ వారికి లొంగిపోయే ఆర్.ఎస్.ఎస్. సాంప్రదాయానికి బీజాలు నాటాడు. ఆయనతో ప్రారంభమైన సాంప్రదాయం అల్లకల్లోలంగా వుండే నలభైవ దశకంలో మరింత రీతిలో శిఖరానికి చేరింది. ఖండించడానికి వీలులేని పత్రాల సాక్ష్యంతో టువర్డ్స్ ఫ్రీడం[4] అనే పుస్తక మాల ప్రచురణను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (ఐసిహెచ్ఆర్) అడ్డుకున్నది. ఆ సంస్థ ఈనాడు సావర్కర్ శిష్యుడు మురళీ మనోహర్ జోషి ఆధ్వర్యాన నడుస్తోంది. అందువల్ల ఆధార సహితంగా ఆర్.ఎస్.ఎస్. షరీకును స్పష్టం చేసే ఆ పుస్తకాల ప్రచురణను అడ్డుకొనడంలో ఆశ్చర్యమేముంది?

---

3. ఎస్.ఎస్.డబ్ల్యు, పేజీ 481

4. ఈ రెండు సంపుటాలకు కె.ఎన్. ఫణిక్కర్, సుమిత్ సర్కార్‌లు సంపాదకులు

బ్రిటిష్ పాలకులతో సంఘ్ పరివార్ చేతులు కలిపింది. ఆ సంప్రదాయాన్ని 1911-13లో నాందీ వాచకం పలికింది ఈ 'విప్లవకారుడే' 1939 అక్టోబరు 9 ఆయన వైస్రాయి లిన్‌లిత్‌గోతో రాజీకి అంగీకరించిన షరతులు గమనిస్తే అతను ఎంత హైన్యానికి దిగజారగలడో అర్థమౌతుంది. ఈ షరతులను సావర్కర్ ఆమోదించిన సమయంలోనే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఆమోదించిన పునరుద్ధరణకు నాందిగా రాష్ట్రాల మంత్రివర్గాల నుండి వైదొలగేందుకు తీర్మానించింది.

"ది స్టోరీ ఆఫ్ మై ట్రాన్స్‌పోర్టేషన్ ఫార్ లైఫ్" (నా యవజ్జీవ శిక్షా కథ) అనే పుస్తకం 1927లో ప్రచురించారు. వెంటనే దానిని నిషేధించారు. 1947లో ఆ నిషేధం రద్దు చేశారు. ఈ పుస్తకమంతటా మతద్వేషం నిండి వుంది. 1857పై ఆయన రాసిన పుస్తకంలో బ్రిటిష్ వారిని తరిమి వేసేందుకు హిందూ-ముస్లింలు ఒకటి కావాలని వాదించారు. సావర్కర్ దృక్పథంలో మార్పు ఎక్కడ, ఏనాడు ఈ మార్పు వచ్చింది? ఈ విషయం ఖచ్చితంగా తెలుసుకొనడం ఎంతో యిబ్బందికరమైన విషయం. నిజానికి ఆయన తన పాత ఆలోచనలతో ఏనాడూ తీవ్రంగా విభేధించలేదు. ఈ సత్యాన్ని మనం వాదించవచ్చు. ఆయన 1857పై రాసిన పుస్తకంలో సహితం భారతదేశ చరిత్రపట్ల మతదృక్పథం విస్తారంగా వుంది. ఈ విషయం ఇంతకు ముందు అధ్యాయంలోనే చూశాము. అండమాన్ జీవితంలో అనేకులకు ఆయన వీరుడు. అయితే ఆయన బ్రిటిష్ వారికి లొంగిపోయిన విషయం ఎవరికీ తెలియదు. అలాగే ఆయన మతతత్వ ప్రాపంచిక దృక్పధంగాని, ముస్లింలపట్లగల ద్వేషంగాని అందరికీ తెలియదు. ఆయన ఆత్మస్థైర్యం ఆకస్మికంగా కుప్పకూలడం ఈ లొంగుబాటుకు పత్రాల పరిశోధనా క్రమంలో బయటపడింది. 'విప్లవకారుడు'గా ఆయనకు వున్న ఖ్యాతితో 1924లో ఆయన లొంగుబాట్లపట్ల ఆ పత్రాలను ప్రభుత్వం ప్రకటించినా ప్రజలు ఉదారంగా వ్యవహరించారు. అయితే ఆ తరువాత వెలికి వచ్చిన రెండు పత్రాలు ప్రచురింపబడినట్లు లేదు. ఆయన తనపై పెట్టిన కేసు విచారణ అత్యంత న్యాయసమ్మతంగా జరిగినట్లు అత్యంత ఉత్సాహంతో ఇచ్చిన సర్టిఫికెట్‌గాని, మతతత్వ ప్రచారంపై ప్రభుత్వం హెచ్చరిక చురక వేయగానే భయంతో వణికిపోయి చెప్పిన క్షమాపణల విషయం వెలుగులోకి రాలేదు. 20ల దశకం మధ్యలోనే ఆయన మతతత్వ ధోరణి ప్రపంచానికి తెలిసింది.

## జైలులో మతతత్వప్రచారం

జైలులో, ముస్లిం వార్డర్లు ఆయనపట్ల క్రూరంగా వ్యవహరించారని, అదే ఆయనలో మతతత్వ భావాలను రూపకల్పన చేసింది- అని వాదించే వారు వున్నారు. అయితే ఇది సక్రమ వాదన కాదు. రాజకీయ ఖైదీలందరికీ ముస్లింలే వార్డర్లు" హిందువులు రెండు విధాల యిబ్బంది పడ్డారు. తమ తోటి ముస్లిం ఖైదీల చేతుల్లో, రెండవది ముస్లిం వార్డర్ల చేతిలో" (పేజి 90-91) అని ఆయనే రాశారు. అయితే ఇలా ఇబ్బందులు పడిన మరే ఖైదీ ఆలోచనా వైఖరిలోనూ, మార్పురాలేదు. అందువల్ల అండమాన్ అనుభవం సావర్కర్ అభిప్రాయాలను మార్చిందనే వాదన సమర్థనీయంకాదు. ఈ పుస్తకం రెండవ అధ్యాయం

అంతా అండమాన్‌లలో జరిగిన "శుద్ధి" ఉద్యమం గురించిన వివరణే. అతి ముతక, కఠినమైన భాష ఆయనది.

> హిందూయిజంలో పుట్టిన వారిని, వారు పాపాత్ములు కావచ్చు. నేరస్తులు కావచ్చు సమాజంలో అరాచక వాదులు కావచ్చు. హిందూయిజంలోనే వుంచుకోవడం తెలివితక్కువ, సమయాన్ని వృధా చేసే, పిల్ల చేష్టలు అంటున్నారు. ఆ వాదన నిజమైతే, ఇలాంటి తిరుగుబోతులు, హిందూసమాజం ఖండించే వర్గాన్ని ఇస్లాంలో ఇముడ్చుకొనేందుకు వేలాది సంవత్సరాలుగా సాగుతున్న ముస్లిం కార్యక్రమాలను ఏమని వివరించాలి? తమ మతంలోకి మార్పిడి కోసం ముస్లింలు యుద్ధాలు చేశారు. ఆడ, మగలను కత్తులకు బలి చేశారు. ఇండ్లు దోచారు. తగులబెట్టారు. ఒక్క ముక్కలో వారు పవిత్ర యుద్ధం చేశారు (పే 282–283)

'ఇతరులు ఆడిన ఆట మనం ఆడకపోయినందున హిందువులు భయంకరంగా నష్టపోయారు' (పే 286) అని ఆయన వాపోయారు. సావర్కర్ ఆ 'ఆట' జైలు లోపల, బయట కూడా ఆడారు. ఆ స్థావరం వెలుపలగల ప్రజల సేవకోసం పంపే ఖైదీలను ఇందుకు సాధనాలుగా చేసుకున్నారు. 'జైలు నుండి శుద్ధి కార్యక్రమం అండమాన్‌లోని సాధారణ ప్రజల వైపు వ్యాప్తి చెందింది' (పే 312) ఆయన వచ్చిన కొద్ది కాలానికే ఈ ఉద్యమం ప్రారంభమైంది.

> 1913లో నేను ఈ శుద్ధి కార్యక్రమం ప్రారంభించాను. ఆ సంవత్సరమే ఈ విషయంలో నా మొదటి యుద్ధం ప్రారంభించాను. ఆనాటి నుండి 1920–21 వరకు అండమాన్లలో కొనసాగించాను. 1921–24ల మధ్య భారతదేశంలో నా జైలు జీవితంలోనూ కొనసాగించాను. 1924లో జైలు నుండి విడుదల అయినప్పటి నుండి ఈనాటి వరకు సాగిస్తూనే వున్నాను. అందరి స్వేచ్ఛ, న్యాయం, సమానతల కోసం అనివార్యంగా దీనిని చేపట్టి నడిపాను. క్రైస్తవులు, మహ్మదీయులు, దైవదూషకులపట్ల నాకు మనసులో వారే ఆదివాసీ ఆటవికులుగా చెప్పే వారిపట్ల ద్వేషం లేదు. వారిలో ఏ ఒక్కరినిగాని అసహ్యంగా, దూషణాయుతంగా చూడను. ఇతరులపట్ల అణచివేసే, హింసాయుతంగా ప్రవర్తించే వారిని మాత్రమే వ్యతిరేకిస్తాను. శుద్ధి ఉద్యమమే హిందూ ముస్లింల మధ్య శాశ్వత వారధి నిర్మించగలదని, ఇద్దరికీ మంచి చేస్తుందని, మొత్తం మీద దేశానికి శాశ్వత ప్రయోజనం సమకూరుస్తుందని విశ్వసిస్తున్నాను. (పే 326)

ఇది తలక్రిందుల తర్కానికి ఇదొక వుదాహరణ వివిధ జాతుల మధ్య శుద్ధి కార్యక్రమం 'శాశ్వత ఐక్యత'ను సాధిస్తుందో ఎంతలోతుగా ఆలోచించినా బాధపడదు.

**లొంగుబాటు, రాజీ**

1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ఆ యుద్ధంలో టర్కీ జపాన్‌ను

బలపరచింది. ఆ పరిస్థితిని సావర్కర్ ఇలా గమనించారు :

> ఇంగ్లండ్‌కు వ్యతిరేకంగా టర్కీ జపాన్‌కు మద్దతు యివ్వడంతో బృహత్-ఇస్లామిజం పట్ల నా సందేహాలన్నీ తలెత్తాయి. ఆ చర్యలో భారతదేశానికి ఏదో ప్రమాదముందని పసిగట్టాను. ఈ యుద్ధంలో జర్మనీ తన ప్రభావాన్ని ఇండియాపై విస్తరింపచేసుకోనేలా టర్కీ చర్య వుందనిపించింది. భారత దేశంలోనే ఒక సంక్లిష్ట స్థితికి దారి తీసేందుకు ఈ చర్య దారి తీస్తుందని అనుకున్నాను. ఇలాంటి పరిస్థితి, నా పథకాలకు, నిజంగా ఎంతో సానుకూలమైంది. అప్పుడు ఇండియా డిమాండ్ చేసిన కోర్కెలన్నిటిని యివ్వక తప్పదు ఇంగ్లండుకు. ఇంగ్లండు యివ్వకపోయినా యుద్ధం మూలంగా జర్మనీ, ఇంగ్లండు కూడా అలసిపోయిన పరిస్థితిని ఆధారం చేసుకొని ఇండియానే ఆ డిమాండ్లు సాధించుకోగలదు. ఇద్దరు బలమైన శత్రువుల మధ్య జరిగే ఈ భయంకర పోరాటం, చావు బ్రతుకుల పోరాటంగా ఘర్షణ పడే రెండు మదపుటేనుగులను నిర్వీర్యం చేసినట్లే ఆ రెండు దేశాలు అలసిపోతాయి. ఘర్షణతో దెబ్బతిని, కకావికలై, నెత్తురోడుతూ, అలసిపోయి, ఎవరికీ విజయం లభించని స్థితిలో ఘర్షణ ప్రాంతంలోనే పడిపోయి వున్నట్లే ఈ రెండు దేశాలు అలసిపోయి, పడిపోతాయి. అలాంటి స్థితిని వుపయోగించుకొని ప్రయోజనం పొందేవారు పొందవచ్చు. (భారతదేశం ఆ స్థితిలో వుంది) అదే సమయంలో నాకు మరొక భయం కూడా పట్టుకుంది. ఈ బలవత్తర దేశాల మధ్య పోరాటాన్ని భారతదేశ ముస్లింలు తమ ప్రయోజనాలకు వాడుకునే అవకాశం యిస్తుందనేదే ఆ భయం. రష్యాతో కుట్రలు చేసి ఉత్తర సరిహద్దులను దోపిడీ గాండ్లను ఆహ్వానించి భారతదేశాన్ని కొల్లగొట్టే అవకాశం వుంది. (పే 339)

వీటన్నిటి మధ్య తనకు ఒనగూడే అవకాశాలను గురించి సావర్కర్ ఆలోచించారు.

> యుద్ధం మూలంగా తక్షణ భవిష్యత్‌లో, దీర్ఘ కాలంలో ఏర్పడే ఫలితాలను నిబ్బరంగా ఆలోచించాను. నా కార్యకలాపాలకు దారి సిద్ధం చేసుకున్నాను. దానికి నాందీగా ఈ విషయంలో భారత ప్రభుత్వానికి ఒక సుదీర్ఘ లేఖ రాయాలని నిర్ణయించుకున్నాను. అయితే నేను ఏమి చేయదలచుకున్నానో, నా ఆలోచనలు ఏమిటో పాఠకులకు చెప్పలేను. అయితే భారత ప్రభుత్వానికి రాసిన జాబును సంక్షిప్తంగా పేర్కొనగలను. నా జాబుపై అధికారులకు పంపేందుకు సూపరింటెండెంట్ అంగీకరించారు. అందులో ఇలా రాశాను : భారతదేశ విప్లవోద్యమంతో సన్నిహిత సంబంధం గలనేను, ఈనాడు భారతదేశంలో వున్న స్థితి, దానికి ఇంగ్లండ్, జర్మనీల మధ్య జరిగే యుద్ధానికిగల సంబంధాన్ని గురించి నా ఆలోచనలను ప్రభుత్వానికి తెల్పడం నా విధిగా భావిస్తున్నాను.

ఆయన అందులో ఇచ్చిన హామీల భాగాన్ని పూర్తిగా ఉల్లేఖించడం బాగుంటుంది.

> మా నిజాయితీని రుజువు చేసుకునే అవకాశం ప్రభుత్వం మాకు యివ్వనివ్వండి. భారతదేశాన్ని బానిసత్వంలో వుంచిన శృంఖలాలను బద్దలు కొట్టేందుకు ఇంగ్లండ్ సంసిద్ధంగా వుందని ప్రజలను నమ్మించేందుకు మమ్మల్ని విడుదల చేయాలి. ఆఫ్ఘనిస్థాన్, టర్కీలు ఉత్తర సరిహద్దుల నుండి ఈ దేశంపై సాగించే దండయాత్రను ఎదిరించి, ఓడించేందుకు కావలసిన సాధన సంపత్తిని సమకూర్చుకోవడంలో భాగంగా మేము చాలా పెద్ద సంఖ్యలో సైనికులుగా భారతీయులను రిక్రూట్ చేయగలం. ఇందుకు మా శక్తినంతా ఒడ్డి కృషి చేస్తాము. ఇది మా గౌరవాన్ని పణంగా పెట్టి ఇస్తున్న హామీ. శత్రువును ఎదుర్కొని, దెబ్బతీసేందుకు పోరాడేందుకు ఎక్కడ వారి అవసరం ఏర్పడితే అక్కడికి, ఏ రంగానికైనా వారు పురోగమిస్తారు. భారతదేశ రక్షణకు, ఇంగ్లండ్ విజయానికి ఆ సైనికులలో మేము కూడా వాలంటీర్లుగా చేరుతాము. మమ్మల్ని విడుదల చేయండి. వలసవాద స్వయం పాలనను ఈ దేశానికి ఇవ్వండి. ప్రజల విధేయతను, అభిమానాన్ని సంపాదించండి అని చెప్పాను. ఆ విధంగా చేస్తే, ఈనాటి సంక్షోభంలో ప్రజల నుండి అవసరమైన పూర్తి సహకారం ప్రభుత్వానికి ఖచ్చితంగా వస్తుంది. ఇలాంటి మహాద్భుత అవకాశాన్ని ప్రభుత్వం జారవిడుచుకోరాదు.

తన విడుదల కోసం 1913 నవంబరు 14న అతిహీనంగా. ఆయన రాసిన జాబుతో ఈ భాగం పోల్చి చూచుకుందాం. అలా చూస్తే ఆయన రాసింది. అంతటితో ఆగి వుండదని ఎవరైనా గ్రహించవచ్చు. ఆటొమన్ టర్కీ యుద్ధ మిత్రుడుగా 1914 అక్టోబరు 31న జర్మనీ, ఆస్ట్రియాలతో చేతులు కలిపింది.[5] ఈ వార్త అండమాన్‌లకు చేరగానే సావర్కర్ తన సహకారాన్ని పునరుద్ఘాటించారు. యుద్ధ వార్తలపట్ల ఖైదీలలో ఎంతో ఆతృత వుండేదని రాశారు. 'అయితే ఆ ఆతృత ఏమంత లోతైనది కాదు. తమ స్వేచ్ఛ కోసం స్వార్థపర ఆతృతకు మించి ఇది వారి హృదయాలలో నాటుకొనలేదు. ఈ విషయం నాకు తెలుసు (పే 344-45) సావర్కర్ భేషజం చూడండి. తన విడుదల కోసం అధికారులతో రాజీపడేందుకు అన్ని విధాల తాపత్రయ పడుతున్నాడు. శక్తికొలది ప్రయత్నిస్తున్నాడు. ఆ ప్రయత్నం తన ఒక్కడి కోసం తప్ప, అందరు ఖైదీల కోసం కాదు. కనీసం జైలులో మెరుగైన పరిస్థితులను పొందేందుకైనా ఆయన విశ్వప్రయత్నం చేశాడు. అది స్వార్థం కాదు. కాని ఇతర ఖైదీలు విడుదల కావాలని కోరడాన్ని "స్వార్థం"గా ముద్ర వేస్తున్నాడు.

జైలులో ఆయన పరిస్థితి మెరుగుదల సాధించుకోగలిగాడు. ఆయనను ఫోర్‌మెన్‌గా నియమించారు. దీనిని ముస్లిం ఖైదీలపై దాష్టీకం చలాయించేందుకు ఉపయోగించాడు.

---

5. జాన్‌కీగన్ - ది ఫస్ట్ వరల్డ్ వార్ - ఆల్ ఫ్రెడ్ నాఫ్ - న్యూయార్క్ - 1999

> అందువల్ల, నేను ఫోర్‌మెన్‌ను కాగానే, వారి నుండి నేను ఏమి ఆశిస్తానో, ముస్లింలకంతా, బాగా తెలుసు. ముఖ్యంగా హిందూ పద్ధతిలో నమస్కరిస్తే ప్రత్యేకించి నాకు గర్వంగా వుండేది. నమస్కారంతో "రాం రాం" అనో "వందేమాతరం" అనో అనాలి. అంటే నేను మరీ గర్వపడేవాడిని. ఆయిల్ డిపో అధిపతిగా నానియామకంతో ముస్లింలు వణికిపోయారు. ఎంత మూల్యమైనా చెల్లించి, నాతో మంచిగా వుండేందుకు ఆతృత పడేవారు (పే 496)

తన నియామకాన్ని ఆయన లాభదాయకంగా కూడా వాడుకున్నాడు. తనను తొలగించిన 'వారి స్థానంలో హిందూ వార్డర్ల'ను నియమించాడు. 'శుద్ధి, సంఘటన్ ఉద్యమాలను మరింతగా కొనసాగించేందుకు ఆయిల్ డిపో ఫోర్‌మెన్ పదవి నాకెంతో ఉపకరించింది. అండమాన్లలో సర్వతో ముఖాభివృద్ధికి విజ్ఞానం కలిగించడం ప్రారంభమైంది' (పే 499) హిందీని జాతీయ భాషగా ప్రచారం చేయడం ప్రారంభించాడు. అయితే గాంధీజీ వైఖరికి భిన్నంగా[6] ఆయన హిందీ ప్రచారంలో ఉర్దూపై ద్వేషం కలిసి వుండేది.

> మనం జర్మన్ భాష నేర్చుకుంటాం. అలాగే ఉర్దూ కూడా నేర్చుకోవచ్చు. అయితే మాతృభాషగా, జాతీయ భాషగా హిందూ సంస్కృతిలో దానికెలాంటి స్థానం లేదు.... అండమాన్లలో ఉర్దూ తప్ప మరొక భాష తెలియదు. అక్కడి హిందూ బాలికలు పెండ్లి అనే వదానికి 'షాది' అనే వుర్దూ వదం ప్రయత్నరహితంగా అనేవారు. ఆ పదానికి సరిపోయే హిందీ లేదా సంస్కృతపదమే వారికి తెలియదు. అలాంటి వారు ఇప్పుడు ఎంతో పరివర్తన చెందారు. ఇది నిజంగా 'ఒక అద్భుతం' (పే 492-93)

ఆయన ఉర్దూ భాషను హిందీ భాషకు ముప్పుగా భావించాడు. 'గత నలభై సంవత్సరాలుగా ఉర్దూ భాషను ముస్లింల కోసమే పరిరక్షించా[7]లని సావర్కర్ భావిస్తుండేవారని 1950లో కీర్ రాశారు. అనేక ఇతర విషయాలలో లాగానే ఈ విషయంలోను సావర్కర్ అజ్ఞానం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఉర్దూ భాషను అనేక మంది హిందూ రచయితలు, కవులు సుసంపన్నం చేశారు. ఈ కృషిలో వారు ముస్లింలకు ఏ మాత్రం తీసిపోరు. 'హిందూ సంస్కృతి, హిందూస్థాన్ ప్రాముఖ్యతను, ఆధిక్యతను, రక్షణల విషయంలో అండమాన్ ప్రాధాన్యత, భవిష్యత్‌లను ప్రయోజనకరంగా పెంపొందించాలంటే హిందీ, నాగరి భాషలను నేర్చుకొనడం అండమాన్లలో నిర్బంధం చేయాలని సావర్కర్ భావించే వారు'[8] నిజానికి దేశ విభజన వరకు ఉత్తర భారతదేశమంతటా ఉర్దూ అందరూ ఉపయోగించే వారు భగత్‌సింగ్

6. ఊహించినట్లే, పుస్తకమంతటా గాంధీజీని హేళన చేశారు. ఉదాహరణకు పేజీలు 521, 522, 556, 563 చూడండి
7. కీర్-సావర్కర్ అండ్ హిస్ టైమ్స్-పే 108
8. అదే పుస్తకం పే 108-109

తన సోదరులకు ఉర్దూలోనే వుత్తరాలు రాశారు. గాంధీజీ హత్య కేసులో ఎఫ్.ఐ.ఆర్. ఉర్దూలోనే రికార్డు చేశారు.

అండమాన్ జైలు చరిత్రలో మరే జాతీయవాది, మతతత్వానికి మారలేదు. మరే ఖైదీగాని ముస్లిం వార్డర్లు హిందూఖైదీలను అవమానించినట్లు ఫిర్యాదు చేయలేదు. భారతదేశ చరిత్రపట్ల ఆయనకుగల మతతత్వ దృక్పధం గమనిస్తే, సావర్కర్‌లో 'మార్పిడి' చాలా వాడిగా జరిగినట్లు భావించము. తన తాత్విక ధోరణిని సమర్ధించుకొనేందుకు ఊహాజనితమైన ఫిర్యాదులు నిత్యకృత్యంగా మారాయి.

1913 నవంబరు 14న ఆయన వుత్తరం రాశారు. అంతకు కొద్ది కాలం ముందుగానే క్రాడాక్‌ను సావర్కర్ కలిశారు. ఈ చర్యల అంతరార్ధమేమిటో ఆయన తన సోదరుడు నారాయణ్‌కు రాసిన వుత్తరాలలో కూడా రాయలేదు. 1915 మార్చి 9న నారాయణ్‌కు రాసిన జాబులో తన విడుదలకు ప్రజల నుండి ఒక అర్జీ దాఖలు అయ్యేలా చూడమని కోరాడు. ఇందులో తన 1913 నవంబరు వుత్తరపు ప్రస్తావనే లేదు. 1911లో దయాబిక్షకు తాను పెట్టుకున్న అర్జీ విషయం 1912 డిసెంబరు 15న రాసిన జాబులో ప్రస్తావించలేదు. 1914 ఫిబ్రవరి 15 జాబులో క్రాడార్‌ను కలిసిన విషయపు ప్రస్తావన కూడా లేదు. 1918 ఆగస్టు 4న మరొక వుత్తరం రాశారు అందులో సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా ఎడ్విన్ ఎస్. మాంటెగూకు సావర్కర్ పెట్టిన అర్జీ గురించి పేర్కొన్నారు. ఈ అర్జీ 1911 అక్టోబరులో దాఖలు చేసింది.

> అలాంటి దయాబిక్షకు సంబంధించి అరమరికలు లేని ఒక ప్రకటన మాంటెగూ, వైస్రాయిల ముందు వుంచాను. వారు భారతదేశంలో సంస్కరణలను గురించి ఆలోచిస్తున్నారు. భారతదేశంలో ఒక బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు చేయాలనేది వారి లక్ష్యమైతే, మమ్మల్ని జైలులో బంధించి వుంచితే వాటిని పూర్తిగా నిష్ఫలమైనవిగా చేయడమే అవుంది – ఇది నా స్టేట్‌మెంటులో ప్రధాన అంశం.

## జైలులో ప్రవర్తన

ఆర్.ఎస్. మజుందార్ పీనల్ సెటిల్‌మెంట్స్ ఇన్ అండమాన్స్ అనే పుస్తకం రాశారు. పురాతన పత్రాల ఆధారంగా రాసిన పుస్తకం. సాక్ష్యాధారాలతో, పూర్తి వివరాలు వున్నాయి. అందులో అనేక సందర్భాలలో సావర్కర్ చెప్పినది, ఏ మాత్రం పరామర్శలేకుండానే మజుందార్ అంగీకరించారు[9] అలా విశ్వసించే ఆయన కూడా బొత్తిగా మింగుడుపడని ఒక్క సంఘటనను మాత్రం అమోదించలేకపోయారు. 'భారతీయ విద్యా భవన్ పుస్తకాల సంపాదకులు కె.ఎం. మున్షీ ఆర్.సి. మజుందార్లు హిందూ మతంలోని ఉగ్రవాదుల

9 ఆర్.సి. మజుందార్ – పీనల్ సెటిల్‌మెంట్స్ పే 201-02 234 పేజీలో నోట్ కూడా చూడండి.

వాగాడంబరాన్ని తమ పుస్తకాలలో ప్రతిస్పందింపజేశారు. భారత్ దురదృష్టాలన్నిటికీ శతాబ్దాల తరబడి సాగిన ముస్లింల నిరంకుశపాలన కారణం అనేదే ఆ వాదన. ఇతర సంస్కృతులను కూడా స్వంత సంస్కృతులుగా అధ్యయనం చేసి, వాఖ్యానించలేదు. అందుకు మారుగా ఏదో పాండితీ- ఏతర ప్రయోజనం కోసం ఎలాంటి పక్షపాత వైఖరి లేకుండా, కొన్ని సందర్భాలలో స్వంతంగా రూపురేఖలు కల్పించి రాశారు. మత, ప్రాంత, సిద్ధాంత లేదా ఇతర విషయాలన్నిటా వారు ఇదే తరహాగా వ్యవహరించారు'[10] అని వారి పుస్తకాల గురించి ప్రొఫెసర్ ముషిరుల్ హసన్ ఎత్తి చూపారు.

మజుందార్ రచన ఎక్కువగా సావర్కర్ వివరణపై ఆధారపడి సాగింది. ఆ విషయంపైనే చెప్పాము. ఆయన దృష్టితో అక్కడి ఘటనలను సావర్కర్ వివరించారు (పే 247-30) అయినా సావర్కర్ స్వంత కథనమే. అయిన ఈ క్రింది భాగం ఎన్నిటినో బహిర్గతం చేస్తుంది.

> నన్ను ఇక్కడ నుండి బయటపడేయడం పూర్తిగానీ (క్రాడాక్) చేతిలో వుంది. ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో విద్యను నిర్బంధం చేయాలని గోఖలే ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ఒక జాతిగా తలెత్తేందుకు దోహదపడే ఇలాంటి ప్రగతిశీల చర్యలు చేపట్టగలమని ప్రభుత్వం హామీ యిచ్చి, ఆ తీర్మానం ఆమోదిస్తే, నేనే కాదు, విప్లవకారులుగా ముద్రపడిన నా మిత్రులు సహితం శాంతియుత మార్గానికి మళ్లేందుకు సిద్ధంగా వుంటారు. నేను మీతో మాట్లాడుతున్నాను. ఈ సమయంలో వారు కూడా నాలాగే ఆలోచిస్తుంటారని నేను నమ్ముతున్నాను.

ఏ గడ్డిపోచ దొరికినా అందుకునేందుకు సావర్కర్ సిద్ధమైనాడు. ఒక 'విప్లవకారుని' లక్ష్యాలకు, విద్యారంగంపై ఒక తీర్మానానికిగల సంబంధం ఏమిటో మనకు తెలియదు. ఐదు సంవత్సరాల తరువాత 1918లో మాంటెగూ-చెమ్స్ ఫర్డ్ సంస్కరణలను ఆయన పొగిడాడు. వాటిని ఏ 'విప్లవకారుడూ' అంగీకరించలేదు. కాని సావర్కర్ వాటిని బలపరుస్తున్నానని ముందుకొచ్చాడు.

ప్రభుత్వం రూపొందించిన సంస్కరణలు హృదయపూర్వకంగా అమలు జరిపి అవి గనుక రాజ్యాంగపు అగాధం పూడ్చే ప్రయోజనం నేరవేర్చగలవనుకుంటే, ఇక విప్లవ అవసరం వుండదు. పరిణామం అందరి నోటి మాటగా సమీకరణ నినాదం అవుతుంది. (బ్రిటిష్) దేశసైనిక శిబిరంలో ఒక విధేయుడైన సైనికునిగా సంస్కరణలను విజయవంతం చేసేందుకు, నిజాయితీతో కృషి చేస్తాను. భారతదేశాన్ని, స్వేచ్ఛాయుత దేశంగా, మహత్తర,

10. ముషీరుల్ హసన్ - 'టెక్స్ట్ బుక్స్ అండ్ ఇమ్ జెనెరీ హిస్టరీ, ది బి జె.పీస్ ఇంటెలెక్చువల్ అజెండా.' ఇండియా ఇంటర్నేషనల్ క్వార్టర్లీ - సమ్మర్ 2002-పే 79-80

కీర్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలనే మాతరం తలపెట్టిన మహత్తర ప్రస్థాన సాధనకు సంస్కరణలను ఒక ముందడుగుగా, ఒక మెట్టుగా వాటిని రూపొందించేందుకు కృషి చేస్తాను. మానవునికి నిర్దేశింపబడిన మహాయాత్రలో ఇతరులతో చేయిచేయి కలిపి పయనిస్తాము (పే490)

'(1913లో క్రాడాక్‌తో) తన సంభాషణల సారాంశాన్ని సావర్కర్ తన పుస్తకంలో కొంత వివరంగా పేర్కొన్నారు. దానిని బట్టి సావర్కర్ తన అభిప్రాయాలను మార్చుకున్నా, ప్రభుత్వ వైఖరి అంతకు ముందున్నట్లే వున్నది' అని మజుందార్ రాశారు.[11] ఢిల్లీకి వచ్చిన తరువాత క్రాడాక్ విషయాన్ని ఇలా పేర్కొన్నారు.

> సావర్కర్ అర్జీ దయాబిక్ష కోరుతున్నది. ఆయన తన వైఖరి తప్పని భావించడంలేదు. పశ్చాత్తాప పడడంలేదు. కాని తన భావాలను మార్చుకున్నట్లు కనిపిస్తున్నాడు. 1906-07లో వుండిన ఆశారహిత పరిస్థితులవల్ల కుట్రలో చేరేందుకు సాకు చూపుతున్నాడు. అప్పటి నుండి కౌన్సిల్స్ విద్య వంటి అంశాలలో ప్రభుత్వం అప్పటి కంటే రాజీ ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నదని, అందువల్ల విప్లవ కార్యాచరణకు అవసరం లేకుండా పోయిందని అన్నాడు. తన పట్ల దయ చూపితే, యిప్పటికీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్న వారిపై గట్టి అనుకూల ప్రభావం వుంటుందని అన్నాడు. తన భావాలలో మార్పును వివరిస్తూ స్థానిక పత్రికలకు బహిరంగ లేఖ పంపేందుకు ఇష్టపడుతూ, ఆతృతతో వున్నాడు. తనకు ఈ విషయంలో ఎలాంటి చట్టబద్ధ హక్కు లేదని అంగీకరించాడు. తన విన్నపం దయార్ద్ర హృదయంతో పరిశీలించాలని అభ్యర్థించారు. ఇండియా లేదా బర్మాలో ఏదైనా జైలుకు తనను మార్చమని కోరాడు. అలా మారిస్తే 14 సంవత్సరాల అనంతరం విడుదల అయ్యే నైతిక హక్కునైనా పొందగలనని అడిగాడు. తనకు వాగ్దానం చేయమని లేదా తనలో నిజమో అబద్ధమో ఏదో ఒక ఆశరేకెత్తించే విధంగా ఏదైనా రాయమని, ఈ కేసు తరువాత పరిశీలింప బడుతుందని అయినా రాయమని వత్తిడి తెచ్చాడు. తన భావాలను మార్చుకున్నానని చెప్పినంత మాత్రాన తనగతం చెరిగి పోదని చెప్పాన. ఆయన కేసు విషయంలో కేవలం రాజకీయ కోణం అటుంచినా, ఆయన నాసిక్‌కు చెందిన జాక్ సన్ హత్య కేసుకు తోడ్పడిన నేరంపై శిక్షింపబడిన విషయం ఆయన దృష్టికి తెచ్చాను. 20 బ్రౌనింగ్ పిస్టల్స్ సరఫరాలో ఆయన సాధనంగా ఉపయోగపడినట్లు చెప్పాను. అవి హత్యలు చేసేందుకు కాక, విప్లవోద్యమాన్ని బలవత్తరం చేసేందుకు వాటిని పంపినట్లు వివరించాడు. పిస్తోళ్ళతో విప్లవం సాగదని, వాటిని హత్యలకే ఉపయోగిస్తారని

11. ఆర్ సి. మజుందార్ -పీనల్ సెటిల్‌మెంట్స్ పే 201

నేను అన్నాను. అందుకు ఆయనేమీ సమాధానం చెప్పలేక పోయాడు.... జైలు జీవితపు క్రమ శిక్షణకు కట్టుబడి వుండడం ద్వారా జైలు జీవితంలో ఇబ్బందులు తగ్గించుకోగల పద్ధతులు అనుసరించమని, తనకు అందుబాటులో వుండేందుకు అనుమతించిన పుస్తకాలలో సుఖం పొందమనీ సలహా యిచ్చాను.[12]

తన విడుదలకు సావర్కర్ అనేక స్వంత ప్రయత్నాలు చేశాడు. నిజానికి ఒక ఫోర్ మెన్‌గా అనేక రాయితీలు పొందాడు. అలాగే రాయితీలు పొందిన ఇతరులను అత్యంత హీనంగా చిత్రించాను. వారు (అధికారులు) ఏమి కోరినా క్షణాల్లో చేసి తృప్తి పరచేందుకు సంసిద్ధంగా వుండేవారు' అని ఇతర ఖైదీలను గురించి రాశాడు. ఆ అధికారులకు అత్యంత వినయ విధేయతలతో వుండేవారు. (వారి గురించి ఇంకా కఠినమైన పదాలు వాడవచ్చు" అన్నాడు (పే 257) ఆయనపట్ల-ఎంతో గౌరవంగల మజుందార్‌కు కూడా ఇది మింగుడు పడలేదు. 'ఇది ఈ రాజకీయ ఖైదీలకు వ్యతిరేకంగా చేసిన తీవ్రమైన పరోక్ష నింద. సావర్కర్ ఏర్పర్చుకున్న అభిప్రాయాలు ఎంతవరకు సమర్థనీయమో నిర్ణయించేందుకు మనకు దారిలేదు. తన అభిప్రాయాలను ఒప్పించేందుకు సాక్ష్యాలనో, ఒక ఆచరణయుతమైన ఉదాహరణనో ఆయన ఇవ్వలేదు.'[13]

ఖైదీల సమ్మె మరొక సమస్య. దీని విషయమైన మజుందార్ ఇలా రాశారు.

> 1916-20ల మధ్య సెల్యులర్ జైలులో ఖైదీ జీవితం గురించి త్రైలోక్య నాథ్ చక్రవర్తి ఒక ఆసక్తికరమైన విషయం చెప్పారు. చక్రవర్తి మహారాజ్ అనే పేరుతో అందరికీ తెలుసు. పరాక్రమవంతుడైన విప్లవ నాయకుడు. 1970 ఆగస్టు 9న ఢిల్లీలో తుది శ్వాస విడిచారు. 1916-21 మధ్య అయిన అండమాన్లలో వున్నారు. జెలే తిరిష్ బొఛోర్ (జైలులో ముప్పైఏళ్ళు) అనే పేర తన జ్ఞాపకాలను గ్రంథస్తం చేశారు. 1938 దాన్ని ప్రచురించారు. సావర్కర్, అక్కడే వుండిన సోదరుడు గనపత్ రహస్యంగా తనను, ఇతరులను సమ్మెకు ప్రోత్సహించారని, కాని వారు మాత్రం అందులో చేరలేదని రాశారు.

మజుందార్ దృష్టిలో ఇది 'హీనమైన నింద' ఈ విషయంలో సావర్కర్ వివరణను మన దృష్టికి తెచ్చారు.

> నాకు అనేక రాయితీలు వచ్చాయి. జైలు నిబంధనల ప్రకారం ఇతర పాత రాజకీయ ఖైదీలకు వచ్చాయి. నేను గనుక వారిని (సమ్మెదారులను) బహిరంగంగా నడిపితే భారీ, అతనిపై అధికారులకు అసౌకర్యాలన్నీ రద్దు చేసి, నన్ను మళ్ళీ ఒంటరి కొట్లో నిర్బంధించే అవకాశం వస్తుంది.... అందువల్ల మాలో యువకులు శక్తి వంతులు ఆ భారం మొయ్యాలి. వంద మందికి పైగా

12 అదే పుస్తకం పే 204-205

13. అదే పుస్తకం పే 232

మందికి వ్యక్తులు ఒకరి తర్వాత ఒకరుగా ఆందోళనను, దానితో సంబంధించిన కార్యక్రమాలను కొనసాగించాలి. చివరకు చెప్పే కారణం ఒకటి వుంది. అది ఎంతో ముఖ్యమైంది. ఇండియాకు జాబు రాసుకునే హక్కును కోల్పోయే వాడిని. అందువల్లనే నేను ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. సంవత్సరంలో ఒక్క శిక్ష కూడా అనుభవించని వాడే ఏడాదికి ఒక్క జాబు పంపవచ్చు. ఇది నిబంధన, నాకు శిక్ష పడినా, నేను సమ్మెలో పాల్గొన్నా దానితోటే నా హక్కూ పోతుంది. అలా హక్కు పోగొట్టుకోవడం సమ్మెకు హాని. అంతేగాదు. రాజకీయ ఖైదీల స్వేచ్ఛకై కృషి చేసే అవకాశం కోల్పోతాను. ఇది మరింత ప్రాధాన్యతగల విషయం.

ఇది మజుందార్‌లోకు అసహ్యం కలిగించలేదు. అందుకు భిన్నంగా పై చరిత్రకారుడు ఆ చర్యను శ్లాఘించాడు.

ఈ సంజాయిషీ ఎవరు ఏ విధంగానైనా తీసుకోవచ్చు. కాని ఒక గొప్ప దేశభక్త నాయకుని నిజాయితీ విశ్వాసాలతో కదిలిపోకుండా వుండడం కష్టం. రాజకీయ ఖైదీలలోని యువకులలో ఎందరు ఈ వాదనను ఆమోదించారో చెప్పడం కష్టం. కాని చక్రవర్తి వ్యాఖ్యలను బట్టి చూస్తే కనీసం ఒక భాగం తృప్తిపడలేదని తెలియ జేస్తుంది. ఏది ఏమైనా యువకుల బృందాలు వారి కార్యక్రమానికే కట్టుబడి, సమ్మె కొనసాగించారు.

తనకన్నా వృద్ధులు - మరింత సాహసులు - నిరాహార దీక్షలో ఎలా పాల్గొన్నారో సావ [illegible] సాక్ష్యాన్నీ మజుందార్ వుల్లేఖించారు.

అరవై సంవత్సరాల వృద్ధ సిక్కు సర్దార్ సోహాన్‌సింగ్ వారిలో ఒకరు. మరొకరు ఎంతో ఉద్విగ్నత ప్రదర్శించే పంజాబుకు చెందిన రాజపుత్ర యువకుడు. అతనిపేరు పృథ్వీసింగ్. పన్నెండు రోజులపాటు మద్దతిండైనా లేకుండా వారిని సెల్‌లోనే వుంచారు. వారు అక్కడే పడుకొని గడిపారు. చిట్టచివరకు అధికారులు లొంగక తప్పలేదు. సమ్మెదారుల కోర్కెలతో కూడిన వారి అర్జీని ఆమోదించారు... వారి అర్జీని స్వీకరించగానే సోహాన్ సింగ్ సమ్మె విరమించారు. కాని పృథ్విసింగ్ మరొక రెండు వారాలు సమ్మె సాగించాడు.[14]

ఒక నిజమైన విప్లవకారునికి, కాని వాడికి మధ్యగల తేడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అండమాన్లలో సావర్కర్ గడిపిన సమయం ఆదర్శవంతమైందికాదు. అయితే ఇంకా - అసహ్యాకరమైన విషయాలు జరిగాయి. తుట్టతుదకు ఆయనను రత్నగిరి జైలుకు మార్చారు. 1924 జనవరి 6న అత్యంత అప్రతిష్టాకరమైన హామీ ఇచ్చాడు. ఆనాటి ప్రజలకు ఈ దుర్గణం రేఖామాత్రంగా కనిపించింది. అయితే అనేక సంవత్సరాల తరువాత పురాతన పత్రాలు ఆయనలోని అత్యంత వికృత రూపం బహిర్గతం చేశాయి.

---

14. ఆదే పుస్తకం-పేజి 243

# 4. హిందూత్వ+హిందూయిజం

'త్రాగేందుకు తోడు ఎవరిని ఎన్నుకుంటాడో, దానిని బట్టి ఒక మనిషి గురించి చెప్పవచ్చు': బెంజిమన్ బర్ట్ రాసిన ఒక పాటలో మొదటి చరణం. అధికార మత్తులో వున్న రాజకీయ పార్టీని, ఆ ఒళ్ళు తెలియని స్థితిలో ఎవరిని పొగుడుతుందో దానిని బట్టి దాని స్వభావం చెప్పవచ్చు.

సావర్కర్ మత మౌద్యుడు ఏ మాత్రం కాదు. ఆయన చరిత్రకారుడు బిపిన్ చంద్ర అన్నట్లు 'నిర్వీశ్వర వాదం ఆచరణలో పెట్టేవాడు'[1] సావర్కర్‌కు మతంపట్ల, ఆసక్తి లేదు. మత మౌఢ్యం వరించిన వాడు తన మతాన్ని వికృతంగా వ్యాఖ్యానిస్తాడు. తన రాజకీయ లక్ష్యాల సాధనకు, ఆ మతపు సందేశాన్ని మరొక రూపంలో మలుస్తాడు[2] సావర్కర్ హిందూయిజంను తప్పుగా వ్యాఖ్యానించలేదు. ఆయన దానిని విస్మరించాడు. తన రాజకీయ లక్ష్యాలకు అనుగుణంగా మతం ఇచ్చే సందేశాన్ని వికృత పరచలేదు. తన రాజకీయాలకు ఉపయోగపడే విధంగా వినియోగపడేందుకు అనువుగా, చరిత్రను వక్రీకరించాడు. విద్వేషం, పగతీర్చుకునే తత్వం వ్యాప్తి చేసేందుకు గతంలో కొన్ని తప్పులు జరిగాయని అభూత కల్పనలు సృష్టించి తానే తయారు ఆ తయారైన తప్పుల మీద ఆధారపడి రాజకీయాలు సృష్టించాడు.

సావర్కర్ శిష్యుడు ఎల్.కె. అద్వానీ హిందూత్వ యుద్ధంలో వీరసైనికుడిగా తనను తానే ప్రకటించుకున్నాడు. ఆ లక్ష్యంతో 1990లో మహాయాత్ర ప్రారంభించాడు. అది అనివార్యంగా 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చి వేతతో తన ప్రస్థానం పూర్తి చేసుకుంది. 2000 ఏప్రిల్ 14న బిజెపి నాయకురాలు సుస్మా స్వరాజ్ ముసుగు

1. బిపిన్ చంద్ర - కమ్యూనలిజం ఇన్ మోడరన్ ఇండియా - వికాస్ 1984 పే 168
2. నురానీ రచన - ఇస్లాం అండ్ జిహాద్‌లో ఇస్లామిక్ ఫండమెంటలిజం అనే అధ్యాయం చూడండి

తొలగించింది. అనాడు అమె భోపాల్‌లో మాట్లాడారు. 'రామజన్మభూమి వుద్యమం కేవలం రాజకీయ ఉద్యమం. మతానికి ఆ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదు' అని ఆమె అంగీకరించారు.[3]

హిందూత్వ అంటే స్పష్టమైన అర్థమేమిటి? అది భారత ప్రజలకు ఏ మంత్రం ప్రబోధిస్తున్నది? హిందూత్వ మైనారిటీల ప్రయోజనాలకు విరుద్ధమైనది. అయితే అంతేకాదు. కోట్లాది హిందువుల దృక్పథం, భవిష్యత్ సౌభాగ్యం, జీవితాలకే అది వేరు పురుగు అవుతుంది. హిందూయిజంతో దానికి ఎలాటి సాపత్యం లేదు. 1996 ఎన్నికలలో బిజెపి తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న 'హిందూత్వ లేక సాంస్కృతిక జాతీయవాదం' ప్రాదేశిక జాతీయ వాదాన్ని నిరాకరించడమే. ఈ ప్రాదేశిక జాతీయవాదం ప్రపంచమంతటా తెలిసినవాదం. ఏర్పడిన నాటి నుండి కాంగ్రెస్ ఆ జాతీయ వాదాన్నే ప్రబోధించింది. భౌగోళికంగా భారత భూభాగంలో పుట్టిన వాడల్లా, పుట్టుక మూలంగానే భారతీయుడు, ఈ భావాన్ని గాంధీజీ, నెహ్రూలు సుసంపన్నం చేశారు. భారతదేశ లౌకిక తత్వం ప్రజాస్వామ్యం దేశ అవిభాజ్య సంస్కృతి ఇందులో ఇమిడి, అంతర్భాగమై వున్నాయి. మనమంతా ఒక జాతి. మన దేశం ఎన్ని తరహాలుగా వుందో, అంత వైవిధ్యభరిత సంస్కృతులకు నిలయం. అయినా భారతదేశానికి విధేయత ఆధారంగానే ఒకే హారంగా రూపొందింది.

బిజెపి ఈ "ప్రాదేశిక జాతీయవాదాన్ని" ఎప్పుడు నిరాకరిస్తోంది. దానితో పాటే 'అవిభాజ్య సంస్కృతి'ని సహితం నిరాకరిస్తున్నది. 'బిజెపి ఒకే జాతి, ఒకే ప్రజ, ఒకే సంస్కృతి'ని విశ్వసిస్తుంది' అని 1996, 1998 ఎన్నికల ప్రణాళికల రెంటిలనూ ప్రకటించింది. అది అత్యంత గర్వంతో ప్రకటించే 'ఒకే సంస్కృతి' దాని 'సాంస్కృతిక జాతీయవాద'పు గుండెకాయ. దాని అర్థం పాఠకులు ఈసరికి అవగాహన చేసుకోకుండా వుంటారు. దాని అర్థం హిందూ జాతీయవాదం. 'మన జాతీయ ప్రత్యేకత (ఐడెంటిటీ) సాంస్కృతిక జాతీయవాదం' అనే అధ్యాయంలో 1998 ఎన్నికల ప్రణాళికలో దీనిని మరింత స్పష్టం చేశారు. 'భారతదేశ సాంస్కృతిక జాతీయవాదం... హిందూత్వలోని కీలకం' అని తగినంత స్పష్టం చేసింది.

అయోధ్య ఉద్యమాన్ని ఈ సిద్ధాంతానికి ఆ పార్టీ అనుసంధానిస్తున్నది. అందులో ఆశ్చర్యమేముంది? బిజెపి ఇలాంటి సంపూర్ణ భావాలతోనే అయోధ్యలో శ్రీరామమందిర్ నిర్మాణానికై సాగిన రామ జన్మభూమి వుద్యమంలో పాల్గొన్నది.... భారతీయ చైతన్యంలో శ్రీరామ్ (నామం) మూలమై నిలిచివుంది'

ఈ ఉద్యమాన్ని 1994 అగస్టు 19న వి.హెచ్. ప్రారంభించింది. ఇందుకోసమే ఈ సంస్థను ఆర్.ఎస్.ఎస్. బొంబాయిలో ఏర్పాటు చేసింది.[4] 1989 జూన్ 11న బిజెపి

3. నురానీ - ది ఆర్.ఎస్.ఎస్. ఎండ్ బిజెపి 2001 పే 7-8

4. సర్వేపల్లి గోపాల్ సంపాదకుడుగా వెలువడిన - అనాటమీ ఆఫ్ ఎకన్ ఫ్రొంటేషన్ - ది బాబ్రీ మసీద్ - రామజన్మ భూమి ఇష్యూలో నురానీ లీగల్ యాస్పెక్ట్స్ టుది ఇష్యూ అనే అధ్యాయం - వైకింగ్ 1991 - పే 77

జాతీయ కార్యవర్గం పాలంపూర్‌లో జరిగింది. 'రామజన్మస్థాన్‌ను హిందువులకు ఒప్పగించాలి' అని ఆ సమావేశం తీర్మానించింది. ఆ తీర్మానం నుండే బిజెపి అధికారయుతంగా ఈ ఉద్యమంలో భాగస్వామి అయింది. స్వతంత్ర భారతదేశంలో, ఒక పెద్ద రాజకీయ పార్టీ ఇలా పాక్షిక, మతతత్వ విధానం చేపట్టడం బహుశా ఇది మొదటిసారి బిజెపి విధానాలకు అది సరిపోయింది.

కొద్ది నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. 1990లో విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నాయకత్వానగల నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఈ సమస్యపైనే బిజెపి కూల గొట్టింది. 1990 సెప్టెంబరు 24న సోమనాథ్-అయోధ్య రథయాత్ర ప్రారంభం కానున్న తరుణంలో 'ఈ సమస్య మూలంగా సిద్ధాంత రీత్యా అన్ని పార్టీలకు నేను వ్యతిరేకంగా వున్నాను. అన్ని రాజకీయ పార్టీలు ఒకే విధంగా ఆలోచిస్తున్నాయి.', సమస్య స్పష్టీకరింపబడింది. అది రామజన్మభూమి .కాదు. 'హిందూత్వ పరిరక్షణకు, కుహనా లౌకికవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న సమరం' 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదును పడగొట్టడంతో ఆ ఉద్యమం పరకాష్టగా చేరింది. 1996, 1998 బిజెపి ఎన్నికల ప్రణాళికలు బిజెపి నిజమైన లక్ష్యం అయోధ్య ఉద్యమానికి పరిమితం కాదని తెలియజేస్తాయి. వారి మానసిక గురువు ఆర్ఎస్ఎస్ మాటలను ఈ సందర్భంలో గుర్తు చేసుకుంటే ఈ విషయం తేటతెల్లమవుతుంది. భారత రాజకీయ వ్యవస్థను సంపూర్ణంగా మార్చి రూపొందించడం విషపూరిత వేర్పాటు హిందూత్వ సిద్ధాంతంతో భారత జాతీయ భావనను త్రోసివేయడం, దానిని బట్టి హిందూ రాష్ట్ర ఏర్పాటే నిజమైన లక్ష్యం, రాజ్యాంగంలో పొట్టుమిగులుతుంది. దాని ప్రజాతంత్ర ఉదారవాద, లౌకిక లక్ష్యాలను తొలగిస్తారు. ఇందుకు అవసరమైన సైద్ధాంతిక మార్గదర్శకత్వం, ఇతర వనరులను మించి, సావర్కర్ నుండి అందాయి.

## స్వరాజ్య-హిందూత్వ

స్వరాజ్యం గురించిన కాంగ్రెస్ భావనతో హిందువులు తప్పుదారి పట్టరాదని సావర్కర్ దశాబ్దాల క్రితమే హెచ్చరించారు.

> భారతదేశం అనబడే ఒక ముక్క భూభాగానికి వచ్చే స్వాతంత్ర్యాన్ని నిజమైన "స్వరాజ్యం"గా గందరగోళపడరాదు. 'తమ హిందుత్వాన్ని - తమ మత, జాతి, సాంస్కృతిక గుర్తింపు'లకు హామీ ఇవ్వగలిగితేనే హిందువులకు హిందూస్థాన్ స్వాతంత్ర్యం పొందేందుకు అర్హమైనదిగా వుంటుంది. ఈ దేశస్థులైన, విదేశస్థులైనా హిందూఏతర ప్రజల అపార భారంలేకుండా, తమ 'స్వాత' 'హిందుత్వం' నిలబడి ఆధిపత్యం వహించగల 'రాజ్యమే' హిందువులకు 'స్వరాజ్య'మంటే.[5]

5. ప్రభాదీక్షిత్ - కమ్యూనలిజం - ఏస్ట్రగుల్ ఫర్ పవర్ - పేజి 170

ఆయన అనుచరులొకరు

> తమ దేశాలను వదలి పారిపోయి, ఇక్కడ రక్షణ పొందిన వారితో, అధికార లేదా అర్థ బలాలకు ఆశపడి లేదా భయపడి తమ మహత్తర విశ్వాసాన్ని విసర్జించి, ఇతర మతాలలో చేరిన మాజీ హిందువుల వారసులతోగాని, మన పవిత్ర భూమిని అపవిత్రపరచి, మన పవిత్ర దేవాలయాలను పడగొట్టిన మృగప్రాయులైన దండయాత్రలు చేసిన వారి వారసులతోగాని సమిష్టిగా హిందువులు ఈ దేశానికి యజమానులు అని అంగీకరించరు. ఈ దేశం వారిది కాదు. హిందూస్తాన్ హిందువుల భూమి తప్ప మరెవరిదీ కాదని ఖచ్చితంగా తేల్చుకొంటేనే ఈ దేశంలో వారు నివసించగలరు[6]

అద్వానీ, వాజ్‌పేయి వంటి ఆయన అనుచరులు ఇంత కుండబద్దలు కొట్టినట్లు చెప్పరు. కాని ఈ విషయంపట్ల వారి అంకిత భావం మాత్రం తక్కువ కాదు. వారు నెహ్రూను ఖండిస్తారు. కాని నిజానికి ఆ ఖండన గాంధీకి గురిపెట్టింది. నెహ్రూ అంకిత భావంగల శిష్యుడు. గాంధీజీయే ఆయనను తన వారసుడుగా పట్టం కట్టాడు. గాడ్సే తుపాకి గుండు గాంధీజీని హత్య చేసింది. గాంధీజీ వారసత్వాన్ని ఎంతో అభిమానంతో నెహ్రూ ఎంతోకాలం పరిరక్షించి, సుసంపన్నం చేశాడు. అలాంటి వారసత్వాన్ని సావర్కర్, సంఘపరివార్‌కు చెందిన రకరకాల రంగాల కార్యకర్తలు పూడ్చి పెట్టాలని కోరుతున్నారు. 'సాంస్కృతిక జాతీయవాదం' పేరిట, 'సాంస్కృతిక హత్యా' మహోద్యమం ఆనాడు కొనసాగుతోంది. హానికరమైన ఈ ఉద్యమానికి ప్రోత్సాహం సావర్కర్ రచన హిందుత్వ. దానిని 1923లో ప్రచురించారు. ఆనాడు ఆయన జైలులో వున్నందున 'ఒక మహారాటా' అనే మారు పేరుతో ప్రచురించారు.[7]

రాజకీయంగా సావర్కర్ విఫలమయ్యాడు. ఆ మరణాంతం ఆయనను వైఫల్యమే వెన్నాడింది. గత శతాబ్దపు 40వ దశకం ప్రారంభం నుండి ఆయన, హిందూ మహాసభ భారత రాజకీయాలలో ఆయన ఎలాంటి పాత్ర వహించలేకపోయారు. అయితే ఆర్‌ఎస్ఎస్ తనదిగా భావించిననాటి నుండి ఆయన సిద్ధాంతం మాత్రం నూతన జీవం పొందింది. గోల్వాల్కర్ రచన ఉయ్ అండ్ అవర్ నేషన్ హుడ్ డిఫైన్డ్ (1938) అంతటా ఇదే సిద్ధాంతం వివరించారు. ఆ పుస్తకంలో విషయాలు గోల్వాల్కర్ వ్యక్తిగత భావాలని వాజ్‌పేయి 2002 మార్చి 6న రాజ్యసభలో చెప్పారు.[8] ఇది తప్పు. 1978లో నాగపూర్ జిల్లా జడ్జి ముందు ఒక సంస్థగానే ఆర్‌ఎస్ఎస్[9] ఒక అధికారిక డాకుమెంటుగా ప్రవేశపెట్టింది. సావర్కర్ రచన హిందుత్వలో జాతీయ వాదసూత్రాలను శాస్త్రీయంగా వివరించినట్లు తాను కనుగొన్నానని,

6. అదే పుస్తకం -పే 171
7. వి.డి. సావర&కర్ - హిందూత్వ, హుయీజె హిందూ-వీరసావర్కర్ ప్రకాశన్ - ముంబాయి- 5వ ముద్రణ.
8. నీనావ్యాస్- 'హిందూ' మే 9, 2002
9. నురానీ - ఆర్‌ఎస్ఎస్ అండ్ బిజెపి 2001 పేజి 18

తనకు అది ఒక పాఠ్యగ్రంథం. శాస్త్రీయ గ్రంథం[10] అని 1963 మే 15న బొంబాయిలో ఒక ఉపన్యాసంలో చెప్పారు. ఈ విషయం కీర్ పేర్కొన్నారు. ఆ ఉపన్యాసంలోనే (జిడి) సావర్కర్ సోదరుడు బాబారావ్ రచించిన రాష్ట్ర మీ మాంస అనే పుస్తకానికి రుణపడి ఉన్నట్లు కూడా పేర్కొన్నారు. గోల్వాల్కర్ రచన బంచ్ ఆఫ్ థాట్స్[11] హిందూత్వ సిద్ధాంతపు గట్టి ముద్ర చూపే పుస్తకం. "ప్రాదేశిక జాతీయవాదాన్ని" ఖండిస్తూ అందులో పూర్తి అధ్యాయనం రాశారు. దానిని 1978లో ఆర్ఎస్ఎస్ ఒక డాక్యుమెంటుగా ఆధారపడ్డారు. వీరసావర్కర్ "హిందుత్వ" అనేసౌందర్యవంతమైన పుస్తకం రాశారు. హిందూ మహాసభ హిందూ జాతీయవాదం అనే తాత్విక ధోరణి ఆధారంగానే నిర్మించబడింది? అని గోల్వాల్కర్ అంగీకరించారు[12] 1990లో అద్వానీ ఈ తాత్విక దృక్పథాన్నే ప్రచారం చేయసాగారు. 1996 ఎన్నికల ప్రణాళికలో బిజెపి అదే సిద్ధాంతాన్ని చెప్పింది. అయితే ఈ తాత్విక ధోరణికి మూలపురుషుడైన సావర్కర్‌ను పొగడడం 2002లో మాత్రమే జరిగింది.

తమ మేధో గురువు సావర్కర్‌ను ఇంత సుదీర్ఘ కాలం సంఘపరివార్ విస్మరించింది. ఈ విషయాన్ని గణనీయమైన స్పష్టతతో హిందూత్వ అభిమాని కూడా అయిన స్వప్నదాస్ గుప్తా పరామర్శ చేశారు.

> వాస్తవ రాజకీయ రంగంలో సావర్కర్ వైఫల్యం ఎంతో లోతైనది. అయితే ఆధునిక హిందూ జాతీయవాద ప్రధాన సిద్ధాంతవేత్తగా ఆయన నిత్యనూతనుడు. ఇది ఆయన వైఫల్యాన్ని పూడ్చింది. ఈ కోణాన్ని ఆర్ఎస్ఎస్‌గాని, బిజెపిగాని తగినంతగా ముందుకు తీసుకురాలేదు. బకించంద్రచటర్జీ, స్వామి వివేకానంద, స్వామి దయానంద, లోకమాన్య తిలక్, శ్రీ అరవింద నుండి గురుగోల్వాల్‌కర్, దీనదయాళ్ ఉపాధ్యాయ వరకు గలవారి అందరి మేధోవారసత్వం తమ తాత్విక దృక్పథం అన్నట్లు నొక్కి చెపుతుంటారు. అయినా హిందూ చైతన్య స్రవంతికి సైద్ధాంతిక నిర్మాణం ఇవ్వాలంటే ప్రారంభ స్థానం ఈనాటికీ హిందూత్వ అనే పుస్తకమే. 1923 ప్రచురించిన ఈ పుస్తకంలో సావర్కర్ ప్రదర్శించిన స్పష్టత ఎంత గొప్పదంటే, హిందూత్వకు అది జీవగర్ర. అదే ఆ పుస్తకం గొప్పతనం. దాని రచయిత ఔన్నత్యం.......... అలౌకిక సిద్ధాంతాలటప్ల హిందువుల మోజు నుండి హిందుత్వ పరిరక్షణకు ఆయన ప్రయత్నించారు. అదే విధంగా జాతీయ తత్వాన్ని నిర్వచించడంలోను అంతే నిర్మోహమాటంగా కృషి చేశారు. 'సింధునది నుండి సముద్రాల వరకు వ్యాపించి వున్న భరత వర్షమనే ఈ భూమిని తన పితృభూమిగా, పుణ్యభూమిగా, తన మతపుటుయ్యాలగా భావించే వ్యక్తి మాత్రమే హిందువు అవుతాడు' అని ఆయన

---

10. కీర్ - వీరసావర్కర్ 1966 - పే 527
11. గోల్వాల్‌కర్ - బంచ్ ఆఫ్ థాట్స్
12. అదే పుస్తకం పే 53.

తన ప్రఖ్యాత నిర్వచనంలో రాశారు.

తాను ఆరాధన చేయనని, హేతువాదినని గొప్పగా చెప్పుకున్నారు సావర్కర్. కాని పుణ్యభూమికిచ్చిన నిర్వచనలో సాధారణ మతానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. ఇది ఆశ్చర్యకరమైన విషయం. ఆయన హిందువుకు ఇచ్చిన నిర్వచనం, హిందూత్వ కన్నా ఎంతో సంకుచితం. ఆ నిర్వచనం క్రైస్తవులను, ముస్లింలను జాతీయత పరిధికి దూరంగా వుంచారు. వారు తిరిగి హిందూ పరిష్వంగంలోనికి మంతాంతీకరణ చెందితేనే జాతీయత మార్పును నిరోధించవచ్చు. ఈ విశ్వాసం నిరంతరం ఆ నిర్వచనంలో అంతర్భాంగా వుండేది. సూక్ష్మంగా జరిగిన ఈ పరిశీలనతో ఒక విషయం ఆశ్చర్యకరమైనంత స్పష్టంగా తేలుతుంది. ఈనాటి హిందూ జాతీయ వాదంపై అనుకూల, అననుకూల విషయాలన్నిటా సావర్కర్ అపారంగా తన ప్రభావం నెరిపాడు[13]

'సాంస్కృతిక జాతీయవాదం' విషయంలో ఆర్ఎస్ఎస్ దృక్పథం, సావర్కర్ హిందుత్వ వేరువేరని దాస్ గుప్తా చెప్పడం తప్పు. వాటి రెంటినీ ఒకటిగానే బిజెపి కూడా భావిస్తున్నది. అయితే ఆయన ఒక విషయాన్ని పేర్కొన్నారు. 'పుణ్య భూమి గురించిన సావర్కర్ పరిమిత వైఖరి పరోక్షంగా విషపూరితమైన ముస్లిం వ్యతిరేక ధోరణులకు ఊతమిచ్చి ఒక స్థానం కల్పించింది. అవే డిసెంబర్ 6 తరువాత మరింత బహిర్గతమైనాయి"

ద్వేష రహితమైన 'విజ్ఞానవంతమైన హిందూత్వ'పట్ల దాస్ గుప్తా ఆశలు పెంచుకుంటున్నారు. ఆ విధంగా వృత్తాన్ని, చదరంగా మార్చాలనే విఫలయత్నం చేస్తున్నది ఆయనొక్కరే కాదు. ఈ విషాదకర ప్రయత్నానికి వాజ్‌పేయి సహితం చేశారు. 'హిందుత్వ గుర్చించి స్వామి వివేకానంద మాట్లాడితే ఆయనను ఎవరూ మతతత్వవాది అనరు', 'అయితే దాని నుండి దూరంగా వుంటే మంచిది అనిపించే విధంగా కొందరు హిందూత్వను నిర్వచించారు'[14] అన్నారు ఆయన 2002 మార్చి 27న. 'నేను స్వామి వివేకానంద ప్రవచించిన హిందూత్వను ఆమోదిస్తారు. కాని ఈనాడు ప్రచారమవుతున్న హిందూత్వ తరహా తప్పు అలాంటి దానిపట్ల మనం జాగ్రత్తగా వుండాలి'[15]

స్వామి వివేకానంద ఏనాడూ హిందూత్వ గురించి మాట్లాడలేదు. ఈ సత్యం వాజ్‌పేయికి తెలుసు. ఈ విషయం నిస్సందేహం. స్వామి వివేకానంద హిందుయిజపు లోతుపాతులపట్ల ఆసక్తి. హిందూత్వ అనే పదం 'రూపకల్పన' చేసింది సావర్కర్. విద్వేష సిద్ధాంత ప్రచారానికి 1923లో మొదటిసారి ఆయనే ఈ పదం సృష్టించారు.

---

13. స్వప్నదాస్ గుప్తా. నేషన్ హుడ్ స్పెసిఫైడ్ - హిందుత్వ యాజ్ పిడలులే ఎడ్జిడ్ స్వోర్డ్ - ది టైమ్స్ ఆఫ్ ఇండియా - జూన్ 9 - 1993
14. హిందూస్థాన్ టైమ్స్ - మార్చి 28, 2002
15. ది టైమ్స్ ఆఫ్ ఇండియా మే 7, 2002

'ఇండో–ఇస్లామిక్ గతం భారతదేశ వారసత్వంలో భాగమని చాటిన మొదటితరం జాతీయవాద మేధావుల'లో వివేకానంద ఒకరు. ప్రఖ్యాత చరిత్రకారుడు తపన్ చౌదరి ఈ విషయం చెప్పారు. 'వి.హెచ్.పి. ఆయనను తమ వాడిగా ప్రకటించే సాహసంపట్ల' ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. 'రాక్షసో'ద్రేకంతో ఇతర ప్రజల ఆరాధనా స్థలాలను నాశనం చేయమని అమాయకులను రెచ్చగొట్టే వారికి ఆయన (వివేకానందుని) సైద్ధాంతిక మూలపురుషుడుగా ఊహించడం కష్టం' అని ఆయన వాదించారు[16]. హిందూత్వ ప్రణాళిక మూలపురుషుడు వివేకానంద కాదు. సావర్కర్. హిందువులు ఒకజాతి అనే సిద్ధాంతాన్ని సావర్కర్ రచన హిందూత్వ ముందుకు తెచ్చింది. ఆ పుస్తకపు చేతి రాత ప్రతే ఆయన (ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెగ్డెవర్) ఆలోచనలను ప్రధానంగా ప్రభావితం చేసింది'[17] అని అండెర్సన్, దామ్లేలు రాశారు. రత్నగిరిలో సావర్కర్‌ను ముందుగా కలుసుకున్న వారిలో ఆర్ఎస్ఎస్ మహత్తర వ్యవస్థాపకుడు డాక్టర్ కె.బి.హెడ్ గెవర్ ఒకరు. రత్నగిరి శివార్లలో వుండే షిరిగావ్ అనే చోట 1925లో వీరి సమావేశం జరిగింది. హిందూత్వ అప్పుడే ప్రచురించారు. ఆర్ఎస్ఎస్‌ను ప్రారంభించే ముందు, విశ్వాసం, నిర్మాణ రూపం, సంస్థ భవిష్యత్‌ల గురించి హెడ్గవర్ సావర్కర్‌తో సుదీర్ఘ చర్చలు జరిపారు.'[18] అని కీర్ రాశారు.

## పదం పుట్టుక

సావర్కర్ ఆలోచనను సక్రమంగా అర్థం చేసుకునేందుకు ఆయన రచననే చూడాలి. అది ఎంతో ప్రభావం కలిగించింది. దానిని ఆ పుస్తకమే వివరించగలదు. సర్వసంపూర్ణ రూపంలో స్పష్టమైన పొందికగల ద్వేష సిద్ధాంతాన్ని హిందుత్వ అందిస్తుంది.

> "హిందూ" అని ఎవరిని ఖచ్చితంగా పిలవవచ్చు. 1906–10 మధ్య ఇంగ్లండులో వుండగా ఈ సమస్య వీరసావర్కర్ దృష్టిని సూటిగా ఆకర్షించింది.' అని ఆ పుస్తక ప్రచురణ కర్త ఎస్ఎస్ సావర్కర్ రెండవ ముద్రణ ఉపోద్ఘాతంలో బయట పెట్టారు. (పే1) ఆనాడు ఆయన యువకుడు. హిందూ మతతత్వం, భారత జాతీయవాదమనే రెండు రోడ్ల కూడలిలో వున్నారు. తన మొదటి రచన అండమాన్‌లలో ప్రారంభించారు. రత్నగిరి జైలులో దానికి పరిపూర్ణ రూపం ఇచ్చారు. రహస్యంగా వెలుపలికి పంపారు. నాగపూర్‌లో లాయర్‌గా వున్న వి.వి. కేల్కర్ మొదటి ముద్రణ ప్రచురించారు. 'ఒక మరాఠా' అనే మారు పేరుతో ప్రకటించారు. 'హిందూ సిద్ధాంతానికి అది అసలైన (ఒరిజినల్), పాండిత్యంతో కూడిన రచన'గా లాలాలజపతిరాయ్, మదనమోహన్ మలవ్యా

---

16. తపన్ రామ్ చౌదరి –'స్వామి వివేకానందదాస్ కన్‌స్ట్రక్షన్ అఫ్ హిందూయిజం' ఇన్ విలియం రెడిస్ (ఎడిటెడ్) స్వామి వివేకానంద అండ్ ది మోడరనైజేషన్ ఆఫ్ హిందూయిజం ఓ యు పి 1998 పేజి 16

17 వాల్టర్ కె. అండర్‌సెన్ – శ్రీధర్ దామ్లే–ది బ్రదర్ హుడ్ ఇన్ శాఫ్రన్–విస్తార్ – న్యూఢిల్లీ 1987 పే 33 – గోల్వాల్కర్ డెట్ టు జి.డి. సావర్కర్ పే 43 చూడండి.

18. కీర్ – వీర సావర్కర్ – పే 175

తదితరులు అనేకులు దానిని ప్రశంసించినట్లు చెప్పారు పే7)

"హిందూ ప్రజలను వేరు చేసి ప్రత్యేకంగా చూపే సంపూర్ణ వ్యక్తీకరణకు అనువుగా, విడి సావర్కర్ 'హిందుత్వ', 'హిందూనెస్', 'హిందూడమ్' వంటి కొత్త పదాలకు రూపకల్పన చేయవలసి వచ్చింది. ఆ పదం హిందూ ప్రజల మత దృక్కోణంతోపాటు సాంస్కృతిక, చారిత్రక, అన్నిటినీ మించి జాతీయతా కోణాన్ని పరిపూర్ణంగా వ్యక్తం చేయాలి. తత్ఫలితంగా ఆ నిర్వచనం, హిందూ-ధర్మం, హిందూ-మతంల నిర్వచనం కాదు. అది 'హిందూత్వ' లేదా 'హిందునెస్'ల నిర్వచనం. తన దృక్పథంలో అది ప్రధానంగా హిందూత్వపు జాతీయ దృక్పథం. హిందూ ప్రజలను హిందూ-రాష్ట్రంగా భావిస్తుంది. ఒక కొత్త సిద్ధాంతానికి అది ఒక కొత్త పదం 'హిందూ రాష్ట్ర' అనేది ఆ కొత్త సిద్ధాంతం' (పే 4) అని వివరించారు ఎస్.ఎస్. సావర్కర్.

'హిందూయిజం, హిందూత్వ వేరు' అని సావర్కర్, ప్రచురణ కర్త అభిప్రాయాన్ని ఆమోదించారు. సావర్కర్ ఇలా రాశారు.

'హిందూయిజం అనే పదంతో అస్పష్టంగా వివరించిన దానితో, హిందూత్వ ఒకటి కాదు 'ఇజం' అనేది దాని సాధారణ అర్థంలో ఒక సిద్ధాంతం లేదా నియమావళి అని అర్థం. అవి ఇంచుమించు అలౌకిక లేదా మతపు పిడివాదం లేదా వ్యవస్థపై ఆధారపడి వుంటుంది. అయితే హిందూత్వ కీలక ప్రాధాన్యతను పరిశీలించేందుకు ప్రయత్నించే సమయంలో ఏదో ఒక సైద్ధాంతిక, లేదా మత పిడివాద లేదా ఒక భావం చుట్టూ ఏర్పడిన ఒక గుంపును మనం పట్టించుకోము. అది ప్రాథమిక-ఏ పరిస్థితిలోనూ ప్రధాన అంశం కాదు. భాషను ఉపయోగించే తీరు అవరోధం కాకుండా వుండి వుంటే, 'హిందూనెస్' అనే పదం హిందూత్వకు దాదాపు సరిసమాన పదంగా, హిందూయిజం కన్నా బాగుండేది. (పే4)

## ద్విజాతి సిద్ధాంతం

ఆయన రచనలో 'హిందువులు, ఒకజాతి' అనే విభాగం వుంది. దీనితో 1923 లోనే సావర్కర్ ద్విజాతి సిద్ధాంతాన్ని మొదటిసారి ప్రతిపాదించారు. ద్వేషం, విషం కక్కే ఈ క్రింది భాగం పరిశీలించండి:

మన శత్రువులతో సమానమైన లక్ష్యం మనలో వుంటే, వారిని వ్యతిరేకించే మన శక్తిని బలహీన మవుతుంది. మనలో మనమే గొప్పగా, ఆరాధించుకునే లక్షణాలు తనలోనూ కలిగి వున్న స్నేహితుడిని మనం మన స్నేహితులందరిలో ఎక్కువగా ప్రేమిస్తాము. అలాగే మనతో సమానమైన లక్షణాలు ఏమీలేని శత్రువుతో మనం అత్యంత నిర్దయగా పోరాడుతాము.

భారతదేశం విశ్వమానవత్వం, అహింసవంటి సిద్ధాంతాలు మత్తులో వుంది. నేరము, పాపము, దురాక్రమణను సహితం వ్యతిరేకించే శక్తి-యుక్తులను కోల్పోయింది. అలాంటి దేశంలో తప్పు జరిగిందనే విషతుల్యమైన భావాన్ని కలిగించి, నశింపులేని ప్రతిఘటనా శక్తి ఏర్పర్చడం అత్యంత అవసరం. ఒక జాతిగా దాని గొంతునులిమిన చేతులతో వున్న తన సహమతస్థులతో చేయి కలపవలసిన స్థితిని ఏర్పర్చే సమష్టి ఆరాధనా భావాన్ని, సమష్టి ఆరాధన ఛాయలు కూడా వేరు చేయడం ద్వారానే పైన పేర్కొన్న స్థితిని సాధించడం సాధ్యమవుతుంది.

ఆయన

"శత్రువు"లు ఎవరనేది స్పష్టమే.

ఈ మధ్య అద్వానీ సింధూనది గురించి మాట్లాడుతున్నారు. సావర్కర్ కోరినట్లు దేశ విభజనను రద్దు చేయాలని వాదిస్తున్నారు. ఇదొక ఆసక్తిగా మారింది.[19] సావర్కర్ విడవకుండా చెప్పే 'సింధూస్తాన్' 'సింధు' (పే 30-31) అనేవి అద్వానీ ఆసక్తిని వివరిస్తాయి. సావర్కర్ హిందూత్వ గురించి మన వివరణ కొనసాగిద్దాం. రచయిత పురాతన వేద యుగం నుండి క్రీస్తు శకం 1818లో మన చివరి సామ్రాజ్యం కూలిపోయే వరకు పరిశీలించారు. హిందు, హిందుస్తాన్ అనే పదాల చరిత్ర అధ్యాయా'లను వెలికి తీశారు... హిందూత్వ కీలక అంశాలను నిర్ణయించే ప్రధాన కర్తవ్యం చేపట్టే స్థితికి ఇప్పటికి చేరాము. (పేజి 70) ప్రాదేశిక జాతీయవాదం' అనేది సంపూర్ణంగా నిరాకరించబడింది. ఇది మొదటి విషయం. 'హిందు, దాని సోదరీపదం హిందీ అనే వాటికి మూల అర్థం భారతీయుడు అనే కావచ్చు. అయితే ఒక మహమ్మదీయుడు భారత దేశంలో నివశించినంత మాత్రాన అతనిని హిందూ అనలేము. అలా అనడం పదాల వినియోగాన్ని అపారంగా కష్టపెట్టడం వాటిని బద్దలు కొట్టడంగా కూడా భావించవచ్చు.' (పే.83) ఇంకా ఇలా అన్నారు:

ఒక అమెరికన్ భారత పౌరుడు కావచ్చు. విశ్వసనీయమైతే మన భారతీయగా, లేదా హిందీగా, మన దేశస్తునిగా, మన సహ పౌరుడిగా పరిశీలించబడే హక్కు వుంటుంది కూడా. అయితే ఆయన మన దేశాన్ని ఎన్నుకొనడంతో బాటు, మన సంస్కృతిని, మన చరిత్రను కూడా ఆమోదించనంత కాలం, మన రక్తం వారసత్వంగా పొందకుండా, తన అభిమాన దేశంగానేగాకా, తన ఆరాధనా దేశంగా భావించే వరకు అతనిని హిందూ కౌగిట ఇముడ్చుకోవడం సాధ్యం కాదు. హిందూస్తాన్ పౌరుడు కావడం హిందూత్వకు మొదటి అర్హత. పౌరసత్వం తన పూర్వీకుల నుండి గాని స్వయంగాగాని పొందవచ్చు. అయితే అదొక్కటే హిందుత్వకు అర్హతకాదు. హిందూ అనే పదం భౌగోళిక ప్రాధాన్యత

19 ప్రవీణ్ స్వామి - ది కార్గిల్ వార్ - లెఫ్ట్ వర్డ్ బుక్ - 2000 పే 97 లో అద్వానీ సింధు దర్శన్ ఫెస్టివల్ ఎట్ లె 1998, 1999 చూడండి

కన్నా మించిన అర్థం సంతరించుకుంది.

హిందూ అనే పదం భారతీయ, హిందీ అనే పదాలకు సమానమైనది కాదు. ఆ పదానికి భారతీయుడు అనేది ఒక్కటే అర్థంకాదు. అది ఎందువల్ల అని వివరించాలంటే ఆ పదం యొక్క కీలక ఫలితం అనే రెండవ అంశం పరిశీలించాలి. ఇది స్వాభావిక క్రమం. హిందువులు భారతీయ రాజ్యపు పౌరులు మాత్రమే కాదు. అందరికీ సమానమైన మాతృదేశ భక్తి మాత్రమేకాదు. వారు సమష్టి రక్త సంబంధం కలిగి వున్నారు. (పేజీ84)

'ప్రాదేశిక జాతీయవాదం' విసర్జించిన అనంతరం' సాంస్కృతిక జాతీయ వాదం' వైపు అడుగులు వేస్తాడు.

పితృదేశంపట్ల ప్రేమ బంధం ఒకటే, మన గుండెల్లో చప్పుడు, మన అభిమానాల్లో అప్యాయతలను నిలిపే మన నరాలలో పారే రక్త సంబంధమూ కాదు, మన మహత్తర నాగరికతకు మనం సమర్పించే సమాన గౌరవం అనే బంధం కూడా హిందువులను కలిపి వుంచుతుంది. అలా కలిపి వుంచేది హిందూ సంస్కృతి ఆ సంస్కృతి భాష సంస్కృతం, ఆ సంస్కృతీ వ్యక్తీకరణ, మన జాతి చరిత్రలో ఉత్కృమైనది. పరిరక్షణకు, అర్హమైనదానిని కాపాడేందుకు ఎన్నుకున్న సాధనం. హిందూ సంస్కృతి అనే దానిని ఆ సంస్కృతపదం సంస్కృతి అనేపదంతో మాత్రమే అత్యుత్తమంగా వ్యక్తీకరించగలం. మనం ఒక జాతి. ఒకే సంస్కృతి కలిగి వున్నాం. అందువల్లనే మనమంతా ఒకటి. (పే 91-32)

'హిందూత్వ' 'సాంస్కృతిక జాతీయత' పర్యాయపదాలని బిజెపి చేసే వాదన అన్ని పూర్తిగా వాస్తవం.

## పితృ భూమి - పవిత్ర భూమి

'ముస్లింలు, క్రైస్తవులు హిందూ సంస్కృతి కన్నా పూర్తిగా భిన్నమైన సాంస్కృతిక సంస్థకు చెందిన వారు లేదా చెందినట్లు భావిస్తారు' (పేజి 101) అని సావర్కర్ ఆరోపిస్తారు. అందువల్ల కీలక పరీక్ష రెండు విధాల వుంటుంది. పితృభూమి, పుణ్యభూమి ఒకటిగానే వుంటుంది.

సంతాల్ నుండి సాధువు వరకు, ప్రతి హిందువుకు, ఈ భరత భూమి, ఈ సింధూస్థానే పితృభూమి, పుణ్యభూమి కూడా.

హిందూయేతర మతానికి మొదట బలవంతంగా మార్పిడి చేయబడిన కొందరు మన మహమ్మదీయులకు, క్రైస్తవులకు, తత్ఫలితంగా హిందువులతోపాటే, ఒకే సమష్టి పితృ భూమికి వారసులైనారు. మన సమష్టి సంస్కృతికి - భాష చట్టం, సాంప్రదాయం, జానపద సంస్కృతి, చరిత్ర

సంపదలో ఒక భాగానికి వారసులైనారు. అంత మాత్రాన వారిని హిందువులగా గుర్తించలేము. ఇతర హిందువుల మాదిరే హిందూస్థాన్ వారికి పితృభూమి. అయినా వారికి అది ఇంకా పుణ్యభూమి కూడా కాదు. వారి పుణ్యభూమి దూరంగా అరేబియాలోనూ, పాలస్తీనాలోనో వుంది. వారి మత గ్రంథాలు, దేవతా మూర్తులు, భోలు, వారి వీరులు ఈ భూమికి చెందిన వారు కాదు. ఫలితంగానే వారి పేర్లు, దృక్పథం కూడా విదేశీ వాసన వేస్తుంటాయి. (పే. 113)

ముస్లింలు, హిందువులు హిందూమతాన్ని ఆమోదిస్తే హిందువులు అవుతారు.

జాతి, నెత్తురు, జాతీయత వంటి హిందూత్వపు కీలక లక్షణాలు దాదాపు అన్నీ కలిగిన ప్రజలారా! హింసాయుత హస్తాలు మనలను మన పూర్వీకపు నివాసం నుండి వేరు పరచబడిన ప్రజలారా!! మన సమష్టి మాతృభూమికి హృదయపూర్వకం అనురాగం పంచడమే మీ కర్తవ్యం. మాతృభూమిని పితృభూమిగా మాత్రమే కాకుండా పుణ్య భూమిగా కూడా గుర్తించడం ద్వారానే అనురాగం అందించగలరు. అలాంటి అనురాగం పంచిన వారంతా హిందూ పరిష్వంగంలోనికి అత్యంత స్వాగతంతో ఆహ్వానించబడతారు.

ఇదే మన దేశస్తులు ఎన్నుకునేందుకు వున్న మార్గం. ఒకనాటి మన రక్త సంబంధీకులైన బొహరాలు, భోజాలు, మెమాన్‌ల వంటి ఇతర మహమ్మదీయులకు, క్రైస్తవులకు వుండే మార్గం ఇదే. అదే అనురాగాన్ని ఎన్నుకోవడం. అలా తమ ఆలోచనలను వారు మార్చుకోనంతకాలం వారిని హిందువులుగా గుర్తించడం సాధ్యంకాదు.

ఒకే రాజ్యం, ఒకేజాతి, ఒకే సంస్కృతి - ఇవే హిందూత్వ కీలక లక్షణాలు. వీటన్నిటినీ కలిపి సూక్ష్మంగా సూటిగా సారాంశం చెప్పచ్చు. ఎవరికైనా సింధూస్థాన్ పితృ భూమి మాత్రమేగాక, పుణ్యభూమి కూడా అవుతుందో వాడే హిందువు. హిందుత్వ మొదటి రెండు కీలక లక్షణాలైన జాతి, రేసులు స్పష్టంగా గుర్తించబడి, సందర్భశుద్ధిగా పితృభూమి అనే పదంతో వివరించబడినది. పుణ్యభూమి అనే పదంలో ఎంతో ప్రాముఖ్యమైన అంతరార్థంగా మూడవ లక్షణం సంస్కృతి నిక్షిప్తమైవుంది. సంస్కృతిలో సంస్కారాలు అన్నీ కలిసి పవిత్ర భూమిగా రూపొందిస్తుంది. కర్మ, క్రతువులు, పండుగ పబ్బాలు, భక్తి పారవశ్యాలు అనేవే సంస్కారాలు. (పే. 116)

ఆ విధంగా తమ విశ్వాసం, తమ భారత జాతీయత రెండూ కలిగి వుండే అవకాశం మైనారిటీలకు నిరాకరించబడింది. హిందుత్వపై ఆధారపడిన హిందూ రాష్ట్ర నిజ స్వరూపం ఇది.

అది పురాతన తాత్విక ధోరణి పునశ్చరణకాదు. హిందూయిజంపై విశ్వాస ప్రకటన

కాదు. ద్వేషపూరితమైన ఒక కొత్త రాజకీయ సిద్ధాంతాన్ని, హిందుత్వను రూపొందించడమే. తన సిద్ధాంత కృషిలోని వినూత్నత గురించి ఇతరులకన్నా సావర్కర్‌కే ఎక్కువ తెలుసు. అందువల్లనే తన వ్యాసం మొదట చెప్పిన దానినే, చివరలో మరొకసారి వుద్ఘాటిస్తాడు. ఒక కొత్త వాదం – హిందూత్వ – "రూపొందించబడుతోంది." అన్నారు.

> హిందూత్వపు సాంస్కృతిక దృక్కోణానికి వ్యతిరేకంగా సహితం తీవ్రమైన అభ్యంతరం లేవనెత్తి వుండే వారు కాదు. హిందుత్వ, హిందూయిజం అనే పదాల మధ్య గందరగోళం సృష్టించేటంత పోలిక వుంది. ఈ పోలిక మూలంగా దురదృష్టకరమైన దురవగాహన ఏర్పడింది. అందువల్లనే ఈ అభ్యంతరం. ఈ రెండు భావాల మధ్య ఖచ్చితమైన విభజన రేఖను గీసేందుకు మేము ఇప్పటికే ప్రయత్నించాము. సనాతన ధర్మాన్ని మాత్రమే గుర్తుకు తెచ్చే విధంగా హిందూయిజం అనే పదం తప్పుగా ఉపయోగించకుండా రక్షించాము. హిందూ ధర్మానికి హిందూత్వతో పోలిక లేదు. అలాగే హిందూయిజంతో హిందూ ధర్మానికీ పోలిక లేదు. (పే. 121)

## హిందూత్వ తీర్పు

'హిందూత్వ ఒక జీవన విధానం, మానసిక స్థితి, దానిని హిందూమత మౌఢ్యంగా అర్థం చేసుకోరాదు. రెంటినీ ఒకేగాట కట్టరాదు అని ఒక పట్టభద్రుడు కాని వారు హిందూత్వ పై వ్యాసం రాసే, పై విధంగా ప్రకటిస్తాడు. ఈ విషయంపైగల అపారమైన విషయ సామాగ్రిని విస్మరిస్తాడు. అలా రాసినందుకు గట్టిగా కొట్టినట్లుండే దూషణకు గురౌతాడు. అందుకు అతను అర్హుడు కూడా.

అయితే పైన ఉల్లేఖించిన పదాలు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జె.ఎస్. వర్మ తీర్పులో రాసినవి. ఆ తీర్పు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. 'మత ప్రాతిపదిక'గా ఓటరుకు విజ్ఞప్తి చేయడం 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో సెక్షన్ 123(3)ను ధిక్కరిస్తే శిక్షార్హం చేస్తుంది. శివసేన నాయకుడు బాలథాకరే, ఆయన సహచరుడు మనోహర జోషి ఆ సెక్షన్‌ను ఉల్లంఘించలేదని ఆయన తీర్పు యిచ్చారు[20]. ఈ విషయంపై సావర్కర్ రచనలను జస్టిస్ వర్మ విస్మరించడం విస్మయకరం ఎంతో కష్టపడి హిందూత్వను హిందూయిజంతో సరి సమానంగా పరిగణించింది. లక్షలాది హిందూ భక్తులు హిందూత్వను నిరసిస్తారు. వారితో విబేధించే హక్కు న్యాయమూర్తికి వుంది. అయితే ఒక న్యాయమూర్తి తీర్పులో వాటిని ఒకటిగా చూపే హక్కు ఆయనకు లేదు. 'హిందూత్వ' అనే పదం "భారతీయకరణ" (ఇండియనైజేషన్) – ఇది జనసంఘ్ నినాదం –కు పర్యాయపదంగా వాడతారని, అర్థం చేసుకుంటారని తీర్పులో

---

20. డాక్టర్ రమేష్ యశ్వంత ప్రభు వర్సెస్ ప్రభాకర్ కాంటే 1996 ఎస్.సి సిహ 130; మనోహర్ జోషి/ నితిన్ భావ్‌రావ్ పాటిల్ అండ్ అనదర్ 1996 ఇ.ఎస్.ఎస్ సి 169 వివరాలకు సుప్రీంకోర్టు. అనే హిందూత్వం – నురానీ సిటిజన్స్ రైట్స్, జడ్జెస్ అండ్ స్టేట్ అకౌంటబులిటీలో

పేర్కొన్నారు. ఆయన దృక్పథానికి ఇదొక వుదాహరణ. ముఖ్యంగా ఈ కేసు విచారణకు, తీర్పు చెప్పేందుకు ఈ విషయ వివరణ అవసరం లేదు. ఆ భాగం నిర్దేశక (అబిటర్) తీర్పు భాగం కాదు. ఎస్.ఆర్. బొమ్మయ్ (1994 ఎస్.సిసి) కేసులో సహితం 'లౌకికవాదం' మన రాజ్యాంగా ప్రామాణిక సూత్రంగా జస్టిస్ వర్మ పేర్కొనలేదు. అయోధ్య కేసులో ఆయన తీర్పు కూడా తప్పుదారి పట్టినట్లు పేర్కొన్నారు.[21]

రాజ్యవ్యవస్థపట్ల తన సిద్ధాంతంపైగల అపవాదును ఈ తీర్పు తొలగించినట్లు బిజెపి ఈ తీర్పుపట్ల హర్షం ప్రకటించింది. ఈ విషయం అర్థం చేసుకోవడం కష్టంకాదు. అయితే కోర్టు అంతా జస్టిస్ వర్మ అభిప్రాయంలో భాగస్వాములు కాలేదు. ఈ విషయం అతికొద్ది మందికే తెలుసు. ఈ సమస్య మరింత విస్తృతమైన ధర్మాసనానికి నివేదించారు. అయితే ఈ విషయం విచారించేందుకు కోర్టుకు సమయం చిక్కలేదు. ఇది అత్యంత దురదృష్టకరమైన విషయం. ప్రజలలో అత్యంత గందరగోళం సృష్టించగలది అవకాశం జస్టిస్ వర్మ తీర్పు. దానిని వెంటనే పునఃపరిశీలించి, నిరాకరించడం అవసరం.

"హిందూత్వ, లౌకిక తత్వపు నిర్వచనంతో, అర్థంతో సరిపోలి వుందని సుప్రీంకోర్టు సహితం తుది తీర్పుగా ఆమోదించింది." అని బిజెపి తన 1999 ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది. ఇది నిజాయితీ లేని విషయం. అసత్యం. కోర్టు తుది తీర్పు ఇవ్వవలసే వుంది. ఇతరులలాగే బిజేపికే ఈ విషయం తెలుసు. న్యాయమూర్తులు జె.ఎస్. వర్మ, ఎన్.పి. సింగ్, కె. వెంకట స్వాముల తరపున 1995 డిసెంబరు 11న జెఎస్ వర్మ తీర్పు చెప్పారు.[22] ఈ తీర్పు అసంతృప్తిగా వుందని, ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును పునః పరిశీలించాలని 1996 ఏప్రిల్ 16న మరొక ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం చెప్పింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు కె. రామస్వామి, ఎస్.సి. బరూచా, కె.ఎస్. పరిపూర్ణన్‌లతో కూడిన ధర్మాసనం. అందువల్ల హిందూత్వపై తుది తీర్పు కాదు[23] ఈ భిన్నత్వానికి ఒక పూర్వరంగం వుంది. దానికెంతో ఎంతో ప్రాధాన్యత వుంది. న్యాయమూర్తులు జి.ఎన్.రే, ఫైజన్ ఉద్దీన్‌లు 1995 జూలై 14న ఒక తీర్పు చెప్పారు. అందులో ఇలా స్పష్టంగా ప్రకటించారు.

> హిందూత్వకు ఓటెయ్యమని కోరడాన్ని, హిందూమతస్థునికి మాత్రమే ఓటెయ్యమని కోరడంతో గందరగోళ పరచరాదని గట్టిగా వాదించారు. పాలక కాంగ్రెస్ పార్టీ హిందువులపట్ల పక్షపాతంతో వ్యవహరించింది. ఒక మతం లేదా ఒక మత అనుయాయులను బుజ్జగించే విధానం అనుసరించింది. అందువల్ల జాతీయ సమగ్రతకునష్టం కలిగించింది. ఆ విధానాలు విమర్శించడం; అలాంటి అక్రమ, జాతీయ సమైక్యతా వ్యతిరేక విధానాన్ని

21 డాక్టర్ ఎం ఇస్మాయిల్ ఫరూఖీ/యూనియన్ ఆఫ్ ఇండియా 1994 6 ఎస్‌సిసి 360

22. 20 లాగే పే 169

23 అభినాయ్‌సింగ్/సి.డి. కామోచెన్ (1996) 3 ఎస్.సి.సి 665, 671 పేజిలో

వ్యతిరేకించమని కోరడం ఒక ప్రత్యేక మతానికి ఓటెయ్యమని కోరడంగా భావించరాదని వాదించారు. ఆ ఉపన్యాసాలసారం హిందువులపట్ల అనుసరించిన అనమాన విధానం, ఉద్దేశ్యపూర్వకంగా హిందువుల భావోద్వేగాలను గాయపరచడం విచ్ఛిన్నతా శక్తులను, జాతి వ్యతిరేక శక్తులపట్ల అప్రమత్తంగా వుండాలని, జాతి ఐక్యతను, .దేశ సమైక్యతను కాపాడేసరైన వ్యక్తులను ఎన్నుకోవాలని కోరడం మతాన్ని రెచ్చగొట్టడం కాదని వాదించారు. నిజంగా హిందూత్వకు అప్పీలు చేశారా, లేదా అని అంచనా వేసేందుకు, మా. దృష్టిలో హిందూమతతత్వ శాస్త్రాన్ని, అందులో అంతర్భాగమైన సహిష్ణుత, విభిన్నమతవిశ్వాసాలపట్ల గౌరవం విషయాలను, పరిశీలించవలసిన అవసరం లేదు. హిందూమత అనుచరులకు హిందూమతంలో కనిపించే ఆచారాలకు, కొన్ని ప్రబోధాలకు హిందూత్వ భిన్నమైంది. మేము విచారిస్తున్న ఈ కేసులో ఎగ్జిబిట్ 0-20 పోస్టర్‌ను ప్రచురించారు. దానంతట అవకాశం వుండేది. రెండు మతాల మధ్య హిందూ-ముస్లింల మధ్య ద్వేషం, అపార్థాలను కలుగజేస్తుంది. "ముస్లింలకు గుణపాఠం నేర్పేందుకు" ఈ అప్పీలుదారుకు ఓటెయ్యమని కోరే పోస్టర్, ఏ విధంగా చూచినా సమర్థనీయంకాదు. ఎన్నికల ఉపన్యాసాలపట్ల ఔదార్యం వహించే సహేతుకత ప్రదర్శించినా ఇది సమర్థనీయంకాదు[24].

ఆ పోస్టర్ మూలంగా అర్జీదారుని ఎన్నిక రద్దు చేశారు. న్యాయమూర్తి వర్మ ఆధ్వర్యానగల బెంచి చేపట్టిన వైఖరికి పూర్తిగా వ్యతిరేకమైన వైఖరిని ఈ బెంచి చేపట్టింది. శ్రీ వర్మ తన తీర్పులో పై తీర్పును ప్రస్తావించలేదు. అంతకన్నా ఘోరం పై తీర్పులో ఒక ఉల్లేఖనను తప్పుగా చిత్రించారు. ఆ ఉల్లేఖన నుండి తన సిద్ధాంతాన్ని పూర్తిగా నిరాకరించే భాగాన్ని తొలగించారు. ఒక తీర్పు భాగాన్ని పేర్కొనే సమయంలో, ఆ తీర్పుకు దారి తీసిన వాస్తవాల సందర్భం దృష్టిలో వుంచుకోవాలని సుప్రీంకోర్టు పదేపదే చెప్పింది. హిందూయిజంను నిర్వచించడం కష్టతరమే కావచ్చు. హిందూత్వను నిర్వచించడం కష్టం కాదు. హిందుత్వను ఉద్దేశ్యపూర్వకంగా హిందూయిజంతో సమానంగా గుర్తించాలనుకుంటేనే అది కష్టతరమౌతుంది. న్యాయమూర్తి వర్మ చేసింది అదే. 'హిందూత్వ, సాధారణంగా, ఒక జీవిత విధానం లేదా ఒక మానసిక స్థితిగా అర్థం చేసుకుంటారు. దానిని హిందూమత ఛాందసంతో సరిపోల్చడం, అర్థం చేసుకోవడం కూడదు.'

తన అపశ్రుతిగా వున్న నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు శ్రీ వర్మ ఏదైనా అధికార పత్రం లాంటి దానిని ఉల్లేఖించారా? ఆయన ఉల్లేఖన, దానికి ఆయన తీసిన అర్థం వివరంగా పేర్కొనడం అవసరం.

మౌలానా వహిదుద్దీన్‌ఖాన్ (1994) ఇండియన్ ముస్లిం-దినీడ్ ఫర్‌ల

24. డాక్టర్ దాస రావ& దేశ్‌ముఖ్/కమల్ కిషోర్ నానా సాహెబ్ (1995)5 ఎస్‌సిసి 123, 138 పేజిలో.

పాజిటివ్ ఔట్‌లుక్ అనే పుస్తకం రాశారు. అందులో ఆయన ఇలా అన్నారు.

'భిన్నమైన మాటలు వాడినా మైనారిటీల సమస్య పరిష్కారానికి రూపొందిన వ్యూహం హిందుత్వ లేదా ఇండియనైజేషన్. ఈ దేశంలో సహజీవనం చేస్తున్న అన్ని సంస్కృతుల మధ్యగల విభిన్నత్వాన్ని రద్దు చేసి, ఒకే సంస్కృతిని అభివృద్ధి పరచడం – అనేదేం సంక్షిప్తంగా చెప్పాలంటే – ఈ వ్యూహ లక్ష్యం. అదే మతసామరస్యానికి, జాతీయ సమైక్యతకు మార్గమని భావించారు. ఇది మైనారిటీల సమస్యకు తుది పరిష్కారంగా భావించారు'

దీనిని ఉల్లేఖించిన వర్మ ఇలా నిర్ణయానికి వచ్చారు. 'హిందూత్వ అనే పదాన్ని 'ఇండియనైజేషన్' అనే పదానికి పర్యాయపదంగా అర్థం అని, అలాగే వాడారని పై అభిప్రాయం తెలియజేస్తుంది. (ఇండియనైజేషన్) అంటే 'దేశంలో సహజీవనం చేసే అన్ని సంస్కృతుల మధ్యగల విభిన్నత్వాన్ని రద్దు చేసి ఒకే సంస్కృతిని అభివృద్ధి పరచడం', ఎవరికీ తెలియని ఈ పుస్తకాన్ని ఎంచుకోవలసిన అవసరమేమిటి? మౌలానా వాగ్వివాదాలలో కూరుకుపోయిన వ్యక్తి. అధికారయుతమైన రచనలు – విధ్వాంసుల రచనలు – ఎన్నో వున్నాయి. ఇటువంటి తీర్పులో అలాంటి రచనలను పేర్కొనడం అవసరం.

ఒక వేళ మౌలానా రచననే ఉల్లేఖించవలసి వచ్చినా, వాటిని ధర్మబద్ధంగా పేర్కొనాలి. ఆయనను సరిగా అర్థం చేసుకోవాలి. అలా చేసి వుంటే మౌలానా రచన శ్రీ వర్మ నిర్ణయాలను సమర్థించదు, సరికదా అలాంటి నిర్ణయాన్ని ఆయన పూర్తిగా ఖండిస్తారు. హిందుత్వ లేదా దానిని మృదువుగా చూపే "ఇండియనైజేషన్"లను పొగిడేందుకు మౌలానా ఆ రచన చేయలేదు. వాటిని ఖండించేందుకే రాశారు. పై ఉల్లేఖన ముందు పేరాలో హిందువులు దేశ విభజనను "గత చరిత్రలో ఒక ఘటన'గా భావించడం లేదని వాపోయారు. ఆ తరువాతపై భాగం రాశారు. ఈ పేరాను జస్టిస్ వర్మ అర్థం చేసుకున్నట్లు ఆ క్రమాన్ని "అన్ని సంస్కృతులు" సహజీవనం చేయాలని ఆయన వుద్దేశ్యం. అది మైనారిటీల సమస్యకు పరిష్కారంగా భావించబడింది – అనే వాక్యం చదివితే ఆయన భావం స్పష్టమవుతుంది. "ఈ సూచన ఎంతో సౌందర్యవంతంగా కనిపించవచ్చు. అది అసాధ్యమైన విషయం" అని రాసిన వాక్యాన్ని జస్టిస్ వర్మ గమనించనేలేదు.

1969 అక్టోబరు 16న జాతీయ సమైక్యతా మండలి స్టాండింగ్ కమిటీ 'ఇండియనైజేషన్'పై ఒక ప్రకటనను ఆమోదించింది. 'ఏ కమ్యూనిటీ అయిన భారతీయకరించబడాలనే భావ వ్యాప్తిని మేము ఖండిస్తున్నాము. 1969 నవంబరు 3న దాని ఆధ్వర్యంలో అన్ని పార్టీల సమావేశం ఏర్పాటైంది. ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. 'ఇండియనైజేషన్'ను అది ఖండించింది. జనసంఘ్ మాత్రమే సమావేశంలో పాల్గొనలేదు. 'ఇండియనైజేషన్' హిందూత్వకు ముసుగు మాత్రమే[25].

25. న్యాయమూర్తి వర్మ పూర్తి తీర్పు నురానీ 'సిటిజన్స్ రైట్స్'లో పే.76-85

విస్తృత ధర్మాసనానికి నివేదించిన విషయం కేవలం పార్టీ నాయకుల ప్రసంగాలకు అభ్యర్థి బాధ్యత ఏమిటనే అంశం మాత్రమే కాదు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 3-ఏ, 123(3)ల 'అర్థము, అవకాశము' అనే విషయం కూడా నివేదించారు. మత ప్రచారాన్ని శిక్షార్హం చేసే సెక్షన్లు ఇవి. "అవినీతి ప్రవర్తన" అనే పదాన్ని వ్యాఖ్యానించడంలో "న్యాయం వమ్ము అయ్యే ప్రమాదం వున్నందున" ఈ విషయం నివేదించారు (పేరా 12-పేజి 671) జస్టిస్ వర్మ తీర్పుపట్ల ఈ బెంచి ఆందోళన స్పష్టమే.

## గోల్వాల్కర్ రచనలు

హిందుత్వ రచయిత సావర్కార్‌కు భారతదేశంలో భిన్నత్వం అనే ఆలోచనే సరిపడదు.

> సమైక్యతలోనే బలం వుందనుకుంటే మన ప్రజల సమైక్యతకు హిందుత్వ మాత్రమే నిజమైన శాశ్వతత్వము, శక్తి సమకూర్చగల నిజమైన శక్తి. అదే గట్టి, ప్రియమైన బంధం కాగలదు. ఈ విషయం మైనారిటీలు గుర్తుంచుకోవాలి. ప్రస్తుతానికి వేరు పడి వుండడం లాభదాకమని మీరు భ్రమలో వుండచ్చు. అయితే అలా వేరుపడి వుండడం మన పురాతన జాతికి, సంస్కృతికి - ముఖ్యంగా మీకే - ఎనలేని ప్రమాదం కలిగిస్తుంది.

ఇక ఇప్పుడు ఈ క్రింది విషయాన్ని ఆలోచించండి.

> ఈ రోజుల్లో మన రాజకీయ నాయకులు 'జాతీయ సమైక్యత' వంటి వాటి గురించి తరచూ మాట్లాడుతుండడం వింటున్నాం. కాని మన మధ్య 'సామాన్య భావోద్వేగం' ఏముంది? అందరూ ఒకటి కాగల పునాది అదే? మనలను ఐక్యపరచి, జవసత్వాలను కూర్చి, కీర్తివంతం చేసే శాశ్వత జీవధారల ఏమిటి? మొదటిది ఈ భూమిపట్ల అగ్నికీలగా వుండే భక్తి భావం. ఈ భూమిని తరతరాలుగా మనం మాతృభూమిగా పరిగణించాం. సహచరత్వం, సౌభ్రాతృత్వ భావం రెండవది. మన ఒక గొప్ప తల్లి బిడ్డలమనే గ్రహింపుతోనే ఈ భావాలు సాధ్యం. మన సమష్టి సంస్కృతి వారసత్వం, చరిత్ర, సాంప్రదాయాలు, సమష్టి లక్ష్యాలు, ఆశల నుండి ఉద్భవించే జాతీయ జీవన శక్తిపట్ల జాగృతి మూడవది. ఈ త్రివిధ విలువల మూర్తి - ఒక్క ముక్కలో చెప్పాలంటే హిందూ జాతీయవాదం మన జాతీయ భవనపు పునాది రాయి.[26]

ఇది సావర్కర్ మాటలు కావు. వాటి రచయిత గోల్వార్కర్. ఇద్దరి అభిప్రాయాలు ఒకే విధంగా వున్నాయి. సావర్కర్ హిందుత్వ ప్రతి సూక్ష్మభావం కూడా గోల్వాల్కర్ ఆలోచనలలో కనిపిస్తాయి. వీటన్నింటా కనిపించేది ద్వేషం, వారి పుట్టుక ఆధారంగా

26. గోల్వాల్కర 'బంచ్ ఆఫ్ థాట్స్'

ఇతరులను కుంచపరచడం. ఉదాహరణ చూడండి.

> ఏ మానవుడు హిందువుగానో, ముస్లింగానో, క్రిస్టియన్‌గానోగాక, ఒక మానవ ప్రాణిగా పుడతాడని కొందరు మేధావులు మనకీనాడు చెబుతున్నారు. ఇతరుల విషయంలో ఇది నిజం కావచ్చు. హిందువు మాత్రం తల్లిగర్భంలోనే ప్రథమ సంస్కారం పొందుతాడు. మంటల్లో మాడిపోయే సమయంలో చివరి సంస్కారం పొందుతాడు. హిందువుకు పదహారు సంస్కారాలు వున్నాయి. అవే అతనిని హిందువుగా చేస్తాయి. నిజానికి తల్లి గర్భం నుండి పుట్టుక ముందే మనం హిందువులం. మనం హిందువులుగానే పుడతాం. ఇతరులు అనామ మానవప్రాణిగా పుడతారు. సుంతీ, లేదా బాప్టిజం తరువాతే ముస్లిం లేదా క్రైస్తవులు అవుతారు. (పేజి 118)

ప్రాదేశిక జాతీయవాదాన్ని ఖండించేందుకు ఒక మొత్తం అధ్యాయం రాశారు గోల్వాల్కర్. (పదవ అధ్యాయం పే 136-57)

> హిందువుల సనాతన జాతి సంపూర్ణంగా ఏర్పడి కండ్లకు కడుతోంది. అనేక జాతులు ఇందులో నివశిస్తున్నారు.యూదులు, పార్శీల వంటివారు అతిధులుగా ముస్లింలు, క్రిస్టియన్ల వంటి వారు దాడి చేసి వచ్చి స్థిరపడ్డారు. సమష్టి శత్రువు పరిపాలనలో వున్న సమష్టి భూభాగంలో, యాదృచ్ఛికంగా నివసించడం జరుగుతున్నంత మాత్రాన, ఈ రకరకాల జాతులను ఈ భూమి బిడ్డలుగా ఎలా పిలవగలం? ఈ సమస్యను వారు ఎందువల్ల ఆలోచించరు?... ఈనాటి మన జాతిని గురించిన భావాలకు ప్రాదేశిక జాతీయత, సమష్టి ప్రమాదం అనేవి పునాది. ఈ పునాది మన నిజమైన హిందూ జాతీయతలా ఎంతో ఉత్సాహం కలిగించే, అనుకూలాంశాలతో కూడిన అర్థాన్ని మనకు లేకుండా చేస్తున్నాయి. అవి అనేక స్వాతంత్ర్య ఉద్యమాలను కేవలం బ్రిటిష్ వ్యతిరేక వుద్యమాలుగా మలుచుతున్నాయి. బ్రిటిష్ వ్యతిరేకతను దేశభక్తితో, జాతీయతతో సమానంగా పరిగణిస్తున్నారు. స్వాతంత్ర్యోదమ క్రమం అంతటిపైన, దాని నాయకులపైన, సాధారణ ప్రజలపైన ఇది వినాశకరమైన ఫలితాలకు దారి తీస్తున్నది. (పే 142)

గాంధీజీని గోల్వాల్కర్ ఖండించారు. ఆ ఖండన సావర్కర్ కఠినతనే వారసత్వంగా పుణికి పుచ్చుకుంది.

> తమ ప్రజల్లో మగతనాన్ని కత్తిరించి పారేసేందుకు ప్రతిజ్ఞ పట్టినట్లున్న నాయకులు ఇక్కడ తటస్తపడుతున్నారు. అయితే ఇదేదో చరిత్రలో ప్రమాదవశాత్తూ జరిగింది కాదు. మన దేశంలో గత పన్నెండు వందల సంవత్సరాల చరిత్రలో తమ జాతి గౌరవాన్ని ఎందరో పూర్వీకులు అమ్మేశారు. విదేశీయులకు మన

స్వాతంత్ర్యాన్ని అమ్మేశారు. ఎంతో కాలంగా దేశంలో పాతుకపోయిన శత్రువులతో చేతులు కలిపారు. వారి వ్యక్తిగత అహంకారాన్ని, స్వార్థాన్ని, శత్రుత్వాన్ని తృప్తి పరచుకునేందుకు మన మతాన్ని కుదువపెట్టి తమ రక్త సంబంధీకుల గొంతులనే నరికారు. అలాంటి నిరసించదగిన నాయకత్వపు తెగ అత్యున్నత రూపమే ఇప్పటి నాయకత్వం. స్వయం వినాశన రూపంలో అలాంటి వారిని పతనం వరించడంలో ఆశ్చర్యం లేదు. (పే.153)

గోల్వాల్కర్ మరింత వివరణ యిచ్చారు.

ఈనాడు 'భారతీయ' అంటే కూడా తప్పు భావం ఉంది. సాధారణంగా 'ఇండియన్' అనే పదాన్ని అలా అనువదిస్తున్నారు. 'ఇండియన్'కు ఈ దేశంలో నివశించే ముస్లింలు, క్రిస్టియన్లు, పార్సీలు మొదలైన అనేక మతాల వారంతా నివసించే భూమి అని అర్థం. అందువల్ల మన ప్రత్యేక సమాజాన్ని స్పష్టీకరించవలసి వచ్చినప్పుడు భారతీయ అనే పదం కూడా మనలను తప్పుదారి పట్టించే అవకాశం వుంది. 'హిందూ' అనే పదం ఒక్కటే మనం చెప్పదలచుకున్న అర్థాన్ని సరిగాను, పూర్తిగాను వివరించగలదు (పేజి 98)

'ఈ మహత్తర హిందూ ప్రజల జీవితంలో జాతిగా రూపొందేందుకు అవసరమైన లక్షణాలన్నీ సంపూర్ణ రూపంలో వున్నాయి. అందువల్ల ఈ భూమిని, భారత్‌ను, హిందూ ప్రజల జాతీయజీవనం అంటాము. సంక్షిప్తంగా చెప్పాలంటే ఇది 'హిందూజాతి' (పేజి 126) అని సావర్కర్‌లాగే గోల్వాల్కర్ కూడా నిర్ధారించారు. సావర్కర్ లాగే గోల్వాల్కర్ కూడా పుణ్యభూమి, పితృ భూమి అనే రెండు లక్షణాలను అంగీకరించారు. 'వారు (క్రిస్టియన్లు, ముస్లింలు) తమ పుణ్యభూమిగా కొన్ని విదేశాలవైపు చూస్తారు.' (పే 128)

విషం నిండిన జాతీయతా భావాన్ని ఆమోదించి మనం పెద్ద తప్పు చేశాము. మొదట చేసిన ఈ పొరపాటును సవరించుకోవాలి. ఈ పొరపాటు అత్యంత అసత్యమని, వినాశకరమని మన అనుభవం రుజువు చేసింది. మనం తిరిగి ఒక జాతిగా తలెత్తాలంటే ఈ పొరపాటును సవరించుకోవాలి. స్వప్రయోజన పరుల మోసపూరిత ప్రచారపు ధోరణితో మనలను మనం మోసపుచ్చుకోవద్దు. మానవ సహోదరత్వం, విశ్వరూప భావ సముదాయంతో కూడిన మహత్తర తాత్విక ధోరణి హిందువుల తాత్విక ధోరణి అనే ప్రబోధాలతో మనలను తెలివి తక్కువ వాళ్ళను చేశారు. మన దృక్పథాన్ని హిందూ జాతీయవాదం, 'మతతత్వం' 'మధ్యయుగాల' 'ప్రతీఘాత' భావాలతో హ్రస్వీకరించుకోగలదనీ చెప్పారు. ఈ కుట్రను మనం గ్రహించాలి. మన జాతీయత పురాతనమైనది, హిందువులు భారత సమాజపు జాతీయ సమాజం అనే భావాన్ని పునరుద్ధరించుకోవాలి. ఈ విషయాన్ని మన సంఘం పేరులో

> 'రాష్ట్రీయ' అనే పదాన్ని చేర్చడంతోనే మన సంఘ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) వ్యవస్థాపకులు స్పష్టంగా పునరుద్ఘాటించారు. (పే. 156-157)

అని గోల్వాల్కర్ ప్రబోధించారు.

అద్వానీ, వాజ్‌పేయి లాంటి వారు ఎంతో కాలంగా, "గురూజీ" అంటూ పొగుడుతున్నది ఇలాంటి మనిషిని, గోల్వాల్కర్ ముస్లింలపట్ల తన ద్వేషాన్ని అత్యంత విషపూరితంగా వ్యక్తం చేశారు. ఒక్క బిజెపి నాయకుడైనా నేటి వరకు ఆ భావాలను విమర్శించలేదు.

> వారి మధ్య శత్రుత్వం కేవలం రాజకీయ విషయాలపైనే కాదని చరిత్ర రాసింది. అదే శత్రుత్వ కారణమైతే, అనతి కాలంలోనే వారిని మన వైపుకు తిప్పుకోగలిగేవారం. కాని ఈ శత్రుత్వం ఇంకా ఎంతో లోతైనది. మన విశ్వాసాలన్నిటికీ ముస్లిం పూర్తిగా వ్యతిరేకం. మనం దేవాలయంలో పూజలు చేస్తే, అతను వాటిని వారు అపవిత్రపరుస్తారు. మనం భజనలు చేసినా, రథయాత్రలు చేసినా వారు రెచ్చిపోతారు. మనం గోమాతను పూజిస్తే, దానిని అతను తింటాడు. మనం స్త్రీత్వాన్ని మాతృత్వపు పవిత్ర చిహ్నంగా భావిస్తాం. వారిని అవమాన పరచడం అతనికి ఎంతో ఇష్టం. మతం, సంస్కృతి, సామాజిక మొదలైన అన్ని దృక్కోణాలలో మన జీవిత సరళికి అతను పరిపూర్ణ వ్యతిరేకి. ఈ శత్రుత్వం అతను నరనరాల జీర్ణించుకున్నాడు. (పే. 148)

బిజెపి తన ఎన్నికల ప్రణాళికలో ఏమని ప్రతిపాదిస్తున్నదో చూద్దాం.

> మా ప్రణాళిక నాలుగు భావాలపై ఆధారపడి వుంది. అతి సురక్ష, సుచిత, స్వదేశి, సమ రాష్ట్ర : బిజెపి ప్రభుత్వం కేంద్రంలో రానున్న ఐదు సంవత్సరాలు ఈ ప్రణాళిక అమలుకు అంకితమవుతుంది. హిందూత్వ లేదా సాంస్కృతిక జాతీయ వాదమనే ఇంద్రధనుస్సు మహత్తర కీర్తిగల మన గతంతో ప్రస్తుతాన్ని కలిపే వంతెన అవుతుంది. అది స్వరాజ్య నుండి సురాజ్యానికి పరివర్తనను నడుపుతుంది.
>
> మా జాతీయవాద దృక్పథం కేవలం భారత్ యొక్క భౌగోళిక లేదా రాజకీయ గుర్తింపు సరిహద్దులతో కట్టుబడి లేదు. అది మన కాలాతీతమైన సాంస్కృతిక వారసత్వాన్ని పేర్కొంటుంది. ఈ సాంస్కృతిక వారసత్వం అన్ని ప్రాంతాలకు, అన్ని మతాలకు, అన్ని భాషలకు కేంద్రం. అది భారతదేశ సాంస్కృతిక జాతీయవాదం. అదే హిందూత్వపు మూలం. అదే మనకుండే నాగరికతకు సంబంధించిన గుర్తింపు. ఇదే మన పురాతన 'భారత వర్షపు' గుర్తింపుగా మేము విశ్వసిస్తున్నాం... హిందూత్వ అనే భావానికి ఈ జాతిని మరొకసారి శక్తివంతం చేసే అపారమైన అవకాశాలు వున్నాయని బిజెపి

విశ్వసిస్తున్నది. అది మన బలాన్ని పెంచి, క్రమశిక్షణను పెంచి జాతి నిర్మాణమనే కష్టతరమైన కర్తవ్యం చేపట్టే శక్తినిస్తుంది. అది అత్యున్నత స్థాయి దేశభక్తిని పెంపొందిస్తుంది. ఆ దేశ భక్తి దేశాన్ని అత్యున్నత స్థాయి సామర్థ్యం, కృషికి అనువుగా పరివర్తింప చేస్తుంది. ఇలాంటి స్థాయి సామర్థ్యం కృషికి అనువుగా పరివర్తింప చేస్తుంది. ఇలాంటి ఏకోన్ముఖ సమ్మిశ్రిత భావాలు మనసులో వుంచుకొని, అయోధ్యలో శ్రీరామమందిరం నిర్మించాలని రామజన్మభూమి వుద్యమంలో బిజెపి చేరింది. స్వాతంత్ర్యానంతర దేశ చరిత్రలో ఈ ఉద్యమం అత్యంత గొప్ప ప్రజా ఉద్యమం. దారిలేని భారత రాజకీయాలకు దారి చూపింది. సాంస్కృతిక జాతీయతకు పునాదిని బలవత్తరం చేసింది.

సావర్కర్, గోల్వాల్కర్, బిజెపిల మధ్య అవిచ్ఛిన్నమైన సాంస్కృతిక సూత్రం వుంది. ఉద్దేశ్యపూర్వకంగానే సావర్కర్ ముస్లింలపై చేసిన వ్యాఖ్యలను ఎక్కువగా ఉల్లేఖించకుండా ఈ రచయిత ఎంతో నిబ్బరంగా వ్యవహరించాడు. గోల్వాల్కర్ వ్యాఖ్యలకన్నా మొరటు వ్యాఖ్యలు అవి. సావర్కర్ ముస్లింలకు ఆపాదించని దురలవాట్లుగాని, దోషాలుగాని ఏవీ మిగలలేదు. ముఖ్యంగా ఆయన రాసిన 'సిక్స్ ఎపోస్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ'లో ఇవి కోకొల్లలు. క్రిష్టయన్లు, ముస్లింలు కూడా కలిసిన ఈ జాతిని ఇలాంటి మనిషిని 'జాతీయవీరుడు'గా పరిగణించమని బిజెపి ఆహ్వానిస్తోంది.

## హిందూ మహాసభ

1915 ఏప్రిల్ 9వ తేదీన హరిద్వార్‌లో హిందూమహాసభను స్థాపించారు. 'హిందూ సమాజంలో పశ్చిమ ఉదారవాద ప్రభావాలు చొరబారి, దిగజారకుండా నివారించేందుకు రూపొందిన సామాజిక-మత సంస్థగా పని చేసింది - దాని మొదటి దశలో ముఖ్యంగా ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా ఈ పలుకుబడి చొరబారుతుంటే నిలవరించే ప్రయత్నం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేసింది.' అయితే రాజకీయాలు అసలు లేవని కాదు. 'భారత దేశంలో హిందువులు మైనారిటీలుగా కూడా కుదింపబడే అవకాశముందని' దాని మొదటి అధ్యక్షులు మహారాజా మనీంద్ర చంద్రనంది భయం వ్యక్తం చేశారు.[27]

1923 ఆగస్టులో మదన మోహన మాలవ్యా వారణాసిలో పునర్జీవింపజేశారు. తరువాత భారత రాజకీయాలలో ఒక ముఖ్య పాత్ర పోషించే శక్తి అయింది. 1925లో జరిగిన 8వ సభకు లాలాలజపతిరాయ్ అధ్యక్షులు[28] ఆర్.ఎస్.ఎస్. వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గెవర్ ఆ సంస్థతో సన్నిహిత సంబంధాలు వుంచుకున్నారు. సావర్కర్ కూ ఆయన సన్నిహితుడు. అనేకులు మహాసభలో ఆర్.ఎస్.ఎస్.లో కూడా సభ్యులుగా వుండేవారు. ఆర్.ఎస్.ఎస్. రాజకీయ కార్యకలాపాల పట్ల ఆంక్షలు పెట్టేది. వాటిని తప్పించుకునేందుకు

27. బి బి. మిశ్రా - ఇండియన్ పొలిటికల్ పార్టీస్ ఓ.యు.పి 1976 పే 162-163.

28. ఆండర్‌సన్-డామ్లే-బ్రదర్‌హుడ్ ఇన్ శాఫ్రన్-పే 28-29

ఆర్ఎస్ఎస్‌ను అనేక మంది వదిలేశారు. దానితో అనేక వివాదాలు తలెత్తాయి. అలా వెళ్ళిన దారిలో నాథూరాంగాడ్సే ఒక ప్రముఖుడు. ఆయనే హిందూ రాష్ట్రదళ్ అనే అర్ధసైనిక సంస్థను ఏర్పాటు చేశారు.[29] తన తుది శ్వాసవరకు గాడ్సేలో ఆర్ఎస్ఎస్‌పట్లగల విశ్వాసం సడలలేదు. ఆయనకుగల తేడా ఎత్తుగడల గురించే.

1937లో సావర్కర్ విడుదల అయ్యారు. హిందూ మహాసభ అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఆ తరువాత సంస్థ మరింత మిలిటెంట్‌గా, మరింత మూర్ఖంగా తయారైంది. 1937-42ల మధ్య ఆయన అధ్యక్ష ఉపన్యాసాలను 'హిందూ రాష్ట్ర దర్శన్'లో ప్రచురించారు. 1923లో చెప్పిన హిందూత్వ కన్నా ఇంకా సూటిగా హిందూత్వను ప్రబోధించారు.[30] తన పుస్తకంలోని భావాలను తీసుకొని, ఈ ఉపన్యాసాలతో మరింతగా వివరించారు.

> ఒక నిర్వచనం వాస్తవానికి జవాబివ్వాలి. హిందూత్వ మొదటి లక్షణం అందరూ ఒకే పవిత్ర భూమి కలిగి వుండడం. భారతీయ మహమ్మదీయులు, యూదులు, క్రిష్టియన్లు పార్శీల వంటి వారు హిందూస్థాన్‌ను వారి పితృభూమిగా గుర్తించినా, తమను తాము హిందువులుగా చెప్పుకొనడానికి వీలులేదు. వారిని ఆ హక్కు నుండి వేరు చేశారు. అయితే నిజానికి వారు హిందువులు కారు. ఎందువల్లనంటే హిందూత్వ రెండవ లక్షణమైన పవిత్ర భూమిని మనతో సమష్టిగా కలిగి వున్నా, ఒకే పితృదేశం లేనందున జపనీయులను, చైనీయులను హిందూ కౌగిలి నుండి వేరు చేస్తున్నాము. (పేజి6)

ఎప్పటిలాగే హిందూత్వ అనేది పూర్తిగా కొత్త భావం అనే విషయ స్పష్టీకరణకు ఆయనెంతో కష్టపడ్డారు :

> హిందూత్వ-హిందూనెస్-అనే పదపు భావం 'హిందూయిజం' అనే పదం కన్నా విస్తృత విషయ సముదాయం వ్యక్తం చేస్తుంది. ఈ తేడాను ప్రత్యేకించి దృష్టికి తెచ్చేందుకే "హిందూత్వ" 'పాన్-హిందూ' 'హిందూయిజం' అనే పదాలకు రూపకల్పన చేశాను. 'హిందు' అనే పదాన్ని నేను నిర్వచించాను. ఆ పదం, నిర్వచనం, హిందూయిజం హిందువుల మత విషయాల గురించి ఆలోచిస్తుంది. వారి తాత్వికత, విశ్వాసాల విషయం పరిశీలిస్తుంది. అయితే సరిగ్గా ఈ విషయాన్ని హిందువుల వ్యక్తిగత చైతన్యానికి విశ్వాసానికి వదిలేస్తుంది. ఏ పిడివాదమో, పుస్తకమో, తాత్విక ధోరణిపై ఆధారపడి తన విధానాలను రూపొందించుకోదు. బహుళదేవతారాధకులుగాని, ఏకోపాసకులుగాని, నిరీశ్వరవాదిగాని ఎవరి విశ్వాసాలపైనా ఆధారపడదు.
>
> మహాసభ ప్రధానంగా - హిందూ ధర్మసభ కాదు అది ప్రముఖంగా హిందూ రాష్ట్ర సభ, ఒక బృహత్-హిందూ సంస్థ. హిందూ జాతి సామాజిక,

30 ఇకపై హెచ్ ఆర్ డి అని పేర్కొంటాము.

రాజకీయ, సాంస్కృతిక వ్యవహారాలన్నిటా హిందూజాతి భవిష్యత్‌ను తీర్చిదిద్దుతుంది. హిందూ మహాసభను కేవలం మత సంస్థగా మాత్రమే చూచే తీవ్రమైన తప్పు చేసేవారంతా, ఈ విషయం తెలుసుకోవడం మంచిది.

హిందువులకు సంబంధించినంతవరకు తమ మత, జాతీయ బాధ్యతల విషయంలో కనీస ఘర్షణగాని, తేడాగాని లేదు. హిందూజం ప్రయోజనాలు మొత్తం హిందూస్థాన్ యొక్క అత్యుత్తమ ప్రయోజనాలు నేరుగా ఒకటిగా గుర్తిస్తుంది. (పే1) అన్నారు సావర్కర్ 1937లో. అర్ధ శతాబ్దం తరువాత వాజ్‌పేయి ఇవే భావాలు ప్రతిధ్వనించారు. హిందూ భావసముదాయం, జాతీయ ప్రయోజనాలు ఒకటినొకటి పోలికగలవే. 1989 సెప్టెంబరు 24న జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన అన్నమాటలు.[31]

> ఇంగ్లండ్ ఈ దేశం వదలి వెళ్ళిన తరువాత కూడా మన హిందూజాతికి, సమష్టి భారత దేశపు వునికికి మహమ్మదీయులు ప్రమాదకారులుగా రుజువు చేసుకునే అవకాశం వుందని హిందువులను నేను హెచ్చరిస్తున్నాను. భారతదేశంలో ముస్లిం పాలనను ఏర్పాటు చేసే పధకాలను మూర్ఖంగా పెంచిపోషిస్తున్నారు. ఈ వాస్తవంపట్ల మనం గుడ్డిగా వుండరాదు.... ఈ సౌర వ్యవస్థలో హిందువులకు స్వంత దేశం వుండాలి. అందులో బలమైన వీర ప్రజల వారసులుగా హిందువులగానే వర్ధిల్లడం కొనసాగాలి. ఇక 'శుద్ధి' పదానికి వుండేది మత సంబంధమైన అర్ధమేకాదు. దానికి రాజకీయ పార్శ్వం కూడా వుంది. ఇప్పటి సంస్కరణల చట్టం క్రింద మన కృషి ఫలితంగా మనం సాధించుకున్న మేరకు రాజకీయ అధికారం కైవసం చేసుకొనడం హిందువులకు తప్పదు. తగినంత కౌశలంతో దానిని చేజిక్కించుకునేందుకు సంఘటిత కృషికి నడుం బిగించండి. (పే.27)

## మహాసభ - బ్రిటిష్‌వారు

కాంగ్రెస్ వలెగాక, బ్రిటిష్ వారు భారతీయులకు ఇవ్వచూపిన ఏ కొద్దిపాటి అధికారపు ముక్కనైనా అంగీకరించేందుకు సావర్కర్ సంసిద్ధుడు. 1917 నుండి 1937 వరకు ఈ 'విప్లవకారుడు' స్వాతంత్ర్యయోధుడు' ఎప్పుడూ ఒకే వైఖరి ప్రదర్శించాడు. 1988లో కూడా అదే కధను కొనసాగించారు. ఈనాటి రాజ్యాంగంలో మునిసిపాలిటీలు, బోర్డులు, శాసనసభలలో హిందువులకు కేటాయించిన స్థానాలను సంఘటన సంఘీయులు స్వాధీనం చేసుకున్నట్లైతేనే, హిందూ వుద్యమం అకస్మాత్‌గా వున్నతస్థాయినందుకుంటుందని మీకు తెలుస్తుంది. తద్వారా ఈనాడు ఎదురవుతున్న సార్వత్రిక నిస్సహాయతతో పోల్చితే అత్యంత వైభవోపేతమైన అధికారానికి ఎదిగేందుకు మార్గమేర్పడుతుంది. (పే.71)

అందువల్లనే సావర్కర్ గట్టి మద్దతుదారు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బెంగాల్‌లో

31. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - సెప్టెంబరు 25, 1989

ఫజుల్ హక్ మంత్రివర్గంలో చేరారు. సింధు రాష్ట్రంలో హిందూ-మహాసభ సభ్యులు ముస్లిం లీగ్ మంత్రివర్గాలలో చేరారు. 'సింధు శాసనసభ పాకిస్తాన్‌కు అనుకూలంగా తీర్మానం చేసింది. సింధు మంత్రివర్గంలోని హిందూ మహాసభ మంత్రులు కళ్ళప్పగించి చూస్తూ కూర్చున్నారు. ఏ మాత్రం ప్రభావం చూపని నిరసనతో తృప్తి పడ్డారు. ఇది గమనించదగిన విషయం'[32] అని కాంగ్రెస్ చరిత్రకారుడు పట్టాభి సీతారామయ్య రాశారు. వారు పదవులకు రాజీనామా ఇవ్వలేదు. ముఖర్జీ 'నా నాయకునివట్ల విశ్వాసం' (ఫజుల్ హక్) ప్రకటించడమేగాదు, 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని ఎలా అణచాలో సలహా యిస్తూ బెంగాల్ గవర్నర్ సర్ జాన్ హెర్ బర్ట్‌కు ఒక సుదీర్ఘలేఖ రాశాడు. అలాంటి ప్రోత్సాహం ఎవరైనా ఇవ్వాలని గవర్నర్ ఎదురుచూస్తున్నట్లు ముఖర్జీ భావించినట్లుంది. ఆయన లేఖ ఇలా వుంది.

> ఈ కీలక సమయంలో గవర్నర్‌గా మీకు, మీ సహచరులకు మధ్య సంపూర్ణ అవగాహన వుండడం అత్యంత ముఖ్యం.... కాంగ్రెస్ ప్రారంభించిన విస్తృత ఉద్యమం ఫలితంగా రాష్ట్రంలో ఏర్పడగల పరిస్థితి విషయం ప్రస్తావిస్తాను. యుద్ధ కాలంలో, ప్రజల మనోభావాలను రెచ్చగొట్టేందుకు పథకాలు వేస్తుంటే, దాని ఫలితంగా అంతర్గత కల్లోలం లేదా అభద్రత ఏర్పడేట్లుంటే ఆ సమయంలో అధికారంలో వున్న ఏ ప్రభుత్వమైనా ఆ ప్రయత్నాలను ప్రతిఘటించి తీరాలి. ఒక బానిస దేశంగాగాక, స్వేచ్ఛాయుత దేశంగానే రానున్న శత్రుదాడులను ప్రతిఘటించగలమని ఆందోళనను ప్రోత్సహిస్తున్న వారు నొక్కి చెపుతున్నారు. ప్రజలు ఆ విషయం నమ్ముతున్నారు. పాలిస్తున్న ప్రభుత్వం నిజమైన అధికారాన్ని ఆ గడ్డ బిడ్డలకు మార్చరాదని కృతనిశ్చయంతో వుంది. అలాంటి సమయం కేవలం అణచివేత పరిష్కారం రాజాలదు...
>
> ఇక ఇంగ్లండు పట్ల భారతదేశవైఖరి, వీరి మధ్య పోరాటం అనేది వుంటే ఈ సమయంలో అది జరగకూడదు. భారతదేశంపై బ్రిటిష్ అధిపత్యాన్ని శాశ్వతం చేసేందుకు జరుగుతున్న యుద్ధం కాదు, ఈనాటి యుద్ధం సామ్రాజ్యవాదం గురించిన పాత భావాలను పాతి పెట్టాలి. ఈనాటి యుద్ధ ఫలితాలు ఏమైనా, ఆ భావాలు తిరిగి తలెత్తవు...
>
> భారతదేశంలో ఇంత వరకు బ్రిటిష్ విధానానికి వ్యతిరేకులుగా వుండిన అనేక మంది దేశభక్తులైన బెంగాలీలు సహకరించేందుకు సిద్ధంగా వున్నారు. మీ శాశ్వత అధికార వర్గంలో అనేకులు వారి సహకారాన్ని ఆమోదించేందుకు వణికిపోతున్నారు. వారి అభిప్రాయాలతో ప్రభావితమయ్యే మీరు కూడా అలాగే ఆలోచిస్తున్నారు. మీ పదవికి తగిన గొప్ప బాధ్యతలను నిజంగా

32 సీతారామయ్య 'హిస్టరీ అఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్', బొంబే, పద్మా, 1947 వాల్యూం 11 1935-37 పే 513-514.

నిర్వర్తించాలంటే, మీ స్టేట్స్ మెన్‌షిప్‌ను (రాజనీతిజ్ఞత) అత్యంత వున్నత స్థాయిలో పని చేసేలా చూడాలి.[33]

కాంగ్రెస్‌ను, క్విట్ ఇండియా ఉద్యమాల అణచివేతకు బ్రిటిష్ వారికి సహాయపడేందుకు ముఖర్జీ సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాడు. ఇది స్పష్టం. బ్రిటిష్ వారు ఆమోదించివుంటే ముఖర్జీ వారి తరపున ఆయుధం పుట్టి వుండే వాడు. ముంబాయిలో వారి నాయకుడు వైస్రాయికి చెప్పినట్లు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మహాసభ-బ్రిటిష్ ఒప్పందం జరిగి వుండేది. 1939 అక్టోబరు 10న ఈ విషయంలో ఎలాంటి సందేహానికి తావు లేకుండా ఇలా అన్నారు.

> బెంగాల్‌లో ఈ ఉద్యమంతో ఘర్షణ పడడం ఎలా అనేదే సమస్య. కాంగ్రెస్ ఎంత చక్కగా పథకాలు రూపొందించినా, ఈ రాష్ట్రంలో ఆ వుద్యమం వేళ్లూనుకోకుండా నివారించే విధంగా రాష్ట్ర పరిపాలన సాగించాలి. కాంగ్రెస్ ఏ స్వాతంత్ర్యం కోసం ఈ ఉద్యమం ప్రారంభిస్తున్నదో, ఆ స్వాతంత్ర్యం ప్రజాప్రతినిధులకు చేజిక్కింది అని ప్రజలకు చెప్పడం మనకు, ప్రత్యేకించి బాధ్యతగల మంత్రులకు సాధ్యమే.[34]

కాని మహాసభ బ్రిటిష్ వారి దృష్టిలో లేదు. వారి ఆలోచనలలో నిండి వుంది కాంగ్రెస్. ముఖర్జీగారి అభ్యర్థన పట్ల విముఖత వ్యక్తమైంది. తను ఒంటరి పాటైన విషయం గ్రహించాడు. 1942 నవంబరు 16న రాజీనామా చేశాడు. తన జాబులో లేవనెత్తని విషయాలను రాజీనామా సమయంలో లేవనెత్తాడు.

1946 జనవరి 6న ఆయన డైరీలో ఒక రాత చూస్తే, ఆయన వారసురాలుగా బిజెపి విధానాలకు మూలం దొరుకుతుంది. 'నూటికి 75 మంది హిందువులు, భారతదేశం గనుక ప్రజాస్వామిక విధానం చేపడితే, దానిలో హిందువులు సహజంగానే ప్రధాన పాత్ర వహిస్తారు.[35] ఈ దృక్పథాన్ని గాంధీ, నెహ్రూలు నిరంతరం నిరాకరించారు. హిందువులు భారతదేశంలో మెజారిటీ. మిగతా వారు మైనారిటీ. ఇది వాస్తవం. అయితే ఆ మెజారిటీ రాజకీయ మెజారిటీ మాత్రమే. మత సంబంధమైన మెజారిటీ కాదు. తోటి పౌరులతో కలిసి భారతీయులు అధికారం పంచుకునే మెజారిటీ.

సావర్కర్ ద్విజాతి సిద్ధాంతాన్ని ముఖర్జీ ఆమోదించారు. అంతేగాదు, ముస్లింలపట్ల ఆయన ద్వేషాన్ని సహితం ఆమోదించారు. పురాతన పత్రాలను పరిశోధించిన పండితులు జోయా ఛటర్జీ ఈ విషయం బహిర్గతం చేశారు. 'బెంగాలీ ముస్లింలు మొత్తం మీద

---

33. ఇది, ఆ తరువాత ఉల్లేఖన - శ్యాంప్రసాద్ ముఖర్జీ - 'లీవ్స్ ఫ్రం ఏ డైరీ' ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ 1993 పే 175-90.
34. అదే పుస్తకం
35. అదే పుస్తకం పే 106

హిందూ సమాజం విసర్జించిన వ్యక్తులు. 'వారే మతాంతీకరణ చెందారు' ఇది బెంగాలీ ఉన్నత కులస్తుల విశ్వాసం. ఇదే ముఖర్జీ నమ్మకం కూడా. అదే వారిలో తాము వున్నతుల మనే భావానికి మూలం.'[36] సావర్కర్, గోల్వాల్కర్, ముఖర్జీల దృష్టిలో హిందువులు, ముస్లింలు రెండు జాతులు. అంతేగాదు ముస్లింలు హీనమానవ జాతివారు. ఇందుకు వారు చెప్పే కారణాలు ఊపిరి సలపనివ్వవు. కాంగ్రెస్ సంస్థ ఏర్పాటు, జాతీయోద్యమ ప్రారంభం గురించి సావర్కర్ ఏమంటాడో గమనించండి.

> భారతదేశం ఒక ప్రాదేశిక యూనిట్. ఒక దేశంగా పిలుస్తున్నారు. అంత మాత్రాన దానిని ఒక జాతీయ యూనిట్‌గా కూడా భావిస్తే మనమంతా భారతీయులుగా మాత్రమే వుండాలి. హిందువులు, ముస్లింలు, క్రిష్టియన్లు, పార్శీలుగా వుండము. ఆంగ్ల విద్య నేర్చుకున్న మొదటితరం నాయకులంతా దాదాపు హిందువులే. అందువల్ల హిందువులుగా ప్రవర్తించకుండా వుండేందుకు తమ శాయశక్తులా కృషి చేశారు. హిందువులు, ముస్లింలుగా ప్రజలలోగల విభజనను గుర్తించడం తమ గౌరవానికి భంగమని భావించారు. ఆకస్మాత్‌గా వారు భారతీయ దేశ భక్తులుగా మాత్రమే పరివర్తన చెందారు.... బ్రిటిష్ ప్రభుత్వం ఈ ఉద్యమంపట్ల అనుకూలంగా ప్రవర్తించింది. ఆ వుద్యమం ప్రారంభించింది వైస్రాయి. ఈ విషయం గుర్తుంచుకోవాలి. చాలా కాలం హ్యూం, వెడ్డెర్ బర్న్ వంటి వారు దానికి నాయకత్వం వహించారు. ప్రజాసేవా భావంతో గొప్ప హిందూ నాయకులంతా దానిని పెంచి, పెద్దది చేశారు. నూతన భారతదేశభక్తి తత్వానికి అది అధికార ప్రతినిధిగా ఎదిగింది. (హెచ్.ఆర్.డి. పే 48-49)

అదీ కథ, కాంగ్రెస్ బ్రిటిష్ సృష్టి. భారతీయ జాతీయవాదపు ఉన్నత మార్గం వదలి, మతమౌఢ్యపు చీకటిదారులకు మళ్ళండంటూ హిందువులకు ప్రబోధం చేశారు.

> హిందూ సంఘటన కర్తలు మొదటనే జరిగిన ఈ తప్పును ముందుగా సవరించాలి. భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమ ప్రారంభంలో, హిందూ కాంగ్రెస్‌వాదులు అయిష్టంగా ఈ రాజకీయ పాపంచేశారు. ప్రాదేశిక భారత జాతీయవాదం అనే ఎండమావి వెంట పరుగులు తీస్తూ ఆ పాపాన్ని పట్టుదలగా కొనసాగిస్తున్నారు. హిందూజాతి అనే అంగిక అభివృద్ధిని నిష్ఫల జీవిత లక్ష్యం, అది ఒక అవరోధంగా భావించి, ఆ అభివృద్ధిని చంపాలని ప్రయత్నిస్తున్నారు. (పే.63)

ఇది సావర్కర్ నిజరూపం. ఇంత వరకు ఆయన రహస్య భక్తులుగా వుండిన అద్వానీ, వాజ్‌పాయిలు ఇప్పుడు బహిరంగంగా పొగుడుతున్నారు.

36. జోయా ఛటర్జీ - 'బెంగాల్ డివైడెడ్ - కమ్యూనలిజం అండ్ పార్టిషన్' కేంబ్రిడ్జి యూనివర్శిటీ ప్రెస్ 1995 పే 189 ముఖర్జీ నుండి పేర్కొన్నారు.

ఇందుకు అనువుగానే త్రివర్ణ పతాకాన్ని జాతీయపతాకంగా నిరాకరించమని సావర్కర్ కోరాడు. 'కాషాయపతాకం హిందూ జాతి పతాకం. అ జెండా మధ్య 'ఓం' స్వస్తిక, కత్తి వుంటాయి.వైదిక కాలం నుండి మన జాతి ఆదర్శభావాలకు అది అద్దం పడుతుంది. (పే 106)

అసత్యాలు, పుకార్లు వ్యాపింపజేయడం మతతత్వపు పాత ఎత్తుగడే. దీనికి దీర్ఘకాల చరిత్ర వుంది. సావర్కర్‌తోనే అది ప్రారంభమైంది. వారు ఏనాడూ ప్రతిపాదించని, పేర్కొనని విషయాలను సావర్కర్ గాంధీ, నెహ్రూలకు అంటగట్టాడు. ఉదాహరణకు అలాంటి నాలుగు ప్రకటనలను క్రింద పేర్కొంటున్నాం. ఇందులో ప్రతిదీ పచ్చి అబద్ధం.

> మౌలానా ఆజాద్ హిందూస్థానీ జాతీయ భాషగా ప్రతిపాదిస్తున్నారు. అది ఉర్దూతో సమానమని హామీ యిస్తున్నారు. కాని పండిట్ నెహ్రూ ఆయనను తలదన్నుతున్నారు. అరబ్ ప్రభావంతో నిండిన ఆలిఘర్ స్కూల్ లేదా ఉస్మానియా యూనివర్శిటీ ధోరణి ఉర్దూ జాతీయ భాషకు తగినదని ప్రతిపాదిస్తున్నాడు. ఇండియాలో ఇరవై ఎనిమిది కోట్ల హిందువులు వున్నారు. వారికి కూడా ఇదే తగినదని అంటున్నారు. (పే.110)
>
> ప్రతి ముస్లింకు మూడు ఓట్లు వుండాలని ముస్లిం లీగ్ కోరుతోంది. ముస్లింలీగ్ అత్యంత క్రూరమైన మతతత్వ పార్టీ. కాని ఈ ముస్లింలీగ్ డిమాండ్‌ను ఆమోదించాలని, ప్రతి ముగ్గురు హిందువులకు ఒక ఓటు అనే డిమాండ్‌ను అంగీకరించాలని కోరడంలో కాంగ్రెస్ పిరికిమతవాదిగా ప్రవర్తిస్తున్నది. (పే 121)
>
> ఢిల్లీని స్వాధీనం చేసుకొనడంలో అమీర్ విజయం సాధిస్తే మనం స్వరాజ్యం సాధించుకున్నట్లే అని అంటున్నారు. ఈ హిందూ నాయకులు అఫ్ఘన్ పరిపాలనే స్వరాజ్యం అని స్పష్టంగా పేర్కొన్నారు. ఆలీ సోదరులు, 'జాతీయవాది' మౌలానా ఆజాద్. అయితే ఈ హిందూ నాయకులు వారిని కూడా మించిపోయారు. ఇది చూచి ఆశ్చర్యపడల్సిందే. (పే. 127)
>
> మొదటి యుద్ధ సమయంలో మాజీ అమీర్ అమానుల్లాఖాన్ భారత దేశంలో ఇస్లాం విముక్తిదాత పాత్ర వహించాలని భావించారు. ఇద్దరు 'జాతీయవాద' నాయకులైన ఆలీ సోదరులు భవిష్యత్‌లో పట్టాభిషిక్తుడయ్యే సామ్రాట్టుగా ఆయనను ఢిల్లీకి తీసుకొచ్చే కుట్ర చేశారు. ఈ కుట్రకు గాంధీజీ ద్రోహపూరిత సహాయం అందించారు. (పే.237)

### నాజీలతో సంబంధాలు

ఆర్.ఎస్.ఎస్., మహాసభ నాయకులు హిట్లర్, ముస్సోలినీలపట్ల ఎంతో

గౌరవాభిమానాలు కలిగి వుండేవారు. అంతేగాదు ఈ ఫాసిస్టులకు వివిధ ఖండాలతో నిర్దిష్టమైన సంబంధాలు వుండేవి. నాజీ జర్మనీతో సావర్కర్, గోల్వాల్కర్‌లకు ఇద్దరికీ ఉల్లాస పూరిత సంబంధాలు వుండేవని మార్జియాకసోలరీ ఎంతో జాగ్రత్తగా సాక్ష్యాధారాలతో రాశారు.[37]

హిట్లర్ జెకోస్లోవేకియాలోని సుడేటన్ భాగాలను, ఆస్ట్రేలియాను ఆక్రమించాడు. ఈ చర్యను సావర్కర్ సమర్థించాడు. యూదు జాతిని హిట్లర్ అమానుషంగా అణచివేశాడు. మరొక జాతి పరిశుద్ధుడైన గోల్వాల్కర్ ఈ చర్యను కొనియాడారు. (పే(223-24) ముసోలినీతో సహా, ఫాసిస్టు పాలన ప్రతినిధులతో హిందూ జాతీయవాదులకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు వున్నట్లు' మార్జియాకసొలరీ తన పురాతన పత్రాల పరిశోధనలో కనుగొన్నారు. అంతేగాదు 'ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభల మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలు వుండేవి. ఆ విషయం అంగీకరించేందుకు ఆర్.ఎస్.ఎస్. సంసిద్ధంగా లేదు' అని కూడా తెలుసుకున్నారు. ఈ సాక్ష్యం సావర్కర్‌కు గాడ్సేకు గల సంబంధం తెలుపుతుంది. మరొకవైపు ఆర్ఎస్ఎస్ గాడ్సేలకు మధ్యగల సంబంధాన్ని తెలుపుతుంది. ఈ విషయం తరువాత వివరంగా తెలుసుకుందాం.

ఆర్ఎస్ఎస్, మహాసభల మధ్యగల సంబంధాలను మార్జియా కాసొలరీ స్పష్టం చేశారు.

> ఆర్ఎస్ఎస్‌కు మహాసభకు సంబంధాలు ఏనాడూ సన్నిహితంగాలేవు. సావర్కర్ అధ్యక్షతా కాలంలో వాటి మధ్య సంబంధాలకు తెగతెంపులు చేసుకున్నారు. ఇది సాధారణ అభిప్రాయాలు అంగీకరించే అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని హిందూ మిలిటెంట్ సంస్థలు సమర్థిస్తాయి. వాస్తవం ఇందుకు భిన్నంగా వున్నట్లు కనిపిస్తుంది. అయితే అందుబాటులో వున్న పత్రాల ననుసరించి అలాంటి విచ్ఛిన్నత జరగలేదు, సరికదా, రెండు సంస్థల మధ్య సంబంధాలు అతి సన్నిహితంగా కొనసాగాయి. హెడ్ గేవర్ 1926-31 మధ్య మహాసభ కార్యదర్శి అనే విషయం మరువరాదు (కాసొలారీ పుస్తకం 13వ నోట్) హిందూ మహాసభకు ఆర్ఎస్ఎస్ మద్దతు ఇచ్చినట్లు కనిపిస్తుంది. సావర్కర్ విడుదల దినాన్ని ఉత్సవంగా జరిపేవారు. ఆ సమావేశాలలో ఆర్.ఎస్.ఎస్. మిలిటెంట్లు గుంపులుగా పాల్గొనేవారు. (14వ నోట్)[38]

ఈ రెండు నోట్‌లను విస్తృతంగా ఉల్లేఖించడం బాగుంటుంది.

---

37. 'హిందూత్వాస్ షారిన్ ట్రైస్ ఇన్ 1930 - అర్చివల్ ఎవిడెన్స్' ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ - జనవరి 20, 2000 పే 218-28

38. కాసొలరీ ఎన్ఎఐ నుండి సంపాదించారు పొలిటికల్ డిపార్ట్‌మెంట్ ఆగస్టు 28, 1942 ఇంటల్ జెన్స్ రిపోర్ట్' రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తే మార్చి 7 1942

13. అంతేగాదు. హిందూత్వలో సావర్కర్ వ్యక్తం చేసిన భావాలతో హెడ్గెవర్ బాగా ప్రభావితుడైనట్లు కనిపిస్తుంది. తన సంస్థను స్థాపించాలని హెగ్డవర్ నిర్ణయించుకున్నప్పుడు, సావర్కర్‌ను కలిసేందుకు ఆయన సలహాలు, సూచనలు పొందేందుకు రత్నగిరి వెళ్ళాడు. ఆ తరువాత సావర్కర్ రత్నగిరిలో ఇంటర్నమెంట్‌లో వున్నంత కాలం బాబారావ్ సావర్కర్‌తో హెడ్గెవర్ సంబంధాలను కొనసాగించాడు. ఆర్ఎస్ఎస్‌తో సన్నిహిత సంబంధంగల బాబారావ్ సావర్కర్‌తో హెడ్గవర్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. నాగపూర్‌లో వున్న హెడ్గెవర్ పత్రాల్లో నాకు అనేక జాబులు కనిపించాయి.

14. విడుదల అనంతరం సావర్కర్ అనేక సందర్భాలలో 'డాక్టర్ హెడ్గవర్ ఏర్పర్చిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని దాని కృషికి, క్రమశిక్షణకు' అభినందించారు. 1939 జూలై 29న ఆర్ఎస్ఎస్ 'గురుపూర్ణిమ' జరిపింది. ఐదు వేల మంది హాజరైన ఆ సభలో సావర్కర్ ప్రసంగించారు. అనేక సంవత్సరాల అనంతరం పూనేలో 1943 మే 27-29ల మధ్య ఆర్.ఎస్.ఎస్. ఆఫీసర్స్ ట్రైనింగ్ కాంప్ పూనేలో జరిగింది. గోల్వాల్కర్, బాబారావ్ సావర్కర్, బి.ఎస్. మూన్‌జెలు పాల్గొన్నారు. వారి సమక్షంలో ఐదు వేల మంది పాల్గొన్న ఆ సభలో సావర్కర్ ప్రసంగించారు. ఒకనాటి హిందూ మహాసభ అధ్యక్షులు అత్యధిక స్వయం సేవకుల ప్రదర్శనలపట్ల తన ఆనందం వ్యక్తం చేశారు: హిందూయిజం పునాదిగా ఏర్పడిన ఆ సంస్థల్లో బాలబాలికలు అత్యధిక సంఖ్యలో చేర్చడంపట్ల తను గర్వపడుతున్నట్లు చెప్పారు. ఆ మిలిటెంట్లు తమ నాయకునికి విరాళాలు వసూలు చేసే ఆనవాయితీ కూడా వుంది. 1937 ఆగస్టులో హిందూ మిలిటెంట్లు సానుభూతిపరులు పూనేలో ఆయనకు రు.250లు సమర్పించారు. చాలా సంవత్సరాల అనంతరం ఆయన 61వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఆ సందర్భంలో అనేక హిందూ సంస్థల వ్యవస్థాపకులు గణనీయమైన మొత్తాలు వసూలు చేసి ఆయనకు సమర్పించారు. సావర్కర్ తన ప్రచార యాత్రలో అనేక ప్రదేశాలు సందర్శించారు. పైన పేర్కొన్న ఓ.టి.సి. క్యాంపులో సావర్కర్ జన్మదినోత్సవం జరిపారు. హిందూ సంస్థల వ్యవస్థాపకులు, పూనే మున్సిపాలిటీ ప్రైవేట్ పౌరులు కలిసి వసూలు చేసిన ఒక లక్షా 80 వేలు సమర్పించారు.[39]

39. కాసొలరీ ఎం ఎస్.ఎ. నుండి సంపాదించారు. హోం స్పెషల్ డిపార్ట్‌మెంట్ 60 డిపార్ట 11. 1937 'హిందూ అఫైర్స్' 1938 జనవరి 15, 'సమ్మరీ రిపోర్టు ఆఫ్ మీటింగ్ హెల్డ్ ఇన్ ది తిలక్ స్మారక్ మందిర్ ఆన్ బిహాఫ్ ఆఫ్ పూనా స్టూడెంట్స్' ఆగస్టు 3, 1937ల నుండి భాగాలు. మహారాష్ట్ర స్టేట్ ఆర్చీవ్స్ (ఎం.ఎస్.ఎ) హోం స్పెషల్ డిపార్ట్‌మెంట్ 60 డి(బి) పార్ట్ 111 పే138 'ఎక్స్ట్రాక్ట్ ఫ్రం బాంబే ప్రావిన్స్ వీక్లీ రిపోర్ట్ నెం.31, తే ఆగస్టు 5 1939, ఎం.ఎస్.ఎ. హోం స్పెషల్ డిపార్ట్‌మెంట్ 1009 111 1942, పోలీస్ రిపోర్ట్ 'సమ్మర్ ది వోర్డ్ ఆఫ్ కన్‌క్లూడింగ్ సెరిమెనీ ఆఫ్ ది ఆఫీసర్స్ ట్రెయినింగ్ క్యాంప్ ఆఫ్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ఎట్ పూనా ఆన్ మే 27 1943', మరియు హోండి పార్ట్‌మెంట్ స్పెషల్ తే జూన్ 10-1943 నోట్ నుండి.

## ఆర్.ఎస్.ఎస్. మహాసభ మిత్రులా, శత్రువులా?

ఇతర పురాతన పత్రాల పరిశోధనలు సహితం మార్జియా కసోలరీ నిర్ధారణలను బలవత్తరం చేస్తున్నాయి. ఇందులో ప్రత్యేకించి పేర్కొనదగినది. "టు వర్డ్స్ ఫ్రీడం స్ట్రగుల్" గ్రంధాలు[40] ప్రొఫెసర్ కె.ఎన్. ఫణిక్కర్, సుమిత్ సర్కారులు రూపొందించిన ఈ గ్రంధసంపుటాల ప్రచురణను భారత ప్రభుత్వ నిలిపేసింది. ఇందుకు కారణం ఇదే.

ఆర్.ఎస్.ఎస్. హిందూ మహాసభల మధ్యగల సన్నిహిత సంబంధాల గురించి ఇంటలిజెంట్ శాఖ అనేక నివేదికలు పంపింది. వాటి పూర్తి పాఠాలను గుప్తా ప్రచురించారు.

> 1. ఆర్.ఎస్.ఎస్. పై 1942లో ఒక నోట్‌లో ఇలా రాశారు : డాక్టర్ బి.ఎస్. మూంజీ హిందూ మహాసభలో ప్రఖ్యాతి పొందిన నాయకుడు. ఆయన పదేపదే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వాలంటీర్లను సందర్శించే వాడు. హిందూస్థాన్ హిందువులకే చెందుతుందని వారికి చెపుతుండేవాడు. బ్రిటిష్ వారి నుండి అది దాన్ని మళ్ళీ స్వాధీనం చేసుకోవాలనేవాడు.[41]
>
> 2. 1943 నవంబరున ఆ సంస్థపై రాసిన నోట్‌లో ఇలా వుంది : ఆర్.ఎస్.ఎస్. ఉద్యమంపట్ల హిందూ మహాసభకు సానుభూతి, సహాయం గురించి అదనపు సాక్ష్యం లక్ష్యమైంది. వి.డి. సావర్కర్ పూనా క్యాంపు సందర్శన విషయం ఇది వరకే పేర్కొన్నాము. ఆగస్టు ఒకటిన అమ్రోతిలో సంఘ్, రాష్ట్రీయ స్వయం సేవకులు ఐదు వందల మంది ప్రదర్శనను ఆయన పర్యవేక్షించారు. హిందూ ఐక్యతకు కృషి చేయమని ఉద్బోధించారు. బౌద్ధన్‌లో సంఘం బెంగాల్ కరువు బాధితుల సహాయార్థం నిధులు వసూలు చేసింది. సంఘ్ ·అభివృద్ధి ప్రయోజనాలకే ఆ కార్యక్రమం వుద్దేశించారు. అంటున్నారు. (మరొకవైపు ఢిల్లీ శాఖ మహాసభతో ఏకత్వం ప్రదర్శించేందుకు నిరాకరించినట్లు తెలిసింది. ఇది ఆగస్టులో తెలిసిన విషయం. ఈ నిర్ణయానికి అనేక కారణాలు వున్నాయి. ఫలితంగా మహాసభ సంఘ్‌పట్ల ప్రతికూల వైఖరి అనుసరించింది. మహాసభ భవనంలో రోజూ జరిగే పెరేడ్‌లకు అనుమతి నిరాకరించింది.[42]

అలా ఎక్కడో జరిగిన సంఘటనల ఆధారంగా రెండు సంస్థలు తగాదా పడుతుండేవని ఈ రోజు ప్రచారం చేస్తున్నారు. కాబట్టి సావర్కర్ ఆర్.ఎస్.ఎస్. మధ్య తేడాలున్నాయి. గాడ్సే ఆర్.ఎస్.ఎస్.కు చెందిన వాడు కాదు. స్నేహితుల మధ్య, ప్రేమికుల కలహాల్లా, యుద్ధాలు అనివార్యం.

---

40. టు వర్డ్స్ ఫ్రీడం - డాక్యుమెంట్స్ ఆన్ ది మూవ్‌మెంట్ ఫర్ ఇండిపెండెన్స్ ఇన్ ఇండియా - 1943-44 పార్ట్-3

41. అదే పుస్తకం పే.3041

42. అదే పుస్తకం పేజి 3066

3. 1942 మే 18 నోట్‌లో ఇంటలిజెన్స్ బ్యూరోనోట్‌లో ఇలా వుంది : దాని (ఆర్.ఎస్.ఎస్) నిజమైన ప్రయోజనం "హిందువులకు హిందూస్థాన్" సాధించడం : అందుకోసం హిందువులను ఐక్యం చేయజూస్తున్నది. వారికి సైనిక భావలను నింపాలనుకుంటోంది. సైనిక శిక్షణ యిస్తుంది. శరీర శక్తిని, సద్గుణాలను పెంపొందిస్తుంది. బలమైన, క్రమ శిక్షణాయుతమైన హిందూ సైన్యం నిర్మించచూస్తుంది. బ్రిటిష్ ముస్లింల ఆధిపత్యంలేని ఇండియాను సాధించడం దాని అంతిమ లక్ష్యం. సంఘంలో చేరదలచుకున్న ప్రతి వారూ సంస్థ పతాకం క్రింద నిలిచి ఈ క్రింది రహస్య ప్రమాణం చేయాలి.

సకల శక్తి సంపన్నుడైన భగవంతుని ముందు, నా పితృదేవతల ముందు నేను భక్తితో ఈ క్రింది ప్రమాణం చేస్తున్నాను. నా హిందూ మతాన్ని, హిందూ సమాజాన్ని, హిందూ సంస్కృతిని సుస్థిరంగా నిలబెట్టడం ద్వారా హిందూజాతికి స్వాతంత్ర్యం సాధించేందుకుగాను నేను రాష్ట్రీయ స్వయం సేవక సంఘంలో సభ్యుడినౌతున్నాను. సంఘ కార్యకలాపాలను విశ్వాసపాత్రంగా, స్వప్రయోజన రహితంగా, మనసు, హృదయం అంకితం చేసి నేను ఈ ప్రమాణానికి జీవితాంతం కట్టుబడి వుంటాను.

'జై-భజరంగ-బలి-బలభీంకి జయ్'.

మరికొన్ని రోజులకు వి.డి. సావర్కర్ సోదరుడు డాక్టర్ ఎన్.డి. సావర్కర్ నాగపూర్‌లో 300 మంది రాష్ట్రీయ స్వయం సేవక సంఘం స్వయం సేవకులను వుద్దేశించి ప్రసంగించారు. బ్రిటిష్ ప్రభుత్వం, ముస్లింలు, కాంగ్రెస్ హిందూయిజంకు శత్రువులు. వారికి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో హిందూసభ, ఆర్యసమాజాలు తమ మిత్రులని పేర్కొన్నారు. 1940 సంవత్సరంలో ఉపన్యాసకులంతా సంఘపు మతస్వభావం గురించి ప్రేక్షకులకు గుర్తు చేశారు. హిందూయిజం పరిరక్షణ దాని లక్ష్యమని నొక్కి చెప్పారు. 'స్వరాజ్య' సాధన అనంతరం ముస్లింల నుండి రాగల దాడిని ఎదుర్కొనేందుకు అవసరమైన బలగాన్ని తయారు చేయడం దాని లక్ష్యం. శ్రీ ఎం.ఎస్. గోల్వాల్కర్ ఈనాటి సంఘ అధినేత, 1940 నవంబరులో ఆయన బొంబాయి రాష్ట్రంలో అనేక సభలలో ప్రసంగించారు. మహాసభనేతృత్వంలో అవిభక్త భారతదేశంలో హిందూపాలన అనే బృహత్-హిందూ సిద్ధాంతాన్ని ప్రబోధించారు.

విధానం : సంఘ విధానం హిందూ మహాసభతో గల సంబంధంతో గణనీయమైన మేరకు ప్రభావితమైంది. హిందూ మహాసభతో సంఘ్ ఎంత సన్నిహితంగా వుందో మనకు తెలియదు. ఈ రెండు సంఘాల నాయకులు బహిరంగంగా ఎక్కడా పేర్కొనలేదు. అయితే అది ఎంతో సన్నిహితమనేది స్పష్టం. హిందూ మహాసభ నాయకులు – వి.డి. సావర్కర్, డాక్టర్ మూంజేలపట

సంఘ్ ప్రదర్శించే గౌరవం, సంఘ్‌కు సంబంధించి అత్యంత అధికారికంగా ఈ నాయకులు బహిరంగంగా ప్రకటనలు చేస్తారు. వాటి మధ్య సాన్నిహిత్యానికి ఇవి నిదర్శనలు. హెడ్గెవర్ మరణించినప్పుడు హిందూ మహాసభ అధ్యక్షుడుగా వి.డి. సావర్కర్ 1942 జూన్ 30న దేశ వ్యాప్తంగా నివాళులర్పించాలని హిందూ మహాసభ ప్రకటిత విధానంలో ఏదైనా తీవ్రమైన మార్పు జరిగితే, బహుశా సంఘ్ విధానాలపై ప్రభావం కలిగిస్తుంది. ఈ విషయం గుర్తుంచుకోవడం మంచిది.

1939లో సంఘ్ నాయకులు కొన్ని సంవత్సరాలపాటు రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడానికి అనుకూలంగా లేరని విశ్వసనీయంగా తెలిసింది. పరిపక్వ దశ రాకముందే అలాంటి కార్యకలాపాలలో పాల్గొంటే అది ఆ సంస్థను సమాప్తం చేస్తుందని వారి అభిప్రాయం. అంతేగాక దేశ స్వాతంత్ర్యం కోసం హిందూ యువకులను సిద్ధపరచడమే సంఘ్ విధానం. ప్రజాస్వామ్యంపై వారికి విశ్వాసం లేదు. హింసాయుతంగానే స్వాతంత్ర్య సాధన సాధ్యమవుతుందని వారి విశ్వాసం....

సంఘ్‌గాని, దాని రాజకీయ గురువు హిందూ మహాసభగాని భవిష్యత్‌లో ప్రభుత్వంతో ఘర్షణ పడేందుకు అవకాశమిచ్చే విధానం అనుసరించాలని నిర్ణయించుకుంటే; సంఘ్ చేతిలో క్రమశిక్షణాయుతమైన, బాగా తరిఫీదైన అధికారులు సైనికులు పెద్ద సంఖ్యలో వుంటారు. కొత్తగా యువకులను చేర్చుకుని త్వరతగతిన వీరి సంఖ్యను పెంచుకుంటున్నది. ఈ మధ్య సంవత్సరాలలో ఇది స్పష్టమవుతున్నది. డ్రిల్లు మీద, యూనిఫాం మీద నిషేధం వుందఇ అయినా దానిని సంఘ్ లెక్క చేయడం లేదు. అప్పుడప్పుడు మత సంబంధమైన యిబ్బందులను పెంచుతున్నది. ఇవి తప్ప నంఘ్ కార్యకలాపాలలో ఆభ్యంతరకరమైన విషయాలు ప్రత్యేకించి ఏవీలేవు. అయితే ప్రమాదకర అవకాశాలు మాత్రం వున్నాయి. సంఘ్‌కు జపాన్ అనుకూల ధోరణులు వున్నాయని కొందరు సూచిస్తున్నారు. ఇందుకు అనువైన సాక్ష్యం తగినంతలేదు. విశ్వసింపజేసేదిగానూ లేదు. హిందూ మహాసభ అటువంటి కార్యకలాపాలను ప్రారంభించినా, అభివృద్ధి చేసినా, సభతోగల తన సంబంధాలతో జపాన్ అనుకూలత వైపు లాగబడవచ్చు. ఇప్పటికి చెప్పగలిగింది ఇదే.[43]

## రాజకీయంగా కోల్పోయిన ప్రాధాన్యత

గత శతాబ్దం నాల్గవ దశకం మధ్య నాటికి సావర్కర్ రాజకీయంగా నిరుపయోగమైన శక్తి అయినాడు. 1944 జూలై 26న సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా

43 అదే పుస్తకం - పేజి 3047 - 48,50,51

లియోపోల్డు ఎస్ అమెరీకి సావర్కర్ ఒక కేబుల్ పంపారు. 'అది చేరినట్లు జవాబు ఇవ్వవలసిన అవసరం వున్నట్లు భావించడంలేదు' అని ఇండియా ఆఫీస్ రాజకీయ విభాగం అధినేత జాన్ పెర్సివల్ గిబ్‌సన్ 1994 ఆగస్టు ఒకటిన ఫైల్‌లో రాశారు. 'హిందూ మహాసభ ఒక్కటే హిందువులకు ప్రాతినిధ్యం వహించే అఖిలభారత సంస్థ'[44] అని కేబుల్‌లో సావర్కర్ రాశారు. గుర్తింపు కోల్పోతున్న రాజకీయవేత్తలందరి మాదిరే పత్రికా ప్రకటనల పరంపర విడుదల చేసి, తన ఉనికిని తెలిపే సాధారణ ధోరణిలో సావర్కర్ కూడా ఎడతెగని కృషి చేశారు. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మరింత మూర్ఖపు ప్రకటనలు చేయసాగాడు. 1944 మే 14న ఇచ్చిన ప్రకటన ఒకటి చూడండి. కస్తూరి బా గాంధీ మెమోరియల్ ఫండ్‌కు 'హిందూ సంఘటనీయులు' విరాళాలు ఇవ్వవద్దని ఆ ప్రకటనలో కోరారు. ఆమె త్యాగాలను తక్కువ అంచనా వేయలేదు. ఆ కారణంగా విరాళాలు నిరాకరించమనలేదు. ఆమె భర్తపైగల ద్వేషంతోనే ఆ ప్రకటన చేశాడు.

> ఏది ఏమైనా ఒక్క విషయం ఆ ప్రతిపాదనలో స్పష్టంగా వుంది. ఆ నిధి గాంధీజీకి అందజేయాలి. తిలక్ నిధి ప్రవాహంగా వచ్చిన రోజుల్లో కాంగ్రెస్ బొక్కసంలో అపారంగా నిధులు వుండేవి. అవి ఇప్పుడు ఖాళీ అయినాయి. ఆ కాంగ్రెస్‌కు నిధులు సమకూర్చేందుకే ఈ నిధి పిలుపు. ఈ నిధికి లేదా తమకు ఇష్టమైన నిధికి కాంగ్రెస్ వాళ్ళు విరాళాలు ఇవ్వాలి. కాని ఒక నిధికి తప్పు పేరు పెట్టి ప్రజలను వారు మభ్యపెట్టరాదు. దానిని జాతీయ నిధి అనకూడదు. కాంగ్రెస్ కార్యక్రమం హిందూ ప్రయోజనాలకు నష్టకరమని హిందూ సంఘటనీయులు గట్టిగా భావిస్తున్నారు. అలాంటి స్థితిలో జాతీయ నిధిపేర, కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రచారం చేసేందుకు ఉపయోగించే నిధిని జాతీయ నిధి అనడం సబబు కాదు.... గాంధీజీ నాయకత్వాన అహింస, చర్ఖా, హిందూ-ముస్లిం ఐక్యత, కాంగ్రెస్‌కు ఓటు అనేవి. కాంగ్రెస్ నినాదాలు. ఆ నినాదాల నీడనే మహిళలు సహితం నిర్మాణయుతంగా పని చేయాలని ఆయన కోరతారు. తిలక్-స్వరాజ్యనిధికి ఇచ్చిన విరాళాలలో సగం మొత్తం తిలక్ ప్రవచించిన సూత్రాలను, పార్టీలను నాశనం చేసేందుకు వినియోగించారు. మరొక సగం 'ఖిలాఫత్' ప్రచారం కోసం ముస్లింల జేబులు నింపింది. ఆ ఉద్యమం హిందువులకు 'అఫాట్' అవుతుందని హిందూ సంఘటనీయులు చెప్పిన జోస్యం నిజమైంది. అలాగే, ఎంతో నిరపాయకరంగా కస్తూరిబా జాతీయ నిధిగా పేరుపెట్టినా, ఈ నిధి కూడా వుపయోగిస్తుంది. ఈ నిధికి చందాలిచ్చిన తిలక్ అభిమానులు, హిందూ సంఘటనీయులు తమ చర్యను నిందించుకునే స్థితి ఏర్పడుతుంది.[45]

44 నికొలస్ మాన్ సెర్గ్ - ది ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ - 1942-47 హెచ్.ఎం ఎస్.ఓ. లండన్ వాల్యూం 4 పే.1123

అనుకున్నట్లే ఇజ్రాయిల్ సంస్థాపనను సావర్కర్ అభినందించారు. ఇది యూదు జాతి ప్రజలపట్ల కాదు. అరబ్‌లను అరబ్‌లుగా ద్వేషించడం మూలంగానూ కాదు. అత్యధిక అరబ్‌లు ముస్లింలు. అదే అభినందనకు కారణం. అరబ్‌ల, ముఖ్యంగా పాలస్తీనీయుల కోర్కెను బలపరచిన అత్యంత సమర్థులలో కొందరు అరబ్ క్రిష్టయన్లు అనే విషయం వేరు. ఛార్లెస్ హెచ్ మాలిక్, ఎడ్వర్డ్ సెయిడ్, హస్నాన్ అష్రావీలు అందులో ముఖ్యులు. కాని సావర్కర్ దృష్టిలో అరబ్ అంటే ముస్లిం. 1947 డిసెంబరు 19న ఇలా అన్నారు.

> పాలస్తీనాలో ఒక స్వతంత్ర జూ రాజ్యం ఏర్పడాలనే యూదు జాతి ప్రజల కోర్కెను ప్రపంచంలోని ప్రధాన దేశాలలో అత్యధికులు గుర్తించారు. దాని సాధనకు సాయుధ సహాయాన్ని వాగ్దానం చేశాయి. ఈ విషయం తెలిసి ఎంతో సంతోషిస్తున్నాను. పాలస్తీనా యూదు జాతి ప్రజల పితృదేశం. పవిత్ర దేశం కూడా. ఇందులో సందేహంలేదు. శతాబ్దాల తరబడి కష్టాలు, త్యాగాలు పోరాటాల జూ జాతి ప్రజలు తమ దేశీయ స్థావరం తిరిగి సాధించుకుంటున్నారు. మోసెస్ వారిని ఈజిప్టీయన్ల బానిసత్వం, అయోమయం నుండి వారిని వెలికి నడిపిన రోజుతో ఈ రోజును పోల్చుకోవచ్చు. పాలు, తేనె అపారంగా లభ్యమయ్యే భూమిని ఆనాడు వాగ్దానం చేశారు. అది ఈనాడు చూపుమేరలో వుంది...
>
> న్యాయానికి మొత్తం పాలస్తీనా భూభాగం యూదు జాతికి యిచ్చేసి వుండాల్సింది. యు.ఎన్.ఓ.లో గల శక్తివంతమైన దేశాల స్వప్రయోజనాల దృష్ట్యా పాలస్తీనా ఒక భాగం అయినా యూదు జాతి రాజ్యంగా పునర్జీవింపచేయడం చారిత్రకంగా న్యాయం చేయడం, అత్యంత ప్రాముఖ్యం గల విషయం. ప్రదేశాలలో వారు మెజారిటీ ప్రజలు కొన్ని ప్రదేశాలలో వారి పవిత్ర స్థలాలు కూడా వున్నాయి. అందువల్ల యూదు రాజ్యం ఏర్పాటుకు యు.ఎన్.ఓ.లో హిందూస్తాన్ ప్రభుత్వ ప్రతినిధివర్గం వ్యతిరేకంగా ఓటు వేయడం అత్యంత విచారించదగిన విషయం. పాలస్తీనాలో ఒక ప్రత్యేక యూదు రాజ్యం రూపొందించడం ద్వారా, పాలస్తీనా రాజ్య సమగ్రతను, ఐక్యతను వెన్నుపోటు పొడవదలచుకోలేదని విషాదకరంగా ప్రకటించిన విజయలక్ష్మీ(పండిట్) వుపన్యాసం హేళనకు గుర్తైంది.[46]

సావర్కార్ అంతకంతకూ రాజకీయంగా కొరగాకుండా, ప్రయోజన రహితుడైనారు. ఈ పరిణామంతో ఆయనలోని ద్వేషం చివరి స్థాయికి చేరింది. ఆయన పగతో రగిలిపోయాడు. అది ఆయనకు అత్యంత స్వాభావిక ఉద్వేగం. ఆయన ద్వేషానికి మొదటి లక్ష్యం ఎల్లప్పుడూ గాంధీజీనే. దేశ విభజన జరగబోతోంది. అలాంటి సమయంలో 1944

45 హిస్టారిక్ స్టేట్‌మెంట్స్' వి డి సావర్కర్ - పే 109-13

జూన్ 6న ఆయన గాంధీజీపై నిరాధారమైన నింద మోపారు.

> పఠాన్‌లను ఈ దేశంపై దాడి చేయమని ఆహ్వానించడంలో, ఆఫ్ఘన్ అమీర్‌ను ఢిల్లీ సింహాసనంపై అధిష్ఠించాలని అలీ సోదరులు కోరారు. వారితో కలిసి గాంధీజీ అందుకు కుట్ర చేయలేదా? నిజాం నవాబు హిందూ రాజులను లొంగదీసుకున్నా, సరిహద్దు తెగల సహాయంతో ఢిల్లీ స్వాధీనం చేసుకున్నా, భారత పాలకుడైనా అది నూటికి నూరు పాళ్ల స్వరాజ్యమే - ఈ విషయం 1940లో తన రచనల్లో పునరుద్ఘాటించారు. ఇప్పుడు మరొకసారి అంటున్నారు. అలా ఆయన ప్రకటించారా, లేదా? ఆ విధంగా పఠాన్ లేదా నిజామీ ముస్లిం రాజ్యం భారత దేశంలో ఏర్పడినా, గాంధీజీ దృష్టిలో అది పరిపూర్ణ స్వరాజ్యమే.[47]

దేశ విభజనానంతరం సావర్కర్ వివేకం పూర్తిగా కోల్పోయాడు.

---

46. అదే పుస్తకం పే 219-220

47. అదే పుస్తకం పే 216

# 5. గాంధీజీ హత్య

మోహన్‌దాస్ కరంచంద్ గాంధీని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు రెక్స్ వరసెస్ నాథూరాం వి. గాడ్సే అండ్ అదర్స్ కేసులో నేరారోపణ చేశారు. అందులో వి.డి. సావర్కర్ కూడా వున్నారు. న్యూఢిల్లీలో బిర్లా హౌస్ ప్రాంగణంలో ప్రార్థనా సమావేశంలో పాల్గొంటున్న గాంధీజీపై అతి చేరువ నుండి గాడ్సే వరుసగా మూడుసార్లు పిస్టల్ పేల్చాడు. అది జరిగింది 1948 జనవరి 30 సాయంకాలం 5 గంటలకు. "హేరాం" అంటూ గాంధీజీ నేలకొరిగారు. కుట్ర అమలు జరిగిన తీరు ఇది. ఈ పరిణామం ఎవరూ వూహించనిది. ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడిన ఆ వ్యక్తికి ఇలాంటి పరిస్థితే ఎదురు కావచ్చని కొందరు భయపడ్డారు. గాయపడ్డ గాంధీజీని బిర్లా హౌస్‌లో ఒక గదికి చేర్చారు. అక్కడే ఆయన ఆ తూటాల గాయాలతో తుది శ్వాస విడిచారు. గాడ్సే దొరికిపోయాడు. అరెస్టు చేశారు.

ప్రార్థనా వేదికపై వుండిన నంద్‌లాల్ మెహతా ప్రాథమిక సమాచారం యిచ్చారు. తుగ్లక్ రోడ్ పోలీసు స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్. నమోదైంది. రిపోర్టు ఉర్దూలో వుంది. గాడ్సే తన వయస్సు 25 అని పోలీస్‌స్టేషన్‌లో చెప్పారు. కాని ఆయన వయస్సు అనాటికి ముప్పై ఏడు.

సావర్కర్‌తో గాడ్సేకుగల సన్నిహిత సంబంధం రీత్యా వెంటనే ఈ నేరంలో ఆయనకూ భాగస్వామ్యం వుంటుందని అనుమానించారు. ఈ విషయం వాలేటర్ అండర్‌సన్‌కు యిచ్చిన 1963 మే 13 ఇంటర్వ్యూలో[1] గాడ్సే సోదరుడు గోపాల్ గాడ్సే

---

1. ది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ - ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ పార్ట్-3 మార్చి 25-1972 పేజి 681-3 దశాబ్దాల క్రితం అండర్‌సన్ ఇండియా వచ్చారు. అమెరికా హోం శాఖలో గౌరవప్రదమైన 'ఇండియా హాండ్'

చెప్పారు. 1929 నుండి సావర్కర్, గాడ్సేల మధ్య పరిచయం వుంది. మరునాడు సావర్కర్ ఇంటిని గాలించారు. 'నాథూరాం గాడ్సే ఆయన 'లెఫ్టినెంటో' కావడం ఆయనకు బెడిసి కొట్టింది'[2] అని ఆయన జీవిత చరిత్రకారుడు రాశారు.

1947 బొంబాయి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ క్రింద ఫిబ్రవరి 5 ఉదయం సావర్కర్‌ను డిటెన్షన్‌లో నిర్బంధించారు. ఫిబ్రవరి 22నే ఆయన పోలీస్ కమిషనర్‌కు వుత్తరం రాశారు. 'నన్ను అదే షరతుపై విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తే ప్రభుత్వం కోరినంతకాలం ఎలాంటి రాజకీయ, మత సంబంధమైన కార్యకలాపాలలో పాల్గొనను'[3] – అని ప్రభుత్వానికి హామీ ఇస్తానని ఆ జాబులో రాశారు.

అయితే ఈ వుత్తరం ప్రాసిక్యూషన్ నుండి ఆయనను రక్షించలేకపోయింది. అది అనివార్యమని ఆయనకూ తెలుసు. ప్రభుత్వ వుద్దేశ్యం గనుక రాజకీయమే అయితే, అత్యంత అవమానకరంగా, ఎలాంటి మినహాయింపులేని ఈ హామీని ప్రభుత్వం ఆమోదించివుండేది. దాని లక్ష్యం అది కాదు. ఆనాటి బొంబాయి పోలీస్ కమిషనర్ జె.ఎస్. బరూచా. హత్య జరిగిన వెంటనే సావర్కర్‌ను ఆయనే నేరుగా కలిశారు. గాంధీజీ హత్యతో తనకు ఎలాంటి సంబంధంలేదని నిలువునా నిరాకరించాడు సావర్కర్. అయితే అత్యంత వివేకవంతుడైన ఆ పోలీస్ అధికారి ఏదో గూడుపుఠాని వుందని పసికట్టాడు. 20 సంవత్సరాల తరువాత 'మహాత్మాగాంధీ హత్యకు జరిగిన కుట్ర విషయం విచారించేందుకు కమిషన్' నియమించారు. దానికి ఒకనాటి సుప్రీం కోర్టు జడ్జి న్యాయమూర్తి జీవన్‌లాల్ కపూర్ అధ్యక్షత వహించారు. ఆయన ఇలా రాశారు.

> ఏదో తప్పు జరిగిందని, దాన్నిబట్టి శ్రీ బరూచా నిర్ధారణకు వచ్చారు. ఆయన వెంటనే (బొంబాయి హోం మినిస్టర్) మొరార్జీ దేశాయిని కలిసి మాట్లాడారు. తను సావర్కర్‌ను అనుమానిస్తున్నట్లు చెప్పారు. సావర్కర్ తనకు చెప్పిన మాటలను కూడా చెప్పారు. 'అతనిని ఎందుకు అరెస్టు చేయలేదు?' అని మొరార్జీ ప్రశ్నించారు. ఆ సమయంలో సావర్కర్ నిజంగానే జబ్బుతో వున్నారు. ఆ విషయం బరూచా, మొరార్జీకి చెప్పారు. సావర్కర్ ఇంటి పై నిఘా వేసిన విషయం అప్పటి వరకు బరూచాకు తెలియదు. సావర్కర్ జబ్బునటిస్తున్నాడని శ్రీనగర్ వాలా సాక్ష్యం చెప్పిన విషయం ఇక్కడ పేర్కొనాలి.[4]

## ముందే అందిన సమాచారం

జమ్‌షెడ్ డి.నగర్వాల వయసు 32. బొంబాయి డిప్యూటీ పోలీస్ కమిషనర్.

---

2. కీర్ – సావర్కర్ అండ్ హౌస్ టైమ్స్-1950 పే 371
3. గౌబా చూడండి – పే 376-377
4. కపూర్ నివేదిక-2వ భాగం – పేజి 44-47

క్రైం ఇన్‌వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ బ్రాంచి ఒకటి, రెండుల బాధ్యుడు. రాజకీయ సమాచార సేకరణ ఆయన బాధ్యత. మొరార్జీ దేశాయ్‌కి విశ్వాస పాత్రుడు. బొంబాయి సెంట్రల్ స్టేషన్‌లో తనను కలవమని మంత్రి జనవరి 21న ఆయనను కోరారు. తనకు లభించిన ఒక వార్తను అందించేందుకే అలా పిలిపించారు. ఆ సమాచారం మొరార్జీకి అందించింది ప్రొఫెసర్ జగదీశ్ చంద్రజైన్. ఆయన బొంబాయి రూయాకాలేజీలో అడమాగాధీ హిందీలలో ప్రొఫెసర్. 'ఐ కుడ్ నాట్ సేవ్ బాపూజీ'[5] అనే తన పుస్తకంలో పూర్తి కధ రాశారు. మదన్‌లాల్ సాహ్వా అనే ఒక యువ నిర్వాసితునికి ఆయన సహాయపడ్డారు. అతని విశ్వాసం పొందాడు. గాంధీజీ హత్యకు జరిగే ఒక కుట్ర విషయం అతను ఆయనకు చెప్పాడు. అతని యజమాని విష్ణు ఆర్ కార్‌కరే. ఆయనా అతనిలాగే అహమ్మద్ నగర నివాసి. అతని సాహసకృత్యాలు సావర్కర్‌కు తెలుసు. 'సావర్కర్ నా భుజంతట్టి,ముందుకు సాగమని ప్రోత్సహించాడు అని చెప్పాడు. జైన్ ఎంతో ఆందోళనపడ్డారు. 'ఇతరుల ప్రోత్సాహంతో ఈ యువకుడు ఏదైనా హింసాత్మక చర్యకు పూనుకోవచ్చు. పైగా అతను సావర్కార్ కలిసి ఆయన ఆశీస్సులు పొందాడు' (పే 15)

ఆ భయం నిజమైంది జనవరి 20న బిర్లా భవనం వెనుక మదన్‌లాల్ ఒక గన్‌కాటన్ స్లాబ్‌ను అంటించాడు. ఆ ప్రేలుడుతో ఒక గోడ పడిపోయింది. అతనిని వెంటనే పట్టుకొని, అరెస్టు చేశారు. అతన్ని పురికొల్పిన నాధూరాంగాడ్సే నారాయన్ డి ఆప్టే, గాడ్సే సన్నిహిత మిత్రుడు విష్ణు కార్‌కరే, దిగంర ఆర్ బాడ్గే, బాడ్గే సేవకుడు, శంకర్ కిష్టయ్యా రంగం వదలి పారిపొయ్యారు.

ఈ ప్రయత్నం వార్త మరునాడు జైన్ పేపర్లలో చూశాడు. ఆయన ఆందోళన నిజమని రుజువైంది. వెంటే ఆయన తనకు తెలిసిన విషయాలను మొరార్జీ దేశాయ్, ప్రధాని బిజి ఖేర్‌లకు తెలియజేశాడు. (పే 42)[6] దేశాయ్ , జైన్‌లు ఇద్దరు హత్య కేసు విచారణలో సాక్ష్యమిచ్చారు. జనవరి 21న సావర్కర్ ఇంటిపై నిఘా వుంచాలని, కార్‌కరేని తక్షణమే అరెస్టు చెయ్యాలని మంత్రి నగరాలాను ఆదేశించారు. 'ఈ కుట్రలో మరెవరికి పాత్ర వుందో తెలుసుకోవా'లని కూడా ఆదేశించారు (పే 80) కపూర్ కమిషన్ ముందు సాక్ష్యమిచ్చిన నగర్ వాలా 'నిఘా సమర్ధవంతంగా జరగలేదు' అని తెలియజేశారు.

ముందుగానే సమాచారం అందింది. మరికొద్ది రోజులలోనే హత్యకు ఒక వారం ముందు – తెలిసిన విషయం ఖచ్చితమైనదని తెలిసింది. అయినా మహాత్ముని జీవితానికి రక్షణ ఏర్పాటు చేసి, ఎందువల్ల రక్షించలేకపోయారు? ఈ విషయం ఈ పుస్తకం పరిధిలోనిది కాదు. కేసు విచారించిన జడ్జి ఆత్మాచరణ్ ఐ.సి.ఎస్. అధికారులను అభిశంసించారు. తీర్పుపై తూర్పు పంజాబ్ హైకోర్టులో అప్పీలు విచారించాడు. న్యాయమూర్తులు ఏ.ఎన్. భండారి,

---

5. జగదీశ్ చంద్రజైన్ – ఐ కుడ్ నాట్ సేవ్ బాపూజీ – జాగరణ్ సాహిత్య మందిర్ కామాచా – బెనారస్ 1949

6. 1835 చట్టం ప్రకారం ముఖ్యమంత్రులను ప్రధానులు అనేవారు.

అగ్రురాయ్, జి.డి. భోస్లేలు అధికారుల తప్పులేదని తేల్చారు. జస్టిస్ కపూర్ అధికారులది అవివేకమైన అలసత్వంగా చిత్రించారు.[7] ఢిల్లీ పోలీసులు కూడా బొంబాయి పోలీసుకు పూర్తిగా సహకరించలేదు. జనవరి 31న నగర్‌వాలాను తన బాధ్యతలకు అదనంగా ఢిల్లీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమించారు. కుట్ర విభిన్న రూపాలలో, విచారణలో, బహిర్గతమైంది. కుట్రదారులు ఎవరో కూడా రహస్యమేమీ కాదు. మార్చి 11న ఢిల్లీ పోలీసులు సావర్కర్‌ను అరెస్టు చేశారు. ఢిల్లీ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ వారంట్ యిచ్చారు. గాంధీజీ హత్యకు జరిగిన కుట్రలో భాగస్వామి అయినట్లు నేరం ఆరోపించి వారంట్ జారీ చేశారు.

కాన్పూర్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ఆత్మాచరణ్ ఐ.సి.ఎస్. ఆధ్వర్యంలో మే 4న ఒక ప్రత్యేక కోర్టు, ఈ కేసు విచారణకు, ఏర్పాటైంది. రెక్స్ వర్‌సెస్ నాథూరాం గాడ్సే అండ్ ఎయిట్ అదర్స్ అనే పేర ఈ కేసు విచారణకు ఆ కోర్టుకు పంపారు. సావర్కర్ ఏడవ ముద్దాయి. మరొక ముద్దాయి దిగంబర్ రామచంద్ర బాడ్గే అప్రూవర్‌గా మారారు. జూన్ 21న కోర్టు ఆయనకు క్షమాభిక్ష ప్రసాదించింది. లాయర్‌ను నియమించుకునేందుకు ఆయన నిరాకరించారు. వాస్తవాలను ఒక స్టేట్‌మెంట్ ఇస్తానని స్వయంగా ముందుకొచ్చాడు. ఆయనను చాలా లోతుగా వారం రోజులపాటు క్రాస్ పరీక్ష చేశారు. అతనిని నిజాయితీ పరుడైన సాక్షిగా కోర్టు భావించింది.

మే 27న కోర్టుకు ఛార్జిషీటు సమర్పించారు. అదే రోజు రెడ్ ఫోర్టులో విచారణ ప్రారంభమైంది.

## ఛార్జిషీటు

బొంబాయి అడ్వకేట్ జనరల్ సి.కె. దఫ్తరీ ప్రాసిక్యూషన్ నడిపారు. ప్రధాన ప్రాసిక్యూటర్ మరెవరో కాదు. వల్లభాయ్ పటేల్. ఆయన డిప్యూటీ ప్రధాని, కేంద్ర హోం మంత్రి. పరిశోధన సాగే కొద్దీ మొరార్జీ దేశాయ్, వల్లభాయ్ పటేల్ ఇద్దరూ ఈ నేరంలో సావర్కర్ ప్రమేయం వుందని గట్టిగా నమ్మారు. 1948 ఏప్రిల్ 3న బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఈ విషయం చర్చకు వచ్చింది. సావర్కర్ పాత సేవలను గుర్తు చేశారు ఎవరో. 'ఈనాటి నేరం పాత సేవలన్నిటినీ వమ్ము చేసింది'[8] అని ఎంతో కటువుగా సమాధానమిచ్చారు. మొరార్జీ దేశాయ్ ;

సావర్కర్ నేరంపట్ల సర్దార్‌వల్లభాయ్ పటేల్‌కు విశ్వాసం ఏర్పడకుండా వుండి వుంటే సావర్కర్‌పై నేరారోపణ జరిగి వుండేదేకాదు. ఆయన ఒకప్పుడు ప్రఖ్యాతిగల న్యాయవాది. క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఆయన ప్రతిభకు అంతా విస్మయపడే వారు. ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు పటేల్ 1948 ఫిబ్రవరి 27న ఒక వుత్తరం రాశారు. 'బాపూ హత్య కేసు విషయంలో పరిశోధన ప్రగతితో నేను దాదాపు నిత్య సంబంధంలో వున్నాను.

7. కపూర్ రిపోర్ట్ - పార్ట్-2 పేజి 356 పేరా 26, 112, 113, 114

8. ఒకటవ అధ్యాయం - పే 40 చూడండి

ఆనాటి ప్రగతి గురించి ప్రతి సాయంకాలం ఎక్కువ సమయం సంజీవితో చర్చించేందుకు వినియోగిస్తున్నాను. ఆ సందర్భంలో తలెత్తే అంశాలపై ఆ దేశాలు ఇస్తున్నాను' ఆయన ఏర్పర్చుకున్న నిర్ధారణ ఆయన స్వభావానికి అనుగుణ్యంగా అతిసూటిగా, స్పష్టంగా వుంది

> సావర్కర్ ప్రత్యక్ష నాయకత్వానగల హిందూ మహాసభలో ఉన్మాద విభాగం ఈ కుట్ర పన్ని, అమలు జరిపింది. ... గాంధీజీ ఆలోచనా విధానానికి, ఆయన విధానాలకు గట్టిగా వ్యతిరేకించే ఆర్.ఎస్.ఎస్., హిందూ మహాసభ సభ్యులంతా ఆయన హత్యకు స్వాగతం పలికారు. అంతకు మించి, మనం సేకరించగలిగిన సాక్ష్యం ఆధారంగా ఇతర ఆర్.ఎస్.ఎస్., హిందూ మహాసభ సభ్యులెవ్వరినిగాని కేసులో చేర్చడం సాధ్యమని నేను భావించడంలేదు.[9]

ఎంతో సాక్ష్యం వెలుగులోకి వచ్చింది. రాజకీయాల నుండి సన్యాసం చేస్తాననే సావర్కర్ హేయమైన పూచీకత్తు మన జ్ఞాపకాలలో వుండనే వుంది. అయినా కేసు నుండి సావర్కర్‌ను తప్పించేందుకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ తన పలుకుబడినంతా పణంగా పెట్టారు.

స్పెషల్ కోర్టు ఏర్పరచిన మే 4ననే ఆయన పటేల్‌కు ఒక జాబు రాశారు :

> ఈ సందర్భంగా సావర్కర్ పేరు పేర్కొంటున్నట్లు నాయకు తెలిసింది. ఆయనకు వ్యతిరేకంగా లభించిన సాక్ష్యమేమిటో నాకు తెలియదు. ఆయన రాజకీయ విశ్వాసాల మూలంగా ఆయనపై ప్రాసిక్యూషన్ జరిగిందనే వాదన భవిష్యత్‌లో తలెత్తేందుకు అవకాశం రాకుండా మీరు ఈ విషయంలో స్వయంగా సంతృప్తి చెందగలరని నేను విశ్వసిస్తున్నాను. ఒక నిర్ణయం తీసుకునే ముందు రికార్డులన్నీ మీకు సమర్పిస్తారనుకుంటాను. ఆయన గతంలో చేసిన సేవలు, పడిన బాధలు గణనీయంగా వున్నాయి. ఆయనకు వ్యతిరేకంగా గట్టి సాక్ష్యం వుంటే తప్ప, ఈ వయసులో, ఆయనకు హత్యకు కుట్ర పన్నిన నేరంలో ఇరికించకూడదని అనుకుంటున్నాను. తుది నిర్ణయాన్ని మీకే వదిలేస్తున్నాను.[10]

1948 మే ఆరుననే పటేల్ సమాధానం ఇచ్చారు :

> సావర్కర్ విషయం నేను ఇక్కడకు వచ్చే ముందే ఢిల్లీలో ఒక సమావేశం జరిగింది. కేసుకు బాధ్యుడైన బొంబాయి అడ్వకేట్ జనరల్, ఇతర న్యాయసలహాదారులు, పరిశోధనాధికారులు ఆ సమావేశంలో నన్ను కలిశారు. సావర్కర్‌ను కేసులో చేర్చడం కేవలం చట్టబద్ధ, న్యాయబద్ధ కోణాల నుండి మాత్రమే పరిశీలించాలని ఈ విషయంలో రాజకీయ ఆలోచనలు చోటు

9. ఒకటవ అధ్యాం -పే 43 చూడండి
10. దర్గాదాస్ (సం) సర్దార్ పటేల్స్ కరస్పాండెన్స్ 1945-50 నవజీవన్ పబ్లిషింగ్ హౌస్ అహమ్మదాబాద్-1973-వాల్యూం 6 పే 63



4572

చేసుకొనరాదని అత్యంత స్పష్టంగా వారికి చెప్పాను. నా ఆదేశాలు అత్యంత స్పష్టంగా వున్నాయి. ఎలాంటి సందేహాలకు తావు లేదు. వాటిని తూచా తప్పక అమలు జరుపుతారనే నమ్మకం నాకు వుంది. సావర్కర్‌ను కేసులో చేర్చాలనే అభిప్రాయానికి వారు వస్తే, చర్య తీసుకునే ముందు అందుకు సంబంధించిన పేపర్లు నాకు చూపాలి. అని కూడా వారిని ఆదేశించాను. అయితే ఇదంతా న్యాయ, చట్టపరమైన దృష్టితో మాత్రమే. నైతికంగా నమ్మకాలు భిన్నంగా వుండవచ్చు.[11]

ముందే వివరించినట్లు, పటేల్ ఎంతో సమర్థుడైన క్రిమినల్ లాయరు. చట్టమేమిటో ఆయనకు తెలుసు. అత్యంత జాగ్రత్తగా కాగితాలన్నీ పరిశీలించారు. అప్రూవర్ దిగంబర్ బాడ్గే సాక్ష్యం మీదనే సావర్కర్‌పై కేసు ఆధారపడి వుందనీ ఆయనకు తెలుసు. సాక్షి కోర్టులో ప్రమాణం. చేసి సాక్ష్యం చెప్పారు. తాను జనవరి 14, 17 తేదీలలో గాడ్సే, ఆప్టేలతో కలిసి బొంబాయిలోని సావర్కర్ సదన్‌కు వెళ్ళానని చెప్పాడు. అంటే జనవరి 20న సాహ్వ్ గన్ స్లాబ్‌ను అంటించడానికి, గాడ్సే జనవరి 30న గాంధీజీని హత్య చేసేందుకు పూర్వం అన్నమాట. తను రెండవసారి, జనవరి 17న, వెళ్ళిన సమయంలో తమకు వీడ్కోలుగా 'విజయులై తిరిగి రండి' అని సావర్కర్ అనడం విన్నానని సావర్కర్ జోస్యం చెప్పారు. ఆ కార్యక్రమం, నిస్సందేహంగా జయప్రదంగా నెరవేర్చబడుతుంది' అని ఆప్టే బాడ్గేతో అన్నట్లు కూడా సాక్షి పేర్కొన్నారు"

ఈ ఒప్పుకోలు మాత్రమే సావర్కర్‌ను శిక్షించేందుకు సరిపోదని పటేల్‌కు తెలుసు. సాక్ష్యానికి మరొక సాక్ష్యం మద్దత్తు (కొలాబరేషన్) అవసరం. అయితే అలాంటి మద్దతుకు సరిపడే సాక్ష్యం ఆయనకు చూపారు. అయితే చట్టం దృష్ట్యా కోర్టు దానిపట్ల ఏవైఖరి తీసుకుంటుందనే దానిపై అంతా ఆధారపడి వుంటుంది. సావర్కర్ నేరంపట్ల నైతికంగా ఆయనలో సందేహంలేదు. నెహ్రూకు రాసిన జాబు దీనిని బహిర్గతం చేస్తుంది. న్యాయమూర్తి సహితం బడ్గేగా నిజమైన సాక్షిగా అంగీకరించారు. అతను క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో కూడా తొణకలేదు, బెణకలేదు.

## చట్ట ప్రకారం రూలు, యుక్తాయుక్త వివేచనలో రూలు (నిబంధన)

ఒక నేరంలో భాగస్వామి అయినవాడు, అప్రూవర్‌గా మారి చెప్పిన సాక్ష్యానికి బలపరచే మద్దతు సాక్ష్యం వుండాలనేది చట్ట ప్రకారం వుండే రూలు కాదు. అది యుక్తాయుక్త వివేచనకు సంబంధించింది. అనేక సంవత్సరాల అనంతరం అది చట్టబద్ధమైన రూలుగా పరిణామం చెందింది. సివిల్ కేసులలో ఫలానా విధంగా సంభవించే అవకాశం వుందనే విషయం దృష్టిలో వుంచుకొని తీర్పు చెప్పాలి. అదే క్రిమినల్ కేసుల్లో దోషం సందేహానికి తావులేని విధంగా రుజువు కావాలి. ఇదీ మన చటటం దృష్టి. ఈ దృష్టి పునాదిగా ఈ

11. ఆదే పుస్తకం – పేజి 65

నిబంధన రూపొందింది. పది మంది నేరస్తులు తప్పించుకున్నా ఫరవాలేదుగాని, ఒక అమాయకుడు శిక్షింపబడకూడదు అంటారు.

భారత సాక్షిస్మృతి 1872లో చట్టమైంది. దానిని రూపొందించింది సర్ జేమ్స్ ఫిట్ జామ్స్ స్టీఫెన్. ఇది సూటి అయిన, వివేకవంతమైన గొప్ప చట్టం. అందులో 114 సెక్షన్ ఇలా పేర్కొంటుంది :

> జరిగి వుండవచ్చని కోర్టు భావించే ఏ వాస్తవాన్నిగాని, జరిగినట్లే కోర్టు భావించవచ్చు. అయితే అలా భావించే ముందు సహజ ఘటనలు, మానవ ప్రవర్తన, ప్రభుత్వ, ప్రైవేట్‌లను ఒకానొక కేసులోని ప్రత్యేకతలతో గల అంతః సంబంధాన్ని దృష్టిలో వుంచుకోవాలి.

ఈ సెక్షన్ అన్వయానికి 9 ఉదాహరణలను వివరంగా సమకూర్చింది. ఇది సాధారణంగా ఏ చట్టంలోగాని అసాధారణమైన విషయం.

> (బి) సాక్షి వివరించిన వాస్తవ వివరాలకు మద్దతు సాక్ష్యం లభించకపోతే, నేరంలో చేతులు కలిపిన వాని సాక్ష్యం నమ్మదగినది కాదని కోర్టు భావించవచ్చు.... అయితే ఈ క్రింది వాస్తవాలను కోర్టు దృష్టిలో వుంచుకోవచ్చు. తాను విచారిస్తున్న నిర్దిష్టమైన కేసుకు అలాంటి సూత్రాలు వర్తిస్తాయా లేదా అనేది గమనించాలి. (బి) – ఏ అనే వ్యక్తి చక్కని గుణవంతుడు. కొన్ని యంత్రాలను బిగించడంలో నిర్లక్ష్యం ఫలితంగా ఒక మనిషి మరణానికి కారణభూతుడైనట్లు నేరం ఆరోపింపబడింది. బి. కూడా అంతే గుణవంతుడు. యంత్రాల ఏర్పాటులో భాగస్వామి. తాము చేసింది. ఏమిటో ఖచ్చితంగా వివరించారు. తన, ఏ ఇద్దరి నిర్లక్ష్యాన్ని అంగీకరించి, వివరిస్తాడు. అంతేగాదు ఇంకా కొందరు కూడా ఆ నేరంలో పాలు పంచుకున్నట్లు కూడా చెప్తాడు. '(భి) ఉదాహరణకు సంబంధించి – నేరం అనేకులు చేశారు. అందులో ఏ, బి,సి. అనే నేరస్తులను పట్టుకొని ఒకరి నుండి మరొకరిని వేరువేరుగా వుంచారు. ప్రతి ఒక్కరు డి ని కూడా ఆ నేరంలో భాగస్వామిని చేస్తూ నేరాన్ని వివరించారు. ఒకరి సాక్ష్యం మరొకరి దానికి మద్దతుగా వుంది. అందువల్ల అంతకు ముందుటి సమిష్టి కృత్యం అత్యంత అసంభవంగా తలపింపచేస్తుంది.

రాతలో వుండే చట్టం ఇది. కాని ప్రీవీ కౌన్సిల్, సుప్రీంకోర్టులు తాము చెప్పిన అనేక తీర్పుల ద్వారా, షరీకైన వ్యక్తి సాక్ష్యం వివరాలకు మద్దతు సాక్ష్యం వుండాలని చట్టాన్ని రూపొందించాయి. అయితే ప్రతి వాస్తవం విషయంలోనూ మద్దతు సాక్ష్యం అవసరంలేదు. టేపులను సాక్ష్యంగా అంగీకరించకుండా వుండి వుంటే, రిచర్డ్ నిక్సన్ నిర్దోషిగా బయటపడిపోయే వాడు. ఇంగ్లండ్‌లో ఒకరిని హత్య చేశారు. ఆయన్న ఒక మతాచార్యుడు. "ఈ ఘోర మతాచార్యుడి నుండి నన్ను ఎవరు రక్షిస్తారు?" అన్నాడు ఆయన వేధింపులకు

గురైన ఇంగ్లండ్ రాజు హెన్రీ-2. "ఎలాంటి తెలివి తక్కువ, పిరికి పందలను మేపాను నా యింట్లో! ఒక్కడైనా ఈ పనికి మాలిన మతాచార్యుడు నన్ను పెట్టేబాధితులకు ఒక్కడైనా కసితీర్చుకోడు!!" అంటూ మరింత రెచ్చగొట్టే లాగా మాట్లాడారు. అయినా అతనిపై హత్యను పురికొల్పిన నేరం ఆరోపించలేదు.

న్యాయమూర్తి ఆత్మాచరణ్, 1949 ఫిబ్రవరి 10న చెప్పిన తీర్పులో, సావర్కర్‌ను నిర్దోషిగా తీర్పు చెప్పారు. బాడ్గే నమ్మదగిన సాక్షి అని ఆయన పేర్కొన్నారు. కాని అతని సాక్ష్యం బలపరచేందుకు ప్రవేశపెటిన మద్దతు సాక్ష్యం అస్పష్టంగా వుందని, తగినంత లేదని తీర్పులో పేర్కొన్నారు. అలాంటి పరిస్థితిలో శిక్ష వేయడం "క్షేమకరం కాదని" తీర్పు చెప్పారు. ఇరవై సంవత్సరాల అనంతరం విచారణ కమిషన్ నియమించారు. జస్టిస్ జీవన్‌లాల్ కపూర్ కమిషన్ అంటారు. మొత్తం సాక్ష్యాన్ని ఎంతో లోతుగా విశ్లేషించారు. ఈ వాస్తవాలన్నిటినీ కలిపి చూస్తే, సావర్కర్, అతని ముఠా ఈ హత్యకు కుట్రపన్నారు. అని కాక మరే రకమైన వాదనైన అని 1969 సెప్టెంబరు 30న తన నివేదికను యిస్తూ, నొక్కి చెప్పారు.[12] పటేల్ అభిప్రాయాలు సమర్థింపబడ్డాయి. విషయం అంతటితో పూర్తి కాలేదు. కోర్టు ముందుకు రాని సాక్ష్యం కమిషన్ ముందు లభ్యమైంది. ఆనాడు, బహుశా వాటిని ప్రవేశపెట్టడం సాధ్యపడలేదు. ఆ సాక్ష్యాలలో సావర్కర్ మరణానంతరం ఆయన సహాయకుల సాక్ష్యం కూడా వుంది. గాడ్సే, ఆప్టేలు సావర్కర్ సదన్‌కు వచ్చిన విషయాన్ని వారు పేర్కొన్నారు. సరిగా ఈ విషయంలోనే మద్దతు సాక్ష్యం తగినంతగా లేదని స్పెషల్ కోర్టు పేర్కొన్నది. ఈ సహాయకులు ఆనాడు కోర్టు ముందు సాక్ష్యం చెప్పివుంటే, ఈ నేరానికి శిక్షపడకుండా సావర్కర్ తప్పించుకోగలిగే వాడు కాదు. దానిని గురించి మరికొన్ని వివరాలు.

## గురు సంరక్షణకై

1948లో కూడా వివాద రహితమైన రెండు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. సావర్కర్‌ను అభిశంసించేందుకు అవిచాలు. ఏ కుట్ర కేసులోనైనా నేరారోపణకు గురైన వారి మధ్యగల సంబంధం కీలకమైంది. అలాగే వారి ప్రవర్తనా ముఖ్యమైందే.

సావర్కర్‌ను రక్షించేందుకు ప్రతి నిందితుడు తమ తమ శక్తి కొలదీ ప్రయత్నించారు. తన వయసుగురించి గాడ్సే అటు పోలీస్ స్టేషన్‌లోలాగే ఇటు కోర్టులోను ఎలాంటి బెరుకు లేకుండా స్వేచ్ఛగా అబద్ధాలాడాడు. కుట్ర జరగలేదని నిరాకరించాడు. 'జనవరి 20 వరకు జరిగిన సంఘటనలు స్వతంత్రంగా జరిగినవి. ఆ తరువాత 1948 జనవరి 30న జరిగిన వాటితో ఎలాంటి సంబంధంలేదు'[13] గాడ్సే ఇంకా ఇలా చెప్పారు:

నేను అనేక సంవత్సరాలు ఆర్.ఎస్.ఎస్.లో పని చేశాను. తరువాత

---

12. కపూర్ రిపోర్ట్-పార్ట్-2-పేజి 303 పేరా 2 పే - 106

13. గోపాల్ గాడ్సే - మే ఇట్ ప్లీజ్ యువరానర్ - స్టేట్మెంట్ ఆఫ్ నాథూరాం గాడ్సే పూనె - 1977 పే-4 ఈ పుస్తకం సూచీలు రచనలోనే యిచ్చాము.

హిందూ మహాసభలో చేరాను. ఆ సంస్థ బృహత్-హిందూ పతాకం ఛాయలలో ఒక సైనికుడుగా పని చేసేందుకు స్వచ్ఛందంగా నిర్ణయించుకున్నాను. ఈ సమయానికి హిందూ మహాసభ అధ్యక్షునిగా వీరసావర్కర్ ఎన్నికైనారు. ఆయన అత్యంత ఆకర్షణీయమైన ఆయన నాయకత్వాన, సుడిగాలిలా సాగిన ప్రచార ఫలితంగా హిందూ సంఘటనా ఉద్యమం వాస్తవంగా వెలుగులు చిమ్మింది. ఉత్తేజ భరితమైంది. లక్షలాది సంఘటనీయులు ఆయనను తమ నాయకుడుగా ఆరాధించారు. హిందూ లక్ష్యాన్ని ముందుకు తీసుకపోవడంలో ఆయనకు అత్యంత విశ్వాసం, ఆ లక్ష్యానికి నడపగల సమర్థతగల వాడుగా భావించారు. అందులో నేనూ ఒకడిని. నేను అత్యంత భక్తి, విశ్వాసాలతో మహాసభ కార్యకలాపాల నిర్వహణకు అంకితమై కృషి చేశాను. దానితో సావర్కర్ గారితో వ్యక్తిగత పరిచయం ఏర్పడింది.... అయితే ఒక విషయం ప్రత్యేకించి గుర్తుంచుకోవాలి. మేము సావర్కర్ సదన్‌కు యాదృచ్ఛికంగా వెళ్ళేవాళ్ళం. సాధారణంగా హిందూ సంఘటన కార్యాలయం కోసమే. అక్కడికి వెళ్ళే వాళ్ళం. అది ఆ సదన్‌లో క్రింది అంతస్తులో వుండేది. మేము వెళ్ళేది పైన చెప్పిన కారణాలతోనే. వీర సావర్కర్ ఆ భవనంలో మొదటి అంతస్తులో నివశించే వారు. ఆయనను ఎప్పుడో సకృతుగా మాత్రమే వ్యక్తిగతంగా కలసుకోగలిగే వారం. అదీ ప్రత్యేకంగా ముందుగా కోరితేనే.

ఇది పచ్చి అబద్ధం. గాడ్సే ఆప్టేలకు ఆ యింట అవధులు లేని ప్రవేశం వుండేది. సావర్కర్‌ను కలిసేందుకు అడ్డంకులే లేవు. ఇందుకు కోకొల్లలుగా సాక్ష్యం బయటపడింది. 1947 నాటికే 'వీర సావర్కర్ నాయకత్వానికి స్వస్తి చెప్పాలని, మా భవిష్యత్ విధానాలు కార్యకలాపాల విషయంలో ఆయనను సంప్రదించడం మానెయ్యాలని మనసారా కోరుకున్నాం. అందుకు సమయం ఆసన్నమైందని భావించాము. మా భవిష్యత్ పథకాలను ఆయనకు చెప్పరాదని కూడా అనుకున్నాం.' అని గాడ్సే చెప్పారు. (పే.2021). ఆయనను రక్షించేందుకు ఆడిన ఈ అబద్ధాన్ని గట్టి పరచేందుకు అనేకసార్లు మళ్ళీమళ్ళీ వినిపించారు. "మా నూతన పథకాలను వీర సావర్కర్‌తో సహా వారు ఎవరికీ చెప్పరాదని భావించాం.... చివరకు గాంధీజీపై తుపాకీ పేల్చేందుకు దారి తీసిన నా కార్యకలాపాలు సావర్కర్‌కు తెలుసు అనే విషయం వాస్తవం కాదు. ఈ విషయం నొక్కి చెపుతున్నాను. (పే 24)

స్వాతంత్ర్య సమరయోధులంతా విచారణను ఎదుర్కొనే సమయంలో ఎంతో వీరోచితంగా ప్రవర్తించారు. ఇందుకు భిన్నంగా సావర్కర్ అతి లేకిగా ప్రవర్తించారు. ఆయన ప్రవర్తనతో విసిగిపోయిన ఎం.ఆర్. జయకర్ మాటలు మొదటి అధ్యాయంలో యిచ్చాము. కోర్టులో ఆయన రాసి చదివిన ప్రకటనలో వీరత్వం అంటూ లేదు. కనీసం అణు మాత్రమైనా నిజం కూడా కాగడా పెట్టి వెతికినా దొరకదు. ఈ విషయంలో రాబర్ట్ పైనే మాటలు గమనించదగినవి.

కుట్రకు తనకు ఎలాంటి సంబంధం లేదని నిరాకరించేందుకు, సావర్కర్, అతి నీచస్థాయికి దిగజారారు. కుట్రదారులను తాను ఏనాడూ కలవ లేదు. ఒక వేళ కలసి వున్నా ఆ సమావేశాలకు కుట్రకు ఎలాంటి సంబంధంలేదు. తను మెట్లు దిగి క్రిందకే రాలేదు. ఒక వేళ దిగి వుండి, వారిని కలిసి వుండి, 'విజయులై తిరిగి రండి' అనే మాటలు అని వుండినా అవి కుట్రతో ఏ మాత్రం సంబంధంలేదని అర్థం చేసుకోవాలి. హిందూ రాష్ట్ర షేర్ల అమ్మకం గురించో, హైదరాబాద్ నిజాం పరిపాలనకు పౌర ప్రతిఘటన వంటి వంద చట్టబద్ధమైన అనేక కార్యక్రమాలలో ఏదో ఒకదానిని గురించి అనే భావించాలి. తను అన్నట్లు చెప్పిన ప్రతి ఒక్క మాటను కేవలం చట్టం దృష్ట్యా పరిశీలిస్తూ ఆయన ప్రకటన అంతా అలాగే సాగింది. ఘర్షణతో తనకేమీ సంబంధం లేనట్లే మాట్లాడారు. సాక్ష్యం ఎంతో సందర్భశుద్ధితో వుంది (సర్కమెంటియల్) బాడ్గే చెప్పిన కథ విశ్వసించదగి వుంది. ప్రతి వాక్యాన్ని అది పరిస్థితిలో అన్నారో, ఆ సందర్భం నుండి విడదీసి, వాటికి స్పష్టమైన అర్థమేనట్లే చూపాడు.[14]

గాడ్సే, ఆప్టేలతో తన సంబంధాన్ని వివరించే సందర్భంలో ఆయన అబద్ధాల కోరుతనం ఇక దిగజారేందుకు వీలులేనంతగా దిగజారిపోయింది. ఈ విషయంలో సావర్కర్ ప్రకటన విస్తారంగా ఇవ్వడం అవసరం. :

మహాసభ కార్యకలాపాలలో భాగంగా నిర్మాణ విషయంలో అనేక మందితో ఉత్తర, ప్రత్యుత్తరాలు జరిపాను. పర్యటనలు చేసేవాడిని. రచనలు చేశాను. ఉపన్యాసాలు యిచ్చేవాడిని. ఈ కార్యకలాపాల మధ్య హిందూ మహాసభ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు వేలాదిగా పరిచయమౌతారు. ఆ పరిచయాలు దేశం నలుమూలలా వున్నాయి.

అలాంటి అసంఖ్యాకులైన హిందూ మహాసభ కార్యకర్తలలో ఒకడిగా నాథూరాం గాడ్సే ప్రత్యేకంగా తనను తాను పరిచయం చేయించుకున్నాడు. ఆప్టే సహితం నాగర్‌లో ఒక హిందూ మహాసభ కార్యకర్తగా ఒక పరిచయలేఖ ద్వారా పరిచయమైనాడు. అక్కడ అతను ఒక రైఫిల్ క్లబ్ ప్రారంభిస్తున్నట్లు, దానికి జిల్లా కలెక్టర్ అనుమతించాడని ఆ లేఖలో వుంది. అలాగే డాక్టర్ పర్చ్యూర్ కూడా గ్వాలియర్‌లో హిందూ మహాసభ కార్యకర్తగా తనను తాను నాకు పరిచయమైనాడు. బాడ్గే హిందూ సంఘటన కార్యకర్తనని, జాబు రాసినప్పుడే అతని గురించి మొదటిసారి విన్నాను. ఆయన ఆయుధ వ్యాపారాన్ని, ఆయన వ్యాపారానికి ఎలాంటి లైసెన్స్ అవసరంలేదని కూడా విన్నాను. ఇతర ముద్దాయిలు శంకర్, గోపాల్ గాడ్సే మదన్‌లాల్‌లు నాకు తెలియనే తెలియదు. వారి గురించి వినను కూడా లేదు.... ఆప్టే, పండిట్ గాడ్సేలు నాగర్, పూనాలలో

14. పైనే - లైఫ్ అండ్ డెత్ ఆఫ్ మహాత్మాగాంధీ - పే 618

హిందూ సభ కార్యకర్తలుగా పరిచయం చేయబడ్డారు. ఆ తరువాత నాకు వ్యక్తిగతంగా పరిచయస్తులైనారు.[15]

సావర్కర్ మరణానంతరం గాడ్సే సోదరుడు గోపాల్ "గాంధీ హత్య - నేను" అనే పుస్తకం మరాఠీ, భాషలో రాసి 1967లో ప్రచురించారు. ఆ తరువాత దాని ఇంగ్లీషు అనువాదం ప్రచురించారు.[16] సావర్కర్‌కు తమకు మధ్యగల సన్నిహిత సంబంధాలను ఆయన ఆ పుస్తకంలో బహిర్గతం చేశారు. ఆ వివరాలు సావర్కర్ చెప్పిన కథను పూర్తిగా తప్పుగా రుజువు చేస్తాయి. వారి మధ్య సంబంధం 'పరిచయానికి' మించింది. అది గురుశిష్యుల మధ్య వుండే సాన్నిహిత్యం. వారికి 1929లో పరిచయమైంది. ఆ సంవత్సరమే గాడ్సే తండ్రి సావర్కర్ నివసించే రత్నగిరికి ఉద్యోగ రీత్యా వచ్చారు. 'మేము రత్నగిరి చేరిన మూడు రోజులకే నాథూరాం వెళ్ళేవాడు.' (పే 109) సావర్కర్ రచనలు కాపీ చేసే బాధ్యతను గాడ్సే చేపట్టాడు.

> ఆర్.ఎస్.ఎస్. విధానంతో నాథూరాం అంగీకరించాడు. రత్నగిరిలో పతితపావన మందిరం ఇటుక, రాతితో కట్టిన కట్టడం. దాని ప్రభావం ఆ పరిసర ప్రాంతాలు, చుట్టు ప్రక్కలకు మాత్రమే పరిమితం. ఆర్.ఎస్.ఎస్. భవన నిర్మాణంలేని దేవాలయం. ఎక్కడికి చెందిన వారైనా హిందువులందరికి ఆశ్రయం ఇవ్వగలదు. మొత్తం భారతదేశమంతా దాని కార్యరంగమే. అది జాతిని శక్తివంతం చేయాలని ప్రతినబూనింది. స్వాతంత్ర్య సాధన ఆ ప్రతిజ్ఞలో భాగం. ఆర్.ఎస్.ఎస్. శాఖోపశాఖలుగా విస్తరించడం అతను గమనించాడు.
>
> సంగ్లీలో శ్రీ కాశీనాథ్‌పంత్ నాయకత్వాన ఒక ఆర్.ఎస్.ఎస్ శాఖ ప్రారంభమైంది. అప్పటి నుండి నాథూరాం సంఘ కార్యకలాపాలలో అత్యంత శ్రద్ధగా పని చేయడం ప్రారంభించాడు. అతి త్వరలోనే దాని మేధోశాఖకు అధిపతి అయినాడు.
>
> 'కిర్లోస్కర్' అనే పత్రికలో సావర్కర్, ఆ రోజుల్లో, వ్యాసాలు రాస్తుండేవారు. హిందూ సమాజపు ప్రమాదకర, ధృడంగా కొనసాగని, హ్రస్వ దృష్టితో నిండిన సాంప్రదాయాలను ఆయన విమర్శిస్తూ రాసేవారు. నాథూరాం సావర్కర్‌తో నిత్య వ్యక్తిగత సంబంధం కలిగి వుండేవాడు. ఏ సమస్యనైనా సావర్కర్ పూర్తిగా తార్కికంగా పరిశీలనా తత్వం ప్రదర్శించేవాడు. ఆ వైఖరి నాథూరాంకు బాగా వంటబట్టింది. అందువల్ల ఈ వ్యాసాలు అతనిని మరింత

---

15. 1948 నవంబరు 20 - కోర్టులో సావర్కర్ స్టేట్‌మెంట్ ఎన్.ఎ.ఐ. ది నేషనల్ ఆర్కీవ్స్ ఆఫ్ ఇండియా ఢిల్లీలో మహాత్మాగాంధీ హత్య కేసు ప్రింటెడ్ కాపీ వుంది.

16. గోపాల్ గాడ్సే - గాంధీజీస్ మర్డర్ అండ్ ఆఫ్టర్ వర్డ్స్ - ఎస్.టి. గోడ్ బొలె ఇంగ్లీషు అనువాదం సూర్య ప్రకాషన్-ఢిల్లీ 1989

ప్రభావితం చేశాయి. (పే 114)

అదీ సావర్కర్ చెప్పిన యాదృచ్ఛికంగా జరిగిన "పరిచయం చేయబడడం కథ.

1937లో సావర్కర్‌ను విడుదల చేయగానే, నాధూరాం సావర్కర్‌తో ఆయన పర్యటలన్నింటిలో పాల్గొనేవాడు (పే16) 'అగ్రణి' అనే పత్రికను ప్రారంభించాడు. దానికే "హిందూ రాష్ట్ర" అని పేరు మార్చారు. కీర్ ఇలా రాశారు :

> యువకుడుగా గాడ్సే అర్.ఎస్.ఎస్. కార్యకర్త. ఆ తరువాత హిందూ మహాసభ అఖిల భారత కమిటీలో ప్రముఖ సభ్యుడు. మహారాష్ట్రలో బాగా తెలిసిన పత్రికా రచయిత. 'అగ్రణి' అనే మరాఠీ దిన పత్రిక సంపాదకుడు. అగ్రణి అంటే నాయకుడు. ఆ తరువాత ఆ పేరు హిందూ రాష్ట్రంగా మారింది. పండిట్ నాధూరాం గాడ్సే అనే పేరుతో ఆయన చాలా మందికి తెలుసు. ఈ సంపాదకుడు గట్టి సావర్కర్ అభిమాని. సావర్కర్‌కు అగ్రగామి; గట్టి సైనికుడు. ఈ విషయం బాగా తెలిసిన విషయం.[17]

అయితే ఆయన తిరుగుబాటు చేశాడనే ఒక కట్టుకధను కలిపి, ఈ విషయాలు ప్రపంచానికి చెప్పాడు.[18]

> కాలిన్స్, లేపియర్లకు పోలీసు రికార్డులు అందుబాటులో వుండినది. 'అంతటి అంకిత భావంగల శిష్యుడు మరే నాయకుడికీలేరు. సావర్కర్‌తో గాడ్సే భారతదేశమంతటా పర్యటించాడు'[19] (గాడ్సే రూం) దాటి ఇష్టమున్నప్పుడు హిందూ రాష్ట్ర దళం నియంత రూంలోకి వెళ్ళడం అతి కొద్ది మందికే సాధ్యం. నాధూరాం గాడ్సే, నారాయణన్ ఆప్టేలు అలాంటి వారే. దిగంబర్ బాడ్గేకి అలాంటి పరిస్థితి లేదు... అందువల్లనే వారితో కలిసి అతనుపైకి వెళ్ళలేకపోయాడు'[20] అని వారు రాశారు.

## సావర్కర్ వీరుడా?

సావర్కర్ పేరుకు ముందు 'సాహసి', 'వీర' వంటి విశేషణాలను చేరుస్తుంటారు. అయితే ఆయన నిజంగానే సాహసేనా? సావర్కర్ ప్రవర్తనను, దేశ, విదేశాలలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న వీరుల ప్రవర్తనను పోల్చి చూస్తే మనకు ఎన్నో విషయాలు తెలిసి వస్తాయి. ప్రభుత్వాలు కోరినంత కాలం రాజకీయాలను వదిలేస్తానని హేయమైన పూచీకత్తులు ఇవ్వడం. పచ్చి, అతి నీచమైన అబద్ధాలు, బోనులో నిలిచిన సాధారణ

17. కీర్ - సావర్కర్ అండ్ హీస్ టైమ్స్ - పే 368
18. అదే పుస్తకం పేజి 369
19. కోలిన్స్-లేపియర్-ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్-364
20. అదే పుస్తకం పే 383-384

నేరస్తుడిలాగా ఒకటి కాకుంటే మరొకటి అంటూ ప్రత్యామ్నాయ ఆత్మరక్షణా వాదనలు - ఇవీ సావర్కర్ లక్షణాలు. ఇబ్బందుల మధ్య సాహసం ఎక్కడ? అది 1911గాని, 1917గాని, 1925గాని, 1948గాని చివరకు 1950లలో నైనా అలాంటిది కలికానికైనా కనిపించదు. ఈ వ్యక్తిత్వం మరొకసారి పరిశీలిద్దాం.

ఆయనపట్ల ఎంతో భక్తిభావంగల మరొకరు బహిర్గతం చేసిన విషయాలు చూద్దాం. విచారణ సమయంలో ఆయన ప్రవర్తనపట్ల మన అభిప్రాయాలకు ఇది మరొక సాక్ష్యం. నేర విచారణ సమయంలో, అప్పీలులో కూడా సదాశివ పరుచూర్, గోపాల్ గాడ్సేల తరఫున పి.ఎల్. ఇనాందార్ వాదించారు. ఆయన ఎంతో సమర్ధుడైన లాయర్. పరుచూర్‌ను నిర్దోషిగా హైకోర్టులో ఒప్పించి, తీర్పు తెచ్చారు. ఆయన జ్ఞాపకాలు ఎంతో నమ్రతతో కూడని రచన. ఆయన సావర్కార్‌కు గట్టి అభిమాని. అందువల్లనే ఆయన రచనలో సావర్కర్ గురించిన అధ్యాయం వుంది. ఆయన వాస్తవాలపట్ల అత్యంత జాగ్రత్తగల మనిషి, అందువల్లనే ఆయన రచన సావర్కర్ గురించి మరింత అభిశంసన అవుతుంది. ఈ క్రింది భాగాలు పరిశీలించండి. సావర్కర్ ఎంత నిర్లక్ష్యమైన మనిషో, తన వ్యక్తిగత ప్రయోజనాలు కేంద్రంగానే ఆలోచించే వ్యక్తిత్వమో తెలుస్తుంది.

> విచారణ సమయంలో నాథూరాం ఆయన దగ్గరే, నిజానికి ఆయన ప్రక్కనే, కూర్చుని వుండేవాడు. మొత్తం విచారణా కాలమంతా కనీసం నాథూరాం పైపైనా సావర్కర్ తలతిప్పే వాడుకాదు. మాట్లాడకపోవడం సరేసరి. ఇతర ఖైదీలు ఒకళ్ళతో ఒకళ్ళు కేసు గురించి మాట్లాడుకునేవారు. హాస్యాలాడుకునేవారు. వెక్కిరించే వారు. కాని సావర్కర్ మాత్రం ఉష్ణపక్షిలాగా నిశ్శబ్దంగా వుండేవాడు. తోటి ఖైదీలను అసలు పట్టించుకునేవాడు కాదు. ఏమారని క్రమశిక్షణతో వున్నట్లుండే వాడు. మొత్తం విచారణ కాలమంతటిలో ఒక్కసారి మినహా నాతో కూడా మాట్లాడలేదు. నాథూరాంతోగాని, ఇతర ముద్దాయిలతోగాని కలిసి తను కుట్ర చేయలేదని, కోర్టుకు తన వాదన తెలిసేందుకు ఉద్దేశ్యపూర్వకంగానే అలా నటించాలని ఆయన భావించినట్లు నేను అనుకున్నాను. ఈ ప్రదర్శనలో తోటి నిందితులతోనే కాదు, చివరకు తన తరఫు లాయర్లతోనూ అలాగే ప్రవర్తించాడు.
>
> నాథూరాంతో నేను అనేకసార్లు మాట్లాడాను. తాత్యారావ్ (సావర్కర్) ఉద్దేశ్యపూర్వకంగా, తనతో కూడా ఏ మాత్రం సంబంధంలేనట్లు కోర్టులోను, రెడ్ ఫోర్ట్ జైలులోనూ కూడా ప్రవర్తించడం తనకు ఎంతో బాధగా వుందని నాథూరాం అనేవాడు. తాత్యారాం చేతి స్పర్శకోసం, ఒక్క సానుభూతి మాటకోసం, కనీసం ఒంటరి కొట్లలోనైనా ఒక్క ఓదార్పు చూపు కోసం ఎలా ఎదురు చూచి, విలవిలలాడిపోయాడు. తన భావాలు ఎంత దెబ్బతిన్నాయో అతను సిమ్లా

హైకోర్టులో తుదిసారి కలిసినప్పుడు కూడా చెప్పాడు.[21]

కోర్టులో సావర్కర్ ప్రకటన గురించి హేయంగా రాసింది రాబర్ట్ పయనే ఒక్కడే కాదు. ఇమాందార్ మాటలకు విలువెక్కువ. ఆయన కూడా అలాగే రాశారు. సావర్కర్ నటనకు ఆయన ప్రత్యక్ష సాక్షి.

> తన వాదనను సమర్థించుకునేందుకు సావర్కర్ కోర్టు ముందు ఒక రాత పూర్వక ప్రకటన చేశారు. దానికి అనేక పత్రికల కత్తిరింపులను అనుబంధాలుగా జత చేసి నింపేశాడు.
>
> మహాత్మాజీని ఆరాధించేవాడిని. ఆయనను పదేపదే కీర్తించేవాడిని. అలాంటి తనపై స్వతంత్ర భారత ప్రభుత్వం, అలాంటి మహాత్ముడిని హత్య చేసినట్లు తనపైనే ఆరోపణ చేసినందుకు విలవిలాడిపోతున్నట్లు ఒక పెద్ద ఉపన్యాసకుడు చేసే గమ్మతులన్నీ కలిపి కోర్టులో తన ప్రకటన చదివేడు. ప్రకటనలో ఈ భాగం చదివేటప్పుడు బుగ్గలపై కన్నీటి ధారలను తుడుచుకున్నట్లు నటించాడు....
>
> ఈ నేరం విషయంలో అత్యంత అమాయకుడినని ఆయన వాదన! సావర్కర్ తన జీవితపు ఆ దశలో ఎలాంటి పరిస్థితిలో వున్నాడో నాకు తెలుసు. కాని నేను చెప్పేది నిజం. సావర్కర్ భయంతో వణికిపోతున్నాడు. విచారణ ముందుకు సాగే కొద్దీ మరింత ఆందోళన పడసాగాడు.[22]

1948 సెప్టెంబరులో సావర్కర్ ఇమాందార్ నుండి వృత్తిపరమైన సహాయం కూడా కోరాడు. అందుకు ఆయనెంతో ఇబ్బంది పడ్డాడు. కోర్టు ఆయనను చూచేందుకు అనుమతించింది. వ్యక్తిగత ప్రవర్తనలో ఏ మాత్రం మచ్చలేదు. సావర్కర్‌కు లాయర్ ఎల్.బి. భోపాట్కర్. సావర్కర్ కోర్కెను ఇమాందార్‌కు ఆయనే తెలియజేశారు.

> 'తనను నిర్దోషిగా విడుదల చేస్తారా అని సావర్కర్ పదేపదే అడిగారు. ఈ విషయంలో చిత్తశుద్ధిగా తనకు హామీ ఇవ్వాలని ఆయన కోరాడు. విచిత్రమైన విషయమేమిటంటే డాక్టర్ పార్ చూరే, గోపాల్ గాడ్సేలు నా కక్షిదారులు. కేసులో నాధూరాంతో సహా ఇతర ముద్దాయిలు వున్నారు. వారి గురించి, కేసులో వారి విషయం గురించి ఆయన ఒక్క ప్రశ్న అయినా వేయలేదు. నా వ్యక్తిగత విషయాలలో సహితం ఒక్క మాట మాట్లాడలేదు. ఆయనతో మూడు

21. పి.ఎల్. ఇనాందార్ - ది స్టోరీ ఆఫ్ రెడ్ ఫోర్ట్ ట్రైల్ 1948-49 పాపులర్ ప్రకాషన్ - బాంబే 1979 పే 141
22. అదే పుస్తకం పే 142

గంటలు వున్నాను.[23]

ఇనాందార్ ఒక కొత్త ఆటోగ్రాఫ్ పుస్తకం కొన్నారు. విచారణ అఖరి రోజున ఈ కొత్త పుస్తకంలో ఆటోగ్రాఫ్ ఇవ్వాలని సావర్కర్‌ను కోరాడు. అలాగే ఆయన సంతకం వుండే మరొక పుస్తకాన్ని దేనినైనా కావాలని భావించారు. సావర్కర్ ఆటోగ్రాఫ్ ఇవ్వనిరాకరించారు. అంతేగాక హైకోర్టు తీర్పు తర్వాత ఆయన సావర్కర్‌ను కలిసేందుకు వెళ్ళారు. సావర్కర్ ఆయనను కలిసేందుకు సహితం నిరాకరించారు. ఇమాందార్ వివేకి. సావర్కర్ ముసుగు దాటి ఆయనకు ఎంతో తెలివిగా అంచనా వేశారు. నేర మనస్తత్వంలో నుండి పుట్టుకొచ్చిన భయంతో ఆయన వణికిపోతున్న మనిషి సావర్కర్. జైలు జీవితం అంటే ఆయనకు భయం. దానిని ఎలాగైనా తప్పించుకోవాలని ఆయన తహతహ. అందుకోసం రాజకీయాల నుండి పూర్తిగా నిష్క్రమించేందుకు సంసిద్ధం. హిందూత్వ లక్ష్యాన్ని సాధించే పని సాహసంగల ఇతరులకు వదిలేసేందుకు సిద్ధపడ్డాడు. చరిత్రలో జరిగిన అనేక మహత్తర నేరవిచారణలలో ఇంతటి పిరికితనం, మోసంతో సమానమైన సందర్భం మరొకటి దొరకదేమో.

## హత్య

సావర్కర్ ప్రవర్తన ఎంతో ముఖ్యమైనదే. కాని ఆయన ప్రవర్తనను పరిశీలిస్తే చాలదు. హత్యకు కుట్ర జరిగిందని ఆరోపణ. నిందితులలో సావర్కర్ ఒకరు. నేరవిచారణ సందర్భంగా ఆయన గురించి మన తెలుసుకోవడం అవసరం. దీనిని కాదనలేము. గాడ్సే హత్యకు తన బాధ్యత ఒప్పుకున్నాడు. కాని అందుకు కుట్ర జరిగిందనే ఆరోపణను నిరాకరించారు. అందువల్ల కుట్ర జరిగిందా, జరిగివుంటే కుట్రదారులను గుర్తించడమే కేసు విచారణలో కీలకమైన అంశం.

నాధూరాం గాడ్సే వయస్సు 37 నారాయణ ఆప్టే (34) పూనాలో ప్రచురింపబడే హిందూ రాష్ట్ర పత్రిక సంపాదకుడు, ముద్రాపకుడు ఆయన అహమ్మద్ నగర్‌ల ఒక హోటల్ నడిపే మదన్‌లాల్ పాహ్వా (20) దత్తాత్రేయ పరుచూర్ (47) ఈయన గ్వాలియర్‌లో ఒక వైద్యుడు. అప్రూవర్‌గా మారిన దిగంబర్ బాడ్గే (39) ఇంట్లో పని మనిషి శంకర కిష్టయ్య బాగ్డేకు క్షమాబిక్ష పొందారు. కిష్టయ్య మినహా, మిగతా వారంతా గట్టి మహాసభ సభ్యులు. సావర్కర్‌పట్ల అంధ విశ్వాసం కలవారు.

ప్రాసిక్యూషన్ కథనాన్ని కపూర్ నివేదికలో ఒక తాత్పర్యంగా కూర్చారు. ఈ రచనలో వివరాలు దాని నుండే తీసుకున్నాం.[24] 1947 డిసెంబరులో మహాత్మాగాంధీని హత్య చేయాలని ఒక కుట్ర జరిగింది. పరుచూర్ 1948 జనవరి 27న ఈ కుట్రలో భాగస్వామి అయినట్లు ఆరోపణ. ఈ కుట్ర లక్ష్య సాధనకుగాను, బాడ్గే, శంకర్‌లు రెండు గన్ కాటన్

23. అదే పుస్తకం పే 142

24. కపూర్ రిపోర్ట్ పార్ట్-2 పేజి 37-70

శ్లాబ్‌లు, ఐదు హాండ్ గ్రెనేడ్‌లు 1948 జనవరి 14న బొంబాయికి తెచ్చారు. వీటిని దీక్షిత్‌జీ మహారాజు తన పని వాని ఇంట్లో దాచాడు. సాయంకాలమే ఆప్టే నాధూరాం గాడ్సేలు కూడా బొంబాయి చేరుకున్నారు. బాడ్గేతో కలిసి ఒక రివాల్వర్ కోసం దీక్షిత్‌జీ మహారాజు ఇంటికి వెళ్ళారు. రివాల్వర్ లభ్యం కాలేదు. అంతకు ముందుగానే కార్ కరే, మదన్‌లాల్ ఇద్దరూ బొంబాయి చేరుకున్నారు. బాడ్గే, శంకర్‌లు వుంటున్న హిందూ మహాసభ భవనంలోనే వున్నారు. 15వ తేదీన దీక్షిత్ మహారాజ్ ఇంటిలో వుంచిన ప్రేలుడు పదార్థాలను కార్కే, మదన్‌లాల్‌లు తీసుకున్నారు. ఒక పడక చుట్టలో దాచి ఆ సాయంత్రమే ఢిల్లీ చేర్చారు. బాడ్గే, నాధూరాంలు పూనాకు తిరిగి వెళ్ళారు. తన అంగడి నడిపే ఏర్పాటు చేసేందుకు బాడ్గే వెళ్ళాడు. రివాల్వార్ సంపాదించేందుకు వాగ్దానం చేసిన తన సోదరుడు గోపాల్ గాడ్సే కోసం నాధూరాం వెళ్ళాడు. 17వ తేది ఉదయానికి బాడ్గే, శంకర్‌లు తిరిగి బొంబాయి చేరుకున్నారు. అప్పటికే ఆప్టే, నాధూరాంలు బొంబాయి చేరుకుని వుండాలి. తమ కుట్ర సాగించే ఖర్చుల కోసం కొంత డబ్బు కూడా వసూలు చేశారు. నాధూరాం, ఆప్టేలు 17 మధ్యాహ్నం విమానంలో బయలుదేరి, సాయంకాలానికి ఢిల్లీ చేరారు. ఆనాటి స్థాయిలో కానాట్ సర్కస్‌లో సంపన్న యూరోపియన్ స్టైల్ హోటల్ అయిన మెరీనా హోటల్‌లో బస చేశారు. ఆ రోజు సావర్కర్‌ను కలిశారు. మదన్‌లాల్, కార్‌కరేలు కూడా అదే రోజు మధ్యాహ్నం 12.30ల కల్లా చేరుకున్నారు. హిందూ మహాసభ భవనంలో వసతి దొరక్క షరీఫ్ హోటల్లో బస చేశారు.

19వ తేది సాయంకాలానికి బాడ్గే, శంకర్‌లు ఢిల్లీకి చేరారు. హిందూ మహాసభ భవనంలో బస చేశారు. గోపాల్ గాడ్సే 17 తేది తరువాత ఎప్పుడో ఢిల్లీ చేరుకున్నాడు. అతను 18వ తేది సాయంత్రం వచ్చి 19న అందరినీ కలిశాడనేది మరొక సాక్ష్యం. ఆయన బస హిందూ మహాసభ భవనంలోనే. బాడ్గే, శంకర్, గోపాల్ గాడ్సే, మదన్‌లాల్‌లు ఒక రాత్రి హిందూ మహాసభ భవనంలో వున్నారు. ఆప్టే, బాడ్గే, శంకర్‌లు 20వ తేది ఉదయం బిర్లా భవన్‌కు వెళ్లారు. ప్రార్థనా ప్రాంగణ జాగ్రత్తగా చూచారు. పని వారి నివాస వెనుక పరిశీలించారు. తిరిగి హిందూ మహాసభ భవనం చేరుకున్నారు. భవన్ వెనుక వుండే అడివిలో తాము తెచ్చిన రివాల్వర్లను పేల్చి చూచారు. అవి పని చేయలేదు.

తరువాత మెరినా హోటల్లో నాధూరాం రూములో అంతా కలిశారు. ఆ సాయంకాలం చేయవలసిన దాని పథకం రూపొందించారు. దాని ప్రకారం బిర్లా హౌస్ వెనుక గన్ కాటన్ శ్లాబ్‌ను మదన్‌లాల్ పేలుస్తాడు. జనంలో గందరగోళం ఏర్పడుతుంది. దానిని అవకాశం తీసుకొని బాడ్గే, శంకర్‌లు తాము తెచ్చిన రెండు రివాల్వార్లతో మహాత్మాగాంధీని కొలుస్తారు. వేరొక హేండ్ గ్రెనేడ్ ఆయనపై విసురుతారు. ప్రార్థనా సమయంలో మహాత్ముడు కూర్చునే చోటుకు ఆనుకుని పని వారి ఇండ్లు వున్నాయి. బాడ్గే ఆ యిండ్లలో ఒకదాని కిటికీ నుండి రివాల్వర్ పేల్చి, హేండ్ గ్రెనేడ్ విసరాలి. ప్రార్థనా సమావేశాన్ని ఫొటో తీసేందుకు వచ్చిన ఫొటో గ్రాఫర్‌గా ఆ ఇంటిలో ప్రవేశించాలి. అదే సమయంలో గోపాల్ గాడ్సే, మదన్‌లాల్, కార్‌కరేలు మిగిలిన హాండ్ గ్రెనేడ్‌లు విసరాలి.

ఎవరికి ఒప్పజెప్పిన పనులను వారు చేసేలాగా అందరికీ ఆప్టే, నాథూరాంలు సిగ్నల్స్ ఇస్తారు. ఈ పథకానికి అనుగుణ్యంగా మదన్‌లాల్‌కు ఒక గన్ కాటన్ శ్లాబు, ఒక హాండ్ గ్రెనేడ్ హాండ్ గ్రెనేడ్ యిచ్చారు. కుట్రదారులు మెరినా హోటల్ నుండి బిర్లాహౌస్‌కు బయలుదేరారు. మదన్‌లాల్ కార్‌కరే మొదట బయలుదేరారు. నాథూరాం గాడ్సే తప్ప, మిగతా వారంతా తరువాత టాక్సీలో బయలుదేరారు. నాథూరాం తరువాత వారిని చేరుకుంటాడు. బిర్లా హౌస్ వెనుక గేటు దగ్గర వుండే గోడ దగ్గర గన్ కాటన్ శ్లాబ్ పేల్చాడు. మిగతా వారు వారికిచ్చిన పనులు చేయలేదు. నాథూరాం గాడ్సే, ఆప్టే, గోపాల్ గాడ్సేలు తాము వచ్చిన టాక్సీ ఎక్కి వెంటనే వెళ్ళిపోయారు. మదన్‌లాల్‌ను అక్కడికక్కడే అరెస్టు చేశారు. బాడ్గే, శంకర్, కార్‌కరేలు ఎలాగో తప్పించుకున్నారు.

బొంబాయిలోవుండగా దాదాజీ మహారాజ్, దీక్షిత్ మహారాజ్‌ల నుండి ఒక రివాల్వార్ సంపాదించాలని నాథూరాం, ఆప్టేలు విఫల ప్రయత్నం చేశారు. 27 జనవరిన వారు ఢిల్లీ నుండి గ్వాలియర్‌కు రాత్రి 10.30లకు చేరుకున్నారు. ఆ రాత్రి మరునాడు అక్కడే వున్నారు. డాక్టర్ పరుచూర్‌కు తమ పథకం వివరించారు. ఆయన (తప్పించుకున్న నిందితుడు) దందావతేల సహాయంతో గోయెల్ అనే వారి నుండి ఒక పిస్టల్ సంపాదించారు. ఆ రాత్రి గ్వాలియర్ వదిలి, మరునాడు ఉదయానికి ఢిల్లీ చేరుకున్నారు. కార్‌కరే కూడా వారితో కలిశాడు. ఢిల్లీ ప్రధాన రైల్వే స్టేషన్ విశ్రాంతిగదిలో ఆ రాత్రంతా గడిపారు. మరునాడు, జనవరి 30 సాయంకాలం నాథూరాం మహాత్మునిపై పిస్టల్ పేల్చి చంపేశాడు. ఘటనా స్థలంలోనే అరెస్టు అయినాడు.

ఏడుగురు నిందితులు నేరస్తులుగా ప్రత్యేక జడ్జీ తీర్పు నిచ్చారు. నాథూరాం గాడ్సే, ఆప్టేలకు ఉరిశిక్ష, మిగతావారికి యావజ్జీవ శిక్ష విధించారు. సావర్కర్‌ను విడుదల చేశారు. హైకోర్టుకు జరిగిన అప్పీలులో పరుచూర్, శంకర్‌లను కూడా నిర్దోషులుగా విడుదల చేశారు. మిగతా నిందితుల అప్పీలును నిరాకరించారు. నాథూరాంగాడ్సే, ఆప్టేల ఉరిశిక్షను ఖాయం చేశారు. మిగతా ముగ్గురు శిక్షలూ ఖాయపరచారు.

1949 నవంబరు 15న అంబాల జైలులో నాథూరాం గాడ్సే, ఆప్టేలను ఉరితీశారు. చిట్టచివరకు కార్‌కరే, మదన్‌లాల్‌లను 1964 అక్టోబరు 12న భారత ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విడుదలకు మహారాష్ట్ర ప్రభుత్వం అనుకూలం కాదు. కేంద్ర ప్రభుత్వానికి తన అభిప్రాయం తెలియజేసింది. ఆనాడు కేంద్ర ప్రభుత్వ హోంశాఖ మంత్రి గుల్జారీలాల్‌నందా.

ఇండియన్ పీనల్ కోడ్ 120బి (కుట్ర) 302 (హత్య) సెక్షన్ల క్రింద సావర్కర్ పై కుట్ర చేసినట్లు అభియోగం. ఇతర నిందితులు పీనల్ కోడ్‌తోపాటు ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్, ఎక్స్‌ప్లోజివ్ సబ్ స్టెన్‌సెన్ యాక్ట్‌ల కింద కూడా అభియోగాలు నమోదైనాయి.

## అప్రూవర్

అనేక కుట్రల కేసుల మాదిరి ఈ కేసులోను కుట్రదారులలో ఒకరు నిజంకక్కారు.

సత్యం చెప్తాననే హామీతో క్షమాభిక్ష పొందాడు. మూర్తి ఆత్మాచరణ్ దిగంబర్ బాగ్దేని ప్రశంసించారు. ఆయన 57వ ప్రాసిక్యూషన్ సాక్షి. 1948 జూలై 20 నుండి 30 వరకు సాక్ష్యమిచ్చాడు. ఆ కేసు ప్రింటెడ్ రికార్డులో 80 నుండి 118 పేజిలలో అచ్చు అయివుంది. ఆయన పూనే వాసి. ఆయుధాల, మందుగుండు సామాగ్రి వ్యాపారి. '1947వ సంవత్సరం మధ్య కాలం నుండి తుపాకీ గుండ్లు, బాంబులు, రైఫిళ్ళు, స్టెన్‌గన్‌లు, మొదలైన వాటిని అమ్మేవాడిని....డాగర్లు, కత్తులు, టైగర్ క్లాలు, నకుల్ డస్టర్, పెన్-కత్తులు, గొడ్డళ్ళు మొదలైనవి కూడా అమ్మేవాడు. పుస్తకాలు కూడా అమ్మేవాడిని. 1940 నుండి హిందూ మహాసభ అనేసంస్థను ఎరుగుదును. ప్రతి ఏటా దాని వార్షిక సమావేశానికి హాజరయ్యే వాడు. 'అలా హాజరైనప్పుడు అక్కడ ఆయుధాలు, పుస్తకాలు అమ్మేవాడిని' శస్త్ర భండార్ నడిపేవాడు. ఏ రూపంలో చూచినా కుట్రదారుగా అన్ని పరీక్షలకు సరిపోతాడు. 1944 నుండి సావర్కర్ బాడీ గార్డ్ అప్పాకాసర్ ఆయనకు తెలుసు. 'డాగర్ల విషయంలో అతనితో లావాదేవీలుండేవి' సావర్కర్ కార్యదర్శి గజానంద రావ్ దామ్లే ఆయనకు మరొక పరిచయస్తుడు. 1944-45 లో బాడ్గేను సావర్కర్‌కు పనిచేశారు. 1940-41 గాడ్సేకి అతను తెలుసు. 1947 జూలై ఆగస్టులలో ఆప్టే, కార్‌కరేలతో మొదటి ఆయుధ వ్యాపారం చేశారు. నవంబరులో ఆయుధాలకు గిరాకీ బాగా పెరిగింది. చిట్టచివరకు ఆయుధాలను బొంబాయిలోని మహాసభలో ఇవ్వాలని ఒప్పందం జరిగింది.

1948 జనవరి 14న "సరుకు" అంతటితో బాడ్గే అక్కడికి చేరాడు. ఆ రోజు వాళ్ళు బొంబాయిలో కలుసుకున్నారు. క్షణాల్లో రెండు గన్‌కాటన్ శ్లాబ్‌లు, ఐదు హాండ్ గ్రెనేడ్లు, ఫ్యూజ్ వైర్, మందుగుండు సామాగ్రి మొదలైన వాటిని ఒక కాఖీ గుడ్డ సంచీలో వేసుకొని ఆప్టే గాడ్సే, బాగ్దేలు సావర్కర్ సదన్‌కు వెళ్ళారు. 'సావర్కర్ సదన్ చేరగానే ఆప్టే నన్ను వెలుపల వేచి వుండమన్నాడు. ఆప్టే నా చేతిలో సంచీ తీసుకున్నాడు. ఆ తరువాత ఆప్టే, గాడ్సేలు సావర్కర్ సదన్‌లోపలికి వెళ్ళారు. 5-10 నిముషాల తర్వాత తిరిగి వచ్చారు. తిరిగి వచ్చినప్పుడు ఆప్టే చేతిలో సంచీ వుంది.' వారు తిరిగి మహాసభ ఆఫీసుకు వచ్చారు. తన సాక్ష్యానికి నగిషీలు చెక్కాల్సిన అవసరం బాగ్టేకి లేదని స్పష్టంగా తెలుస్తూనే వుంది.

ఆప్టే కార్‌కర్, మదన్‌లాల్‌లను సంచీతో ఢిల్లీ వెళ్ళమని కోరాడు.

> 'తమతో ఢిల్లీకి రాగలనా అని ఆప్టే నన్ను అడిగాడు. ఢిల్లీలోపనేమిటి అని అతడిని అడిగాను. తాత్యారావ్ (సావర్కర్) గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుహ్రావర్దీలను "అంతం" చేయాలని నిర్ణయించినట్లు, ఆ పనిని తమకు అప్పజెప్పారని చెప్పారు. ఆ పని మీదే తమతో ఢిల్లీ రమ్మని కూడా చెప్పాడు. నా ప్రయాణ ఖర్చులన్నీ తామే భరిస్తామని చెప్పారు. ఢిల్లీకి వెళ్ళేందుకు ఇష్టపడుతున్నానని అయితే ఇంటి వ్యవహారాలకు సంబంధించిన ఏర్పాట్లు చేసేందుకు తిరిగి పూనా వెళ్ళవలసి వున్నందున, తక్షణమే ఢిల్లీ రాలేనని చెప్పాను. తన సోదరుడు గోపాల్ గాడ్సే ఒక రివాల్వర్ సంపాదించే ఏర్పాట్లు చేపట్టాడని,

అతనిని కలిసేందుకు పూనా వెళ్ళాలని నాథూరాం గాడ్సే కూడా అన్నారు. ఆయనను బొంబాయి తీసుకు రావాలని, తమతో ఢిల్లీకి తోడు వచ్చేందుకు అవసరమని పేర్కొన్నారు.

బాగ్డే తమ కదలికలను వివరంగా చెప్పారు. మదన్‌లాల్ వంటి ఇతర తోటి కుట్రదారులతో, సమావేశాల వివరాలను చెప్పారు. సావర్కర్ డబ్బుకు ఏనాడు ఇబ్బంది పడలేదు. గులాబ్ చంద్ హీరాచంద్[25] వంటి ప్రఖ్యాత పరిశ్రామికులు అయనకు విరాళాలు యిచ్చేవారు. స్వాతంత్ర్య యోధులకు భిన్నంగా ఆయన సౌకర్యాలతో జీవితం గడిపాడు. చందాలు వసూలు చేయడం ఇతర కుట్రదారులకు కూడా సులభమైన పనిగానే వుండేది.

జనవరి 17న బాగ్డే బొంబాయి తిరిగి వచ్చి, విక్టోరియా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో గాడ్సే, ఆప్టేలను కలిశారు.

> కొన్ని అడుగులు నడిచే లోపలే, ఢిల్లీ బయలుదేరే ముందు కొంత చందాలు వసూలు చేయాలని ఆప్టే సూచించాడు. ఆప్టే టాక్సీ తెచ్చాడు, మేమంతా అందులో ఎక్కి కూర్చున్నాము. లాల్‌బాగ్ వద్ద గవర్నమెంటు గేటు వద్ద వుండే బాంబే డైయింగ్ హౌస్‌కు వెళ్ళాము. సేత్ మెఘాజి మధురాదాస్‌ను కలిశాము. బాంబే డయింగ్ వర్క్స్ యజమాని ఆయన. ఆయన అంతకుముందు కూడా నాకు తెలుసు. గాడ్సే, ఆప్టేలను ఆయనకు పరిచయం చేశాను. తరువాత వారు ముగ్గురి మధ్య సంభాషణ సాగింది. తరువాత దాదర్‌లో వుండే హిందూ మహాసభ ఆఫీసుకు వెళ్ళాము. శంకర్ కోసం ముగ్గురం అక్కడకు వెళ్ళాము. శంకర్ కూడా కారులో కూర్చున్నాడు. గాడ్సే తాత్యారావ్ చివరి 'దర్శనం' చేసుకునేందుకు వెళ్ళాలని గాడ్సే సూచించాడు. శివాజీ పార్క్ దగ్గర వుండే సావర్కర్ సదన్‌కు బయలుదేరాము. సావర్కర్ ఇల్లు వుండేగొందికి మొగదల వుండే మెయిన్ రోడ్ క్రాసింగ్ వద్ద టాక్సీ నుండి కాలినడకన సావర్కర్ ఇంటి వరకు నడిచాము. సావర్కర్ ఇంటి కాపౌండ్ గోడ వద్ద నిలిచి వుండాలని శంకర్‌కు చెప్పాము.
>
> ఆప్టే, గాడ్సే, నేను ఆ ఇంటి కాపౌండ్‌లో ప్రవేశించాము. గ్రౌండ్ ఫ్లోర్‌లో వుండే రూములో వుండమని ఆప్టే నాకు చెప్పాడు. నాథూరాం గాడ్సే, ఆప్టేలు పైకి వెళ్ళారు. 50-10 నిముషాల తరువాత దిగివచ్చారు. వారి వెనుకనే తాత్యారావ్ కూడా వచ్చారు. "విజయులై తిరిగి రండి" అన్నాడు తాత్యారావ్. యశశ్వి హౌన్ యా అనేవి వాడిన పదాలు. అవి గాడ్సే, ఆప్టేలతో అన్న మాటలు. తరువాత నలుగురం టాక్సీ ఎక్కి, రూయా కాలేజి వైపు బయలుదేరాము. గాంధీజీకి నూరేళ్ళు నిండాయని తాత్యారావ్ జోస్యం చెప్పాడని టాక్సీలో ఆప్టే

25. కీర్-వీర సావర్కర్ - 1966 -పే 477

అన్నాడు. ఆ పని విజయవంతంగా పూర్తి చేయబడుతుందనే విషయంలో కూడా సందేహం లేదు అని కూడా అన్నాడు. శ్రీమంత్ అప్జల్‌పురేకార్ ఇంటికి బయలుదేరాము.

జనవరి 19న జరిగిన ఢిల్లీ ప్రయాణం గురించి వివరాలు, మరునాడు ఉదయం బిర్లా హౌస్ పరిసరాలను అర్థం చేసుకునేందుకు ఆప్టేతో కలిసి సాగిన ప్రయత్నాన్ని వివరించాడు బాడ్గే. అనాటి సాయంత్రం జరిగిన పేలుడు. ఢిల్లీ నుండి పారిపోయి జనవరి 22న పూనా చేరిన వైనం వివరంగా చెప్పాడు. జనవరి 31 ఉదయాన్నే అతనిని అరెస్టు చేశారు. 'ఈ కార్యక్రమం అమలు జరపమని తాత్యారావ్ (సావర్కర్) ఆదేశించినట్లు ఆప్టే నాకు చెప్పాడు. దానిని నేను తాత్యారావ్ ఆదేశంగానే స్వీకరించాను. అందువల్ల అమలు చేసేందుకు కట్టుబడ్డాను. నాకు నాధూరాం గాడ్సే, ఆప్టేలు పరిచయమైనప్పటి నుండి వారేమి చెప్పినా చేసే వాడిని'.

సావర్కర్ ఏడవ ముద్దాయి. కాని ఆయన లాయరే బాడ్గేని మొదట క్రాస్ పరీక్ష చేశాడు. క్రాస్ పరీక్షలో సావర్కర్, అతని రచనలపట్ల హృదయపూర్వక ప్రశంసలు వచ్చాయి.

కాంగ్రెస్ ప్రచురించే ఏ పుస్తకాలు నేను అమ్మలేదు... సావర్కర్ సదన్‌కు అనేకసార్లు వెళ్ళాను. ఆయనను ఒకేసారి కలిశాను.

సరిహద్దు గోడ అవలి నుండి సావర్కర్ ఇంటి తలుపులు, తలుపులు గోడకంటే ఎత్తుగా వున్నందున బాగా కనిపిస్తాయి. గేటు దగ్గర నిలబడిన వాడికి సావర్కర్ ఇంటికి దారితీసే ప్రవేశ ద్వారం చూడలేదు. అది రెండంతస్థుల మేడ. అందులో ఎవరైనా అద్దెకు తీసుకొని నివసిస్తున్నారేమో చెప్పలేను. సావర్కర్ కుటుంబీకులుగాక, మరికొందరు వ్యక్తులు కూడా ఆ ఇంట్లో వుండేవారు. నేను తాత్యారావ్ సావర్కర్‌ను ఇంటి క్రింద అంతస్తులో కలిశాను. ఇంటిలో ప్రవేశించేటప్పుడు, ఇంటి ఎడమవైపు ఏ.ఎస్. భీడే కాపురం వుంటాడనే విషయం నిజమే. దామ్లే ఇంటి ఏ భాగంలో కాపురం వుంటున్నాడో నేను చెప్పలేను. అతను ఎప్పుడూ ఆ యింట్లోనే వుండేవాడు. ప్రవేశ ద్వారానికి ఎదురుగా గదిలేదు. అక్కడ వార్తా పత్రికలు పెట్టిన టేబుల్ వుండేది. రెండు కుర్చీలు వేసి వుండేవి. గోడకు ఒక కొయ్యబల్ల బిగించి వుండేది. ఆ కొయ్యబల్ల మీద టెలిఫోన్ పెట్టి వుండేది. తాత్యారావ్ మొదటి అంతస్తులో కాపురం వుంటాడనేది నిజమే. ఆ రీడింగ్ రూము ప్రజలందరూ వాడుకునేందుకు లేదు.

ఇంకా ఇలా అన్నారు :

భారత స్వాతంత్ర్యోత్సవం జరుపుకున్న 1947 ఆగస్టు 15 నాకు గుర్తు వున్నది. ఆ రోజున తన ఇంటి వద్ద సావర్కర్ హిందూ మహాసభ జెండాను. జాతీయ పతాకాన్ని ఎగురవేశాడు. నా యింట్లో హిందూ మహాసభ జెండాను

ఒక్క దానినే ఎగుర వేశాను. ఆనాడు తాత్యారావ్ సావర్కర్ తప్ప, మరే హిందూ మహాసభ సభ్యుడు గాని ఇంటి వద్ద జాతీయ జెండా ఎగుర వేయగా నేను చూడలేదు. నేను చూచిన హిందూ మహాసభ్యులంతా ఆ రోజు తమ ఇండ్ల వద్ద హిందూ మహాసభ జెండానే ఎగుర వేశారు. బొంబాయి రాష్ట్ర హిందూ మహాసభ, ఆనాడు 'భాగ్వా' మాత్రమే ఎగురవేయాలని తీర్మానించిన మాట వాస్తవమే. వర్కింగ్ కమిటీ తీర్మానానికి భిన్నంగా తాత్యారావ్ సావర్కర్ తన ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగురవేయడాన్ని హిందూ మహాసభికులు నిరసించడం వాస్తవమే. ఆయన ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగురవేయడాన్ని నేను కూడా నిరసించాను. నాథూరాం గాడ్సే, ఆప్టే, కార్‌కరేలు కూడా ఆయన ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగురవేయడాన్ని నిరసించారు.

వారి మధ్య సంబంధాలు సన్నిహితంగానే వున్నట్లు సాక్ష్యం తెలియజేస్తుంది.

1940-41 నుండి దీక్షిత్ మహారాజు తెలుసు. ఆయన మతాధిపతి సనాతన వాది. ఆయన కాంగ్రెస్ వాది జానేమో నేను చెప్పలేను. ఆయన నా దగ్గర ఆయుధాలు కొనేవాడు. కనుక ఆయన ఇంటికి వెళ్లేవాడిని. నా దగ్గర నుండి తీసుకునే ఆయుధాలు ఎందుకని నేను ఏనాడూ ఆయనను ప్రశ్నించలేదు. హిందూ-ముస్లిం ఘర్షణల సమయంలోనే ఆయన నా వద్ద ఆయుధాలు కొనేవాడు. నేను హిందువులకే ఆయుధాలు అమ్మేవాడిని. దీక్షిత్ మహారాజు డాగర్లు, నకుల్ దస్తర్లు, టైగర్ క్లాలు కొనేవారు.

సావర్కర్ తరపున సుదీర్ఘ క్రాస్ పరీక్ష జరిగింది. ఇతరుల తరపున లాయర్లు చాలా కొద్దిగా చేశారు. సావర్కర్ ఇంటికి వెళ్ళినట్లు బాడ్గే సాక్ష్యానికి మద్దతు సాక్ష్యంగా ప్రాసిక్యూషన్ ఇద్దరు సాక్షులు ప్రవేశపెట్టింది. ఒకామె సినిమా నటి మోదక్ (సాక్షి 60) ఆమెను సినిమాల్లో బింబా అనే వారు, జూలై 14న బొంబాయి వెళ్ళే పూనా ఎక్స్‌ప్రెస్‌లో ఆప్టే, గాడ్సేలను కలుసుకుంది. వాళ్ళు దాదర్ స్టేషన్ల దిగగానే ఆమెను తీసుకెళ్ళేందుకు ఆమె సోదరుడు వచ్చాడు. వారిని కూడా శివాజీ పార్క్ వద్ద దింపగలమని చెప్పారు.

మా సోదరుడి ఇల్లు, సావర్కర్ నివాసం ఒకేరోడ్‌లో, రోడ్‌కు ఒకే వైపు వున్నాయి. రెండు ఇండ్ల మధ్య ఖాళీ స్థలం వుంది. దాదర్ స్టేషన్ వైపు నుండి వచ్చి, రోడ్ వైపు మలుపు తిరిగితే, మా సోదరుడు నివసించే ఇల్లు మొదట వస్తుంది. తరువాత సావర్కర్ సదన్ రెండు ఇండ్లు రోడ్‌కు కుడివైపు వుంటాయి. మా సోదరుడు వుండే ఇల్లు దాటి, సావర్కర్ సదన్ ముందు ఆగాము. ఆ ఇద్దరు పెద్ద మనుషులు దిగారు. మేము కొంత ముందుకు వెళ్ళి, కారు మరల్చుకొని, మా సోదరుని ఇంటికి వచ్చాము. ఆ పెద్ద మనుషులు ఇద్దరు సావర్కర్ సదన్ వైపు పోయారు. బొంబాయి మేజిస్ట్రేట్ ఎదురుగా జరిగిన

ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో వారిద్దరినీ గుర్తించాను. నేను వారిని మొదట 1948 జనవరి 14న, తరువాత ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లోనూ చూచాను. ఇప్పుడు కోర్టులో చూస్తున్నాను. ఇతరత్రా ఏ సందర్భంలోనూ వారిని చూడలేదు.

అయితప్ప కోటియన్ మరొక సాక్షి. అతను టాక్సీ డ్రైవర్. అతనే జనవరి 17న గాడ్సే, బాడ్గే, ఆప్టేలను సావర్కర్ సదన్‌కు తీసుకెళ్ళింది. ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో వారిని గుర్తించాడు. కోర్టులో కూడా గుర్తు పట్టాడు. అలాగే బాడ్గే పనివాడు కిష్టయ్య.

టాక్సీని శివాజీ పార్క్‌ను తీసుకెళ్ళమని కోరారు. టాక్సీని రణడే రోడ్ మీదుగా తీసుకెళ్ళాను. శివాజీ పార్క్‌కు దక్షిణం వైపు చేరుకునేలా వెళ్ళాను. శివాజీ పార్క్ దక్షిణం వైపుగల రెండవ రోడ్ చౌరస్తాలో టాక్సీ ఆపాను. నలుగురు పాసింజర్లు అక్కడ టాక్సీ దిగారు. నాకుడి చేతివైపు రోడ్‌లో రెండవ ఇంటి వరకు వెళ్ళడం చూచాను. ఐదు నిముషాలలో తిరిగి టాక్సీ దగ్గరకు వచ్చారు. తరువాత దాదర్ వద్ద వుండే హిందూ కాలనీకి తీసుకెళ్ళమని కోరారు. రూయా కాలేజి దగ్గరకు రాగానే డాక్టర్ మహేష్కర్ దాడీ గురించి ఒక మనిషిని వాకబు చేశారు. ఇరానీ షాపు వరకు వెళితే, దాని వెనుక దాడీ వుందని అతను చెప్పాడు. నేను అక్కడి వరకు టాక్సీ తీసుకెళ్ళాను. వారంతా అక్కడ దిగారు. వారు ఒక భవనంలోకి వెళ్ళి 15 నిముషాలలో తిరిగి వచ్చారు. కుర్లాకు తీసుకెళ్ళమని కోరారు.

ఈ ప్యాసింజర్లను అన్ని ప్రాంతాలలో తిప్పి మంచి ఆదాయం సంపాదించుకున్నట్లు చెప్పాడు.

## సావర్కర్ చెప్పిన తీరు

సావర్కర్‌పట్ల న్యాయంగా వ్యవహరించాలి గదా! అందువల్ల ఈ రెండుసార్లు సందర్శన గురించి ఆయనేమని వాదించాడో వివరంగా ఉల్లేఖించడం అవసరం. జనవరి 14 రాత్రి 9 గంటల సందర్శన గురించి ఆయన :

బాడ్గే నా పేరు ఎక్కడా ప్రస్తావించలేదు. అతను చెప్పిన దాంట్లో మిగిలేదల్లా ఆప్టే, గాడ్సేలు 5 లేక 10 నిముషాల సేపు సావర్కర్ సదన్‌ను సందర్శించారు అనేది మాత్రమే. సావర్కర్ సదన్‌ను సందర్శించడం సావర్కర్‌ను సందర్శించడం కానక్కరలేదు. ఆప్టే, గాడ్సేలకు దామ్‌లే, భీడే, కాసర్‌లు తెలుసు. వారు ఎప్పుడూ కింద అంతస్తులోనే వుంటారు. భీడే, దామ్లేలు అక్కడే కాపురం వుంటున్నారు. ఈ వాస్తవాలను బాడ్గేనే తన సాక్ష్యంలో చెప్పాడు. కాబట్టి తమ స్నేహితులను, హిందూ మహాసభలో తోటి కార్యకర్తలను కలిసేందుకు ఆప్టే, గాడ్సేలు వచ్చి వుండవచ్చు.... లేదా ఫోను చేసేందుకు వచ్చి వుండచ్చు... లేదా రీడింగ్ రూంలో చదువుకుంటున్న ఇతర హిందూ మహాసభ కార్యకర్తలను చూచేందుకు వచ్చి వుండచ్చు. ఇద్దరూ ఐదు, పది నిముషాలలో వెళ్ళిపోయివుండచ్చు.

తిరిగి వచ్చేటప్పుడు సంచీ ఆప్టే చేతులో వుందని బాగ్డే స్పష్టంగానే చెప్పాడు. సంచిలోపల దాచేందుకు ఆప్టే లోపలకు వెళ్ళినట్లు బాగ్డే ఒక్క మాటైనా అనలేదు. ఆనాటి రాత్రి సంచీని దీక్షిత్ మహారాజ్ ఇంట్లో వుంచినట్లు బాగ్డే స్పష్టంగా అంగీకరించాడు.

ఈ విషయాన్ని ఆప్టే, గాడ్సేలు ఇద్దరూ నిరాకరించారు. ఇది రెండవ అంశం. బాగ్డేతో కలిసి సంచీ తీసుకొని సావర్కర్ సదన్‌కు ఎప్పుడూ వెళ్ళలేదని నిరాకరించారు. ఈ ఘటనను రుజువు చేసేందుకు స్వతంత్రమైన మద్దతు సాక్ష్యాన్ని ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టలేదు. ఇది మూడవ విషయం. అందువల్ల 'బాగ్డే–బ్యాగ్' అనే కథకు ఏ మాత్రం సాక్ష్యంగా విలువలేదు.

బాగ్డేతో జనవరి 15న జరిగిందనే ఆప్టే సంభాషణ మరొకరి నుండి విన్న (హియర్ సే) సాక్ష్యం మాత్రమే. గాంధీని చంపాలనే కుట్రపై సావర్కర్ నోటి నుండి బాగ్డే వినలేదు.

ఆప్టే ఈ వాక్యం తనతో అన్నాడని బాగ్డే నిజం చెబుతున్నాడని భావించినా, బాగ్డేకి ఆప్టే నిజం చెప్పాడా అబద్ధం చెప్పాడా అనే ప్రశ్న అలాగే వుంది. ఇది రెండవ విషయం. గాంధీ నెహ్రూ సుహ్రావర్దీలను చంపమని ఆప్టేకి నేను చెప్పాను అనేందుకు సాక్ష్యమేమీ లేదు. తన స్వంత ప్రయోజనాల సాధనకు హిందూ సంఘటనీయుల సహాయం పొందేందుకు సావర్కర్ నైతిక ప్రతిష్టవాడుకునేందుకు ఆప్టేనే స్వయంగా ఈ క్రూరమైన, మోసపూరితమైన అబద్ధం సృష్టించి వుండచ్చు. ఆప్టే ఇలాంటి నీతి బాహ్యమైన ఎత్తులు వేసేవాడని ప్రాసిక్యూషన్ అంటోందిగదా! ఆప్టే హోటల్ వాళ్ళకు, ఇతరులకు తప్పుడు పేర్లు, అడ్రసులు ఇచ్చేవాడు. రహస్యంగా ఆయుధాలు, మందుగుండు సేకరించే వాడు. ఆ పనిని చట్టం అనుమతించదు.

నన్ను గురించిన అలాంటి అసత్యాలు బాడ్గేకి తాము ఏనాడు చెప్పలేదని, ఆ ఆరోపణను ఆప్టే గాడ్సేలు యిద్దరూ నిరాకరించారు. తనను తాను రక్షించుకొని, అప్రూవర్‌గా దయా బిక్ష పొందేందుకు పోలీసు ఒత్తిడితో వారిని ఆనంద పరచేందుకు నన్ను కేసులో ఇరికించేందుకు నిజమో, అసత్యమో కొంత సాక్ష్యం సంపాదించేందుకు ఆతృతతో, తెగించి ప్రయత్నిస్తున్న విషయం అతనికి తెలుసు. ఇది మూడవ అంశం.

నాల్గవ విషయం. నాకు సంబంధించి, ప్రాసిక్యూషన్ దృష్ట్యా, బాగ్డే సాక్ష్యంలో ఈ భాగం మాత్రమే వస్తు విలువగలది. అయితే వాస్తవాంశాల విషయంలో స్వతంత్రమైన, మంచి సాక్ష్యం మద్దతు సాక్ష్యంగా ప్రవేశపెడితే తప్ప, అప్రూవర్ ప్రకటనలను విశ్వనీయంగా భావించేందుకు వీలులేదు. కాని నాకు వ్యతిరేకంగా బాగ్డే చెప్పిన సాక్ష్యానికి మద్దతు తెలిపే విశ్వసనీయమైన, స్వతంత్ర సాక్ష్యాన్ని ప్రాసిక్యూషన్ కోర్టు ముందు ప్రవేశపెట్టలేకపోయింది.

(ఎఫ్) బాగ్డే చెప్పిన ప్రకారం ఆరవ ఘటన 1948 జనవరి 17న జరిగింది. తన సాక్ష్యం పేజి 207 ప్రకారం అతను ఇలా చెప్పాడు. 'గాడ్సే, ఆప్టే, నేను (బాగ్డే) శంకర్‌లు టాక్సీ తీసుకొని బయలుదేరాము. తాత్యారావ్ తుది దర్శనం చేసుకుందామని గాడ్సే అన్నాడు. మేము సావర్కర్ సదన్‌కు పయనమైనాము. శంకర్‌ను కాంపౌండ్ గోడకు వెలుపలే వుండమని కోరాడు. మేము ముగ్గురం సావర్కర్ ఇంట్లో ప్రవేశించాము. క్రింది అంతస్థులోని గదిలో వుండమని ఆప్టే నన్ను కోరాడు. గాడ్సే, ఆప్టేలు మిద్దె మీదికి వెళ్ళారు. ఐదు, పది నిముషాలలో క్రిందికి వచ్చారు. గాడ్సే, ఆప్టేల వెంట వెంటనే తాత్యారావ్ వచ్చారు. "విజయులై తిరిగి రండి' అని తాత్యారావ్ అన్నారు. గాడ్సే, ఆప్టేల నుద్దేశించి ఆ మాటలు తాత్యారావ్ అన్నారు. అప్పుడు మేము నలుగురం సావర్కర్ ఇల్లువదిలి, టాక్సీ ఎక్కి రూయా కాలేజి వైపు వెళ్ళాము. గాంధీజీకి నూరేళ్ళు నిండాయని తాత్యారావ్ అన్నట్లు ఆప్టే టాక్సీలో నాతో అన్నాడు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడుతుందనడంలో సందేహంలేదని కూడా ఆప్టే అన్నాడు'. తరువాత వారంతా అఫ్జల్ పుర్‌కార్ ఇంటికి వెళ్ళాము అని ఇంకా ఏవేవో చెప్పాడు.

1948 జనవరి 17నగాని, ఆ రోజుకు కొంచెం అటు, ఇటుగా ఏనాడుగాని ఆప్టే, గాడ్సేలు నన్ను కలవలేదు. 'విజయులైన తిరిగిరండి' అని నేను వారితో అనలేదు. గాంధీజీకి నూరేళ్ళు నిండాయని ఆప్టేతోగాని, మరెవరితోగాని నేను ఏనాడూ జ్యోతిష్యం చెప్పలేదు. ఈ సందర్భంగా నేను చెప్పదలచిన మొదటి విషయం.

ఈ రాక గురించి బాగ్డే చెప్పింది. నిజమేననుకున్నా, అదే స్పష్టంగా అంగీకరించినట్లు నా యింటి మొదటి అంతస్తు గదిలోనే కూర్చున్నాడు. గాడ్సే, ఆప్టే మాత్రమేపై అంతస్థుకు వచ్చారు. అందువల్ల వారు నన్ను చూడగలిగారో, చూచారో అనే విషయం లేదా మొదటి అంతస్తులోనే నివశించే ఇతర బాడుగకు వుండే వారి కుటుంబంలో ఎవరినైనా కలిసి తిరిగి వెళ్ళిపోయారా అనే విషయం అతనికి తెలిసే అవకాశమేలేదు. ఆప్టే, గాడ్సేలు నన్ను కలిసి, మాట్లాడి వుండినా అతను కింది అంతస్థులో వున్నాడు. మా మధ్య మాటలు జరిగాయని చెబుతున్నది మొదటి అంతస్థులో గనుక అతను ఆ విషయం వినడంగాని, చూడడంగాని సాధ్యం కాదు గనుక, మా మధ్య జరిగిన సంభాషణ ఏ విషయమని బాగ్డే వ్యక్తిగతంగాగాని, ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశమేలేదు. కేవలం ఆప్టే, గాడ్సేలుపై అంతస్థులోకి వెళ్ళారు గనుక, వారు నాతో ఏదో నేరానికి సంబంధించిన కుట్ర విషయమే మాట్లాడి వుంటారని ఆ విషయం దానంతటది అదే నిజమౌతుందని భావించగలగడం. అసంబద్ధమైన విషయం. అలాకాక

వారు ఈ కుట్ర విషయం కాక, మరేదో విషయం మాట్లాడి వుండవచ్చనేది మరింత సంభవమైన విషయం. ఇది నేను చెప్పే రెండో విషయం.

ఆ రోజు బొంబాయిలో ఈ మూల నుండి ఆ మూలకు అనేక ప్రాంతాలలో అనేక పనుల మీద అనేక మందిని కలిసేందుకు అదే టాక్సీలో బాగ్డే, ఆప్టే, గాడ్సేలు ఆ రోజు తిరిగినట్లు ప్రాసిక్యూషన్ సాక్ష్యమే రుజువు చేస్తున్నది. గాంధీజీని చంపే కుట్ర విషయం కాక, కలిసిన వారితో అనేక పనులపై మాట్లాడారు అని కూడా ఆ సాక్ష్యం వివరిస్తున్నది. ఉదాహరణకు వారు అఫ్జల్ పుర్‌కార్ దగ్గరకు వెళ్లి, ఆయనే ప్రాసిక్యూషన్ సాక్షిగా చెప్పిన సాక్ష్యం ప్రకారం, నిజాం పౌర ప్రతిఘటన విషయం మాట్లాడి డబ్బు తీసుకున్నారు. డైయింగ్ వర్క్స్ యజమాని సేత్ చరణ్ దాస్ మొఘూజీని కలిశారు. నిజాం రాష్ట్ర విషయమే మాట్లాడారు. నైజాం రాష్ట్ర ప్రతిఘటనకు డబ్బు తీసుకున్నారు.[26] ఈ మధ్యలో కుర్లా వెళ్లారు. పటివర్ధన్, పటాన్‌కర్, కాలే వంటి వారిని కలిశారు.[27] వారితో మాట్లాడారు. 'డైలీ అగ్రణీ' 'హిందూ రాష్ట్ర ప్రకాషన్' వంటి వాటి కోసం డబ్బు తీసుకున్నారు. వారు కలిసిన విషయం నిజమే అయితే, ఆప్టే, గాడ్సే సావర్కర్‌ను కలిసి వుండచ్చు. వారు హైదరాబాద్ సివిల్ ప్రతిఘటన గురించిగాని, 'డైలీ అగ్ని' గురించిగాని, హిందూ మహాసభ ఇతర కార్యక్రమాల గురించో మాట్లాడి వుండవచ్చు. లేదా ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడి, వెళ్ళి వుండవచ్చు. వారు ఆ రోజంతా ఇతర అందరితోనూ ఈ అంశాల గురించే చర్చించారు. ఎలాంటి కుట్ర గురించి మాట్లాడలేదు. ఈ విషయం ప్రాసిక్యూషన్ సాక్ష్యమే రుజువు చేసింది.

'5, 10 నిముషాలలోనే ఆప్టే, గాడ్సేలు క్రిందికి దిగి వచ్చారు. వారితోటే సావర్కర్ వచ్చాడు. 'విజయవంతులై తిరిగి రండి' అని గాడ్సే. ఆప్టేలతో అన్నాడు' అని చెప్పిన అతని సాక్ష్యం కూడా, అదే కారణంతో రుజువు కాదు. ఇది మూడవ అంశం. ఒక వేళ నేను ఆ వాక్యం అని వుంటానని భావించవలసి వచ్చినా, ఇది వరకే పేర్కొన్న, నైజాం సివిల్ ప్రతిఘటన 'అగ్రణీ' దినపత్రికకు నిధులు వసూలు చేయడం, హిందూ ఆర్థికంగా నాకు ఆసక్తిగల హిందూ రాష్ట్ర ప్రకాషన్ లిమిటెడ్ షేర్లు అమ్మడంవంటి లేదా ఇతర చట్టబద్ధ విషయం గురించో ఆ మాటలు అని వుండవచ్చు. పై అంతస్తులో ఆప్టే, గాడ్సేలు ఏ విషయం మాట్లాడారో బాగ్డేకి తెలియదు, అందువల్ల "విజయవంతులై" మొదలైన నా మాటలు ఏ విషయం మీదనో అతను చెప్పలేదు

26 ప్రాసిక్యూషన్ సాక్షి చంద్రాదాస్ మేఘ్ జీ సాక్ష్యం చదవండి.

27 ప్రాసిక్యూషన్ సాక్షి 86-పేజి 418

'గాంధీజీకి నూరేళ్ళు నిండాయి' అని నేను అన్నట్లు ఆప్టే తనతో టాక్సీలో చెప్పాడని బాగ్డే ఆరోపించిన వాక్యం వినికిడి సాక్ష్యం. అది మాకు ప్రతికూలమైన సాక్ష్యం కాజాలదు. ఎందువల్లంటే నేను ఆప్టేతో అన్నమాటలనేవి ఆప్టే అతనితో అన్నవి. అతను నేరుగా విన్నవి కాదు. ఆ విధంగా నేను ఆప్టేతో అన్నట్లు రుజువు చేసే మద్దతు సాక్ష్యం లేదు. ఇది నాలుగవ పాయింటు.

వారిపై ఆరోపించిన కుట్రను కొనసాగించేందుకు, నా పేరు ప్రజలలో కలిగించే నైతిక ప్రభావాన్ని వాడుకునేందుకు, బాగ్డే అబద్ధమాడి వుండినా, గాడ్సే, ఆప్టేలు అబద్ధమాడి వుండినా ప్రత్యక్షమైన స్వతంత్ర ఆధారంలేకుండా, కుట్ర గురించి తెలియడం, కుట్రలో పాల్గొనడం అనే నేరాలలో ఇరికించలేదు.

అన్నిటినీ మించి బాగ్డేతో తాము ఈ మాటలు అన్న విషయాన్ని ఆప్టే, గాడ్సేలు, ఇద్దరూ నిరాకరించారు. అంతేగాదు 1948 జనవరి 17న జరిగిందని బాగ్డే చెప్పే ఈ ఘటనను ఆప్టే, గాడ్సేలు ఇద్దరూ నిరాకరించారు. ఆనాడు బాగ్డేతోగాని, మరెవరితోనైనా సావర్కర్ సదన్ వెళ్ళలేదని, సావర్కర్‌తో మాట్లాడలేదని స్పష్టం చేశారు. బాగ్డే చెప్పిన కథను ఆప్టే, గాడ్సేలు ఖండించడంతో బాగ్డే ఆరోపణల పునాదులనే కూల్చివేస్తుంది. ఇది ఐదవ అంశం.

ఆప్టే, గాడ్సేలతో కలిసి సావర్కర్ సదన్ సందర్శన సమయంలో కొటియన్ డ్రైవర్‌గా టాక్సీని బాడుగకు తీసుకున్నట్లు బాగ్డే ఆరోపిస్తున్నారు. ఈ టాక్సీ డ్రైవర్ కొటియన్ తన సాక్ష్యంలో ఇలా చెప్పాడు. 'శివాజీ పార్క్ వద్ద టాక్సీతోపాటు నేను ఆగాను నలుగురు ప్రయాణీకులు దిగారు. నాకుడి వైపు రోడ్ మలుపు నుండి రెండవ ఇంటి వరకు వెళ్ళిన విషయం చూచాను. వారు ఐదు నిముషాలలోపు తిరిగి టాక్సీ దగ్గరకు వచ్చారు.' ఈ టాక్సీ డ్రైవర్ సాక్ష్యాన్ని, బాగ్డే సాక్ష్యానికి మద్దతుగా తెచ్చి వుంటే, ఈ ఘటనలో సరిగ్గా గుర్తించలేదు. దాని పేరు అతనికి తెలియదు. ఆ యింట్లో తన ప్యాసింజర్లు ఎవరిని కలవదలచుకున్న వారి విషయం ఒక్కమాట అయినా చెప్పలేదు. వారు వెళ్ళింది సరిగా రెండవ ఇంటికేనని ఖచ్చితంగా' అంటూ ఆమెకు అందక చెప్పాడు. ఆ యింటి వరకు వెళ్ళిందే తాను చూచినట్లు చెప్పాడు. ఆ యింటిలో ప్రవేశించడం చూచినట్లు చెప్పలేదు. మా యింటికి రావడం, మిగతా వివరాల గురించి బాగ్డే చెప్పిన విషయాన్ని సమర్థించడంలో ఈ సాక్ష్యం విఫలమైంది....

## సావర్కర్ వాదన

నా ఆదేశంపట్ల అసాధారణ, నిర్లక్ష్యమైన గౌరవం వుందని బాగ్డే అంటున్నాడు. తన జీవితమే పణంగా పెట్టాడు. ప్రమాదకరమైన కార్యక్రమంపై వెనుకా ముందు లేకుండా ఢిల్లీకి ప్రయాణమైనాడు. అలాంటి వాడు ముందు

నుండి గాంధీపై దాడి చేయకుండా ఎందుకు కాలికి బుద్ధి చెప్పాడు. తనను తాను ఎందుకు దాచుకున్నాడు పారిపోయాడు. అప్పటి నుండి తనను తానే రక్షించుకోవడం గురించే ఆలోచించాను' అని తానే అంగీకరించాడు.

నమ్మకంలేని వ్యక్తిగా బాగ్డేపై దాడి చేశాడు. గాడ్సే, ఆప్టేల విషయంలో కూడా అనేక మంది నేరస్తులు తమ గురువులు, తమ మత మార్గదర్శకులపట్ల అత్యంత గౌరవం కలిగి వుంటారు. ప్రబోధాలను అనుసరిస్తున్నట్లే చెపుతుంటారు. ఆ నేరస్తులు తమ గురువులు ప్రకటించే గౌరవం, చెప్పే విశ్వాస పాత్రను బట్టి, ఆయా గురువుల అనుచరుల నేరాలలో గురువుల అంగీకారం, జోక్యం వుంటాయని నిర్ధారణకు రాగలమా?' అని వారి అంకిత భావంపట్ల ద్వేషం కక్కాడు.

తన ఆత్మరక్షణకు సావర్కర్ వాదనల రుచి, అతని వ్యక్తిత్వపు తళుకు పై మాటల్లో మనకు తెలుస్తాయి. ఈ మాటల ద్వారా సావర్కర్ తన ప్రతిష్టను తానే కూల్చి వేసుకున్నాడు.

> గాంధీజీ, పండిట్ జీలు యిద్దరిపట్ల నాకు వుండే భావాలను తమ దృష్టికి తెచ్చే నా ప్రయత్నం ఎంతో సందర్భోచితమైన విషయం. లండన్‌లో 'ఇండియా హౌస్' వుంది. ప్రఖ్యాత పురుషుడు పండిట్ శ్యామాజీ కృష్ణవర్మ దాని యజమాని దాని నిర్వహణను నాకు అప్పజెప్పారు. నేను ఆ నిర్వహణ నాయకుడిని. 1908లో గాంధీజీ అక్కడ వుండేవారు. మేమిద్దరం స్నేహితులుగా, సహదేశ భక్తులుగా కలిసి వున్నాము. ఆ తరువాత చాలా కాలానికి అయన భార్యతో కలిసి నన్ను నా కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చారు. పాత కామ్రేడ్ షిప్ గుర్తు చేసుకుంటూ, ఆనాటి రాజకీయాలను చర్చించుకుంటూ గంటల కొద్దీ కాలం గడిపాము. ఈ విషయాలన్నీ చెప్పి ఎంతో కాలం క్రితం గాంధీజీతో నాకుగల వ్యక్తిగత, సామాజిక జీవిత సంబంధాలను నేను పేర్కొన బోవడంలేదు. "యంగ్ ఇండియా" లో గాంధీజీ అప్పుడప్పుడూ నన్ను గురించి దయతో రాసిన 'నోట్స్'లను కోర్టు దృష్టితెచ్చి, అమూల్యమైన కోర్టు సమయాన్ని వృధా చేయదలచుకోలేదు. ఎందువల్లంటే ఈ కేసుకు సంబంధించినంత వరకూ, అవి ఏదోనాటి కథలు కొట్టి పారేసే అవకాశం వుంది. మా సిద్ధాంతాలలో మౌలికమైన తేడాలు వున్నాయి. కొన్ని అంశాలపట్ల తేడా, మరికొన్ని అంశాలలో అత్యంత సాన్నిహిత్యం వున్నాయి. అయినా మా మధ్య ఒకరిపట్ల ఒకరికి గౌరవము, వ్యక్తిగత సద్భావము కొనసాగుతూనే వుండేవి.

జనవరి 20న మదన్‌లాల్ చేసిన దాడిని ఖండిస్తూ సావర్కర్ ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు. 1944లో జిన్నాపై జరిగిన హత్యా ప్రయత్నాన్ని ఆయన ఖండించారు. ఇది ప్రత్యేకంగా గమనించదగిన అంశాలు.

బాడ్గే ప్రమాణం చేసి యిచ్చిన సాక్ష్యాన్ని, న్యాయమూర్తి ఆత్మాచరణ్ అత్యంత వివరంగా విశ్లేషించారు.[28] ఈ విషయంలో ఆయన తన తీర్పు 24వ అధ్యాయంలో చేసిన పరిశీలనను వివరంగా పేర్కొనడం అవసరం.

> ఘటన వివరాలు, నిందితుల గుర్తింపు విషయంలో అప్రూవర్ సాక్ష్యానికి. మద్దతు సాక్ష్యం వుండాలనేది ఈనాడు ఆచరణరీత్యా రూల్ ఆఫ్ లా అయింది. నేరపు వివరాలన్నిటా మద్దతు వుండవలసిన అవసరంలేదు. అదే విధంగా శిక్షించేందుకు దానంతట అదే సరిపోయేటంతగాను వుండనవసరంలేదు. ఏ కేసుకు సంబంధించి ఆ కేసు పరిస్థితులపై మద్దతు సాక్ష్యపు స్వభావము, విస్తృతి అవసరాలు ఆధారపడి వుంటాయి. ప్రత్యేకించి ఆరోపించిన నేరస్వభావము, అప్రూవర్ గుణగణాలు, పూర్వాపరాలు, అతని సాక్ష్యానికి ఆపాదించిన అనుమానపు తీవ్రత, అప్రూవర్ సాక్ష్యం యిచ్చిన పరిస్థితులు, నిందితులను తప్పుడు పద్ధతులలో ఇరికించేందుకు అతని ఉద్దేశ్యం వంటి వాటిని పరిగణించాలి.
>
> అప్రూవర్ పరీక్ష, క్రాస్ పరీక్ష 1948 జూలై 20 నుండి 30 వరకు సాగింది. అతనిని దాదాపు ఏడు రోజులపాటు క్రాస్ పరీక్ష చేశారు. అందువల్ల అతని వైఖరి, ప్రవర్తన, సాక్ష్యం ఇచ్చే అతని తీరు వివరంగా పరిశీలించే అవకాశం కలిగింది. వాస్తవాల గురించిన తన కథనాన్ని అతను సూటిగా ఒడిదుడుకులు లేకుండా చెప్పాడు. క్రాస్ పరీక్షను తప్పించుకునే ప్రయత్నంగాని, ఏ ప్రశ్నకైనా కంచె కట్టుకునే ప్రయత్నంగాని చేయలేదు. ఒక విషయం జరగకుండా వుండి వుంటే, అంత దీర్ఘకాలం సాగిన సాక్ష్యంలో ఏ మాత్రం తడబాటు లేకుండా సాక్ష్యం ఇవ్వడం ఎవరికైనా సాధ్యమయ్యే విషయం కాదు. పునాది లేని కథ, కథనం అయివుంటే అంతకాలం, అంత వివరాలతో గుర్తుంచుకోవడం కష్టమైన విషయం.
>
> అప్రూవర్ సాక్ష్యాన్ని మూడు భాగాలుగా సులభంగా విభజించవచ్చు. పూర్తి మద్దతు సాక్ష్యం వున్నది మొదటి భాగం. సాధారణ మద్దతు సాక్ష్యం వున్న భాగం రెండవ గ్రూపు. కొందరు ముద్దాయిలను గుర్తించడంలో తగిన మద్దతు సాక్ష్యంలేని సాక్ష్యం భాగం.
>
> సాక్ష్యంలో పూర్తి మద్దతు లభ్యమైన సాక్ష్యం భాగాలను ముందే చర్చించాను. సాధారణ మద్దతు సాక్ష్యం లభ్యమైన సాక్ష్యం భాగాన్ని ఇప్పుడు

---

28. గాంధీ మర్డర్ ట్రైల్ - రాగూర్ మెమోరియల్ పబ్లికేషన్స్ -న్యూఢిల్లీ 1949 పూర్తి పాఠం ఇందులో వుంది.

చర్చిస్తాను. ఈ నేరం జరిగిన కాలంలో తను ఆయుధాలు, మందుగుండు, ప్రేలుడు పదార్ధాలను అమ్మే వాడినని అప్రూవర్ తన సాక్ష్యంలో చెప్పాడు అప్రూవర్. 9.1.48 విష్ణు కారాకర్, మదన్‌లాల్ కె. సాహ్వాలు మరిద్దరితో కలిసి ప్రేలుడు పదార్థాలను పరీక్షించేందుకు తన ఇంటికి వచ్చారని చెప్పాడు. 10.1.48న తనను హిందూ రాష్ట్ర ఆఫీసుకు పిలిపించారు. నాథూరాం వి. గాడ్సే నారాక్ష్మీన్ డి ఆప్టేలకు రెండు గన్ కాటన్ శ్లాబ్‌లు, ఐదు హాండ్ గ్రెనేడ్‌లు దాదర్‌లో హిందూ మహాసభ ఆఫీస్‌లో 1948 జనవరి 14న సరఫరా చేసేందుకు అంగీకరించినట్లు చెప్పాడు.

విష్ణు ఆర్. కార్‌కరే, మదన్‌లాల్ కె సాహ్వాలతోపాటు 9.1.48న అప్రూవర్ ఇంటికి మరికొందరు కూడా కలిసి వచ్చారంటున్నప్పుడు, అప్రూవర్ సాక్ష్యానికి మద్దతుగా వారిని కనీసం ప్రవేశపెట్టి వుండాల్సింది గదా అనేది డిఫెన్స్ వాదన. వారిని పసిగట్టేందుకు అన్ని విధాలా ప్రయత్నం జరిగింది. అయినా వారు దొరకలేదు అని ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యం చూపుతోంది. వారు సాక్ష్యులుగా కోర్టు ముందుకు వచ్చినా, వారి సాక్ష్యం తోటి కుట్రదారుల సాక్ష్యం కన్నా మించి వుంటుందనే విషయం సందేహాస్పదమే.

మహాత్మాగాంధీని "అంతం" చేయాలని నిర్ణయం జరిగింది గనుక, తమతో ఢిల్లీకి ప్రయాణం కట్టమని తనను నారాయణ్ డి. ఆప్టే దీక్షిత్ జీ మహారాజ్‌గారి దేవాలయ ప్రాంగణంలో కోరినట్లు అప్రూవర్ తన సాక్ష్యంలో చెప్పారు. అలా చేసేందుకు తను అంగీకరించాడు. శంకర్ కిష్టయ్యతో కలిసి ఢిల్లీకి వెళ్ళాడు. మదన్‌లాల్ కె సాహ్వా, గోపాల్ వి గాడ్సేలతో కలిసి హిందూ మహాసభ భవనంలో 19.1.48 నుంచి 20.1.48 వరకు మకాం చేశాడు.

అప్రూవర్ కథకు మద్దత్తు సాక్షిగా, గేట్ కీపర్‌నో, ఆ సేవకుల ఇండ్లలో నివశించే వారెవరినైనా ప్రవేశపెట్టి వుండాలని డిఫెన్స్ వాదన. ఆనాడు వీరు బిర్లా హౌస్ సందర్శనను గేట్-కీపర్‌గాని, అక్కడ నివసించే సేవకులుగాని తీవ్రమైన విషయంగా గమనించకుండా వుండే అవకాశం ఎక్కువ. లక్ష్యంగా పెట్టుకున్న కర్తవ్యం అమలు జరిపే ముందు నారాయణన్ డి ఆప్టే అప్రూవర్‌కు ప్రార్థనా వేదికను, చుట్టు పక్కల ప్రదేశాలను చూపించి వుండి వుండాలనేది సహేతుకంగానే వుంది. అక్కడ పరిస్థితులు ఏమిటో, చేయడానికి వుద్దేశించిదేమిటో చెప్పకుండా, కేవలం గదిలో ప్రవేశించమని అప్రూవర్‌ను కోరి వుండడు.

20.1.48న మెరీనా హోటల్లో గన్ కాటన్ శ్లాబ్‌లకు ప్రీమియర్‌లను తాము బిగించినట్లు అప్రూవర్ తన సాక్ష్యంలో చెప్పారు. హాండ్ గ్రెనేడ్‌లకు

డిటొనేటర్లు బిగించినట్లు, తరువాత పథకాన్ని చర్చించి, "సరుకు" పంచినట్లు చెప్పాడు. ప్రాసిక్యూషన్ తరపున మద్దతు సాక్ష్యంగా ప్రత్యక్ష సాక్ష్యం ప్రవేశపెట్టడం సాధ్యం అయివుండదనేది నిజమే. అయితే ప్రాసిక్యూషన్ తరఫున అత్యంత వెలుగులు చిమ్మే పరోక్షసాక్ష్యం ప్రవేశపెట్టారు. ఆనాడు రూం నెంబరు 40కి మూడు అదనపు 'టీ'లు పంపినట్లు నయనసింగ్ సాక్ష్యం, ఎగ్జిబిట్ పి–17, పి–24 రుజువు చేస్తున్నాయి.

ఆ తరువాత జరిగిన ఘటనల దృష్ట్యా, అంతకు ముందు జరిగిన ఘటనల గురించిన సాక్ష్యాన్ని అంచనా వేయడం అందరికీ బాగా తెలిసిన సూత్రం. తరువాత జరిగిన ఘటనలు, అంతకు ముందు జరిగినట్లు అప్రూవర్ చెప్పినట్లు ముందు జరిగిన ఘటనలతో సరిపోవడమే కాదు, ఇతర స్వతంత్ర మద్దతు సాక్ష్యంతో బలం చేకూరింది. అందువల్ల సాధారణ రూపంలోనే మద్దతు సాక్ష్యం సమర్థించిన అప్రూవర్ సాక్ష్యంపై విశ్వాసం వుంచకపోయేందు కారణం లేదు.

కొందరు ముద్దాయిలను వినాయక్ డి సావర్కర్ గుర్తించడం విషయంలో మద్దతు సాక్ష్యంలేని అప్రూవర్ సాక్ష్యాన్ని ఇప్పుడు పరిశీలిస్తాను.

14.1.1948న దాదర్‌లో వుండే హిందూ మహాసభ కార్యాలయం నుండి నాథూరాం గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలు 'సరుకు' దాచేందుకు ఏర్పాట్లు చేయాలంటూ తనను సావర్కర్ సదన్‌కు తీసుకెళ్ళారని అప్రూవర్ తన సాక్ష్యంలో చెప్పారు. "సరుకు" వుంచిన సంచీ తన వద్ద వుంది. సావర్కర్ సదన్ ముందు తనను నిలబెట్టి నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలు లోపలకు వెళ్లారు. నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలు ఐదు, పది నిముషాల తరువాత 'సరుకు' వున్న సంచీతో తిరిగి వచ్చారు.

15.1.1948న దీక్షిత్ మహారాజ్ దేవాలయ ప్రాంగణంలో, గాంధీజీని 'అంతం' చేయాలని తాత్యారావ్ సావర్కర్ నిర్ణయించినట్లు నారాయణ్ డి ఆప్టే తనతో చెప్పినట్లు అప్రూవర్ తరువాత తన సాక్ష్యంలో చెప్పాడు. ఆ పని తమకు అప్పజెప్పారని చెప్పినట్లు కూడా చెప్పారు. 17.1.1948న నాథూరాం వి గాడ్సే అందరూ కలిసి వెళ్లి, తాత్యారావ్ సావర్కర్ చివరి 'దర్శనం' చేసుకోవాలని సూచించినట్లు చెప్పాడు. తరువాత వారు సావర్కర్ సదన్‌కు బయలుదేరారు. క్రింది అంతస్తు గదిలో వుండమని తనకు నారాయణన్ డి ఆప్టే చెప్పాడు. నాథూరాం వి గాడ్సే నారాయణన్ డి ఆప్టేలు మొదటి అంతస్తుకు వెళ్ళి, ఐదు, పది నిముషాలలో క్రిందికి వచ్చారు. వారి వెంబడే తాత్యారావ్ సావర్కర్ కూడా వచ్చారు. 'విజయులై తిరిగి రండి' అని తాత్యారావ్ సావర్కర్

నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలతో అన్నాడు.

సావర్కర్ సదన్ నుండి తిరిగి వచ్చే దారిలో 'గాంధీజికి నూరేళ్ళు నిండాయి. తమ కర్తవ్యం జయప్రదంగా ముగించబడుతుంది' అని నారాయణ్ డి ఆప్టే అన్నాడు.

వినాయక డి సావర్కర్‌కు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ కేసు కేవలం అప్రూవర్, అప్రూవర్ ఒక్కడి సాక్ష్యంపైనే ఆధారపడి వుంది. శాంతాబాయ్ బి మోదక్, అయిటప్ప కె. కొటియన్‌ల సాక్ష్యం అప్రూవర్ సాక్ష్యానికి కొంత మేరకు మద్దతు సాక్ష్యంగా నిలుస్తుందని ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

14.1.1948న నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలు సావర్కర్ సదన్ ముందు కారు దిగినట్లు కుమారి శాంతాబాయ్ బి మోదక్ సాక్ష్యం వుంది. అయితే ఆ సాక్ష్యం వారిద్దరూ సావర్కర్ సదన్ ముందు సావర్కర్‌ను కలిసేందుకే దిగారని రుజువు చేయదు. కేసులో నమోదైన సాక్ష్యాలను గురించి సావర్కర్ సదన్‌లో వినాయక్. డి సావర్కర్ మాత్రమేగాక, ఏ.ఎస్. భీడే, గజానన్ డామ్లేలు కూడా కాపురముంటున్నారు. 17.1.1948న అప్రూవర్, నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలు శివాజీ పార్క్ వద్ద కారు దిగినట్లు అయిటప్ప కె. కొటియన్ సాక్ష్యం కూడా వుంది. ఇందులో సందేహంలేదు.

అయితే నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలతో వినాయక్ డి సావర్కర్ అన్నట్లుగా అప్రూవర్ విన్నట్లు చెప్పే కథక ఈ సాక్ష్యం మద్దతు తెలిపేది కాదు. నాథూరాం వి గాడ్సే, నారాయణన్ డి ఆప్టేలతో వినాయక్ డి సావర్కర్ "విజయులై తిరిగి రండి" అన్నట్లు తాను విన్నానని అప్రూవర్ చెప్పాడు.

మేడ మీద నాథూరాం వి గాడ్సే, నారాయణన్ డి ఆప్టే, వినాయక్ డి. సావర్కర్‌ల మధ్య ఏ సంభాషణ జరిగిందో రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యమేదీ కోర్టు ముందు లేదు. అందువల్ల అప్రూవర్ ముందు వినాయక్ వి. గాడ్సే వారిద్దరిని వుద్దేశించి అన్నమాటలు మహాత్మాగాంధీ ప్రాణం తీసేందుకు జరిగిన కుట్రకు సంబంధించి అన్నమాటలు అని భావించేందుకు ఏమి కారణం కనిపించడంలేదు.

అందువల్ల అప్రూవర్ కథపై ఆధారపడి ఏ నిర్ణయానికైనా రావడం క్షేమకరమైన విషయంకాదు.

## బయటబడ్డ సావర్కర్

సాక్ష్యం పరిస్థితిని బట్టి చూస్తే జడ్జిగారి విశ్లేషణ సహేతుకమైందే. ఆయన బాగ్డే విశ్వసనీయుడైన సాక్షి అని ఆయన పేర్కొన్నారు. అయితే మద్దతు సాక్ష్యం లేని బాగ్డే

సాక్ష్యంపై ఆధారపడి సావర్కర్‌ను శిక్షించడం 'క్షేమకరమైన విషయం కాదని ఆయన భావించారు. అయితే ఏడు పేజీల అనంతరం 25వ అధ్యాయంలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలను చూద్దాం. అందులో నేరంలో ఒక్కొక్కరి బాధ్యతను విడివిడిగా పరిశీలించారు. ఆ భాగాన్ని చూస్తే ఎవరూ ప్రశ్నించని బాడ్గే విశ్వసనీయతపట్ల ఆయన పరిశీలనను ఆయనే ఖండించారని స్పష్టమౌతోంది. అతని సాక్ష్యం సావర్కర్‌ను రోత బట్టించింది. అయితే సాక్ష్యానికి సంబంధించిన చట్టం దృష్ట్యా ఆయనను జైలుకు పంపడం "క్షేమకరమైన విషయం కాదు' అనే అన్నారు. అయితే సావర్కర్ పాత్ర చర్చించే సమయంలో జడ్జి ఇలా అన్నారు :

> ఏదైనా 'కుట్ర' జరిగి వుంటే అందులో తనకు ఏమీ పాత్రలేదని, నాథూరాం వి గాడ్సే, నారాయణ్ డి ఆప్టేలపై తనకు ఎలాంటి అజమాయిషీ లేదని తన ప్రకటనలో వినాయక్ డి సావర్కర్ అన్నారు. వినాయక్ డి సావర్కర్ పై ప్రాసిక్యూషన్ కేసు, అప్రూవర్ సాక్ష్యం మీద మాత్రమే ఆధారపడి వున్న విషయంపైనే పేర్కొన్నాను. వినాయక్ డి సావర్కర్‌ను వ్యతిరేకంగా అప్రూవర్ సాక్ష్యంపై ఆధారపడి నిర్ణయాలకు రావడం 'క్షేమకరమైన విషయం కాదని' ముందే పేర్కొనాను. అందువల్ల 20.1.1948, 30.1.1948 తేదీలలో ఢిల్లీలో జరిగిన దాంట్లో వినాయక్ డి సావర్కర్ హస్తం వుందని భావించేందుకు ఎలాంటి కారణం లేదు.

అయితే ఈ కేసులో వివరణకు పునాది అయిన విషయాలకు, వాటి నుండి వచ్చిన నిర్ధారణలకు సంబంధంలేదు.

పై పేరాలో క్రిందగీతలున్న వాక్యం కేవలం ఒక అభిప్రాయం మాత్రమే. (ప్యూర్ అబిటెర్) 1948 జనవరి 20, 30 తేదీలలో ఢిల్లీలో జరిగిన దాంట్లో సావర్కర్ 'హస్తం' ఖచ్చితంగా వుందని బాడ్గే సాక్ష్యం చూపుతోంది. అతని సాక్ష్యం విశ్వసనీయతలేనిది కాదు. అయితే దానికి మద్దతు సాక్ష్యం లేదు. (జడ్జి) అభిప్రాయం అనవసరమైంది. బాడ్గే విశ్వసనీయతపట్ల జడ్జిగారి అభిప్రాయాలకు భిన్నంగా వున్నాయి.

> మొరార్జీ దేశాయి ఈ కేసులో సాక్ష్యమిచ్చారు. ఆ సందర్భంగా జరిగిన ఒక సంఘటనను ఇక్కడ పేర్కొనడం సందర్భశుద్ధిగా వుంటుంది. అంతకు ముందు రోజున జడ్జి ఆత్మాచరణ్ ముందు ప్రధాన ప్రాసిక్యూషన్ లాయర్ సి.కె. దఫ్తరి ఒక అర్జీ దాఖలు చేశారు. దాని పూర్తి పాఠాన్ని 1948 సెప్టెంబరు 1 తేదీ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక ప్రకటించింది. సావర్కర్‌కు సంబంధించిన భాగం ఇలా వుంది:
>
> గౌరవనీయ మొరార్జీ దేశాయ్‌ని క్రాస్ పరీక్ష చేసేటప్పుడు, ఏడవ ముద్దాయి (వి.డి. సావర్కర్) లాయర్ ఈ క్రింది ప్రశ్న వేశారు. సావర్కర్‌కు వ్యతిరేకంగా కొన్ని చర్యలు చేపట్టమని ఆదేశించేందుకు ప్రొఫెసర్ జైన్ స్టేట్‌మెంట్

రాక, సావర్కర్ గురించి మరేదైనా సమాచారం వుందా?'

సాక్షి ఈ ప్రశ్నకు ఇలా సమాధానం యిచ్చారు. 'నేను అన్ని వాస్తవాలు చెప్పనా? సమాధానం యిచ్చేందుకు నేను సిద్ధం. ఆ విషయం అతనే (సావర్కర్) నిర్ణయించుకోవాలి. ఏడవ ముద్దాయి లాయర్ తరువాత తను ఆ ప్రశ్నను వదులుకుంటున్నట్లు చెప్పారు. ఆ ప్రశ్న, సమాధానం, లాయర్ ప్రకటనను రికార్డు చేయాలని రికార్డు చేయాలని కోరింది. మీరు అందుకు నిరాకరించారు. ప్రశ్న, సమాధానం, ఏడవ ముద్దాయి లాయర్ ప్రకటన రికార్డులో ఎక్కించాలని ప్రార్థిస్తున్నాము.

సావర్కర్ మరణించిన ఒకటి, రెండు సంవత్సరాల అనంతరం ఆయన సహాయకులు కపూర్ కమిషన్ ముందు సాక్ష్యమిచ్చారు. బాగ్డే సాక్ష్యానికి ఎంతో మద్దతు సాక్ష్యం సమకూర్చారు. కమిషన్ రిపోర్టులో ఇలా పేర్కొన్నారు :

వి.డి. సావర్కర్ బాడీగార్డ్ అప్పా రామచంద్రకాసార్ ప్రకటనను 1948 మార్చి 4న బొంబాయి పోలీసులు రికార్డు చేశారు. ఆ ప్రకటన ప్రకారమే ఆప్టే, గాడ్సేలు సావర్కర్‌ను తరచూ కలిసేవారు. ఆర్‌కరే సహితం అప్పుడప్పుడూ కలిసేవాడు... 1947 ఆగస్టులో సావర్కర్ ఒక మీటింగ్ కోసం పూనా వెళ్ళినప్పుడు గాడ్సే, ఆప్టేలు నిరంతరం సావర్కర్‌తో వుండేవారు. హిందూ మహాసభ భవిష్యత్ విధానం గురించి ఆయనతో చర్చించేవారు. తన వయస్సు వుడిగిపోతున్న దృష్ట్యా, భవిష్యత్ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆయన వారిని కోరాడు. 1947 ఆగస్టు ప్రారంభంలో 5 లేక 6 తేదీన ఢిల్లీలో అఖిల భారత హిందూ సదస్సు జరిగింది. సావర్కర్, గాడ్సే, ఆప్టేలు కలిసే విమాన ప్రయాణం చేశారు. సదస్సులో కాంగ్రెస్ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఆగస్టు 11న సావర్కర్, గాడ్సే, ఆప్టేలంతా కలిసే విమానంలో బొంబాయి తిరిగి వచ్చారు.... జనవరి 13, 14లకు వెనకా ముందుగా కార్‌కరే ఒక పంజాబీ యువకునితో సావర్కర్ వద్దకు వచ్చాడు. వారు 15, 20 నిముషాలపాటు సావర్కర్‌తో మంతనాలాడారు. 15, 16లకు అటు, ఇటుగా ఆప్టే, గాడ్సేలు సావర్కర్‌ను రాత్రి 9.30లకు సావర్కర్‌తో భేటీ అయినారు. సుమారు ఒక వారం తరువాత, జనవరి 23, 24 తేదీలలో కావచ్చు, ఆప్టే, గాడ్సేలు తిరిగి సావర్కర్ వద్దకు వచ్చారు. రాత్రి 10, 10.30ల సమయంలో సుమారు అరగంటసేపు మాట్లాడారు.

1948 మార్చి 4న సావర్కర్ కార్యదర్శి గజానన్ విష్ణు దామ్లేని కూడా బొంబాయి పోలీసులు విచారించారు. 'అగ్రణి'కి చెందిన ఎన్.డి. ఆప్టేని తాను గత నాలుగు సంవత్సరాలుగా ఎరుగుదనని అతను చెప్పాడు. ఆప్టే అహమ్మద్‌నగర్‌లో ఒక రైఫిల్ క్లబ్ ప్రారంభించాడు. యుద్ధ సమయంలో గౌరవ

రిక్రూటింగ్ ఆఫీసర్ కూడా. సావర్కర్ ఇంటికి సావర్కర్ తరచు వచ్చేవాడు. అప్పుడప్పుడు గాడ్సేతో కలిసి వచ్చేవాడు. అగ్రణీని నుండి ప్రభుత్వం సెక్యూరిటీ కోరినప్పుడు ఆ పత్రిక కోసం సావర్కర్ గాడ్సే, ఆప్టేలకు పది హేనువేల రూపాయలు అప్పుయిచ్చాడు. ఆ పేపరు నిలిపివేసి, హిందూ రాష్ట్ర అనే పేపరును ప్రారంభించారు. సావర్కర్ దానికి ఒక డైరెక్టర, ఆప్టే, గాడ్సేలు మేనేజింగ్ ఏజంట్లు. అహమ్మద్ నగర్‌లో హిందూ మహాసభ కార్యకర్త వి.ఆర్. కార్‌కరేని తనకు దాదాపు మూడేళ్ళుగా తెలుసు. అప్పుడప్పుడూ సావర్కర్‌ను చూచేందుకు వచ్చేవాడు. బాగ్డేని కూడా తను మూడేళ్ళుగా ఎరుగును. అతను సహితం సావర్కర్ వద్దకు వచ్చేవాడు.

1948 జనవరి మొదటి వారంలో కార్‌కరే, ఒక పంజాబీ కాందిశీక బాలుడితో కలిసి సావర్కర్‌ను చూచేందుకు వచ్చాడు. సావర్కర్‌తో అరగంట లేదా 45 నిముషాలు సావర్కర్‌తో మంతనాలాడారు. వారిద్దరూ మరెప్పుడూ సావర్కర్‌ను కలిసేందుకు రాలేదు. 1948 జనవరి మధ్యలో రాత్రి బాగా ప్రొద్దుపోయాక ఆప్టే, గాడ్సేలు సావర్కర్‌ను కలిసేందుకు వచ్చారు. ఈ ఇద్దరు సాక్ష్యుల వాఙ్మూలం ప్రకారం ఆప్టే, గాడ్సేలు సావర్కర్‌ను తరచూ కలిసేవారు. కాన్ఫరెన్సులు, ప్రతి మీటింగ్‌లోనూ వారుసావర్కర్‌తో వుండే వారూ.... కార్‌కరే సహితం సావర్మార్‌కు మంచి పరిచయస్థుడు. తరచూ ఆయనను కలిసేవాడు. బాగ్డే కూడా సావర్కర్‌కు మంచి పరిచయస్థుడు. తరచూ ఆయనను కలిసేవాడు. బాగ్డే కూడా సావర్కర్‌ను చూచేవాడు. డాక్టర్ పరుచూర్ సహితం ఆయనను కలిసేవాడు. మహాత్మాగాంధీ హత్యలో ఆ తరువాత పాలు పంచుకున్న వారంతా, ఏదో ఒక సమయంలో సావర్కర్ సదన్‌లో సమావేశమయ్యేవారు. అప్పుడప్పుడూ సావర్కర్‌తో సుదీర్ఘ ఇంటర్వ్యూలు చేసేవారు. ఈ విషయంపై వివరణ తెలియజేస్తుంది. కార్‌కరే, మదన్‌లాల్‌లు ఢిల్లీ వెళ్ళే ముందు సావర్కర్‌ను కలిశారు. బాంబు విసిరే ముందు, హత్య జరిగే ముందు ఆప్టే, గాడ్సేలు ఆయనను కలిశారు. ప్రతి సందర్భంలోనూ ఎక్కువ సేపు మంతనాలు జరిగేవి. ఇది ప్రత్యేకంగా గమనించవలసిన విషయం.

1946, 1947, 1948 పంవత్సరాలలో వివిధ ప్రదేశాలలో జరిగిన బహిరంగ సభలలో గాడ్సే, ఆప్టేలు ఆయనతో వుండే వారనే విషయం ప్రత్యేకంగా గమనించదిగింది.

వారు గనుక కోర్టులో సాక్ష్యం చెప్పివుంటే సావర్కర్‌కు శిక్షపడేది. 1948 జనవరి 14, 17లలో గాడ్సే, ఆప్టేలు సావర్కర్‌ను కలిసిన విషయంలో ఎలాంటి సందేహంలేదు. జనవరి 23, 24లలో అంటే బాంబు ఘటన అనంతరం, వారిద్దరూ సావర్కర్‌ను కలిసినట్లు సావర్కర్ బాడీ గార్డ్ ఏ.ఆర్. కాసర్ కపూర్ కమిషన్ ముందు చెప్పారు. 'జనవరి మధ్యలో

గాడ్సే, ఆప్టేలు సావర్కర్‌ను చూచారు ఆయన తోటలో ఆయనతో కలిసి కూర్చున్నారు'.[29]

జస్టిస్ కపూర్ రాసింది అత్యంత స్పష్టంగా వుంది. నగర్ వాలాకు అందుబాటులో వున్న సమాచారాన్ని అంతా పేర్కొని, 'ఈ వాస్తవాలను కలిపి చూస్తే సావర్కర్, అతని గ్రూపు హత్యకు కుట్ర పన్నారనే సిద్ధాంతం తప్ప, ఇతర సిద్ధాంతాలన్నిటినీ నాశనం చేస్తాయి' ఈ గ్రూపు గాంధీని కిడ్నాప్ చేయాలని మాత్రమే కోరుతోందనే తప్పు సమాచారంతో నగర్‌వాలా తప్పుదోవ పట్టాడు.[30]

'సావర్కర్ ఈ కుట్ర వెనుకదన్నుగా వున్నాడు. జబ్బు నటిస్తున్నాడు'[31] అని నగర్‌వాలా తనక్రైం రిపోర్టు ఒకటిలో వివరించాడు. గాంధీజీ హత్య జరిగిన మరునాడు 1948 జనవరి 31న నగర్‌వాలా ఒక వుత్తరం రాశాడు. 'ఢిల్లీ ప్రయాణానికి ముందు' గాడ్సే, ఆప్టేలు సావర్కర్‌తో 40 నిమిషాలపాటు కలశారని రాశారు. కాసార్, డాల్మియాలు తనకు వెల్లడించిన విషయాలు ఇందుకు ఆధారం. ' వారిద్దరికీ సావర్కర్ ఇంటికి వెళ్ళేందుకు ఏ మాత్రం అవధులు లేవు'[32] ఒక్క ముక్కలో చెప్పాలంటే, గాడ్సే, ఆప్టేలు తమ జనవరి 14, 17 తేదీలలో జరిగిన సమావేశాలు కాక, బాగ్డే లేకుండా సావర్కర్‌ను మరొకసారి కలిశారు.

ఇక మహాసభ – ఆర్.ఎస్.ఎస్. సాన్నిహిత్యం. 'వారిద్దరు కలిసి పని చేస్తున్నారు' అని మొరార్జీ దేశాయ్ సాక్ష్యమిచ్చారు.[33] 'అనేక మంది ఆర్.ఎస్.ఎస్. సభ్యులు, హిందూ మహాసభ సభ్యులు' అని న్యాయమూర్తి కపూర్ కనుగొన్నారు.[34] '4(ఎ) భారతదేశంలో ఆర్.ఎస్.ఎస్. అత్యంత గట్టి నిర్మాణం గల మిలిటెంట్ హిందూ సంస్థ. ఆ సంస్థ హిందూ మహాసభ అనుబంధ సంఘం కాదు. అయితే ఆ సంస్థలో ప్రముఖులు, కార్యకర్తలు హిందూ మహాసభ సిద్ధాంత ప్రచారకులు, సభ్యులు'[35] అనేది ఆయన నిర్ధారణలలో ఒకటి.

కపూర్ కమిషన్‌ను ఎందుకు ఏర్పాటు చేశారు? దీనదయాళ్ ఉపాధ్యాయ హత్య కేసులో ఇద్దరు నిందితులను నిర్దోషులుగా ప్రకటించారు. అప్పుడు ఆయన హత్య విషయంలో చంద్రచూడ్ కమిషన్ నియమించారు. ఆ కమిషన్ నియామకానికి దారి తీసిన కారణాలే కపూర్ కమిషన్ నియామకానికి కారణం. 1964 ఏప్రిల్ 11న పూనాలో ఒక సభ జరిగింది. గోపాల్ గాడ్సేని జైలు నుండి విడుల చేయగానే, ఆయనను సన్మానించేందుకు ఏర్పాటైన సభ అది. గాంధీజీని హత్య చేయాలనే తన పథకం గురించి నాథూరాం గాడ్సే బాగోగులు

---

29 కపూర్ రిపోర్ట్ పార్ట్-2 పే 300 పేరాలు 25 92 ; 25 93

30. అదే పుస్తకం-పేజి 303 పేరా 25 106

31. అదే పుస్తకం – పే 305 పేరా 25 113

32. అదే పుస్తకం – పార్ట్-1 పేజి 36 పేర 3.58

33. అదే పుస్తకం – పేజి 54 – పేరా 19.18

34 అదే పుస్తకం -పేజి 59 పేరా 19.45

35 కపూర్ రిపోర్ట్ పార్ట్-2-పేజి 74

తనతో చర్చించే వాడని, ఆ సభలో ప్రసంగించిన 'కేసరి' పత్రిక మాజీ సంపాదకుడు జి.వి. కేట్‌కర్ అన్నారు. జనవరి 20 బాంబు ప్రేలుడు తరువాత 'వారి భవిష్యత్ పధకం గురించి' బాడ్గే తనకు చెప్పాడు. ఆశించిన విధంగానే ఇది పార్లమెంటులో గందరగోళానికి దారి తీసింది. 1965 మార్చి 22న విచారణ కమిషన్ నియమించారు. కేట్‌కర్‌కుగాని, మరెవరికైనాగాని, ఈ నేరం గురించి ముందుగా తెలిసిన వారు ఎవరైనా వున్నారా, వుండి వుంటే ఆ సమాచారం ప్రభుత్వానికి అందించారా, అంది వుంటే ఏ చర్య తీసుకున్నారు? అనే విషయాలను కనుగొనేందుకు ఈ కమిషన్‌ను నియమించారు.

కోర్టుకు అందుబాటులోలేని, ఆత్మాచరణ్ ముందు సమర్పించని అపారమైన విషయాలు కమిషన్ ముందుకు వచ్చాయి.

క్రిమినల్ విచారణకు, విచారణ కమిషన్ విచారణకు మధ్యగల తేడాను చంద్రచూడ్ తన నివేదికలో ఎంతో బాగా వివరించారు.

> సెషన్స్ విచారణ కన్నా, ఈ విచారణకుగల అవకాశాలు విస్తృతమైనవి. సెషన్స్ కోర్టు విచారణలో నేరం చేశారని ఆరోపించబడి, తన ముందు ముద్దాయిలుగా వున్నవారు ఆ నేరం చేశారా లేదా అనేదే విచారణాంశం. నేను హత్య ఎందుకు జరిగిందో కూడా నిర్ధారించాలి. సెషన్స్ కోర్టు విచారణాంశం మించిన విస్తృత అంశాలు వుంటాయి.... అంతకు మించిన విచారణ అవసరంలేదు. అందువల్లనే 'క్రిమినల్ విచారణ ఒక ఘటన సత్యా, సత్యాల గురించిన విచారణ కాదు.' అని జడ్జి పేర్కొన్నారు. నా విచారణ క్రిమినల్ కోర్టు విచారించలేని విషయాలను విచారిస్తుంది. నేను నిజమేమిటో విచారించవచ్చు[36]

జడ్జి ఆత్మాచరణ్ కనుగొనలేని నిజాన్ని న్యాయమూర్తి జీవన్‌లాల్ కపూర్ కనుగొన్నారు. అలా నిజం కనుక్కునే క్రమంలో గతంలో జరిగిన నేరాల వెనుక దాగి వుండే ఒక పద్ధతిని ఆయన బట్టబయలు చేశారు. అందుకు 1909లో కర్జన్ వైలీ హత్యను, 1909 జాక్సన్ హత్యను, 1931లో హాట్ సన్ హత్యను, 1948 గాంధీజీ హత్యల అడుగున దాగిన పద్ధతులను బహిర్గతం చేశారు (ఈ కేసులన్నింటిలో సావర్కర్ అనుమానితుడు) – 'అండమాన్ దీవులు సావర్కర్‌కు ఒక గుణపాఠం నేర్పాయి. హంతకులతో తనకుగల సంబంధాన్ని అత్యంత జాగ్రత్తగా దాచి వుండేవాడు. అందువల్ల పోలీసు అతనికి వ్యతిరేకంగా ఒక కేసు తయారుచేయగలిగే వారు కాదు'[37] అని కోలిన్, లేపియర్‌లు రాశారు. 'కనీసం మూడు రాజకీయ హత్యలను ఆయన అదృశ్య హస్తాలతో నడిపేంత మొండివాడు (సావర్కర్)'.[38]

---

36. చంద్రచూడ్ రిపోర్ట్ –పేజి 7-8
37 కోలిన్స్ – లేపియర్ – ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్ – పే 362
38. అదే పుస్తకం –పేజి 453

1948లో సావర్కర్ చట్టం కౌగిలి నుండి తప్పించుకున్నాడు. 1969లో న్యాయమూర్తి కపూర్ వల్లభాయ్‌పటేల్ అభిప్రాయాలను బలపరచారు. ఎంతో కాలంగా అనుసరించే పద్ధతి ప్రకారమే ఈ హత్య కేసులోనూ తన పాత్రను దాచాడు. విచారణ జరిగి జైలు శిక్ష, వ్యక్తిగత నష్టాల భయం పట్టుకోగానే, సాష్టాంగపడి క్షమాపణ చెప్పాడు. అత్యంత హేయమైన పూచీకత్తుకు సిద్ధపడ్డాడు. 1911లో ఆయన జీవితంలో ప్రారంభమై 1950 వరకు కొనసాగుతున్న ఇదీ కూడా ఆయన జీవన విధానపు పద్ధతే.

# 6. అనంతరం

**గాం**ధీజీ హత్యానంతర స్థితి నేటికీ కొనసాగుతూనే వుంది.

హిందూత్వ ప్రచార సమరంలో భాగంగా సావర్కర్ అనుచరులు 1992 డిసెంబరు 6న బాబ్రీమసీదు కూల్చేశారు. ఆ నేరాన్ని ఎంతోమంది మహాత్ముని హత్యతో పోల్చారు. ఈ రెండు నేరాలకు సంఘ్ పరివార్ వినపడీ వినపడకుండా విచారం వ్యక్తం చేసింది. నేరాల ఖండనలేదు. 'సావర్కర్ అరెస్టు మూలంగా జమ్మూలో హర్తాళ్ జరిగినట్లు తెలిసింది. నేను ఎంతో బాధపడ్డాను. గాంధీజీ హింతకులపట్ల ఒకరకమైన సానుభూతిని అది వ్యక్తం చేస్తుంది'[1] శ్యాంప్రసాద్ ముఖర్జీ సావర్కర్‌ను, హిందూ మహాసభను సమర్థించే ప్రయత్నం చేశాడు. ఈ సావర్కర్ శిష్యునికి వాస్తవాలను గుర్తు చేస్తూ వల్లభాయ్‌పటేల్ 1948 మే 6న ఆయనకు ఒక ఉత్తరం రాశారు. హిందూ మహాసభ ఒక సంస్థగా హత్యకు జరిగిన కుట్రలో భాగస్వామి కాదు. 'ఈ విషాదంపట్ల గణనీయమైన సంఖ్యలో మహాసభ సభ్యులు ఆనందోత్సాహాలు ప్రకటించి, మిఠాయిలు పంచిపెట్టిన విషయంపట్ల కళ్ళు మూసుకొనలేము. ఈ విషయంలో దేశమంతటి నుండి విశ్వసనీయమైన వార్తలు అందాయి.'[2]

ఆర్.ఎస్.ఎస్. పట్టుదలతో చరిత్రను తిరిగి రాస్తున్నారు. ఈ విషయం ఎంతో చర్చ సాగుతోంది. ప్రతిష్ఠాత్మకమైన ఒక అంతర్జాతీయ పత్రిక ఇలా రాసింది.

మధ్యయుగాలలో 'ముస్లిం పాలకుల దండయాత్రలు' అనే విషయాన్ని హిందూ జాతీయవాదులు తరచూ చేపడుతుంటారు. కళ్ళకు కట్టినట్లుండే రాయని విషయాలలో

1. ఎస్. గోపాల్ (సం) సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ జవహర్‌లాల్ నెహ్రూ, జవహర్‌లాల్
2. దుర్గాదాస్ (సం) సర్దార్ పటేల్ కరస్పాండెన్స్ 1945-50 నవజీవన్ పబ్లిషింగ్ హౌస్ అహమ్మదాబాద్, 1973 వా 6 పే 66

జాతిపితగా భావించబడే మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ హత్య ఒకటి. కొత్త చరిత్ర పుస్తకాలలో ఈ ఘటన ప్రస్తావనేలేదు. 1947 స్వాతంత్ర్యానంతరం కొద్ది నెలలకే గాంధీజీని హత్య చేశారు. గాంధీజీ విధానాలు ముస్లింలకు లొంగుబాటుగా భావించే ఒక హిందూ మతోన్మాది హంతకుడు. ఆ హంతకుడు ఈనాడు పాలిస్తున్న బీజెపీలో అన్ని వైపులా అల్లుకొని 7
వుండే హిందూ సహోదరత్వ సైనిక తత్వ విభాగానికి చెందిన వాడని ఆ తరువాత తెలుసుకున్నారు.[3]

సావర్కర్‌ను ఒకజాతీయ వీరునిగా ఆరాధించమని అద్వానీ, వాజ్‌పేయిలు ఈ దేశ ప్రజలను కోరుతున్నారు. ప్రత్యేక జిల్లా, సెషన్స్ జడ్జి చేతిలో సావర్కర్ శిక్ష తప్పించుకున్నాడు. కాని మాజీ సుప్రీం కోర్టు జడ్జి చేత చీవాట్లుతిన్నాడు. జడ్జికి స్వాతంత్ర్య పూర్వం జాతీయవాద భావాలు వుండేవి. సావర్కర్‌కు మంచి స్వభావమేలేదు. 1966లో అయన మరణం వరకు ఆయన లక్షణం అదే. విడుదల అయిన తరువాత తన అవగుణాలను అలాగే కొనసాగించాడు. అయినా సావర్కర్ వెలుగుతూనే వున్నాడు. అధికారంలో అత్యున్నత పదవులలో వున్న ప్రధాని వాజ్‌పేయి, ఉప ప్రధాని అద్వానీ నేడు ఆయన ప్రచారకులు. గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడి, అత్యంత హేయము, నిందార్హము అయిన రీతిలో హిందుత్వ సిద్ధాంతానికి తన విశ్వాసం ప్రకటించాడు. ఆ తీరు ఆయన స్వభావం. హిందూత్వ పండుగ జరుపుకుంటున్న ఈ ప్రక్రియను తీవ్రంగా పరిశీలించాలి. అది కర్తవ్యంగా ముందుకొచ్చింది.

## 1950 పూచీకత్తు

అత్యవసర పరిస్థితి. ఆయన ఆర్.ఎస్.ఎస్. అధినేత యండి దేవరుస్. భారత ప్రధాని ఇందిరా గాంధీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్.బి. చవాన్, వినోబాబావేలకు లేఖలు రాశారు.[4] అతి వినయం ప్రదర్శించే ఆ లేఖలు సావర్కర్ వారసత్వం పుణికిపుచ్చుకున్నాయి. సావర్కర్ యిచ్చిన హామీలు అతి హేయమైనవి. అగౌరవప్రదమైనవి. వీటిలో చివరది 1950లో ఆయన ఇచ్చిన పూచీకత్తు. ఈ ఘటనను ఆయన జీవిత చరిత్రకారుడు ధనంజయ కీర్తి బాధ్యతాయుతంగా గుర్తు చేశారు.

మైనారిటీల విషయంలో నెహ్రూ-లియాకత్‌ల మధ్య ఒప్పందం జరిగింది. అదీ ఈ హామీ ఇచ్చిన సందర్భం. ఇతర మహాసభ నాయకులతోపాటు సావర్కర్ కూడా 1950 ఏప్రిల్ 4న అరెస్టు అయినాడు. 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద ఈ అరెస్టు జరిగింది. జైలు నుండి తనను విడుదల చేయమని అభ్యర్థిస్తూ 1950 ఏప్రిల్ 26న రాష్ట్ర ప్రభుత్వానికి ఒక వుత్తరం రాశారు. 'బేషరతుగా విడుదల చేయమనే తన అభ్యర్థనను ప్రభుత్వం మన్నించేందుకు అనుకూలంగా లేకుంటే, ప్రభుత్వం నిషేధించినంత కాలం

3 ఇంటర్నేషనల్ హెరాల్డ్ ట్రిబ్యూన్ – అక్టోబర్ 15, 2002

4 నూరానీ ఆర్.ఎస్.ఎస్. అండ్ బిజెపి పే 31 చూడండి

తాను నిత్య రాజకీయాలలో పాల్గొననన్ షరతుపైనే అయినా తనను విడుదల చేయమని సావర్కర్ అభ్యర్థించారు..... అతి త్వరలో తాను రాజకీయ రంగం నుండి విరమించుకోనున్న విషయం ప్రజలందరికీ తెలుసు అని కూడా సావర్కర్ రాశారు'.[5] అని కీర్ పేర్కొన్నారు.

బొంబాయి ప్రభుత్వం ఈ పూచీని నిరాకరించింది. ఆయన కుమారుడు విశ్వాస్ బొంబాయి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. అది ప్రధాన న్యాయమూర్తి బాగ్లా, న్యాయమూర్తి పి.బి. గజేంద్రగడ్కర్‌లతో కూడిన ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ విషయంలో ప్రభుత్వ సూచనలు తీసుకునేందుకు అనువుగా ఒక రోజు గడువుకోరారు. జూలై 13న కోర్టుకు ఇలా తెలియజేశారు.

> రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనని, బొంబాయిలోని తన ఇంటిలోనే గడుపుతానని సావర్కర్ హామీ యిస్తే, ఆయనను విడుదల చేసేందుకు అంగీకరించగలమని కోర్టుకు నివేదించేందుకు ప్రభుత్వం తనకు అధికారం ఇచ్చినట్లు చెప్పారు. సావర్కర్ తరపున అడ్వకేటు కె.ఎన్. ధరాఫ్ హామీ ఇవ్వగా కోర్టు ఆయనను జూలై 13న విడుదల చేసింది. సావర్కర్ ఎలాంటి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనరని, బొంబాయిలోని తన స్వగృహంలోనే వుంటారని హామీ ఇచ్చారు. ఈ హామీ ఒక సంవత్సరం, లేదా తదుపరి జనరల్ ఎన్నికల వరకుగాని, ఒక వేళ భారతదేశం ఏదైనా యుద్ధంలో కూరుకుంటే అది పూర్తి అయ్యే వరకుగాని – వీటిలో ఏది ముందు అయితే అంతకాలం హామీకి గడువుగా నిర్ణయించారు.[6]

నాపై ప్రభుత్వం విధించిన ఆంక్షల మూలంగా, నిర్ణీత గడువు వరకు రాజకీయాలలో పాల్గొనకుండా అడ్డుకున్నందున, నేను హిందూ మహాసభ ప్రాథమిక సభ్యత్వానికి సహితం అనివార్యంగా రాజీనామా యిస్తున్నాను.'[7] అని 1950 జూలై 20న సావర్కర్ అన్నారు. తన విడుదల అనంతరం ఆయన ఆర్.ఎస్.ఎస్.కు దగ్గరైనారు. ఆర్.ఎస్.ఎస్. ప్రధాని ఎం.ఎస్. గోల్వాల్కర్ విడుదల అయిన సందర్భంగా 1949 జూలై 15న ఆయనకు ఒక తంతి పంపారు. ' మీ విడుదలకు హృదయపూర్వక అభివందనలు. హిందూయిజంను బలపరచే వీరోచిత సంస్థగా సంఘం చిరస్థాయి అగుగాక.'[8] సావర్కర్ కోర్కె నెరవేరింది. ఆర్.ఎస్.ఎస్. దీర్ఘకాలం– కొందరి భావనలో సుదీర్ఘకాలం – కొనసాగింది. మరొకవైపు హిందూ మహాసభ అతి వేగంగా నిష్క్రమించింది. సావర్కర్ విఫలజీవిగా బతికారు. సావర్కర్ 80వ జన్మదినం జరిగింది. ఆర్.ఎస్.ఎస్. అధినేత గోల్వాల్కర్ 1963 మే 15న ఒక ఉపన్యాసం యిచ్చారు. ఆ ఉపన్యాసంలో నలభై సంవత్సరాల క్రితం రాసిన

---

5 కీర్, వీర్ సావర్కార్, పేజీలు 430-31

6 అదే పుస్తకం - పే 432

7. సావర్కర్-హిస్టారిక్ స్టేట్‌మెంట్స్ పే 235

8. అదే పుస్తకం పే 224

హిందూత్వకు తాను రుణపడి వున్నట్లు చెప్పారు.[9] ఇది చివరకు సావర్కర్‌కు దక్కిన సంతృప్తి. ఆయన పాత్ర ఏనాడో ముగిసింది. చాలా కాలం ముందే ఆయనకు పరిస్థితులు ఎదురు తిరిగాయి. అతడు ఒక ఉద్ధారకుడు కాగలడనే ఆశలు 20లలో ఆయన భారతదేశానికి తిరిగి రాగానే గాలిలో కలిసిపోయాడు. భారతదేశం తన మనసు, మెదడు మరొక పోటీ దారైన గాంధీజీకి యిచ్చేసింది. అదే గాంధీజీపట్ల సావర్కర్ ద్వేషానికి మూలం. ఆయన వ్యక్తిత్వ అంచనాలో విస్మరింపబడిన అంశం ఇది. ఆ విషయం రాబర్ట్ పయనే ఎంతో తెలివిగా గమనించారు. తాను కేంద్రస్థానంలోకి రాగలనని చాలా కాలం ఆయన భావించాడు. ఆహ్వానం కోసం ఎదురు చూస్తూ గడిపాడు. కాని ఆ ఆహ్వానం రానేలేదు'[10]

## గాడ్సే, ఆర్.ఎస్.ఎస్.

గాంధీజీ హత్యానంతరం సావర్కర్ ఆర్.ఎస్.ఎస్.కు సన్నిహితమైనారు. కాని గాంధీజీ హంతకుడు గాడ్సే విషయమేమిటి? ఆర్.ఎస్.ఎస్.తో ఆయన సంబంధాలు ఏమిటి? ఈ విషయంలో అద్వాని ఇలా అంటున్నారు. 'నాధూరాం గాడ్సే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని తీవ్రంగా విమర్శించేవాడు. ఆర్.ఎస్.ఎస్. హిందువులను నిర్వీర్యులని చేసిందని ఆయన ఆరోపణ. గాడ్సేతో మాకు ఎలాంటి సంబంధంలేదు. మరే అంశం దొరకనప్పుడల్లా ఈ ఆరోపణను పునరుద్ధరించడం కాంగ్రెస్ అలవాటు.'[11]

అద్వానీ చెప్పే ఈ మాటలు అసత్యాలని గాడ్సే సోదరుడు గోపాల్ రుజువు చేశారు. ఈ ఇంటర్వ్యూ అద్వానీల అభిప్రాయాలను ధ్వంసం చేస్తుంది.

ప్రశ్న : మీరు ఆర్.ఎస్.ఎస్.లో భాగస్వాములా?

సమాధానం : మా సోదరులంతా ఆర్.ఎస్.ఎస్.లో వుండేవారం. నాధూరాం, దత్తాత్రేయ, నేను, గోవింద్ అంతా సభ్యులమే. మేము పెరిగింది మా యింట కాదు. ఆర్.ఎస్.ఎస్.లోనే. అది మాకు కుటుంబం వంటిది.

ప్రశ్న : నాధూరాం ఆర్.ఎస్.ఎస్.లో కొనసాగారా? ఆయన దానిని వదలలేదా?

సమాధానం : నాధూరాం ఆర్.ఎస్.ఎస్.లో బౌద్ధిక కార్యవాహక్ (మేధో కార్యకర్త) అయినారు.

ఆ ప్రకటనలో ఆర్.ఎస్.ఎస్.ను వదిలేసినట్లు చెప్పారు. గాంధీజీ హత్యానంతరం గోల్వాల్కర్, ఆర్.ఎస్.ఎస్. అమిత

9. కీర్ - వీర సావర్కర్ పే 527
10. పైనే - ది లైఫ్ ఎండ్ డెత్ ఆఫ్ మహాత్మాగాంధీ - పే 209
11. టైమ్స్ ఆఫ్ ఇండియా - నవంబరు 22, 1993

ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అందువల్లనే అలా చెప్పారు. అంతే తప్ప ఆయన ఆర్.ఎస్.ఎస్.ను వదలలేదు.

ప్రశ్న : నాథూరాంకు ఆర్.ఎస్.ఎస్.తో ఎలాంటి సంబంధంలేదని ఈ
1 మధ్య అద్వానీ అన్నారు.

సమాధానం : నేను ఆయనను ఖండించాను. అలా అనడం పిరికితనమని ఆయనకు చెప్పాను. 'పోండి. గాంధీజిని హత్య చెయ్యండి' అంటూ ఆర్.ఎస్.ఎస్. తీర్మానం చేయలేదని అనవచ్చు. కాని ఆయన (నాథూరాం) మావాడు కాదనడం సరికాదు. హిందూ మహాసభ ఆయనను తమ వాడు కాదనలేదు. ఆయన ఆర్.ఎస్.ఎస్.లో బౌద్ధిక కార్యవాహ్‌గా వున్నప్పుడే 1944 నుండి హిందూ మహాసభ కార్యక్రమాలు ప్రారంభించారు.[12]

సంఘ్ పరివార్ గతం బురదగుంట. దానిని వారేనాడూ తప్పించుకోలేరు. సావర్కర్ హిందూత్వను ప్రబోధించారు. హింసను, దమనకాండను కూడా ప్రబోధించారు. వీటిని విడదీసి చూడనేలేము. గాడ్సేకి సావర్కరిజంకి వున్న సంబంధం వదులుకోలేనిది. అది మచ్చ. సావర్కరిజంకు పుట్టుమచ్చ. అది తొలగదు.

బిజెపి సావర్కర్ ఆరాధనను వుద్దేశ్యపూర్వకంగా, అతి జాగ్రత్తగా పునరుద్ధరిస్తున్నది. భారత రాజకీయ జీవితాన్ని హిందూత్వ ప్రాతిపదికన పునర్నిర్మించాలనేదే దాని లక్ష్యం. మాటల్లో, చేతల్లో ఈ కృతనిశ్చయం కనిపిస్తోంది. అది జరగదు.

12 గోపాల్ గాడ్సేతో అరవిందగోపాల్ ఇంటర్వ్యూ - ఫ్రంట్ లైన్ 1994 జనవరి 28

# అనుబంధాలు

## 1911-50ల మధ్య
## ప్రభుత్వానికి
## సావర్కర్ క్షమాపణలు - హామీలు

**అనుబంధం-1-1911, 1913**

సావర్కర్ 1911లో అండమాన్లకు వచ్చాడు. సంవత్సరం తిరిగేలోగా, భారత ప్రభుత్వానికి "క్షమాబిక్ష కోరుతూ" ఒక అర్జీ పంపాడు. ఈ అర్జీ పూర్తి పాఠం లభ్యం కావడంలేదు. 1913 నవంబరు 14న పంపిన మరొక అర్జీలో, సావర్కర్ ఈ అర్జీ గురించి పేర్కొన్నారు. జాబులో అత్యధిక భాగం జైలులో సౌకర్యాల విషయంతో నిండి వుంది. భారతదేశంలో జైలుకు మార్చమని, అలా అయితే నేను (ఎ) రెమిషన్ పొందగలను (బి) నా బంధువులు నన్ను చూడవచ్చు...

ఆ అర్జీలో ఆఖరి పేరా, ఎన్నో విషయాలను బయటపెడుతుంది. ఆ పేరా పూర్తి పాఠం క్రింద యిస్తున్నాము.

> చివరగా దయాబిక్ష కోరుతూ, నేను 1911లో పంపిన అర్జీని దయతో పరిశీలించి, భారత ప్రభుత్వానికి పంపేందుకు తమరు అంగీకరించిన విషయం గుర్తు చేస్తున్నాను. భారత రాజకీయాలలో మార్పులు, ప్రభుత్వ రాజీపదాలనే విధానం, రాజ్యాంగబద్ధ కార్యకలాపాలకు అవకాశాలను మరొకమారు ముందుకు తెచ్చింది. 1906-1907 భారతదేశంలో ఎదురైన నిస్సహాయస్థితి, ఉత్సాహపరచే వాతావరణం శాంతి, ప్రగతి మార్గాల నుండి మమ్మలను

తప్పుదారి పట్టించింది. భారతదేశ మానవాళి సౌభాగ్యాన్ని మనసార కోరుకునే వారెవరూ, ఈనాడు, ఆ ముళ్లబాటలో గుడ్డిగా అడుగుపెట్టరు. అందువల్ల ప్రభుత్వం వారు తమ బహుముఖ కృపా వైఖరితో, నన్ను కేవలం విడుదల చేస్తే రాజ్యాంగ బద్ధ ప్రగతికి అత్యంత గట్టిగా మద్దతు ఇస్తాను. ఆ ప్రగతికి బ్రిటిష్ ప్రభుత్వానికి విశ్వసనీయంగా వుండడం అవసరం. నేను విశ్వసనీయంగా వుంటాను. మేము జైళ్లలో వున్నంతకాలం తమ విధేయులైన వేలాది భారత కుటుంబాలకు సంతోషం, సుఖం వుండవు. రక్త సంబంధం గొప్పది గదా! మమ్మలను గనుక విడుదల చేస్తే ప్రజలు అప్రయత్నంగా ఆనందంతో కేకలు వేస్తారు. దండించి, కసి తీర్చుకోవడం కన్నా, మన్నించి బాగుపరచే విషయం బాగా తెలిసిన ప్రభుత్వానికి తమ కృతజ్ఞత తెలియజేస్తారు. ఒకనాడు దేశ, విదేశాలలో అనేకులు నన్ను తమకు మార్గం చూపేవాడిగా భావించారు. నేను రాజ్యాంగబద్ధ మార్గానికి మళ్లితే, తప్పుదారి పట్టిన అలాంటి యువకులను తిరిగి వెనుకకు మళ్లించగలను. వారు కోరిన స్థాయిలో ప్రభుత్వానికి సేవ చేసేందుకు నేను సంసిద్ధం. నాలో మార్పు చైతన్యపూరితం. నా భవిష్యత్ ప్రవర్తన సహితం కోరి ఎన్నుకున్నట్లే వుంటుందని నా ఆశ. నన్ను జైలులో వుంచినందున, విడుదల చేస్తే పొందే ప్రయోజనంతో పోలిస్తే, ప్రభుత్వానికి ఏమీ ప్రయోజనం లేదు. శక్తివంతులే కరుణామయులు కాగలరు. అందువల్ల దారితప్పిన పుత్రుడు, తిరిగి తల్లితండ్రుల వంటి ప్రభుత్వ గడప తొక్కడం తప్ప మరెక్కడికి పోగలడు? ఈ విషయాల నన్నింటినీ ఘనత వహించిన తమరు పరిగణనలోకి తీసుకొనగలరని ఆశతో ఎదురు చూస్తున్నాను.

**అనుబంధం 2 : 1924, 1925**

**'ఫ్రంట్‌లైన్ 1995 ఏప్రిల్ 7 సంచికలో ప్రచురించిన పత్రం**

**బొంబాయి సమాచార శాఖ డైరెక్టర్ వారి అభివందనలతో పి.2/5-1-24.**

వినాయక్ దామోదర్ సావర్కర్‌ను విడుదల చేయాలని బొంబాయి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రింది ప్రభుత్వ తీర్మానాన్ని హోంశాఖ విడుదల చేసింది.

1. 'వినాయక్ దామోదర్ సర్కార్‌కు జీవిత ఖైదు విధించారు. 1898 క్రిమినల్ ప్రొసీజర్ సెక్షన్ 401 క్రింద లభించిన అధికారాన్ని వినియోగించి, గవర్నర్-ఇన్-కౌన్సిల్ ఆ జీవిత ఖైదులో పూర్తి కాని భాగాన్ని కొన్ని షరతులకు లోబడి రద్దు చేస్తున్నారు.'

2. 'షరతులతో కూడిన ఈ విడుదల వుత్తర్వును ఎరవాడ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌కు పంపవలెను. ఉత్తర్వులోని షరతులను ఆమోదిస్తూ, జైలు సూపరింటెండెంట్ ఖైదీ నుండి ఒప్పందం తీసుకోవాలి. జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ ద్వారా

దానిని ప్రభుత్వానికి పంపాలి. ఈ వుత్తర్వు మేరకు ఖైదీని విడుదల చేసిన రిపోర్టు కలిపి పంపాలి.'

విడుదలకు విధించిన షరతులు

1. 'వినాయక్ దామోదర్ సావర్కర్ అనునతడు బొంబాయి గవర్నర్-ఇన్-కౌన్సిల్ పరిపాలన చేసే భూభాగాలలోనే, ఆ భూ భాగంలో భాగమైన రత్నగిరి జిల్లాలోనే నివశించాలి. ప్రభుత్వ అనుమతి లేకుండా, అత్యవసర పరిస్థితిలో జిల్లా మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా జిల్లా సరిహద్దులు దాటి వెళ్ళరాదు.

2. 'ఐదు సంవత్సరాలపాటు బహిరంగంగాగాని, ప్రైవేటుగాగాని ఆయన ఎటువంటి రాజకీయ కార్యకలాపాలలోగాని పాల్గొనరాదు. ఈ షరతును గడువు తరువాత ప్రభుత్వం పెంచేందుకు అవకాశం వుంటుంది.'

సావర్కర్ ఈ షరతుల ఆమోదించగలనని తెలియజేసి వున్నాడు. ఆయన విడుదలకు ఒక షరతు కాకున్నా ఈ క్రింది ప్రకటనను సమర్పించాడు.;

– ' నా కేసులో విచారణ న్యాయంగా జరిగి, న్యాయమైన శిక్ష విధించారని నేను ఆమోదిస్తున్నాను. గతంలో నేను చేపట్టిన హింసాయుత మార్గాలను నేను హృదయపూర్వకంగా ఏవగించుకుంటున్నాను. నాశక్తి కొలదీ చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. భవిష్యత్‌లో కృషి చేసేందుకు నన్ను అనుమతించిన మేరకు, సంస్కరణలను విజయవంతం చేసేందుకు సిద్ధపడుతున్నాను'

నకలు

సూపరింటెండెంట్ తరఫున.

షిర్‌గాం, 9 మే 1925

డి. ఓష్లిన్ ఎస్క్వైర్,

బొంబాయి ప్రభుత్వ తాత్కాలిక డిప్యూటీ కార్యదర్శి

హోం శాఖ

అయ్యా!

కోహట్‌లో కొట్లాటల విషయమై 'మరాఠా' పత్రికలో నేను రాసిన వ్యాసం గురించి మీరు రాసిన మే 6వ తేదీ ఉత్తరం నాకు నిన్న అందింది.

ఈ జాబువల్ల నా విడుదలకు విధించిన షరతులకు నేను ఇచ్చిన అర్థం మార్చుకునేట్లు చేసింది. ఇంతవరకు నిత్య రాజకీయాల గురించి చర్చించడం, వాటితో వ్యవహరించడం కూడదని నేను భావిస్తూ వచ్చాను. జాతీయ, అంతర్జాతీయ, విషయాలలో

ప్రభుత్వ కార్యకలాపాల స్వభావంలోని రాజకీయ దృక్కోణాలతో ప్రత్యక్ష ప్రభావంగల విషయాలు అనుకుంటూ వుండేవాడిని. ఈ ఆలోచనలతోనే నా ప్రజా కార్యక్రమాలను నిర్వహించే సూత్రాలుగా వ్యవహరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేశాను.

ఈ కొత్త వుత్తర్వు దృష్ట్యా నా పరిస్థితిని నేనే నిర్వచించేందుకు ప్రయత్నిస్తున్నాను. ఈ ఉత్తర్వు మే 8న నా చేతికి అందింది. అందువల్ల ఆ తేదీకి పూర్వం నేను రాసిన వ్యాసాలు, చేసిన ప్రసంగాలను నేను మొదట, ప్రత్యక్షంగా వ్యాఖ్యానించుకున్న విధంతో జరిగినవి గనుక ఆ దృష్ట్యానే వాటిని పరిశీలించాలని వినయంగా అభ్యర్థిస్తున్నాను. ఆ జాబు తరువాత నా చర్యలన్నీ ఈ కొత్త వ్యాఖ్యానాలకు అనుగుణ్యంగా వుంటాయి.

మీ అత్యంత విధేయసేవకుడు

(సం) వి.డి. సావర్కర్

।నిజమైన నకలు।

× × ×

**1995 ఏప్రిల్ 8 'ఫ్రంట్‌లైన్' పత్రిక వ్యాస భాగాలు**

1925 ఫిబ్రవరిలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్ రాష్ట్రం కోహాట్ పట్టణంలో తీవ్రమైన మతకల్లోలాలు తలెత్తాయి. కోహాట్‌కు చెందిన జీవన్‌దాస్ అనే వారు రంగీలా రసూల్ అనే పుస్తకం రాశారు. ప్రవక్త మహమ్మద్‌ను అందులో చెడుగా చిత్రించారు. దీని ఫలితంగా ఆ రాష్ట్రంలో కోహాట్, మరొక పట్టణంలో పశ్చిమ పంజాబులోనూ మతకలహాలకు దారితీసింది. దేశమంతటా పుకార్లు వ్యాపించాయి. దాంతో ఆందోళన చెందిన సావర్కర్ 1925 మార్చి 1 'మరాఠా' పత్రికలో ఒక వ్యాసం రాశారు.

ప్రభుత్వం దీనిని తేలిగ్గా తీసుకోలేదు. 'అలాంటి రచనలు భవిష్యత్‌లో ప్రచురిస్తే అతని విడుదలను పునఃపరిశీలించేందుకు సమర్థనీయమైన విషయంగా ప్రభుత్వం భావిస్తుంది' అని హెచ్చరించింది. కోహాట్ ఘటనలపట్ల సావర్కర్‌కు గట్టి అభిప్రాయాలున్నాయి. హెచ్చరిక చేరీ చేరగానే హడావుడిగా ఆయన ప్రభుత్వానికి ఒక పెద్ద వుత్తరం రాశారు. తనను తాను వివరించుకునేందుకు అవకాశమిచ్చినందుకు, జాబు చివరన, ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. భవిష్యత్‌లోనూ తన పట్ల అంతటి దయతోనే వ్యవహస్తుందని ఆశ వ్యక్తం చేశారు. ఏప్రిల్ 6న రాసిన ఈ ఉత్తరంలో స్వరాజ్య భావనతో తనకు ఎలాంటి సంబంధం వుండదని స్పష్టం చేశారు. 'స్వరాజ్యమనే పదం వ్యాసం మూడవ పేరా చివరన వచ్చింది. అయితే ఆ పద ప్రయోగం నేను, ఇతరులు స్వరాజ్యమంటే ఏమని భావిస్తాయో ఆ అర్థంలో వాడలేదు. ఆ విషయం వ్యాసంలో స్పష్టంగానే తెలుస్తుంది. ఖిలాఫత్ గురించి గాంధీజీ ఆలోచించే

అతిశయోక్తులనే అది పేర్కొంటుంది.

దీనితో కూడా ప్రభుత్వం సంతృప్తి పడలేదు. 'ఆయన సంజాయిషీ సంతృప్తికరంగా లేదని' 1925 మే 6న అత్యంత కఠినంగా చెప్పింది.... 1925 మార్చి 1న 'మరాఠీ' పత్రికలోరాసిన వ్యాసం ఉద్రేకాలను రెచ్చగొట్టి తీరుతుందని మీకు తెలుసు. 7
హిందూ-ముస్లింల మధ్య ఘర్షణలు పెంచే అవకాశం వుందనీ తెలుసు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయ కార్యకలాపాలలోనూ పాల్గొనబోననే మీ హామీకి విరుద్ధం.

ఈ జాబు మే 8న జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా అందింది. ఆయన ధైర్యం సడలిపోయింది. వెంటనే తాత్కాలిక డిప్యూటీ కార్యదర్శి ఫ్లిన్‌కు ఉత్తరం రాశారు. '.... ఈ ఉత్తరం నా చేతికి మే 8న చేరింది. కనుక ఆనాటికి ముందు నేను రాసిన వ్యాసాలు, చేసిన ప్రసంగాలను నేను మొదట, ప్రత్యక్షంగా వ్యాఖ్యానించుకున్న విధంతో జరిగినవి గనుక, ఆ దృష్ట్యానే వాటిని పరిశీలించాలని సవినయంగా అభ్యర్థిస్తున్నాను.'

మార్చి, మే 8ల మధ్య తన రచనలు, ప్రసంగాలతో ప్రభుత్వం తనపై తీవ్రమైన చర్యకు పూనుకుంటుందని సావర్కర్ వణికిపోయాడు. ప్రభుత్వ ఒక్క హెచ్చరికతో హిందువుల సంక్షేమంపట్ల ఆయన ఆందోళన గాలిలో కలిసిపోయింది.

అనుబంధం-3-1948

ఆర్థర్ రోడ్ ప్రిజన్

బొంబాయి

తేది.22.21948

పోలీసు కమిషనర్‌కు

బొంబాయి

అయ్యా,

1202 ఆఫ్ 1948 గల మీ నోటీసు మొన్న నాకు అందించారు.

(1) మీ ఆరోపణలకు నా సమాధానం. నేను హిందువులలో ఎలాంటి ద్వేషాన్నీ ఏనాడు పెంచలేదు. మహమ్మదీయులైనందునే మహమ్మదీయులకు వ్యతిరేకంగా హింసాయుత చర్యలకు, వారిని ద్వేషించేందుకు రెచ్చగొట్టలేదు. నా జీవితమంతా సిసలైన భారత జాతీయతను ప్రబోధించాను. భారత రాజ్యాంగ వ్యవస్థపట్ల విశ్వాసం కలిగిన పౌరులందరినీ, సహపౌరులుగా ప్రేమించాలని, వారి కులము, విశ్వాసాలు, మతంతో సంబంధలేకుండా వారంతా సమాన హక్కులు, రాజ్యాంగ వ్యవస్థపట్ల బాధ్యతల విషయంలో సమానంగా వ్యవహరించాలని నేను నొక్కి చెప్పేవాడిని. హిందువుల, 'మహమ్మదీయుల్ల పార్సీ, యూదు అనే తేడా చూపరాదని ప్రబోధించాను. 'ఒక మనిషికి ఒక ఓటు' 'అర్హతల ప్రాతిపదికగా సేవలు' అనే రెండు సూత్రాలు గత 50 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో

చేసిన రచనలు, ఉపన్యాసాలంతటా అంతం లేకుండా పునశ్చరణ చేసిన విషయం ఎవరికైనా తెలుస్తుంది.

స్వీయ రక్షణ అనే తర్కానికి అనుగుణంగా హిందువులు తమను తాము రక్షించుకోవాలని నేను ప్రబోధిస్తున్న విషయం అంగీకరించిన సత్యం. ఈ ప్రబోధాన్ని అందరు ముస్లింలకు వ్యతిరేకంగా హింసాయుత చర్యలు చేయమని హిందువులను రెచ్చగొట్టడంగా అపార్థం చేసుకోవడమో. అపసవ్యంగా వ్యాఖ్యానించడమో జరుగుతోందని నేను అనుకుంటున్నాను. ఈ వ్యాఖ్యానం తప్పు. అనవసరం అని విజ్ఞప్తి చేస్తున్నాను. కొందరు ముస్లిం నాయకుల రెచ్చగొట్టే ఉపన్యాసాలకు సమాధానంగా 'కత్తికి కత్తితోనే ఎదుర్కొంటాము' అని సర్దార్ పటేల్ అన్నారు. దీనర్థం ముస్లింలందరినీ ఒకటిగానే ద్వేషించినట్లు అర్థమా, హింసకు రెచ్చగొట్టడమా.

(2) ఈ విషయాలను సమర్థించుకొనేందుకు సరిగా నా అరెస్టుకు ముందు నేను యిచ్చిన ప్రకటన వుంది. దానిని పూర్తిగా ఉల్లేఖించనవసరంలేదు. ఆ ప్రకటన 'టైమ్స్' పత్రికలో ప్రకటించారు. మహాత్మా గాంధీ అత్యంత దారుణంగా హత్యగావించబడ్డారు. ఆ దుర్మార్గాన్ని ఖండించిన తరువాత, ఆ సందర్భంగా ప్రజాక్రోధంలో జరిగిన (భ్రాతు) నేరాలను ఖడించారు. అంతరంగిక భ్రాతృ యుద్ధం కన్నా మించిన కొత్తగా ఆవిర్భవించిన జాతీయ రాజ్య వ్యవస్థకు, విజయవంతమైన జాతీయ విప్లవానికి మరొక శత్రువు లేరు అనే విషయం దేశభక్తుడైన ప్రతిపౌరుడు మనసులో వుంచుకోవాలని, విదేశీ శత్రువు చుట్టుముట్టి వున్న ఈ సమయంలో అది మరీ ముఖ్యమని ప్రబోధించాను.

(3) ఆఖరున ఒక విజ్ఞప్తి చేయదలచాను. నా వయస్సు ఇప్పుడు 65 సంవత్సరాలు. గుండె నొప్పి బలహీనతలతో గత మూడేళ్ళుగా తరచూ మంచంలోనే గడుపుతున్నాను. ఆగస్టు 15న నేను మన జాతీయ జెండాను ఆమోదించి, నా యింటిపై ఎగురవేశాను. నా అనుచరులు కొందరు ఇందువల్ల ఇబ్బంది పడ్డారు కూడా.

ఫలితంగా అనుమానాలను పోగొట్టేందుకు, హృదయపూర్వకంగా చేస్తున్న ఈ విజ్ఞప్తిని బలపరచుకునేందుకు ప్రభుత్వానికి పూచీకత్తు ఇచ్చేందుకు నేను అంగీకరిస్తున్నాను. ఏ మత సంబంధమైన, రాజకీయ కార్యకలాపాలలోనూ ప్రభుత్వం నిర్దేశించినంత కాలం, పాల్గొనని పూచీ ఇచ్చేందుకు సిద్ధం. ప్రభుత్వం నా విడుదలకు షరతు విధించాలనుకుంటే ఈ షరతు నాకు ఆమోదమేనని తెలియజేస్తున్నాను.

(సం) వి.డి. సావర్కర్

× × ×

1950లో సావర్కర్ ఇచ్చిన పూచీ 6వ అధ్యాయం, 'అనంతరం'లో చూడవచ్చు.

A C No. 4572
500 044



పోలీసు రికార్డుల్లో
సావర్కర్, గాడ్సే ఫొటోలు-1948 మే 18

ఈ దేశంలో ఎవరి ఎవరి రాజకీయాలు ఏవైనా గాంధీజీని జాతిపితగా గౌరవిస్తారు. అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన శాంతిదూత గాంధీజీని హత్య చేసిన గాడ్సేకు ప్రేరణ సావర్కర్. భారతదేశంలో అత్యున్నత శాసన కేంద్రమైన పార్లమెంటులో జాతిపితకు ఎదురుగా ఆ సావర్కర్ చిత్రపటం ఆవిష్కరించడం ఊహకందనంత దారుణమైన విషయం. సంఘపరివార్ ప్రతిరూపమైన బిజెపి కూటమి ప్రతీఘాత స్వభావానికి ప్రతిబింబమిది. అది అంతటితో ఆగక సావర్కర్ గురించిన అపార్థాలు తొలగిపోయాయంటూ కితాబులు కురిపిస్తున్నది.

జాతిపిత హత్య కేసులో బోనెక్కి సాంకేతిక కారణాలతో తప్పించుకున్న సావర్కర్ చరిత్ర ఏమిటి? గాడ్సేతో ఆయన అనుబంధం ఏమిటి? ఏ.జి. నూరాని సాధికారిక రచనలో చదవండి!

ప్రజాశక్తి బుక్‌హౌస్